తెలుగు కృదంతాలు - ఒక అధ్యయనం

పరిశోధన

భిక్షపతి నాగబండి

పర్యవేక్షణ

డా. రేమిల్ల వెంకట రామకృష్ణశాస్త్రి

తెలుగులో పిహెచ్.డి. పట్టా కోసం హైదరాబాద్ విశ్వవిద్యాలయం,
తెలుగు శాఖకు సమర్పించిన పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం

2011

Telugu Kridantalu – Oka Adhyayanam

Researcher
Bikshapathi Nagabandi

Research Supervisor
Dr. R. V. R. Krishna Sastry

A Thesis Submitted in Partial Fulfillment of the Requirement for the Award of the Degree of
DOCTOR OF PHILOSOPHY IN TELUGU

DEPARTMENT OF TELUGU
UNIVERSITY OF HYDERABAD
2011

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad - 500046

Date:

CERTIFICATE

This is to certify that I **Bikshapathi Nagabandi**, have carried out this research embodied in the present thesis for the full period prescribed under Ph.D. ordinance of the University of Hyderabad. My topic of the Ph.D. Programme is

Telugu Kridantalu – Oka Adhyayanam

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of any research degree of any University or institution.

Bikshapathi Nagabandi
Regd.No. 06HTPH07

Dr R. V. R. Krishna Sastry
Research Supervisor

Head
Department of Telugu

Dean
School of humanities
University of Hyderabad

నా పరిశోధన గురించి .....

'తెలుగు కృదంతాలు - ఒక అధ్యయనం' అనేది ఈ పరిశోధనాంశం. ఐదేళ్ల శ్రమకు అక్షర రూపం ఈ గ్రంథం. చిన్నయ సూరి రచించిన బాలవ్యాకరణంలోని పది పరిచ్ఛేదాల్లో కృదంత పరిచ్ఛేదం ఒకటి. దీనిలో 24 కృత్తులను సూరి ప్రతిపాదించారు. ఈ ప్రత్యయాలు నిర్దిష్ట ధాతువులకు చేరి కృదంతాలను నిష్పన్నం చేస్తాయి. ఇవి కాక చిన్నయసూరి క్రియాపరిచ్ఛేదంలో 15 ప్రత్యయాలను ప్రతిపాదించారు. ఇవి అన్ని ధాతువులకు చేరి కృదంతాలను నిష్పన్నం చేస్తాయి. బహుజనపల్లి సీతారామాచార్యులు రచించిన ప్రౌఢవ్యాకరణం 7 కృత్తులను ప్రతిపాదించింది. ఇవే కాకుండా గణపవరపు వేంకటకవి విరచితమైన ఆంధ్రకౌముది, చర్ల నారాయణ శాస్త్రి రాసిన నారాయణీయాంధ్రవ్యాకరణము కొన్ని కృత్తులను ప్రతిపాదించాయి. ఈ రెండు వ్యాకరణాలు బాల, ప్రౌఢ వ్యాకరణాలకు పూర్వం వచ్చినవి. బాల, ప్రౌఢవ్యాకరణాలకు సులభ వ్యాఖ్యానం వంతరాం రామకృష్ణారావు రాశారు. ఈయన ముక్తలక్షణకౌముది పేరుతో ఒక వ్యాకరణాన్ని రచించారు. ఇందులో ఇతర వ్యాకర్తలెవ్వరూ చెప్పని వ్యాకరణాంశాలను గురించి చర్చించారు. వీరు గుర్తించిన కొన్ని కృత్తులను కూడా ఈ పరిశోధనకు గ్రహించాను. వడ్లమూడి గోపాల కృష్ణయ్య వ్యావహారిక భాషా వ్యాకరణం రాశారు. ఇందులో కృత్తులకు సంబంధించిన చర్చ కూడా ఉంది. కండ్లకుంట అళహ సింగరాచార్యులు 'ఆంధ్రమహాభారతంలో కృత్- తద్ధిత ప్రయోగముల విశ్లేషణము' పరిశోధన చేశారు. ఇందులో ఆయన కొన్ని కృత్తులను ప్రతిపాదించారు. వాటిని కూడా ఈ పరిశోధనకు స్వీకరించాను.

ఈ పరిశోధనను మొత్తం ఏడు ప్రధాన అధ్యాయాలుగా విభజించాను. మొదటి అధ్యాయంలో వ్యాకర్తలు రచించిన వ్యాకరణ గ్రంథాలు, వారు ప్రతిపాదించిన కృత్తులను గురించిన చర్చ ఉంటుంది. అందులో స్వీకరించదగిన ప్రత్యయాలను చెప్పాను. రెండో అధ్యాయంలో కృత్ప్రత్యయాలను అకారాదిక్రమంలో విభజించి వాటి నుంచి ఏర్పడిన కృదంతాలను చూపించాను. నిర్దిష్ట ధాతువులపై చేరే ప్రత్యయాలు మొత్తం68వరకు కనిపిస్తున్నాయి. ధాతువుకు నిఘంటువులో ఉన్న అర్థం.... దాని మీద చేరిన ప్రత్యయం దాన్నుంచి ఏర్పడిన కృదంతం.... దాని అర్థం చెప్పాను. ఆ కృదంతానికి కవుల ప్రయోగం ఉంటే ఉదాహరించాను. ఆ ప్రత్యయం ఏ అర్థంలో ఉందనే చర్చ కూడా చేశాను. అంటే కృత్తులు సహజంగా కర్తృ, కర్మ, భావాద్యర్థాల్లో ధాతువులకు చేరతాయి. ధాతువులకు ఈ ప్రత్యయాలు ఏ అర్థాల్లో చేరాయనేది వ్యాకర్తలు చెప్పలేదు. ప్రయోగాన్నిబట్టి అర్థాన్నిగ్రహించాల్సి ఉంటుంది. మూల ధాతువులకు సంబంధించిన చర్చ కూడా ఈ అధ్యాయంలో ఉంటుంది.

మూలద్రావిడ భాష నుంచి విడిపోయి తెలుగు ప్రత్యేక భాషగా మారే క్రమంలో కొన్ని మార్పులు చోటు చేసుకొన్నాయి. వాటిని ఈ పరిశోధనలో సందర్భానుసారంగా వివరించాను. వర్ణవ్యత్యయం, వర్ణసమీకరణం, ఇ/ఎ ఉ/ఒ ల వినిమయం, పదాది చవర్ణలోపం, తాలవ్యీకరణం, మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం -ట్ తెలుగులో మార్పు చెందిన విధానం, దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా, టకారంగా, తకారంగా మార్పు చెందింది. ఈ విషయాలన్నీ ఇంతకు ముందే భాషాశాస్త్రవేత్తలు విపులంగా చర్చించారు. వాటిని ఈ అధ్యయనానికి ఉపయోగించుకొన్నాను.

చిఱ్-క్- అనే మూల ధాతువు నుంచి చిక్కు ధాతువు ఏర్పడింది. ధాతువులోని -ఱ్ వర్ణసమీకరణం జరిగి లోపించింది. మూల ధాతువులోని కకారం ద్విత్వమయి ధాత్వంతంలో ఉకారం చేరింది. చిఱ్-క్->చి-క్->చి-క్క్->చి-క్క్ఉ>చిక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. చిక్కు ధాతువు మీద -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి చిక్కము శబ్దం ఏర్పడింది. బా. వ్యా. తత్సమ 39 సూత్రం ప్రకారం -ము వర్ణకం చేరింది.

నిత్- అనే మూల ధాతువు నుంచి నెఱయు ధాతువు ఏర్పడింది. మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం నిత్-నెత్- గా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి నెఱయు ధాతువు తెలుగులో ఏర్పడింది. నిత్->నెత్->నెఱ్->నెఱ్-అ->నెఱ్-అయ్->నెఱ్-అయ్->నెఱ్-అయ్ఉ>నెఱయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. నెఱయు ధాతువు మీద -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి నెఱయిక శబ్దం ఏర్పడింది.

చియ్- అనే మూల ధాతువు నుంచి ఇచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. పదాది చవర్ణం లోపించింది. ధాత్వాంతంలోని యకారం కూడా లోపించి ద్విత్వ చకారం వచ్చింది. దాని మీద ఉకారం చేరి ఇచ్చు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. చియ్->ఇయ్->ఇ->ఇ-చ్->ఇ-చ్చ్->ఇ-చ్చ్ఉ>ఇచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. ఇచ్చు ధాతువు మీద -గి/వి ప్రత్యయం చేరి ఈగి/ఈవి శబ్దం ఏర్పడింది. 'ఇచ్చునకు సర్వంబున కీయగు' సూత్రం ప్రకారం ధాతువులోని హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది.

కీ-ళ్- అనే మూల ధాతువు తాలవ్యీకరణం చెందగా చీలు ధాతువు తెలుగులో ఏర్పడింది. కీ-ళ్->చీ-ళ్->చీ-ల్->చీ-ల్ఉ>చీలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. చీలు ధాతువు మీద -ఇక ప్రత్యయం కర్మార్థంలో చేరి చీలిక శబ్దం ఏర్పడింది.

పూట్- అనే మూల ధాతువు నుంచి పూడు ధాతువు తెలుగులో ఏర్పడింది. మూల ధాతువులో ఉన్న ప్రత్యేక వర్ణం తెలుగులో డకారంగా మారింది. పూట్->పూడ్->పూడ్-ఉ>పూడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. పూడు ధాతువు మీద -ఇక ప్రత్యయం చేరి పూడిక శబ్దం ఏర్పడింది.

గీఱు ధాతువు కీ-త్- అనే మూల ధాతువు నుంచి ఏర్పడింది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకట రేఫగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి గీఱు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కీ-త్-> కీ-ఱ్->గీ-ఱ్->గీ-ఱ్ఉ>గీఱు అనే విధంగా రూపసాధన చేయవచ్చు. గీఱు ధాతువు మీద -అ ప్రత్యయం చేరి గీఱ శబ్దం ఏర్పడింది. దీనిలో -అ ప్రత్యయం కర్మార్థకం, భావార్థకం కూడా.

ఈ రకమైన విశ్లేషణ రెండో అధ్యాయంలో ఉంటుంది. మూల ధాతు రూపాలు ఉన్న ధాతువులన్నింటిని రూపసాధన చేసి అవి ఆధునిక తెలుగులో మార్పు చెందిన విధానాన్ని గురించి విపులంగా చర్చించాను. ఇలా చేయడం వల్ల భాషలో జరిగిన మార్పులను సులభంగా అవగాహన చేసుకోవచ్చు.

మూడో అధ్యాయంలో అవ్యయ కృదంతాల గురించి చెప్పాను. ఇవి క్రియాపరిచ్ఛేదంలోని 15 ప్రత్యయాల ఆధారంగా ఏర్పడుతుంటాయి. తెలుగులో మొత్తం 1108 ధాతువులు కనిపిస్తున్నాయి. ఈ ధాతువులు శబ్దరత్నాకరము, తెలుగు వ్యుత్పత్తి కోశము, తెలుగు అకాడెమీ తెలుగు - తెలుగు నిఘంటువు, తెలుగు వెర్బల్ బేసెస్ (కంపారిటివ్ అండ్ డిస్క్రిప్టివ్ స్టడీస్) నుంచి గ్రహించబడినాయి. వీటికి -ట, -మిజి, -ఇ, కజి, -నుజి, -నన్, -డున్, -చున్, -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి అనే 15 ప్రత్యయాలు చేరతాయి. ఈ ప్రత్యయాలు 1108 ధాతువుల మీద చేరటం వల్ల (1108 X15) 16620 కృదంతాలు నిష్పన్నమయ్యాయి. ఇందులో -ట, -మిజి ప్రత్యయాలు చేరిన కృదంత రూపాలు విశేష్యాలుగా వ్యవహరించబడతాయి. -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్ చేరిన కృదంత రూపాలు అవ్యయాలుగా పరిగణించబడతాయి. -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి ప్రత్యయాలు చేరిన కృదంత రూపాలు విశేషణాలుగా వ్యవహరించబడతాయి.

నాలుగో అధ్యాయంలో తెలుగు శబ్దాలపై -ఇంచు చేరిన రూపాల ఆధారంగా ఏర్పడిన కృదంతాలను గురించి చెప్పాను. ఇవి మొత్తం 1037 వరకు కనిపిస్తున్నాయి. వీటిని శబ్దరత్నాకరము, ఆంధ్రక్రియా స్వరూప మణిదీపిక, తెలుగు వ్యుత్పత్తి కోశము, తెలుగు అకాడెమీ తెలుగు - తెలుగు నిఘంటువు నుంచి సేకరించాను. వీటికి -ట, -మిజి, -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్, -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి అనే 15 ప్రత్యయాలు చేరతాయి. 1037 శబ్దాల మీద ఈ ప్రత్యయాలు చేరటం వల్ల (1037X15 =) 15555 కృదంతాలు ఏర్పడుతున్నాయి. ఇందులో -ట, -మిజి ప్రత్యయాలు చేరిన కృదంత రూపాలు విశేష్యాలుగా వ్యవహరించబడతాయి. -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్ చేరిన కృదంత రూపాలు అవ్యయాలుగా పరిగణించబడతాయి. -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి ప్రత్యయాలు చేరిన కృదంత రూపాలు విశేషణాలుగా వ్యవహరించబడతాయి.

ఐదో అధ్యాయంలో సంస్కృత ధాతువులు, నామవాచకాల మీద -ఇంచు చేరిన రూపాల ఆధారంగా ఏర్పడిన కృదంతాలను గురించి చెప్పాను. ఇవి మొత్తం 999 వరకు కనిపిస్తున్నాయి. వీటిని శబ్దరత్నాకరము, సూర్యరాయాంధ్ర నిఘంటువు, తెలుగు అకాడెమీ తెలుగు- తెలుగు నిఘంటువుల నుంచి

సేకరించాను. -ఇంచు దేశ్య ప్రత్యయం కాబట్టి ఈ ధాతువులు, నామవాచకాలు సంస్కృతాలే అయినప్పటికి ఈ పరిశోధనకు గ్రహించబడినాయి. వీటికి -ట, -మిజి, -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్, -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి అనే 15 ప్రత్యయాలు చేరతాయి. మొత్తం 999 (ధాతువులు + నామవాచకాలు) పై 15 ప్రత్యయాలు చేరటం వల్ల 14985 కృదంతాలు ఏర్పడుతున్నాయి. వీటిలో -ట, -మిజి ప్రత్యయాలు చేరిన రూపాలు విశేష్యాలుగా వ్యవహరించబడతాయి. -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్ చేరిన రూపాలు అవ్యయాలుగా పరిగణించబడతాయి. -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి ప్రత్యయాలు చేరిన రూపాలు విశేషణాలుగా వ్యవహరిచబడతాయి

ఆరో అధ్యాయంలో అన్యదేశ్యాలపై -ఇంచు చేరిన రూపాల నుంచి ఏర్పడిన కృదంతాలను గురించి చెప్పాను. -ఇంచు తెలుగు ప్రత్యయం కాబట్టి వీటిని కూడా ఈ పరిశోధనకు స్వీకరించాను. అన్యదేశ్యాలపై -ఇంచు చేరిన రూపాలు 84 వరకు కనిపిస్తున్నాయి. వీటిని నల్లగొండ జిల్లా పదకోశము, తెలుగు వ్యుత్పత్తి కోశము, శబ్దరత్నాకరము, బ్రౌన్ తెలుగు- ఇంగ్లీషు నిఘంటువు, తెలుగు అకాడెమీ తెలుగు - తెలుగు నిఘంటువుల నుంచి సేకరించాను. వీటికి -ట, -మిజి, -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్, -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి అనే 15 ప్రత్యయాలు చేరతాయి. 84 అన్యదేశ్య రూపాల మీద 15 ప్రత్యయాలు చేరటం వల్ల (84X15 =)1260 కృదంతాలు నిష్పన్నమయ్యాయి. వీటిలో -ట, -మిజి ప్రత్యయాలు చేరిన రూపాలు విశేష్యాలుగా వ్యవహరించబడతాయి. -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్ ప్రత్యయాలు చేరిన రూపాలు అవ్యయాలుగా పరిగణించబడతాయి. -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి ప్రత్యయాలు చేరిన రూపాలు విశేషణాలుగా వ్యవహరిచబడతాయి.

ఏడో అధ్యాయంలో శబ్దపల్లవాల నుంచి కృదంతాలు ఏర్పడే విధానాన్ని గురించి చర్చించాను. ఇవి దాదాపు 1900 వరకు కనిపిస్తున్నాయి. వీటి మీద కూడా -ట, -మిజి, -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్, -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి అనే 15 ప్రత్యయాలు చేరతాయి. పరిశోధన స్థల పరిమితిని దాటిపోయే ప్రమాదం ఉండటం వల్ల కొన్ని శబ్దపల్లవాల నుంచి మాత్రమే కృదంతాలను నిష్పన్నం చేసి చూపించాను.

ఉపసంహారంలో మొత్తం సిద్ధాంత గ్రంథంలో చెప్పిన విషయాల గురించి సంక్షిప్తంగా వివరించాను.

హైదరాబాదు
10 - 02 - 2011.

-భిక్షపతి నాగబండి

కృతజ్ఞతలు

సర్వశక్తులూ ధారవోసి నన్నొక శక్తిగా దిద్దితీర్చిన అమ్మకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

పరిశోధనాంశాన్ని సూచించి, పరిశోధించటంలో మెలకువలు నేర్పించి, ఈ పరిశోధన సకాలంలో పూర్తికావటానికి సహకరించిన డా. రేమిల్ల వెంకట రామకృష్ణ శాస్త్రి గారికి కృతజ్ఞతలు.

ఈ పరిశోధనకు డాక్టోరల్ కమిటీ సభ్యులుగా వ్యవహరించి అవసరమైనప్పుడల్లా సలహాలు, సూచనలు అందించిన ఆచార్య నడుపల్లి శ్రీరామరాజు గారికి (ప్రస్తుత శాఖాధ్యక్షులు), ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారికి (పూర్వ అధ్యక్షులు) కృతజ్ఞతలు.

తెలుగు శాఖ అధ్యాపక బృందం ఆచార్య పరిమి రామనరసింహం గారికి, ఆచార్య ఎస్. శరత్ జ్యోత్స్న రాణి గారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, ఆచార్య జి. అరుణ కుమారి గారికి, డా. పిల్లలమర్రి రాములు గారికి, డా. డి. విజయ లక్ష్మి గారికి, డా. దార్ల వెంకటేశ్వర రావు గారికి, డా. పమ్మి పవన్ కుమార్ గారికి, డా. బి. భుజంగ రెడ్డి గారికి, డా. అద్దంకి శ్రీనివాస్ గారికి, డా. విజయ కుమారి గారికి కృతజ్ఞతలు.

నేను పరిశోధనా వ్యాసంగంలో తలమునకలయి ఉన్నపుడు ఇంటి బాధ్యతలు చూసుకొన్న తమ్ముడు నాగబండి వెంకటేశ్వర్లు, మరదలు చంద్రకళ(తిరుపతమ్మ)కు కృతజ్ఞతలు. వీరి ముద్దుల తనయ పూజితకు ఆశీస్సులు.

నా సహాయం అణువంతైనా లేకుండా డిగ్రీ వరకు చదువును నెట్టుకొచ్చిన తమ్ముళ్లు నాగబండి రవి (బీకాం), నాగబండి జయబాబు (బీఎస్సీ)లకు శుభాకాంక్షలు.

తెలుగు శాఖ కార్యాలయ సిబ్బంది శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి గారికి, శ్రీ శ్రీధరన్ గారికి, శ్రీ కిషన్ గారికి కృతజ్ఞతలు.

ఇంకా నేను ఈ స్థాయికి రావటానికి తోడ్పాటునందించిన వారందరికీ కృతజ్ఞతలు.

ఆదరించిన చేతులకు .... అభిమానించిన వ్యక్తులకు .... ఆశీస్సులందించిన గురువులకు నా మనఃపూర్వక కృతజ్ఞతలు.

గ్రంథ సంకేత వివరణ పట్టిక

సంఖ్య	గ్రంథసంకేతములు	గ్రంథనామములు	గ్రంథకర్తల నామములు
1.	అచ్చ. బా.	అచ్చతెలుఁగు భారవి	శ్రీరామకవి
2.	అచ్చ. రా.	అచ్చతెనుఁగు రామాయణము	కూచిమంచి తిమ్మకవి
	బాల.	బాలకాండము	
	అయో.	అయోధ్యకాండము	
	ఆర.	ఆరణ్యకాండము	
	కిష్కిం.	కిష్కింధాకాండము	
	సుం.	సుందరకాండము	
	యు.	యుద్ధకాండము	
3.	అధ్యా.	అధ్యాత్మ రామాయణము	నాగయమాత్యుడు
4.	అని.	అనిరుద్ధచరిత్రము	కనుపర్తి అబ్బయామాత్యుడు
5.	అహల్యా.	అహల్యా సంక్రందనము	సముఖము వేంకట కృష్ణప్ప నాయకుఁడు
6.	ఆం. క్రి. స్వ. మ. దీ.	ఆంధ్రక్రియా స్వరూప మణిదీపిక	విశ్వనాథ సత్యనారాయణ
7.	ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము	నుదురుపాటి వేంకనార్యుడు
8.	ఆం. శే.	ఆంధ్రనామ శేషము	అడిదము సూరకవి
8.	ఆము	ఆముక్తమాల్యద	శ్రీకృష్ణదేవరాయలు
10.	ఉ. రా.	ఉత్తర రామాయణము	కంకంటి పాపరాజు
11.	ఉ. హరి.	ఉత్తర హరివంశము	నాచన సోమనాథుడు
12.	ఉ. హరిశ్చ.	ఉత్తర హరిశ్చంద్రోపాఖ్యానము	తక్కెళ్లపాటి లింగన
13.	కకు.	కకుత్స్థ విజయము	మట్ల అనంతభూపాలుడు
14.	కవి.	కవిజన రంజనము	అడిదము సూరన్న
15.	కవిక.	కవికర్ణ రసాయనము	నృసింహకవి
16.	కవిరా.	కవిరాజ మనోరంజనము	కనుపర్తి అబ్బయామాత్యుడు
17.	కళా.	కళాపూర్ణోదయము	పింగళి సూరన్న
18.	కా.	కావ్యాలంకార సంగ్రహము	మూర్తి
19.	కాశీ.	కాశీఖండము	శ్రీనాథుడు
20.	కాళిందీ.	కాళిందీ కన్యాపరిణయము	అహోబలపతి
21.	కుచేల.	కుచేలోపాఖ్యానము	గట్టు ప్రభువు
22.	కువల.	కువలయాశ్వచరిత్రము	సవరము చిననారాయణ కవి
23.	కు. సం.	కుమార సంభవము	నన్నెచోడుఁడు
24.	ఘటికా.	ఘటికాచలమహాత్మ్యము	తెనాలి రామకృష్ణుడు
25.	చంద్ర.	చంద్రభాను చరిత్రము	మల్లన
26.	చంద్ర. వి.	చంద్ర రేఖా విలాపము	కూచిమంచి జగ్గకవి
27.	చంద్రా.	చంద్రాంగద చరిత్రము	పైఁడిమఱ్ఱి వేంకటపతి
28.	చంద్రిక.	చంద్రికాపరిణయము	సురభి మాధవరావు
29.	చిత్రభా.	చిత్రభారతము	చరోగొండ ధర్మన్న
30.	జాహ్నవీ.	జహ్నవీ మహాత్మ్యము	ఏనుఁగు లక్ష్మణ కవి
31.	జైమి.	జైమిని భారతము	పినవీరభద్రుఁడు
32.	తె. అ. ని.	తెలుగు అకాడెమీ నిఘంటువు	సంపాదకులు
33.	తె. వ్యు. కో.	తెలుగు వ్యుత్పత్తి కోశము	(సం.) లకంసాని చక్రధర రావు

34.	దశకు.	దశకుమార చరిత్రము	కేతన
35.	దశా.	దశావతార చరిత్రము	ధరణిదేవుల రామయామాత్యుఁడు
36.	ద్వా.	సింహాసనద్వాత్రింశిక	కొఱవి గోపరాజు
37.	ద్వి. పరము.	ద్విపద పరమయోగి విలాసము	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు
38.	ధనాభి.	ధనాభిరామము	సూరన
39.	న. జి. ప. కో.	నల్లగొండ జిల్లా పదకోశము	రవ్వా శ్రీహరి
40.	నవ.	నవనాథోపాఖ్యానము	గౌరన
41.	నిర్వ.	నిర్వచనోత్తర రామాయణము	తిక్కన సోమయాజి
42.	నీలా.	నీలాసుందరీ పరిణయము	కూచిమంచి తిమ్మకవి
43.	నైష.	శృంగారనైషధము	శ్రీనాథుఁడు
44.	పండితా.	పండితారాధ్య చరిత్రము	పాల్కురికి సోమనాథుఁడు
45.	పర.	పరమయోగివిలాసము	తిమ్మభూవరుఁడు
46.	పాంచా.	పాంచాలీ పరిణయము	కాకమాని మూర్తికవి
47.	పాండు.	పాండురంగ మహాత్మ్యము	తెనాలి రామకృష్ణుఁడు
48.	పారి.	పారిజాతాపహరణము	నంది తిమ్మన్న
49.	పార్వ.	పార్వతీ పరిణయము	కోటి శ్రీరాయ రఘునాథ తొండమాన్ మహీభూపాలుఁడు
50.	పి. శకుం.	శకుంతలా పరిణయము	పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు
51.	పు.	పురూరవశ్చరిత్రము	అబ్బయ
52.	పె. శకుం.	శకుంతలా పరిణయము	పెద్దాడ నాగరాజు
53.	ప్రబంధ.	ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయ విలాసము	గణపవరపు వేంకటకవి
54.	ప్రభా.	ప్రభావతీ ప్రద్యుమ్నము	పింగళి సూరన్న
55.	భల్లా.	భల్లాణ చరిత్రము	వాలేశ్వరుఁడు
56.	బస. పు.	బసవపురాణము	పాల్కురికి సోమన
57.	బహు.	బహుళాశ్వచరిత్రము	దామరల వేంగళభూపాలుఁడు
58.	భాగ.	భాగవతము	బమ్మెర పోతరాజు
59.	భార.	భారతము	కవిత్రయము (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగడ.)

ఆది. ఆదిపర్వము
సభా. సభాపర్వము
ఆర. ఆరణ్యపర్వము
విరా. విరాటపర్వము
ఉద్యో. ఉద్యోగపర్వము
భీష్మ. భీష్మపర్వము
ద్రో. ద్రోణపర్వము
కర్ణ. కర్ణపర్వము
శల్య. శల్యపర్వము
సౌ. సౌప్తికపర్వము
స్త్రీ. స్త్రీపర్వము
శాం. శాంతిపర్వము
ఆను. ఆనుశాసనికపర్వము

		అశ్వ. అశ్వమేధికపర్వము	
		ఆశ్ర. ఆశ్రమవాసపర్వము	
		మౌ. మౌసలపర్వము	
		మహా. మహాప్రస్థానికపర్వము	
		స్వ. స్వర్గారోహణపర్వము	
60.	భీ.	భీమేశ్వర పురాణము	శ్రీనాథుఁడు
61.	భోజరా.	భోజరాజీయము	అనంతమాత్యుడు
62.	భోజసుతా.	భోజసుతాపరిణయము	కోటీశ్వరకవి
63.	మనుచ.	మనుచరిత్రము	అల్లసాని పెద్దన
64.	మార్క.	మార్కండేయపురాణము	మారన
65.	ముకుంద.	ముకుంద విలాసము	కాణాదము పెద్దన
66.	మృ. వి.	మృత్యుంజయ విలాసము	గోఁగులపాటి కూర్మనాథుఁడు
67.	మై.	మైరావణ చరిత్రము	మాదయ
68.	య. యా.	యయాతి చరిత్రము	పొన్నిగంటి తెలగన
69.	రం. రా.	రంగనాథరామయణము	రంగనాథుఁడు
70.	రసిక.	రసికజనమనోభిరామము	కూచిమంచి తిమ్మకవి
71.	రాఘవ.	రాఘవపాండవీయము	పింగళి సూరన్న
72.	రాజ. వి.	రాజశేఖర విలాసము	కూచిమంచి తిమ్మకవి
73.	రాధికా.	రాధికాస్వాంతనము	ముద్దుపళని
74.	రామలిం.	రామలింగేశ్వరశతకము	అడిదము సూరన్న
76.	రామా.	రామాభ్యుదయము	అయ్యలరాజు రామభద్రుఁడు
76.	రా. వి.	రాజవాహన విజయము	కాకమాని మూర్తికవి
77.	రుక్మాం.	రుక్మాంగద చరిత్రము	మల్లన
78.	లక్ష్మీ.	లక్ష్మీనృసింహావతారము	ఎఱ్ఱాప్రెగడ
79.	వరాహ.	వరాహపురాణము	నంది మల్లయ, ఘంట సింగన్న
80.	వసు.	వసుచరిత్రము	రామరాజభూషణుఁడు
81.	వా.	వాసిష్ఠ రామాయణము	సింగనార్యుఁడు
82.	విక్ర.	విక్రమార్క చరిత్రము	జక్కన
83.	విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము	కేతన
84.	విజ.	విజయవిలాసము	చేమకూర వేంకట నాథుఁడు
85.	వి. పు.	విష్ణుపురాణము	వెన్నెలకంటి సూరన్న
86.	విప్ర.	విప్రనారాయణ చరిత్రము	చెదలవాడ మల్లయ
87.	విష్ణు	విష్ణుమాయావిలాసము	కంకంటి నారసింహరాజు
		పూ. పూర్వభాగము	
		ఉ. ఉత్తర భాగము	
88.	వీర.	వీరభద్రవిజయము	బమ్మెరపోతన
89.	వేం.	వేంకటేశ నిఘంటువు	గ్రంథకర్త పేరు తెలియదు
90.	వేం. పం.	పంచచంత్రము	వేంకట నాథుఁడు
91.	వేం. మా.	వేంకటాచల మహాత్మ్యము	తరిగొండ వెంకమ్మ
92.	వేమన.	వేమన శతకము	వేమనయోగి
93.	శశాం.	శశాంక విజయము	శేషము వేంకటపతి
94.	శ. ర.	శబ్దరత్నాకరము	బహుజనపల్లి సీతారామాచార్యులు
95.	శివ.	శివయోగ సారము	గణపతి దేవుఁడు

96.	శుక.	శుకసప్తశతి	కదిరీపతి నాయకుఁడు
97.	శ్రీరం.	శ్రీరంగమహత్త్వము	భైరవకవి
98.	శ్రీ. భా. ప.	శ్రీనాథ భాషా పరిశీలన	నేతి అనంతరామ శాస్త్రి
99.	శ్రీహరి.	శ్రీహరి నిఘంటువు	రవ్వా శ్రీహరి
100.	శేష.	శేషధర్మము	శ్రీనివాసకవి
101.	షో.	షోడశకుమార చరిత్రము	ఎల్లన
102.	సాంబో.	సాంబోపాఖ్యానము	రామరాజు రంగప్ప రాజు
103.	సారంగ.	సారంగధర చరిత్రము	చేమకూర వేంకటకవి
104.	సుద.	సుదక్షిణా పరిణయము	తెనాలి అన్నయ్య
105.	సు. శ.	సుమతి శతకము	బద్దెన
106.	సూ. ని.	సూర్యరాయాంధ్ర నిఘంటువు	సంపాదకులు
107.	స్వా.	స్వారోచిష మనుచరిత్ర	అల్లసాని పెద్దన
108.	హంస.	హంసవింశతి	అయ్యలరాజు నారాయణామాత్యుఁడు
109.	హర.	హరవిలాసము	శ్రీనాథుఁడు
110.	హరి.	హరివంశము పూ- పూర్వభాగము ఉ- ఉత్తరభాగము	ఎఱ్ఱా ప్రెగడ
111.	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము	శంకరకవి
112.	హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము (ద్విపద)	గౌరన

సంకేతాక్షరాలు

భా. భావార్థకము
వ్య. భా. వ్యతిరేక భావార్థకము
క్త్వా. క్త్వార్థకము
వ్య. క్త్వా. వ్యతిరేక క్త్వార్థకము
తు. తుమున్నదర్థకము
చే. చేదర్థకము
ఆ. ఆనంతర్యార్థకము
శ. శత్రర్థకము
తృ. తృవర్ణకార్థకము
వ. వర్తమానార్థకము
భ. భవిష్యదర్థకము
భూ. భూతర్థకము
వ్య. తృ. వ్యతిరేక తృవర్ణకార్థకము
దే. దేశ్యము
స. సకర్మకము
క్రి. క్రియ
వై. వైకృతము
అ. అకర్మకము
గ్రా. గ్రామ్యము
వి. విశేష్యము
ఉ. ఉర్దూ
అన్య. అన్యదేశ్యము
హిం. హిందీ
ప్రే. ప్రేరణార్థకము
అ. అచ్చు
హ. హల్లు

వేసే ప్రతి అడుగుకీ ఆసరాగా నిలిచిన
అమ్మకు ..... వినమ్రంగా!

విషయసూచిక

	పు. సం.
1. ఉపోద్ఘాతం	1
1. 0. భాష	1
1. 1. పదజాల పరిచయం	1
1. 2. కృత్ నిర్వచనం	1
1. 3. డుఇ్ ప్రత్యయాలు	1
1. 4. వ్యాకర్తలు - కృత్ప్రత్యయాలు	1
1. 4. 0. ఆంధ్రకౌముది	1
1. 4. 1. నారాయణీయాంధ్ర వ్యాకరణము	2
1. 4. 2. బాలవ్యాకరణము	2
1. 4. 3. ప్రౌఢవ్యాకరణము	2
1. 4. 4. ముక్తలక్షణకౌముది	2
1. 4. 5. వ్యావహారిక భాషా వ్యాకరణం	2
1. 4. 6. పూర్వపరిశోధనలు	3
1. 5. ధాతువులు - వైవిధ్యం	3
1. 6. కృత్ప్రత్యయాల వర్గీకరణ	3
1. 7. కృదంతాలు	4
1. 8. మూల ధాతువుల్లో జరిగిన మార్పులు	4
2. నామకృదంతాలు	6
2. 0. -అ/ము (గీఱ్వాదులు/తిరియ్వాదులు)	6
2. 1. -అంకి	21
2. 2. -అంద/ము	21
2. 3. -అక/ము (మూఱ్వాదులు)	21
2. 4. -అట/ము	26
2. 5. -అటి	27
2. 6. -అడ/ము	27
2. 7. -అడి	29
2. 8. -అత	31
2. 9. -అన/ము	31
2. 10. -అర/ము	32
2. 11. -అఱు	33
2. 12. -అలి	33
2. 13. -అవ	35
2. 14. -అవు (వడి ప్రభృతులు)	35
2. 15. -అస/ము	37
2. 16. -అసు	39
2. 17. -ఇ (వడి ప్రభృతులు)	39

2. 18. -ఇక (అంజ్వాదులు) 45
2. 19. -ఇకి (కోర్వాదులు) 57
2. 20. -ఇగ 59
2. 21. -ఇడి 59
2. 22. -ఇణి 61
2. 23. -ఇత/ము 61
2. 24. -ఇతి 62
2. 25. -ఇద/ము 62
2. 26. -ఇది 63
2. 27. -ఇమి (కలుగ్వాదులు) 63
2. 28. -ఇలి 66
2. 29. -ఇవ/ము 67
2. 30. -ఇవు 67
2. 31. -ఇస 68
2. 32. -ఉ (అడుక్వాదులు) 68
2. 33. -ఎన 125
2. 34. -ఎస/ము 127
2. 35. -క (అలుగ్వాదులు) 127
2. 36. -కడ 132
2. 37. -కని 133
2. 38. -కలి (వడి ప్రభృతులు) 133
2. 39. -కి 133
2. 40. -కు 134
2. 41. -కువ (అడంగ్వాదులు) 134
2. 42. -కోలు 138
2. 43. -గడ (చేర్వాదులు) 140
2. 44. -గర 143
2. 45. -గి/వి 143
2. 46. -గు 143
2. 47. -ట (పాడ్వాదులు) 144
2. 48. -టు (పడ్వాదులు) 147
2. 49. -డు (ఆఱ్వాదులు) 149
2. 50. -తజ్ (చేయ్వాదులు) 162
2. 51. -త (ఆవులించు) 168
2. 52. -దల 169
2. 53. -ది 172
2. 54. -నజి (అప్పాదులు) 172
2. 55. -ప 173

2. 56. -పి 174
2. 57. -పు (మాయ్వాదులు) 174
2. 58. -పుర/ము 188
2. 59. -బడి (ఏల్వాదులు) 189
2. 60. -మతి 192
2. 61. -మర 192
2. 62. -వ 192
2. 63. -వడి (వడి ప్రభృతులు) 194
2. 64. -వి (వడి ప్రభృతులు) 194
2. 65. -వు (మన్వాదులు) 195
2. 66. -సలి 199
2. 67. -సు 199
3. 0. అవ్యయ కృదంతాలు - తెలుగు ధాతువుల నుంచి ఏర్పడిన కృదంతాలు 200
4. 0. --- తెలుగు శబ్దాలపై -ఇంచు చేరిన రూపాల ఆధారంగా ఏర్పడిన కృదంతాలు 431
5. 0. --- సంస్కృత శబ్దాలపై-ఇంచు చేరిన రూపాల ఆధారంగా ఏర్పడినకృదంతాలు 646
6. 0. --- అన్యదేశ్యాలపై -ఇంచు చేరిన రూపాల ఆధారంగా ఏర్పడిన కృదంతాలు 852
7. 0. శబ్దపల్లవాలు 871
ఉపసంహారం 878
ఉపయుక్తగ్రంథాలు(తెలుగు)
ఉపయుక్తగ్రంథాలు(ఆంగ్లము)

ఉపయుక్త గ్రంథ సూచి (తెలుగు)

1. అనంతరామ శాస్త్రి, నేతి. శ్రీనాథ భాషాపరిశీలన. గుంటూరు: అరుణా పబ్లికేషన్సు, 1982.
2. అళహసింగరాచార్యులు, కండ్లకుంట. ఆంధ్రమహాభారతంలో కృత్-తద్ధిత ప్రయోగముల విశ్లేషణ. హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, 1989.
3. ఈశ్వరదత్తు, కుందూరి. శాసనశబ్ద కోశము. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, 1967.
4. ఉషాదేవి, ఎ. ధ్వన్యనుకరణ పదకోశం. హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2001.
5. కృష్ణమూర్తి, భద్రిరాజు (సం.) మాండలిక వృత్తిపదకోశం. 1, 2, భాగాలు, హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, 1962, 1971.
6. --------- (సం.) తెలుగు భాషాచరిత్ర. హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2004.
7. ---------- భాషా సమాజం సంస్కృతి. హైదరాబాదు: నీల్‌కమల్ పబ్లికేషన్సు, 2004.
8. కేతన, మూలఘటిక. ఆంధ్రభాషాభూషణము. మద్రాసు: వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1949.
9. గురుమూర్తి శాస్త్రి, రావిపాటి. తెలుగు వ్యాకరణము.
10. చంద్రశేఖర రెడ్డి, డి. మనభాష. హైదరాబాదు: మీడియా హౌజ్ పబ్లికేషన్సు, 2003.
11. చక్రధరరావు, లకంసాని (సం.) తెలుగు వ్యుత్పత్తి కోశము. (1-8 సంపుటాలు), విశాఖపట్టణం: ఆంధ్రాయూనివర్సిటీ, 1978, 1981, 1981, 1985, 1987, 1987, 1989, 1995.
12. చిన్నయసూరి, పరవస్తు. బాలవ్యాకరణము. మద్రాసు: వావిళ్ల రామస్వామి శాస్త్రులు ఆండ్ సన్స్, 1950.
13. దొణప్ప, తూమాటి. వైకృత పదస్వరూప నిరూపణము. హైదరాబాదు: పద్మావతి ఆర్టు ప్రింటర్సు, 1987.
14. నరసింహారెడ్డి, పి. ఆముక్తమాల్యద పదప్రయోగసూచిక. హైదరాబాదు: ఏ. పి. సాహిత్య అకాడెమీ, 1984.
15. నారాయణరావు, చిలుకూరి. ఆంధ్రభాషాచరిత్రము. (1, 2. సంపుటాలు). వాల్తేరు: ఆంధ్రవిశ్వకళా పరిషత్తు, 1937.
16. పురుషోత్తం, బొడ్డుపల్లి. తెనుగు వ్యాకరణ వికాసము. గుంటూరు: శ్రీగిరిజా ప్రచురణలు, 1969.
17. మహదేవ శాస్త్రి, కోరాడ. వ్యాకరణ దీపిక. విజయవాడ: గంగాధర పబ్లికేషన్సు, 1987.
18. ---------- తెలుగు దేశ్య వ్యుత్పత్తి నిఘంటువు. కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం, 2003.
19. రాజు, ఎన్, ఎస్. నడుపల్లి పాఠశాల నిఘంటువు. హైదరాబాదు: తెలుగు భాషా చైతన్య సమితి, 2005.
20. రాజేశ్వర శర్మ, అమరేశం. ఆంధ్రవ్యాకరణ వికాసము. 1, 2. సంపుటాలు) కామారెడ్డి: ప్రాచ్య విద్యాపరిషత్తు, 1977.
21. రాధాకృష్ణ, గాలి. తెలుగులో రూప నిష్పత్తి రకాలు. తెలుగు, ఏప్రిల్, 1990.
22. ---------- తెలుగులో కృద్రూప నిర్మాణం. తెలుగు, ఆగస్టు, 1990.
23. ---------- తెలుగులో శబ్ద పల్లవ క్రియారూప నిర్మాణం. తెలుగు, ఆగస్టు, 1995.
24. ---------- తెలుగులో ఇంచు/ఇల్లు ప్రత్యయాత్మక క్రియారూప నిర్మాణం. తెలుగు, జనవరి, 1996.
25. రాధాకృష్ణ, బూదరాజు. వ్యావహారిక భాషా వికాసం. విజయవాడ: విశాలాంధ్ర ప్రచురణాలయం, 1972.
26. రామనరసింహం, పరిమి. (సం.) తెలుగులో తొలితరం పరిశోధకులు (జాతీయ సదస్సు పత్రాలు). (అముద్రితం), హైదరాబాదు విశ్వవిద్యాలయం, 2005.

27. రామకృష్ణారావు, అబ్బూరి. వేంకటావధాని, దివాకర్ల. (సం.) నన్నయ పదప్రయోగకోశము. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, 1960.
28. ---------- కృష్ణమూర్తి, భద్రిరాజు. వేంకటావధాని, దివాకర్ల. తిక్కన పదప్రయోగకోశము. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, 1971.
29. రామకృష్ణారవు, వంతరాం. ముక్తలక్షణకౌముది.
30. రామబ్రహ్మం, బేతవోలు. తెలుగు వ్యాకరణాలపై సంస్కృత ప్రాకృత వ్యాకరణాల ప్రభావం.
31. రామారావు, చేకూరి. తెలుగు వాక్యం, హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ, 1975.
32. ---------- తెలుగులో వెలుగులు. హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, 1982.
33. ---------- భాషాంతరంగం (భాషానిర్మాణ వ్యాసాలు). హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2000.
34. ---------- భాషాపరివేషం. ఖమ్మం: సాహితీ స్రవంతి, 2003.
35. లక్ష్మీపతి శాస్త్రి, శ్రీపాద. వేంకటేశ్వర్లు, బులుసు. లక్ష్మీ నారాయణ శాస్త్రి, వేదము. వావిళ్ల నిఘంటువు. (1-4.సంపుటాలు) మద్రాసు: వావిళ్లరామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1951.
36. లలిత, జి. తెలుగు వ్యాకరణముల చరిత్ర. మద్రాసు: వెలగపూడి ఫౌండేషన్, 1996.
37. వీరభద్రయ్య, ముదిగొండ. (సం.) తెలుగు వ్యాకరణం-భాష. (విద్వద్గోష్ఠి పత్రాలు) హైదరాబాదు: విశ్వవిద్యాలయం, 2002.
38. వెంకటేశ్వర్లు, వజ్ఝల. ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం. విశాఖపట్టణం: 1982.
39. వేంకట రమణ శాస్త్రి, దువ్వూరి. రమణీయము. వాల్తేరు: ఆంధ్రాయూనివర్సిటీ, 1964.
40. శ్రీహరి, రవ్వా. నల్లగొండ జిల్లా మాండలీక పదకోశం. హైదరాబాదు: పతంజలీ పబ్లికేషన్స్, 1986.
41. ---------- శ్రీహరి నిఘంటువు. (సూర్యరాయాంధ్ర నిఘంటు శేషం) కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం, 2004.
42. సీతారామాచార్యులు, బహుజనపల్లి. ప్రౌఢవ్యాకరణము (త్రిలింగ లక్షణ శేషము) మద్రాసు: వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1947.
43. ---------- శబ్దరత్నాకరము. మద్రాసు: మద్రాసు స్కూల్ అండ్ లిటరేచర్ సొసైటీ, 1958.
44. సుబ్బారాయుడు, మహకాళి. శబ్దార్థచంద్రిక. కర్నూలు: బాలసరస్వతి బుక్ డిపో, 2003.
45. సుబ్రహ్మణ్యం, పి. ఎస్. ద్రావిడ భాషలు. హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2006.
46. ---------- ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు. హైదరాబాదు: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2004.
47. సోమయాజి, జి. జె. ఆంధ్రభాషా వికాసము. వాల్తేరు: ఆంధ్రవిశ్వకళా పరిషత్తు, 1947.

BIBLIOGRAPHY (English)

1. Block Bernard, & Tragor L. George. Outline of Linguistic Analysis. Baltimore: Linguistic Society of America. 1942.

2. Brown, C. P. A Telugu - English Dictionary. madras: Society For Promoting Christian Knowledge, 1930

3. Burrow, T. Emeneau, M. B. A Dravidian Etymolagical Dictionary. Newyork: Clarendon Press Oxford, 1984.

4. Cambell, A. D. A Grammar Of The Teloogoo Language. (3rd Ed.) Madras: Asian Educational Services, 1991.

5. Caldwell, R. A comparative Grammar Of The Dravidian or South Indian Family Of LAnguages.(3rd Ed. Reprinted 1936) Madras: University Of Madras.

6. Krishnamurti, Bh. Telugu Verbal Bases: A Comparative and Descriptive Study. Berkely: University Of California Press, 1961.

7. ----------. Gwynn, J. P. L. A Grammar Of Modern Telugu. New Delhi: Oxford University Press, 1985.

8. ----------. Comparative Dravidian Linguistics. Oxford UniversitY Press, 2001.

9. ----------. The Dravidian Languages. Cambridge: Cambridge University Press, 2003.

10. Mahadeva Sastry, K. Historical Grammar Of Telugu. Tirupati: S.V.University, 1966.

11. Narasimha Reddy, P. Linguistic Study Of Amuktamalyada. Tirupati: Srinivasa murali Publications, 1987.

12. Ranganadhacaryulu, K. K. A Historical Grammar Of Inscriptional Telugu (From 1401AD To 1900AD). Hyderabad: Osmania Univaersity, 1978.

13. Reddy, G. N. A Study Of Telugu Semantics. Tirupati: S.V. University, 1966.

14. Sambasiva Rao, Gali. A Comparative Study Of Dravidian Noun Derivations. India: Gali sambasiva Rao, 1973.

15. Subrahmanyam, G. Verb Morphology Tikkana's Language. Tirupati: S.V. University, 1981.

మొదటి అధ్యాయం

ఉపోద్ఘాతం

1. ఉపోద్ఘాతం 'తెలుగు కృదంతాలు - ఒక అధ్యయనం' అనేది ప్రస్తుత పరిశోధనాంశం. తెలుగులో ఉన్న కృదంతాలను వెలికితీసే లక్ష్యంతో ఈ పరిశోధన కొనసాగింది. చిన్నయ సూరి బాలవ్యాకరణం క్రియాపరిచ్ఛేదంలో 15 ప్రత్యయాలను, కృదంత పరిచ్ఛేదంలో 24 ప్రత్యయాలను పేర్కొన్నారు. ప్రౌఢవ్యాకరణం (త్రిలిఙ్గలక్షణశేషం)లో బహుజనపల్లి సీతారామాచార్యులు 7 ప్రత్యయాలను ఉదాహరించారు. ఇవి కాక వ్యాకర్తలు గుర్తించనివి ఈ అంశంలో ఇంతకు ముందు పరిశోధన సాగించిన పరిశోధకులు గుర్తించినవి కొన్ని కనిపిస్తున్నాయి. ఇంకా కృదంతాలుగా పరిగణించదగినవి కూడా భాషలో కొన్ని ఉంటే ఉండవచ్చు. వాటిని కూడా గుర్తించి వెలికి తీయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు గుర్తించిన ప్రత్యయాల ఆధారంగానే ఈ పరిశోధన నడిచింది.

1. 0. భాష భాష నిర్వ్యాజ వాక్సంకేతాలతో కూడుకొన్న ప్రక్రియ. ఇది సమాజంలోని సభ్యులు పరస్పరం సహకరించుకోవడానికి ఏర్పాటు చేసుకొన్న ఒక వ్యవస్థ. ఇది "A language is a System of arbitrary vocal symbols by means of which a social group co operations" అనే ఆంగ్ల నిర్వచనానికి తెలుగు సేత. (Block Bernard, & Tragor L. George:1942)

1. 1. భాషలోని పదజాలం నామవాచకాలు, సర్వనామాలు, క్రియలు, విశేషణాలు, అవ్యయాలు, క్రియావిశేష్యాలు, క్రియాజన్య విశేషణాలు అనే విధంగా వర్గీకరించవచ్చు. క్రియల నుంచి ఏర్పడిన విశేష్యా (కృదంతా) ల గురించి ఈ పరిశోధన చర్చిస్తుంది.

1. 2. కృత్ నిర్వచనం క్రియా ధాతువుల మీద చేరే డుఞ్- భిన్న ప్రత్యయాలను కృత్ప్రత్యయాలుగా బాలవ్యాకర్త సూత్రీకరించారు. కృత్తులు అంతమందుగల పదాలు కృదంతాలు. క్రియాపదాన్ని నామవాచకంగా మార్చడానికి ఆయా ధాతువులపై చేరే -క, -ఇమి, -ట వంటి ప్రత్యయాలకు కృత్తులని పేరు. ఉదా. మొలచు + క = మొలక ; కలుగు +ఇమి = కలిమి ; ఆడు + ట = ఆట మొదలైనవి.

1.3. డుఞ్ ప్రత్యయాలు -డుఙ్, (ప్రథమ పురుష ఏకవచనం) -రు (ప్రథమ పురుష బహువచనం) -వు (మధ్యమ పురుష ఏకవచనం) -రు (మధ్యమ పురుష బహువచనం) -ను (ఉత్తమ పురుష ఏకవచనం) -ముఞ్ (ఉత్తమ పురుష బహువచనం). వీటికి భిన్నమైన ప్రత్యయాలు ధాతువులపై చేరి కృత్తులను నిష్పన్నం చేస్తాయి.

1. 4. వ్యాకర్తలు తెలుగు భాషకు పద్య రూపంలోనూ సూత్ర రూపంలోనూ వచ్చిన కొన్ని వ్యాకరణాలు కనిపిస్తున్నాయి. వీటిలో వ్యాకర్తలు కొన్ని కృత్ప్రత్యయాలను ప్రతిపాదించారు. గణపవరపు వేంకటకవి ఆంధ్రకౌముది రచించాడు. ఇందులో -అడ, -ఉట, -ఉడు -కి ప్రత్యయాలను కృత్తులుగా ప్రతిపాదించాడు. చర్ల నారాయణ శాస్త్రి నారాయాణీయాంధ్ర వ్యాకరణము రచించాడు. ఇందులో -అలి ప్రత్యయం కృత్తుగా చెప్పబడింది. పరవస్తు చిన్నయసూరి తెలుగు భాషకు సమగ్రమైన బాలవ్యాకరణం రచించారు. ఇందులో రెండు పరిచ్ఛేదాల్లో కృత్ప్రత్యయాలను సూరి ఉదాహరించారు. క్రియాపరిచ్ఛేదంలో 15 ప్రత్యయాలను, కృదంతపరిచ్ఛేదంలో 24 ప్రత్యయాలను పేర్కొన్నారు. బహుజనపల్లి సీతారామాచార్యులు ప్రౌఢవ్యాకరణం రచించారు. ఇందులో 7 ప్రత్యయాలను చెప్పారు. బాల, ప్రౌఢవ్యాకరణాలకు సులభ వ్యాకరణం రాసిన వంతరాం రామకృష్ణారావు ముక్తలక్షణకౌముది రచించారు. ఇందులో కొన్ని ప్రత్యయాలను వంతరాం ప్రతిపాదించారు. వడ్లమూడి గోపాలకృష్ణయ్య వ్యావహారిక భాషకు వ్యాకరణం రాశారు. ఈ గ్రంథంలో కొన్ని కృత్ప్రత్యయాలను పేర్కొన్నారు. కండ్లకుంట అళహసింగరాచార్యులు 'ఆంధ్రమహాభారతంలో కృత్-తద్ధిత ప్రయోగముల విశ్లేషణ' అనే అంశం మీద పరిశోధన చేశారు. ఈ గ్రంథంలో కొన్ని కృత్తులను ప్రతిపాదించారు. వ్యాకర్తలు, పరిశోధకులు ప్రతిపాదించిన కృత్తులను తెలుసుకొందాం.

1. 4. 0. ఆంధ్రకౌముది దీని కర్త గణపవరపు వేంకటకవి. ఈయన 17 శతాబ్దానికి చెందిన వాడు. ఇది పద్య రూపంలో ఉన్న వ్యాకరణ గ్రంథం. ఇందులో -అడ, -ఉట, -ఉడు అనే కృత్ ప్రత్యయాలను పేర్కొన్నాడు. కోరడము, కొసరడము శబ్దాలను -అడ ప్రత్యయం నుంచి సాధించి చూపించారు. తిరుగుడు,

పొదుగుడు వంటి శబ్దాలను -ఉడు ప్రత్యయాంతాలుగా చెప్పాడు. కాని వీటిని -డు ప్రత్యయాలుగానే చెప్పటం సముచితంగా ఉంటుంది. భావార్థక -ట ప్రత్యయమును -ఉట గా చూపించారు. 'దుక్కి' శబ్దము -కి ప్రత్యయాంతముగా ఆంధ్రకౌముది ప్రతిపాదించింది.

1. 4. 1. నారాయణీయాంధ్ర వ్యాకరణము దీని కర్త చర్ల నారాయణ శాస్త్రి. ఈయన మొత్తం 30 కృత్ప్రత్యయాలను ప్రతిపాదించాడు. ఇందులో ఒక్క -అలి ప్రత్యయం తప్ప మిగిలిన అన్ని ప్రత్యయాలు బాల, ప్రౌఢవ్యాకరణాల్లో ఉన్నవే.

1. 4. 2. బాలవ్యాకరణం దీని కర్త పరవస్తు చిన్నయసూరి. ప్రాచీన భాషకు లక్షణం చెప్పే ఈ వ్యాకరణం 1885వ సంవత్సరంలో వెలువడింది. ఇందులో చిన్నయసూరి రెండు పరిచ్ఛేదాల్లో కృత్ప్రత్యయాలను చెప్పారు. క్రియాపరిచ్ఛేదంలో బాలవ్యాకర్త చెప్పిన -ట, మిజి, -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్, -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి అనే 15 ప్రత్యయాలు అన్ని ధాతువులపై చేరతాయి. కృదంత పరిచ్ఛేదంలో చెప్పిన -క, -ఇమి, -తజ్, -కువ, -ట, -టు, -ప, -త, -పు, -ఇక, -నజి, -బడి, -గడ, -ఇకి, -వు, -అ, -అక, -డు, -ఉ, -వడి, -వి, -అవు, -ఇ, -కలి అనే 24 ప్రత్యయాలు కొన్ని నిర్దిష్ట ధాతువులకు మాత్రమే చేరతాయి.

1. 4. 3. ప్రౌఢవ్యాకరణం దీని కర్త బహుజనపల్లి సీతారామాచార్యులు. దీనిలో -వు, -ఇ, -ఇడి, -ఎన, -పుర, మతి, -వలి అనే 7 కృత్ప్రత్యయాలు కనిపిస్తున్నాయి. ఇవి నిర్దిష్ట ధాతువులకు మాత్రమే చేరతాయి.

1. 4. 4. ముక్తలక్షణకౌముది ఈ గ్రంథాన్ని రచించింది వంతరాం రామకృష్ణారావు. ఈయన బాల, ప్రౌఢవ్యాకరణాలకు వ్యాఖ్యానం రాశారు. వ్యాకర్తలు విడిచి పెట్టిన వ్యాకరణాంశాలను ముక్తలక్షణకౌముదిలో చర్చించారు. ఈ గ్రంథంలో కొన్ని కృత్ప్రత్యయాలను ఈయన ప్రతిపాదించారు. అవి -అట (త్రవ్వటము), -అటి (ఓమటి), -అడ (కేరడము, ప్రేలడము, మెత్తడము, సోలడము), -అడి (రాయడి, ఒత్తడి), -అలి (కూడలి, పొంగలి), -ఇగ (నమ్మిగ), -అర (పొంగరము), -అస (వ్రాయసము), -ఇకి (ఉనికి) , -ఇత (పొగడిత), -ఇస (దోఁకిస), -ఉపు (పులుపు), -గర (విడుగర), -మర (విడుమర), -ట (నిట్ట), -దల (కూడూదల, తగులుదల, తాఁకుదల, తీఱుదల, మించుదల), -ది (విడిది), -నజి (వడ్డన), -ప (బడలు-బడప), -పిడి (దోఁపిడి, నుఱిపిడి, రాచు....రాపిడి, రాయు.....రాపిడి), -వ (తెగువ, నిలువ, విలువ, గెలువము), -వు (తెలివు, తాలువు/తాల్పు), -వర (కలవరము, నిలువరము), -సు (సొగసు, పులుసు, బిఱుసు) అనే 24 కృత్ప్రత్యయాలను గుర్తించారు.

ఇందులో కొన్ని బాలవ్యాకర్త చెప్పిన ప్రత్యయాలు కూడా కనిపిస్తున్నాయి. -ఇకి, నజి, -ట, అనే ప్రత్యయాలు బాలవ్యాకర్త చెప్పినవే. -వు ప్రత్యయం బాల, ప్రౌఢవ్యాకరణాలు రెండూ చెప్పాయి. ప్రౌఢవ్యాకర్త 'రాయున కిడి వర్ణకంబు నగు' (ప్రౌఢ. కృ. 2) అని చెప్పిన -ఇడి ప్రత్యయం వంతరాం -పిడి ప్రత్యయంగా చూపించారు. ఇక్కడ -పిడి ని ప్రత్యయంగా కాక -ఇడి ని మాత్రమే ప్రత్యయం గ్రహించి -ప ఆదేశంగా చెబితే సరిపోతుంది. -ఉపు ప్రత్యయంగా చెప్పి పులుపు శబ్దాన్ని ఉదాహరించారు. ఇది -పు ప్రత్యయంగా చెప్పడానికి అవకాశం కనిపిస్తోంది. పులియు ధాతువు మీద -పు ప్రత్యయం చేరి పులుపు శబ్దం నిష్పన్న మైంది. -లి లోని -ఇవర్ణం స్వరసమత వల్ల ఉవర్ణంగా మారింది. -వర ప్రత్యయాన్ని చెప్పి కలవరము, నిలువరము శబ్దాలను ఉదాహరించారు. కాని వీటిని -అర ప్రత్యయాంతాలుగానే చూపించి -వ ఆదేశంగా చెబితే బాగుంటుంది. బడలు ధాతువుపై -ప ప్రత్యయం చేరి బడప శబ్దం నిష్పన్న మైనట్లు చూపించారు. ఇలాంటి వాటిని విచారించాల్సిన అవసరం ఉంది.

1. 4. 5. వ్యావహారిక భాషా వ్యాకరణం "డా. వడ్లమూడి గోపాల కృష్ణయ్య వ్యావహారిక భాషకు వ్యాకరణము రచించినాడు. దీనిలో కృదంత పరిచ్ఛేదం కూడా చెప్పబడింది. కృదంత పరిచ్ఛేదములో మొత్తం 38 కృత్ప్రత్యయాలు నిరూపితాలయినాయి. దీనిలో వ్యావహారిక ప్రయోగాలే కాక ప్రాచీన కవుల గ్రాంథిక రూపాలకు కూడా లక్షణాలు చెప్పబ్బడ్డాయి. అలుక, కలిమి, అడంకువ, ఆవులింత, వంటి పూర్వలాక్షణికులు చెప్పిన ప్రయోగాలకు పొలపం, మారకం, వడ్డన, తిరుగలి, నిలవ, అలక వంటి వ్యావహారిక రూపాలకు కూడ దీనిలో లక్షణము చెప్పబడినది. బాలవ్యాకరణాదుల్లో చెప్పిన

ప్రత్యయాలన్నిటినీ మళ్లీ వ్యావహారిక భాషా వ్యాకరణంలో చెప్పినారు శ్రీ గోపాలకృష్ణయ్య. అదనంగా కేవల వ్యావహారిక రూపాలకే చెప్పినవి -ప, -అక, -అన, వడి, -డు -ఇలి మాత్రమున్నాయి. వీటికి లక్షా ్యలుగా పొలపం, మారకం, వడ్డన, కొలువడి, ఎగుడు, అంకిలి వంటి రూపాలు చూపబడ్డాయి. ప్రాచీన కవి ప్రయోగాలతో పాటు వ్యావహారిక రూపాలకు గూడా లక్షణాలు చెప్పటం దీనిలోని విశేషము. నిలువ, అలుక, తునుక, మొదలగు శబ్దాల ఉకారానికి అకారం విధించి నిలవ, అలక, తునక వంటి వాడుకలోని శబ్దాలకు నిష్పత్తి చెప్పబడినది. 'తగ్గు' ధాతువుకు వ ప్రత్యయం పరమైనప్పుడు గకారానికి కకారం ఆదేశం చెప్పి 'తక్కువ' అనే రూపాన్ని సాధించాడు. కొన్ని విశేషాలీ విధంగా చెప్పి ''ఇతరాలు, విశేషాలు శిష్టజన వ్యవహారంలోంచి తెల్సుకోవాలి'', అని ప్రకరణం ముగించబడింది''. (అళహసింగరాచార్యులు. 1989 ; 65-66).

ఇందులో కూడా నిజానికి కొత్త ప్రత్యయాలు చెప్పినట్లు అనిపించటం లేదు. ఎందుకంటే -అక ప్రత్యయం బాలవ్యాకర్త చెప్పిందే. ('అక వర్ణకంబు మాఱ్వాదుల కగు' బా. వ్యా. కృ. 19). 'అప్పాదులకు నజి అగు'(బా. వ్యా. కృ. 13) అని -నజి ప్రత్యయాన్ని బాలవ్యాకర్త చెబితే దాన్ని -అన ప్రత్యయంగా చూపించారు వడ్లమూడి గోపాల కృష్ణయ్య. ఇంకా -వడి, -డు, -ప ప్రత్యయాలు కూడా బాలవ్యాకర్త చెప్పినవే. అదనంగా ఇందులో కనిపించేది ఒక్క -ఇలి ప్రత్యయం మాత్రమే.

1. 4. 6. డా. కండ్లకుంట అళహసింగరాచార్యులు ఈయన 'ఆంధ్ర మహాభారతములో కృత్-తద్ధిత ప్రయోగముల విశ్లేషణము' అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకొన్నారు. ఈ గ్రంథంలో ఇతర లాక్షణికులు పేర్కొనని కొన్ని కృత్ప్రత్యయాలను ఈయన ప్రతిపాదించారు. ఆ ప్రత్యయాలు -అఱు, -ఇద, -ఇది, -ఇవ, కని, -కు, కోలు, -గి, -ము, -సలి. (అళహసింగరాచార్యులు ; 1989 ; 85-90)

1. 5. ధాతువులు - వైవిధ్యం ఎలాంటి ప్రత్యయం చేరని ఆడు వంటి రూపాలు. దేశ్య శబ్దాలపై -ఇంచు ప్రత్యయం చేరిన అంకించు వంటి రూపాలు. సంస్కృత శబ్దాలపై -ఇంచు చేరిన ఆదేశించు వంటి రూపాలు. ఇక్కడ -ఇంచు దేశ్య ప్రత్యయం కాబట్టి ఆదేశించును కూడా దేశ్య ధాతువుగానే తీసుకోవాల్సి ఉంటుంది. అన్యదేశ్యాలపై -ఇంచు ప్రత్యయం చేరిన దబాయించు వంటి రూపాలు. ఇవన్నీ కూడా దేశ్య ధాతువులుగానే పరిగణించబడతాయి. వీటి మీద కృత్ప్రత్యయాలు చేరి కృదంతాలు ఏర్పడతాయి. -ఇంచు చేరిన రూపాలపై కేవలం క్రియాపరిచ్ఛేదంలోని -ట వంటి భావార్థకాది 15 ప్రత్యయాలు చేరతాయి. అంతే కాకుండా ప్రేరణార్థంలో -ఇంచు చేరిన రూపాల నుంచి కూడా కృదంతాలను నిష్పన్నం చేసే అవకాశం ఉంటుంది.

1. 6. కృత్ ప్రత్యయాల వర్గీకరణ కృత్ప్రత్యయాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. క్రియాపరిచ్ఛేదంలో బాలవ్యాకర్త చెప్పిన -ట, మిజి, -ఇ, -కజి, -నుజి, -నన్, -డున్, -చున్, -ఎడి, -ఎడు, -0, -ఉన్న, -కలజి, -న, -నిజి అనే 15 ప్రత్యయాలు అన్ని ధాతువులపై చేరతాయి. కృదంత పరిచ్ఛేదంలో చెప్పిన -క, -ఇమి, -తజ్, -కువ, -ట, -టు, -ప, -త, -పు, -ఇక, -నజి, -బడి, -గడ, -ఇకి, -వు, -అ, -అక, -డు, -ఉ, -వడి, -వి, -అవు, -ఇ, -కలి అనే 24 ప్రత్యయాలు కొన్ని నిర్దిష్ట ధాతువులకు మాత్రమే చేరతాయి. క్రియాపరిచ్ఛేదం ప్రకారం -ట అనే భావార్థక ప్రత్యయం ఆడు ధాతువు మీద చేరితే ఆడుట అనే రూపం ఏర్పడుతుంది. ఇక్కడ ధాతువులో ఎలాంటి మార్పు లేదు. అదే కృదంత పరిచ్ఛేదం ప్రకారం -ట ప్రత్యయం ఆడు ధాతువు మీద చేరితే ఆట అనే కృదంతం (ఆడు నుంచి) నిష్పన్నమవుతుంది. ఇక్కడ ధాతువు (ఆడు)లో -డు లోపించి ఆట శబ్దం ఏర్పడింది. ఈ రెండు రూపాల్లోని వ్యత్యాసం పైన ఇచ్చిన ఉదాహరణల్లో గమనించవచ్చు. ప్రౌఢవ్యాకరణంలో -వు, -ఇ, -ఇడి, -ఎన, -పుర, మతి, -వలి అనే 7 కృత్ప్రత్యయాలు కనిపిస్తున్నాయి. ఇవి కూడా నిర్దిష్ట ధాతువులకు మాత్రమే చేరతాయి.

క్రియాపరిచ్ఛేదంలో చెప్పిన కృత్తులు ఏ అర్థంలో వస్తాయో బాలవ్యాకర్త చెప్పారు. కాని కృదంత పరిచ్ఛేదంలో చెప్పిన ప్రత్యయాలకు 'కృత్తులకు వక్ష్యమాణంబులకు భావ కర్తృ కర్మాద్యర్థంబులు మహాజన వ్యవహారానుసారిగా నెఱుంగునది' అని వివరణ ఇచ్చారు. కృదంత పరిచ్ఛేదంలో కొన్ని కృత్తులు కర్త్రర్థంలో, కొన్ని కర్మార్థంలో, కొన్ని భావార్థంలో వస్తాయి. వీటిని కవుల ప్రయోగానుసారంగా గుర్తించాలి.

-క, -కువ, -టు, -ప, -త, -పు, -ఇక, -నజి, -గడ, -ఇకి, -అక/ము, -డు, -ఉ, ప్రధానంగా భావార్థంలో వస్తున్నాయి. ఇందులో -పు ప్రత్యయం మోపు, కాపు, పూపులలో భావార్థంలోనూ, కర్త్రర్థంలోనూ వస్తున్నాయి. కోరు ధాతువుపై -ఇక ప్రత్యయం చేరి కోరిక అనే కృదంతం ఏర్పడింది. ఇందులో -ఇక భావార్థకంగాను, కర్మార్థకంగాను కనిపిస్తోంది. వీచు ధాతువుపై -నజి ప్రత్యయం చేరి వీవన అనే కృదంతం ఏర్పడింది. ఇందులో -నజి ప్రత్యయం భావార్థంలోను, కర్త్రర్థంలోను వచ్చింది. అద్దు ధాతువుపై -అక/ము ప్రత్యయం చేరి అద్దకము అనే కృదంతం ఏర్పడింది. ఇక్కడ -అక ప్రత్యయం భావార్థంలో, కర్మార్థంలో వచ్చింది. మాఱు ధాతువుపై -అక ప్రత్యయం చేరి మాఱకము అనే కృదంతం ఏర్పడింది. ఇక్కడ -అక/ము భావార్థంలో వచ్చింది. -తఙ్ ప్రత్యయం కొన్ని సందర్భాలలో కర్మార్థంలో వస్తోంది. ఉదా. చేయు-చేత, మేయు-మేత, వ్రాయు-వ్రాత, పూయు-పూత. పూచు-పూత ఇక్కడ పుష్పించుట అనే అర్థంలో -తఙ్ ప్రత్యయం కర్త్రర్థంలో వచ్చింది. -ట ప్రత్యయం ఆడు-ఆట, వండు-వంట అనే కృదంతాలలో కర్మార్థంలో వచ్చింది. ఊరు-ఊట, తేరు-తేట అనే కృదంతాలలో -ట ప్రత్యయం కర్త్రర్థంలో వచ్చింది. -వు ప్రత్యయం చేరి మను-మనువు, కొలుచు-కొలువు అనే కృదంతాలు ఏర్పడినాయి. ఇక్కడ -వు ప్రత్యయం కర్త్రర్థంలో, భావార్థంలో కనిపిస్తోంది. చచ్చు ధాతువుపై -వు ప్రత్యయం చేరి చావు అనే కృదంతం ఏర్పడింది. ఇక్కడ -వు ప్రత్యయం భావార్థంలో కనిపిస్తోంది. పూచు ధాతువుపై -వు ప్రత్యయం చేరి పూవు అనే కృదంతం ఏర్పడింది. ఇక్కడ -వు కర్త్రర్థంలో కనిపిస్తోంది. -అ ప్రత్యయం కొన్ని చోట్ల భావార్థంలో, కొన్ని చోట్ల కర్త్రర్థంలోను, కొన్ని చోట్ల కర్మార్థంలోను వస్తోంది. గీఱు ధాతువుపై -అ ప్రత్యయం చేరి గీఱ అనే కృదంతం ఏర్పడింది. ఇక్కడ -అ భావార్థంలో వచ్చింది. ఎండు-ఎండ, కాయు-కాయ, తునియు-తునియ అనే శబ్దాల్లో -అ కర్త్రర్థంలో కనిపిస్తోంది. మీటు ధాతువుపై -అ ప్రత్యయం చేరి మీట శబ్దం ఏర్పడింది. ఇక్కడ -అ కర్మార్థంలో చేరింది. చేయు ధాతువుపై -ఇ ప్రత్యయం చేరి చేయి అనే కృదంతం ఏర్పడింది. ఇక్కడ -ఇ కర్త్రర్థంలో వచ్చింది. వ్రాయు ధాతువుపై -ఇ ప్రత్యయం చేరి వ్రాయి అనే కృదంతం ఏర్పడింది. ఇందులో -ఇ కర్మార్థంలో కనిపిస్తోంది. విను, కను ధాతువులపై -కలి ప్రత్యయం చేరి వినుకలి, కనుకలి అనే కృదంతాలు ఏర్పడినాయి. వీటిలో -కలి భావార్థంలో వచ్చింది.

1. 7. కృదంతాలు కృదంతాలు నామపదాలు, అవ్యయాలు అని రెండు రకాలుగా ఉంటాయి. కర్తృ కర్మ భావాద్యర్థాలలో ఏర్పడిన కృత్ప్రత్యయాంతాలు నామపదాలు. వీటిపై ప్రథమాది విభక్తి ప్రత్యయాలు చేరతాయి. తక్కిన కృదంతాలు అవ్యయాలు. వీటిపై విభక్తులు చేరవు. చేరినా లోపిస్తాయి. ఉదా. వచ్చి, వచ్చినన్, వచ్చెడి మొ.నవి. కృత్ప్రత్యయాలను కర్తృ, కర్మ, భావార్థాలలో కవులు ప్రయోగించారు. ఏ ప్రత్యయం ఏ అర్థంలో ఉపయోగించబడిందో వ్యాకర్తలు చెప్పలేదు. క్రియాపరిచ్ఛేదంలోని ప్రత్యయాలు ఏ అర్థంలో వాడబడినాయో బాలవ్యాకర్త ఉదాహరించారు. కృదంత పరిచ్ఛేదంలో చెప్పిన కృత్ప్రత్యయాల ఆధారంగా ఏర్పడిన కృదంతాలు ఏ అర్థంలో ఉపయోగించారో కవుల ప్రయోగాలను అనుసరించి గ్రహించాలి. అవ్యయ కృదంతాలన్నీ క్రియాపరిచ్ఛేదంలోని ప్రత్యయాల ఆధారంగా ఏర్పడిన రూపాలే.

బాలవ్యాకర్త కృదంతపరిచ్ఛేదంలో చెప్పిన 24 ప్రత్యయాలు ప్రౌఢవ్యాకర్త చెప్పిన 7 ప్రత్యయాలు ఇతర వ్యాకర్తలు చెప్పిన ప్రత్యయాలను అకారాది క్రమంలో ఉంచి వాటి ఆధారంగా ఏర్పడిన కృదంతాలను ఉదాహరించాను. కృదంతాలకు ప్రాచీన కవుల ప్రయోగాలను చూపించాను. అవి ఏ అర్థంలో ఉపయోగించబడినాయో వివరించాను. అంటే కృత్తులు కర్తృ, కర్మ, భావాద్యర్థాలలో వస్తాయి. వాటిని కవులు ఏ అర్థంలో ఉపయోగించారో ప్రయోగాన్ని బట్టి గ్రహించాలి. అవసరమైన చోట చర్చ కూడా ఉంటుంది. ధాతువు- దాని మీద చేరే ప్రత్యయం దాని నుంచి ఏర్పడే కృదంతాలను నిష్పన్నం చేసి చూపించాను. ఆ ధాతువుకు మూల ధాతు రూపాన్ని చూపించి అది ఆధునిక తెలుగులో ఏవిధంగా మార్పు చెందిందో రూపసాధన చేసి చూపించాను. ఈ క్రమంలో భాషలో జరిగిన పరిణామలను చెప్పడానికి అవకాశం కలిగింది.

1. 8. మూల ధాతువుల్లో జరిగిన మార్పులు తెలుగు మూలద్రావిడ భాష నుంచి విడివడి ప్రత్యేక భాషగా మారే క్రమంలో ఎన్నో రకాల మార్పులు చోటు చేసుకొన్నాయి. ఈ మార్పులు దాదాపు

అన్ని ద్రావిడ భాషల్లో కనిపిస్తున్నాయి. వర్ణవ్యత్యయం (Metathesis), ఇ/ఎ ఉ/ఒ ల వినిమయం (Alternation Of i/e u/o), తాలవ్యీకరణం (మూలద్రావిడ భాషలోని పదాది ककారం అగ్రాచ్చు (ఇఈఎఏ)ల ముందు చకారంగా మారుతుంది. దీన్ని భాషాశాస్త్రం ప్రకారం తాలవ్యీకరణం (Palatalisation) అంటారు. ఇది తమిళ, మలయాళంలో ఒక రకంగాను తెలుగులో ఒక రకంగాను జరిగింది. తమిళ, మలయాళాల్లో ఇఈఎఏ ల తరువాత మూర్ధన్యేతర హల్లు ఉంటేనే తాలవ్యీకరణం జరుగుతుంది. కాని తెలుగులో అగ్రాచ్చుల తరువాత ఏ హల్లు ఉన్నా కూడా తాలవ్యీకరణం జరిగి తీరుతుంది.), పదాది చవర్ణ లోపం, మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం -ట్ (మూర్ధన్య నాద పార్శ్వక అంతస్థ ఊష్మం- Retraflex afraximate frictionless Continuant) తెలుగులో మార్పు చెందిన విధానం ఈ పరిశోధనలో చర్చకు వచ్చింది. ఈ విషయాలు ఇంతకు ముందే భాషాశాస్త్రవేత్తలు విపులంగా చర్చించారు. వాటిని ఈ గ్రంథంలో ఉపయోగించుకొన్నాను. దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగాను, టకారంగాను, తకారంగాను మారింది. ఈ విషయాలను గురించిన చర్చ కూడా సందర్భాన్ని బట్టి వస్తుంది. వర్ణసమీకరణం (Assimilation) కూడా తెలుగుకు ఒక ప్రత్యేక విషయంగా కనిపిస్తోంది. భిన్న వర్ణములు ఏకవర్ణమగుట వర్ణసమీకరణము. ఇందులో పూర్వ వర్ణం పరవర్ణంతో కాని పర వర్ణం పూర్వ వర్ణంతో కాని సమీకరణం చెందుతుంది. ఇవన్నీ ఒక ఎత్తయితే ధాతురూపమే నామవాచకంగా ఉన్నవి దాదాపు 360 వరకు కనిపిస్తున్నాయి. ఈ రూపాలకు క్రియార్థాన్ని, నామవాచకార్థాన్ని వాక్యంలోని ప్రయోగాన్నిబట్టి చెప్పటం జరిగింది. కవుల ప్రయోగాలు ఉన్న కృదంతాలకు ఉదాహరణలు చూడవచ్చు. అయితే కొన్ని కృదంతాలకు మాత్రం కవి ప్రయోగాలు దొరకటం లేదు.

ఈ అధ్యాయంలో ప్రధానంగా వ్యాకర్తలు ప్రతిపాదించిన కృత్తుల గురించి చర్చ జరిగింది.

రెండో అధ్యాయం

నామ కృదంతాలు

2. నామ కృదంతాలు ఈ అధ్యాయంలో కృత్తులు ధాతువుల మీద చేరి కృదంతాలనునిష్పన్నం చేసే విధానాన్ని గురించి చెప్పాను. కృదంతాలు ప్రాథమికంగా నామకృదంతాలు, అవ్యయకృదంతాలుగా ఉంటాయి. నామకృదంతాలు కృత్ప్రత్యయాలు (కృదంత పరిచ్ఛేదంలో చెప్పిన ప్రత్యయాలు) ధాతువులకు చేరటం వల్ల నిష్పన్నమవుతాయి. అవ్యయ కృదంతాలు క్రియాపరిచ్ఛేదంలో చెప్పిన ప్రత్యయాల ఆధారంగా ఏర్పడుతుంటాయి. ఇవి అన్ని రకాల ధాతువుల మీద చేరతాయి. నిర్దిష్ట ధాతువులకు చేరే కృత్ప్రత్యయాలు మొత్తం 68 వరకు కనిపిస్తున్నాయి. వీటి ఆధారంగా దాదాపు 1150 పైచిలుకు కృదంతాలు ఏర్పడుతున్నాయి. ప్రత్యయాలను అకారాదిక్రమంలో ఉంచి వాటి నుంచి నిష్పన్నమయిన కృదంతాలను కూడా అకారాదిక్రమంలో ఇచ్చాను. వాటిని కింద చూడవచ్చు. ధాతువు మూల రూపాన్ని చెప్పి అది ఆధునిక తెలుగులో ఏ విధంగా మార్పు చెందిందో రూపసాధన చేసి చూపించాను. ఇతర ద్రావిడ భాషల్లో ఆయా ధాతువులు ఎలా ఉన్నాయనేది DEDR లాంటి గ్రంథాల నుంచి స్వీకరించి చూపించాను. తమిళం, మలయాళం, కన్నడం వంటి సాహిత్య భాషలకు మాత్రమే దీన్ని పరిమితం చేశాను. కృత్తులు ఏ అర్థంలో వస్తాయో వ్యాకర్తలు చెప్పలేదు. కృదంతాలకు ప్రాచీన కవుల ప్రయోగాలను నిఘంటువుల నుంచి గ్రహించి, అవి ఏ అర్థంలో వాడబడినాయో వివరించాను. సహజంగా కృత్తులు కర్తృ, కర్మ, భావాద్యర్థాల్లో వస్తాయి. అవ్యయ కృదంతాలు క్రియాపరిచ్ఛేదంలోని ప్రత్యయాల ఆధారంగా ఏర్పడుతుంటాయి. ఇవి ఏ అర్థంలో వస్తాయనేది వ్యాకర్తే స్వయంగా తెలిపారు.

2. 0. -అ/ము

1. అడ్డము
2. ఈఁద
3. ఎండ
4. ఎడ
5. ఎన
6. ఒడ్డము
7. కట్ట
8. కడ
9. కలపము
10. కవ
11. కవ్వము
12. కాయ
13. కూటము
14. కొట్టము
15. గీఱ
16. గెలువము
17. చదియ
18. చాఁప
19. చిక్కము
20. చివ్వ
21. చుట్ట
22. చెంత
23. చెక్క
24. చెట్ట
25. చేఁద
26. జీర
27. జుట్టు
28. డొంక
29. తగులము
30. తిరిపము
31. తునియ
32. తూకము
33. తూర
34. తెర
35. తెల్లము
36. దొంగ
37. నంజ
38. నడ
39. నెల
40. పఱియ
41. పాయ
42. పిడుచ
43. పెన
44. పొంకము
45. పొంతము
46. పొగ
47. పొద
48. పొలపము
49. మట్టము
50. మాయము

51. మీట
52. మరిపము
53. మురియ
54. మూర
55. మొన
56. మొఱ
57. వగ
58. వట్టము
59. వడియము
60. వదర
61. వలిపము
62. వెచ్చ
63. వేసరము
64. వ్రయ్య
65. సొలపము

అడ్డు ధాతువుకు శ. ర. లో అడ్డగించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి అడ్డము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నిరోధము, చాటు, తాకట్టు, పూఁట అనే అర్థాలు ఉన్నాయి. "చ. అలిగిన భీమ ఫల్గునుల కడ్డము లేమి యేఱుంగుదు ....." (భార. ఉద్యో. 3. ఆ. 201.)

అడ్డు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఊఁదు ధాతువుకు శ. ర. లో వాఁచు, శంఖములోనగువానినూఁదు, నిప్పు మొదలగు వానినూఁదు, పట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం చేరి ఊఁద అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వాఁపు, ఈర్ష్య అనే అర్థాలు ఉన్నాయి.

ఊఁదు ధాతువుకు మూల ద్రావిడ భాషా ధాతురూపం ఉయ్- అనేది. దీనికి మూల మధ్య, మూల దక్షిణ ద్రావిడ భాషలో ఉయ్-న్త్/ఉయ్-త్ అనే అనే రూపాలు కనిపిస్తున్నాయి. ఉయ్-న్త్ ధాతువులోని హ్రస్వాచు దీర్ఘాచ్చుగా మారింది. -తకారం -దకారంగా మారింది. దాని మీద -ఉకారం చేరి వర్గపంచ మాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ఊందుగా మారింది. తర్వాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మార్పు చెందింది. అప్పుడు ఊఁదు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉయ్-న్త్->ఊయ్-న్త్->ఊయ్-న్ద్->ఊ-న్ద్->ఊ-న్ద్ఉ>ఊన్దు>ఊందు>ఊఁదు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 304)

తమిళం- ఊతు (ధా./నా. వా.); కన్నడం- ఊదు (ధా./నా. వా.); మలయాళం- ఊతుక (ధా.); ఊత్తు (నా.వా.) {DEDR- 741: P. NO. 72}

ఎండు ధాతువుకు శ. ర. లో తడియాఱు, నీరింకు, తపించు, శుష్కించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఎండ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సూర్య ప్రకాశము, ఆతపము అనే అర్థాలు ఉన్నాయి. "ఆ. వచ్చి రెండ కన్ను వాన కన్నును నెఱుంగని పురంధ్రులెల్ల . ..... అక్కురువృద్ధు ఁజూడ" (భార. ఆశ్ర. 1. ఆ. 143.) ఈ ఉదాహరణలో -అ ప్రత్యయం భావార్థకంగా కనిపిస్తోంది.

ఎండు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎల్-, ఎల్-త్- , ఎ-న్త్ అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఎన్-త్ ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. వర్గ పంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చింది. ఆ తరువాత శకటరేఫ డకారంగా మారింది. దానిపై -ఉ కారం చేరి ఎండు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఎన్-త్ -> ఎన్-ఱ్->ఎన్-డ్->ఎన్-డ్ఉ->ఎన్డు>ఎండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961, 306-07)

తమిళం- ఎన్డు (ధా.), ఎన్ట్ (నా. వా.) {DEDR- 869: P. NO.84}

ఎడయు ధాతువులోని -యు లోపించింది. మూలధాతువు ఇట్->ఎట్->ఎడ్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం స్థానార్థకంలో చేరి ఎడ శబ్దం నిష్పన్నమైంది. దీనికి శ. ర. లో స్థానము, అవకాశము, దూరము మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. "పార్థులరుగు నెడకు మనమునరిగి" (భార. ఆది. 6. ఆ.) ఈ ఉదాహరణలో -అ ప్రత్యయం కర్త్రర్థకం.

ఎడయు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఇ/ఎ గా మారింది. మూల ధాతువులోని టకారం డకారంగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి ఎడయు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఇట్->ఎడ్->ఎడ్-అ-> ఎడ్-అయ్->ఎడ్-అయ్ఉ>ఎడయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 306)

తమిళం- ఇట్టై (ధా.); మలయాళం- ఇట, ఎట (ధా.); కన్నడం- ఎడ, ఎడె (ధా.) {DEDR- 448: P. NO. 44}

ఎనయు ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు ఏణ్->ఏన్->ఎన్- గా ఉన్న దశలోనే -అ ప్రత్యయం భావార్థంలో చేరి ఎన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమానము, సమాసము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "నీకెనయె మానవనాథులు." (భార. సభా. 1. ఆ.)

ఎనయు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఏళ్-, ఏణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఏణ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. ధాత్వాదిలోని దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారి దానికి-అయు అనుబంధంగా చేరి ఎనయు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఏణ్->ఏన్->ఎన్->ఎన్-అ->ఎన్-అయ్->ఎన్-అయ్ఉ>ఎనయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 307-08)

తమిళం- ఇణై (ధా./నా. వా.); మలయాళం- ఇణయుక (ధా.), ఇణ (నా. వా.); కన్నడం- ఎణె, ఎణ (నా. వా.) {DEDR- 457: P. NO. 44}

ఒడ్డు ధాతువుకు శ. ర. లో పందెమిడు, (వల) పఱచు, ఒగ్గు, చాఁచు, మొనయించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి . దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఒడ్డము శబ్దము ఏర్పడింది. దీనికి శ. ర. లో వ్యూహం అనే అర్థం ఉంది.

ఒడ్డు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కట్టు ధాతువుకు (ఆవులోనగునది) గర్భము ధరించు, నిబద్ధమగు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం చేరి కట్ట అనే శబ్దం ఏర్పడింది. కట్టబడినది కట్ట అన్నపుడు -అ ప్రత్యయం కర్మార్థకం. దానికి మోపు అని అర్థం. కట్టునది, బంధించునది కట్ట అన్నపుడు -అ ప్రత్యయం కర్త్రర్థకం. దానికి చెఱువు కట్ట అని అర్థం. కట్ట శబ్దానికి శ. ర. లో మోపు, చెఱువులోనగువాని కట్ట అనే అర్థాలు ఉన్నాయి. "నీ..... దర్భ, కట్టయు జలపూర్ణ కలశంబుఁ బువ్వులు మఱచి వచ్చితి నేటి ముడుగు నోర." (భార. ఆను. 2. ఆ. 446.)

కట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో కట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి కట్టు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కట్->కట్ట్->కట్ట్-ఉ>కట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 320)

తమిళం, కన్నడం- కట్టు (ధా./నా. వా.); మలయాళం- కెట్టుక (ధా.) {DEDR-1147: P. NO. 108}

కడచు ధాతువుకు శ. ర. లో గతించు, చచ్చు, నశించు, మేరమీఱు, హెచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -చు వర్ణం లోపించిది. మూల ధాతువు కట్->కడ్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం చేరి కడ శబ్దం నిష్పన్నమైంది. కడచునది కడ అన్నపుడు -అ ప్రత్యయం కర్త్రర్థకం. కడవబడునది కడ అన్నపుడు -అ ప్రత్యయం కర్మార్థకం. దీనికి శ. ర. లో దిక్కు, అంతము, దూరము, పార్శ్వము, సమీపము, స్థానము అనే అర్థాలు ఉన్నాయి. "గీ..... బెండ్లియగు నని కడయను పేరఁటాలు మొనసియై రేని ....." (అచ్చ. ఆర. కాం.)

కడచు ధాతువుకు మూలద్రావిడ భాషలో కట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని -టకారం -డకారంగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి కడచు శబ్దం తెలుగులో నిష్పన్నమయింది. కట్->కడ్->కడ్-అ->కడ్-అచ్->కడ్-అచ్ఉ>కడచు అనే విధంగా దీన్ని రూపసాధన

చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 321)

తమిళం- కట (ధా./నా. వా.); మలయాళం- కటక్క (ధా.); కన్నడం- కడె (ధా./నా. వా.) {DEDR-1109: P. NO. 104}

కలియు ధాతువుకు శ. ర. లో పొందు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కలపము శబ్దం ఏర్పడింది. కలపుట అన్నపుడు -అ ప్రత్యయం భావార్థకం. కలపబడినది కలపము అన్నపుడు -అ ప్రత్యయం కర్మార్థకం. 'కలియునకత్వబంగు' అనే వృత్తి ప్రకారం కలపము అని అయింది. ఇక్కడ -ప వర్ణం ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో కలపుట, పరిమళ ద్రవ్యములను చేర్చి కలిపిన చందనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. తలయంటె నొకతె ఱేనికిఁ గలపంబునఁజేసి తావిగల్గినమాసెన్." (య. 4. ఆ.). ఇక్కడ కలపంబు కర్మార్థకం.

కలియు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కవయు ధాతువుకు తె. అ. ని. లో కూడు, రమించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -యు లోపించింది. మూలధాతువు కప్->కవ్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం చేరి కవ అనే శబ్దం ఏర్పడింది. కూడి ఉండే వారు కవలు, కర్త్రర్థంలో -అ ప్రత్యయం చేరిందని భావించాలి. దీనికి శ. ర. లో జత, యుగళము, కుశలవులు, నకులసహదేవులు అనే అర్థాలు ఉన్నాయి. "ఎ. గీ. కవలు కవ వీణెలూని ద్రాక్షా ఫలోపమాన ....." (ఉ. రా. 7. ఆ.)

కవయు ధాతువుకు మూలద్రావిడ భాషలో కప్-అ- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులో ఉన్న -పకారంగా -వకారంగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి కవయు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కప్-అ->కవ్-అ->కవ్-అయ్->కవ్-అయ్ఉ>కవయు అనే విధంగా దీన్ని రూప సాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 327)

తమిళం- కవై (ధా./నా. వా.)

కవ్వు ధాతువుకు శ. ర. లో కబళించు, అపహరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కవ్వము అనే శబ్దము ఏర్పడింది. దేనిచే పెరుగు చిలుకబడునో అది కవ్వము కాబట్టి -అ ప్రత్యయం కరణార్థంలో వచ్చిందని భావించాలి. చిలుకునది అని అర్థం గ్రహిస్తే కర్త్రర్థంలో వచ్చిందని భావించాలి. కవ్వము శబ్దానికి శ. ర. లో పెరుగు చిలికెడు సాధనము, మంథానము అనే అర్థాలు ఉన్నాయి.

కవ్వు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కాయు ధాతువుకు శ. ర. లో ఎండ వెన్నెల లోనగునది ప్రకాశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి కాయ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చెట్టున కాచెడు కాయ, నేత్ర రోగ విశేషము మొదలైన అర్థాలు ఉన్నాయి. "ఉ. మున్నటులున్న తలముల్ బలు కాయలు కాచెఁజూచితీ." (సం.)

కాయు ధాతువుకు మూలద్రావిడ భాషలో కాయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దాని మీద -ఉకారం చేరి కాయు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. కాయ్->కాయ్-ఉ>కాయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 328-29)

తమిళం- కాయ్ (ధా.); మలయాళం- కాయుక (ధా.); కన్నడం- కాయ్ (ధా.) {DEDR-1458: P. NO. 135}

కూడు ధాతువుకు శ. ర. లో తగు, పొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కూటము శబ్దం ఏర్పడింది. కూణ్ట్->కూట్-> గా మారిన దశలోనే -అ ప్రత్యయం చేరి ఉంటుంది. కూడబడునది- పొందబడునది- కూటము. ఇక్కడ -అ ప్రత్యయం కర్మార్థంలో చేరింది. దీనికి శ. ర. లో కొలువు కూటము, చావడి అనే అర్థాలు ఉన్నాయి. "క. మణి దామకములు గట్టుఁడు పెద్ద కూటమున సొంపారన్." (భార. ఉద్యో. 3. ఆ.

152.)

కూడు ధాతువుకు మూలద్రావిడ భాషలో కూణ్ట్- , కూట్ట్- అనే ధాతురూపాలు కనిపిస్తున్నాయి. కూణ్ట్ - ధాతువులోని టకారం -డకారంగా మారింది. దానిపై -ఉకారం చేరి కూణ్డు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి తరువాత లోపించింది. అప్పుడు కూడు ధాతువు తెలుగులో ఏర్పడింది. కూణ్ట్->కూణ్డ్->కూణ్డ్-ఉ>కూణ్డు>కూండు>కూడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 322-23)

తమిళం- కూటు (ధా.); మలయాళం- కూటుక (ధా); కన్నడం- కూడు (ధా./నా. వా.) {DEDR- 1882: P. NO. 171}

కొట్టు ధాతువుకు శ. ర. లో ప్రహారము అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కొట్టము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నృత్య విశేషము, పశులు లోనగు వానిఁ గట్టెడు చోటు అనే అర్థాలు ఉన్నాయి. హస్త, పాద తాడనాది విశేషములుండుటచే ఆ నృత్యమునకు కొట్టము అనే పేరు వచ్చింది. -అ ప్రత్యయం అధికరణార్థంలో చేరిందని భావించాలి. "సీ. ఆట్యంచనఁగ నాట్యంబొప్పెసఁగుఁ గొట్టమనఁగ హల్లీసకంబల పరుచుండు." (ఆం. భా. ప్ర. నా.)

కొట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో కొట్- అనే ధాతురూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని -టకారం ద్విత్వమయి దాని మీద -ఉకారం చేరి కొట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. కొట్->కొట్ట్->కొట్ట్ఉ>కొట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961, 336)

తమిళం- కొట్టు (ధా./నా. వా.); మలయాళం- కొట్టుక (ధా.); కన్నడం- కొట్టన (ధా.) {DEDR- 2063: P. NO. 187}

గీఱు ధాతువుకు శ. ర. లో గోకు, భేదించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి గీఱ అనేశబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గీఁత, రేఖ అనే అర్థాలు ఉన్నాయి. "రగడ. కన్నె చంటి ముంటి గీఱఁ గన్న గన్నతల్లి దిట్టు ....." (వరాహ. 920). ఇక్కడ గీఱ భావార్థకం.

గీఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో కీ-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలధాతువులో ఉన్న దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ధాతువుకు మొదటనున్న పరుషం (క) సరళం(గ)గా మారింది. శకటరేఫ మీద ఉకారం చేరి గీఱు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కీ-త్-->కీ-ఱ్->గీ-ఱ్->గీ-ఱ్-ఉ>గీఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 345)

తమిళం- కీఱు (ధా./నా. వా.); మలయాళం- కీఱుక (ధా.); కన్నడం- కీఱు , గీఱు (ధా./నా. వా.) {DEDR-1624: P. NO. 149}

గెలుచు ధాతువుకు శ.ర.లో పోవు, జయించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి గెలువము అనే శబ్దం ఏర్పడింది. ఇక్కడ -అ కు -వ ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో గెలుపు, జయము అనే అర్థాలు ఉన్నాయి.

గెలుచు ధాతువుకు మూల దక్షిణ, మూల మధ్య ద్రావిడ భాషలో గెల్- / వెల్- అనే ధాతురూపాలు కనిపిస్తున్నాయి. గెల్- అనే మూల ధాతు రూపానికి -ఉచు అనుబంధంగా చేరి గెలుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. గెల్->గెల్-ఉ->గెల్-ఉచ్->గెల్-ఉచ్ఉ>గెలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 347)

తమిళం- వెల్ (ధా.); మలయాళం- వెల్లుక (ధా.); కన్నడం- గెల్, గెలు, గెలి, గెల్లు (ధా.), గెలవు (నా. వా.) {DEDR- 5493: P. NO. 499}

చదియు ధాతువుకు శ. ర. లో నలఁగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చదియ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నలఁగుడు అనే అర్థం కనిపిస్తోంది. "ద్వి. కటములు చదియలుగాఁగ బడగ లొత్తియును." (హరిశ్చ. 1. భా.)

చదియు ధాతువుకు మూలద్రావిడ భాషలో చచ్-, చత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చత్- ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి చదియు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. చత్->చద్->చద్-ఇ->చద్-ఇయ్->చద్-ఇయ్ఉ>చదియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 350)

తమిళం- చతై (ధా.); మలయాళం- చతయుక (ధా.); కన్నడం- సడె (ధా.)

చాఁగు ధాతువుకు శ. ర. లో దీర్ఘమగు, దండాకారముగ నేలకు వ్రాలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు/-పు అనే ప్రేరణార్థక ప్రత్యయం చేరి చాఁపు అని అయింది. దాని మీద -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చాఁప అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో క్రిందఁబఱచు కొనెడు చాఁప, కటము, ఓడకుఁగట్టెడు చాఁప, ఒక దినుసు వల అనే అర్థాలు ఉన్నాయి. "సీ. కలముపైఁ గీలించి గాలికెత్తిన చాఁపఁబోలి మిన్నంతయు బూరటిల్లె." (భార. ఉద్యో. 4. ఆ. 116.). ఇక్కడ చాప కర్త్రర్థకం.

చాఁగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చిక్కు ధాతువుకు శ. ర. లో కృశించు, తక్కు, తగులు, దొరకు, మిగులు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి చిక్కము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర.లో ఉట్టి, తీఁగలు వానితో నల్లి పసుల మూతికిఁ దగిలించెడు బుట్ట, దారముతో నల్లిన సంచి అనే అర్థాలు ఉన్నాయి.

చిక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో చిఱ్-క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణసమీకరణం జరిగి ధాతువులో ఉన్న శకట రేఫ లోపించింది. -ककారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి చిక్కు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. చిఱ్-క్->చి-క్->చి-క్క్->చి-క్క్ఉ>చిక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 354)

తమిళం- చిక్కు (ధా./నా. వా.); మలయాళం- చిక్కుక (ధా.); కన్నడం- సిక్కు, సిగు, సిర్కు, సిలికు, సిలుకు, సిల్కు (క్రి. ధా.) {DEDR- 2498: P. NO. 218}

చివ్వు ధాతువుకు శ. ర. లో చెక్కు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ అనే ప్రత్యయం చేరి చివ్వ అనే శబ్దం ఏర్పడింది. చివ్వబడునది చివ్వ..... సన్నని కొమ్మ అనే అర్థంలో కర్మార్థకం. చివ్వునది, చిక్కునది చివ్వ- కలహము అనే అర్థంలో కర్త్రర్థకం. చివ్వ శబ్దానికి శ. ర. లో కలహము, సన్నని చిన్ని నిడుపాటి కొమ్మ, బాణపు సంచుగవ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చిగురుల జివ్వలు జిహ్వ లై తనర." (పర. 2. ఆ.)

చివ్వు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చుట్టు ధాతువుకు శ. ర. లో చుట్టగాఁ జుట్టు, తిరిగిరాఁజేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ అనే ప్రత్యయం చేరి చుట్ట అనే శబ్దం ఏర్పడింది. చుట్టబడినది చుట్ట అన్నపుడు -అ ప్రత్యయం కర్మార్థకం చుట్ట శబ్దానికి శ. ర. లో గుండుగా చుట్టిన చుట్ట, మోపు క్రింద తలమీద నుంచుకొనెడు చుట్ట, పొగచుట్ట అనే అర్థాలు ఉన్నాయి. "సీ. బంధువు ల్వయము ల్పరఁగఁ జుట్టలనంగ....." (ఆం. భా. 3. 54.)

చుట్టు ధాతువుకు మూల మధ్య ద్రావిడ భాషలో చుత్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులో ఉన్న దంతమూలీయ తకారం టకారంగా మారి ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి చుట్టు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. చుత్-త్->చుట్-ట్->చుట్-ట్ఉ>చుట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 358)

తమిళం- చుట్టు (ధా./నా. వా.); మలయాళం- చుట్టుక (ధా.); కన్నడం- సుత్తు (ధా./నా. వా.) {DEDR- 2715: P. NO. 236}

చెందు ధాతువుకు శ. ర. లో కలుగు, పొందు, అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ అనే ప్రత్యయం చేరి చెంత అనే శబ్దం ఏర్పడింది. మూల ధాతువు చేర్->ఉన్త్->చే-న్త్->చె-న్త్-చెంత్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం చేరి చెంత అనే శబ్దం ఏర్పడి ఉండవచ్చు. చెందబడునది చెంత అన్నపుడు -అ ప్రత్యయం కర్మార్థకం. చెంత శబ్దానికి శ. ర. లో చేరువ, సమీపము అనే అర్థాలు ఉన్నాయి. "గీ. రాముఁడనుజ, సహితముగ వంశ గురు చెంత సకల విద్య,....." (దశా. 7. 1. 23.). ఈ ఉదాహరణలో -అ

ప్రత్యయం కర్మార్థకం.

చెందు ధాతువుకు మూలద్రావిడ భాషలో చేర్-ఉన్త్-, చెరున్ద్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చెరున్ద్- అనే మూల ధాతువులోని రకారం వర్ణసమీకరణం జరిగి లోపించింది. ధాతువుకు చివర -ఉకారం వచ్చి చెన్దుగా మారింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి చెందు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. చెరున్ద్->చెన్ద్->చెన్ద్-ఉ>చెన్దు>చెందు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. ఇతర భాషలలోని ధాతు రూపాలు TVB లో చూపించలేదు. (కృష్ణమూర్తి. 1961: 362)

చెక్కు ధాతువుకు శ. ర. లో (రత్నములను) పొదుగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి చెక్క అనే శబ్దము ఏర్పడింది. దీనికి శ. ర. లో మ్రానిలోనగువాని పలుచని ఖండము అనే అర్థం కనిపిస్తోంది. ''గీ..... చెక్కలొ నరించి యంగడిఁ జేర్చి యమ్మి.'' (శుక. 3. 257.)

చెక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. తాలవ్యీకరణం జరిగి ధాతువులో ఉన్న -కకారం చకారం గా మారింది. (మూలద్రావిడ భాషలోని పదాది కకారం అగ్రాచ్చు (ఇఈఎఏ)ల ముందు చకారంగా మారుతుంది. దీన్ని తాలవ్యీకరణం అంటారు.) వర్ణసమీకరణం జరిగి -రకారం లోపించింది. -క అనుబంధంగా చేరి ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి చెక్కు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కెర్->చెర్->చె->చె-క్->చె-క్క్->చె-క్క్ఉ>చెక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 360)

తమిళం- చిరై (ధా.); కన్నడం- కెరె (ధా.)

చెడు ధాతువుకు శ. ర. లో కనబడకపోవు, కొల్లపోవు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చెట్ట అనే శబ్దం ఏర్పడింది. ట ద్విత్వం కావటం ఇందులో విశేషంగా కనిపిస్తోంది. దీనికి శ. ర. లో కీడు, చేయి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''పరమ ధర్మశీల పాంచాలికిఁ జెట్ట చేసిరి.'' (భార. ఆశ్ర. 1. ఆ. 25.)

చెడు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెట్- అనే ధాతురూపం కనిపిస్తోంది. తాలవ్యీకరణం జరిగి కకారం చకారంగా మారింది. ధాతువులోని టకారం డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి చెడు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కెట్->చెట్->చెడ్->చెడ్-ఉ>చెడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 360-61)

తమిళం- కెటు (ధా./నా. వా.); మలయాళం- కెటుక (ధా.), కెటు (నా. వా.); కన్నడం- కెడు, కిడు (క్రి. ధా.) {DEDR- 1942: P. NO. 176}

చేఁదు ధాతువుకు శ. ర. లో ఆకర్షించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చేఁద అనే శబ్దం ఏర్పడింది. దేనిచే చేఁదుదురో అది చేద కావున కరణార్థకమనవచ్చు. చేఁద శబ్దానికి శ. ర. లో నీళ్లు చేదెడి పాత్రము అనే అర్థం కనిపిస్తోంది. ''క. ..... నెంతయు నొండొంటిఁ దాఁకె నిద్దఱు చేఁదల్.'' (పర. 5. ఆ.)

చేఁదు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో చే- /తే- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వీటికి -న్త్- , -క్, వ్- అనే ప్రత్యయాలు కనిపిస్తున్నాయి. చే- ధాతువుకు -న్త్- ప్రత్యయం చేరింది. ధాతువులో ఉన్న -తకారం దకారంగా మారింది. దాని మీద -ఉకారం చేరి చేన్దు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం చేరి చేందుగా మారింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారింది. చే->చే-న్త్->చే-న్ద్->చే-న్ద్-ఉ>చే-న్ద్ఉ>చేన్దు>చేందు>చేఁదు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 364)

తమిళం- చేన్తు (ధా.); మలయాళం- తేకుక, తేవుక (ధా.); కన్నడం- సేదు, సేన్దు (ధా.) {DEDR-2812: P. NO. 244}

జీరు ధాతువుకు శ. ర. లో నేలకురాయు, గీఱు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి జీర అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గీత, రేఖ, గీఱ అనే అర్థాలు ఉన్నాయి. ''ఇవి సింగపు గోరి జీరలు.'' (రా, వి. 3. ఆ.)

జీరు-మూల ధాతు రూపం కనిపించటం లేదు.

జుఱ్ఱు ధాతువుకు శ. ర. లో పీల్చు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి జుఱ్ఱ అనే శబ్దం ఏర్పడింది. జుఱ్ఱుట జుఱ్ఱ భావార్థకం. దీనికి తె. అ. ని. లో గుక్క అనే అర్థం కనిపిస్తోంది.

జుఱ్ఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో చుత్-, ఉత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ధాతువులో ఉన్న దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. తరువాత అది ద్విత్వమయింది. ధాతువులోని చకారం జకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి జుఱ్ఱు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. చుత్->చుఱ్->జుఱ్->జుఱ్ఱ్->జుఱ్ఱ్ఉ>జుఱ్ఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 368-69)

తమిళం- ఉఱి (ధా.); మలయాళం- ఉఱి (ధా.); కన్నడం- జూరు (ధా.)

డొంకు ధాతువుకు శ. ర. లో ఇంకు, ఎండు, అడగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి డొంక శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నడిచి పల్లముగా నేర్పడిన కాలిదారి, పొద, కోన అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. పాలచేరులు వట్టి తూలింప బలిమి నీడ్చుకొని డొంకలఁదూఱి చుట్లుఁబెట్టు." (స్వా. 4. ఆ.)

డొంకు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒట్-అన్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని -టకారం డకారంగా మారింది. తరువాత వర్ణవ్యత్యయం జరిగింది. ధాతువు చివరిలో -ఉకారం చేరి డొంకు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఒట్-అన్క్->ఒడ్-అన్క్->డ్ఒ-న్క్->డ్ఒ-న్క్ఉ>డొంకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 372)

తమిళం- ఒటుఙ్కు (ధా.); మలయాళం- ఒటుఙ్ఙుక (ధా.); కన్నడం- డొఙ్కు, ఉడగు, ఉడుగు (ధా.)

{DEDR- 954: P. NO. 91-92}

తగులు ధాతువుకు శ. ర. లో చిక్కు, పట్టు, తాకు, సక్తమగు, అంటు, పొసగు, వెంబడించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తగులము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆసక్తి, అడ్డపాటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఆసక్తి అనే అర్థంలో భావార్థకం. అడ్డము అనే అర్థంలో కర్త్రర్థకం. "క. ..... తమ తగులమ పాటింతు రెట్టి తగులంబైనన్ ....." (భార. విరా. 2. ఆ. 261.)

తగులు ధాతువుకు మూలద్రావిడ భాషలో తయ్-, తక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తక్- ధాతువులోని కకారం గకారంగా మారి దానికి -ఉలు అనుబంధంగా చేరి తగులు ధాతువు తెలుగులో ఏర్పడింది. తక్->తగ్->తగ్-ఉ->తగ్-ఉల్->తగ్-ఉల్ఉ>తగులు>(తవులు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 373-74)

తమిళం- తకై (ధా.); మలయాళం- తకరుక (ధా.); కన్నడం- తగుళ్, తగుళు (ధా.)

తిరియు ధాతువుకు శ. ర. లో భిక్షమెత్తు, భిక్షించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం చేరి బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తిరిపము శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ప వర్ణం ఆదేశంగా వచ్చింది. భిక్షమెత్తుట అనే అర్థంలో భావార్థకం. భిక్షము అనే అర్థంలో కర్మార్థకం. దీనికి శ. ర. లో భిక్షము అనే అర్థం కనిపిస్తోంది. "ఎ. గీ. తిరిప జోగిఁదగునె దేవుఁడనఁగ." (వీర. 1. ఆ. మొ.)

తిరియు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో తిర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -ఇయు అనుబంధంగా చేరి తిరియు ధాతువు తెలుగులో ఏర్పడింది. తిర్->తిర్-ఇ->తిర్-ఇయ్->తిర్-ఇయ్ఉ>తిరియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 382)

మలయాళం- తిరెక్క (ధా.); కన్నడం- తిరి (ధా.)

తునియు ధాతువుకు శ. ర. లో తునుఁగు, ఖండితమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి తునియ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తునుక, ఖండము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ..... తొగల చెలికాడు పదియాఱు తునియలయ్యె." (నీలా. 2. 21.)

తునియు ధాతువుకు మూలద్రావిడ భాషలో తుణ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని

మూర్ధన్యానునాసికం దంతమూలీయానునాసికంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి తునియు ధాతువు తెలుగులో ఏర్పడింది. తుణ్->తున్->తున్-ఇ->తున్-ఇయ్->తున్-ఇయ్ఉ>తునియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 385)

తమిళం- తుణి (ధా./నా. వా.); మలయాళం- తుణియుక (ధా.); కన్నడం- తుణక, తుణకు, తుణుకు, తుళకు, తుణి (క్రి. ధా./నా. వా.) {DEDR- 3305: P. NO. 289}

తూఁగు ధాతువుకు శ. ర. లో ఊఁగు, కూరుకు, చలించు, నడచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తూకము అనే శబ్దం ఏర్పడింది. మూల తూఁయ్-న్క్>తూఁ-న్క్>తూ-న్క్>తూ-క్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం చేరి ఉంటుంది. దీనికి శ. ర. లో ప్రూనిక అనే అర్థం కనిపిస్తోంది. "శా. తూకంబుల్ సెడితేరు లాకసమునన్ దూలంబులై తూలఁగా." (జై. 7. ఆ.)

తూఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో తూఁయ్-, చూఁయ్-, తూఁయ్-న్క్/-క్క్, తూఁయ్-న్చ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తూఁయ్- ధాతువులోని -యకారం లోపించి -గు చేరి తూఁగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. తూఁయ్->తూఁ->తూఁగ్->తూఁగ్ఉ>తూఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 387)

తమిళం- తూఙ్కు (క్రి. ధా.); మలయాళం- తూఙ్ఙుక (క్రి. ధా.), తూఙ్ఙల్ (నా. వా.); కన్నడం- తూగు, తూఙ్కు (ధా./నా. వా.) {DEDR- 3376: P. NO. 295-96}

తూరు ధాతువుకు శ. ర. లో (సన్నగా) తూరపడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం చేరి తూర అనే శబ్దం ఏర్పడింది. తూరజేయునది తూర, కరణార్థకం. దీనికి శ. ర. లో వానబొట్టు (తువర యొక్క రూపాంతరం), మత్స్య విశేషం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. తూర జల్లనఁగను ధారాభిధానమౌ....." (ఆం. భా. 1. 95.)

తూరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తెరచు ధాతువులోని -చు లోపించింది. మూల ధాతు దశలోనే తెత్->తెఱ్->తెర్- మీద -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తెర అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మఱుఁగుచీర, అడ్డువల, అల అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. తెరయును మేలు కట్టుఁదగు దీవియలున్ బొలుపొంద." (భార. సౌ. 1. ఆ.)

తెఱచు ధాతువుకు మూల ద్రావిడ భాషలో తెత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి తెఱచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తెత్-> తెఱ్->తెఱ్-అ->తెఱ్-అచ్->తెఱ్-అచ్ఉ>తెఱచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 390)

తమిళం- తిఱ (ధా.); మలయాళం- తుఱక్క (ధా.); కన్నడం- తెఱె (ధా.); తెఱ (నా. వా.) {DEDR-3259: P. NO. 283-84}

తెలియు ధాతువుకు విదితమగు, విశదమగు, మేలోకొను, ప్రసన్నతనొందు, ఎఱుఁగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తెల్లము అనే శబ్దం ఏర్పడింది. ధాతువులోని లకారం ద్విత్వమైంది. దీనికి శ. ర. లో స్పష్టము అనే అర్థం కనిపిస్తోంది. "క. ఇదియేమి తెఱఁగు దీనికి మొదలెయ్యది నాకుఁ దెల్లముగఁ జెప్పుడు." (భార. ఆది. 6. ఆ. 262.)

తెలియు ధాతువుకు మూలద్రావిడ భాషలో తెళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారం మారింది. దానికి -ఇయు అనుబంధంగా చేరి తెలియు ధాతువు తెలుగులో ఏర్పడింది. తెళ్->తెల్-ఇ> తెల్-ఇయ్->తెల్-ఇయ్ఉ>తెలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 390-91)

తమిళం- తెళ్ (ధా.); మలయాళం- తెళియుక (ధా.); తెట్ట (నా. వా.); కన్నడం- తిళి, తళి (ధా./నా.

వా.) {DEDR- 3433: P. NO. 300-01}

దొంగు ధాతువుకు శ. ర. లో డాఁగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి దొంగ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చోరుఁడు, అరటి పువ్వులోని వస్తు విశేషము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దొంగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒటన్గ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి , ధాతువు చివర -ఉకారం చేరి డొంగు ధాతువు ఏర్పడింది. తరువాత అది దొంగుగా మారింది. ఒటన్గ్->ఒడన్గ్->డఒన్గ్->డఒన్గ్-ఉ>డొన్గు>దొన్గు>దొంగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 372)

తమిళం- తొఞ్కన్ (నా. వా); మలయాళం- తొజ్ఞన్ (ధా./నా. వా.); కన్నడం- డొఞ్కు (ధా.), డొఞ్క(నా. వా.) {DEDR- 2982: P. NO. 258}

నంజు ధాతువుకు (కూరలోనగు వ్యంజనములను) తిను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి నంజ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నంజుకొను వస్తువు, ఉపదంశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నంజు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నడచు ధాతువుకు శ. ర. లో గమనించు, ప్రవర్తించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులో ఉన్న -చు లోపించింది. మూలధాతువు నట్->నడ్- గా మారిన దశలోనే నడ్- మీద -అ ప్రత్యయం భావార్థంలో చేరి నడ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నడక, గమనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. .....నంచతండంబు నడ బెడంగు." (భార. ఆను. 1. ఆ. 181.)

నడచు ధాతువుకు మూలద్రావిడ భాషలో నట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -అచు అనుబంధంగా చేరి నడచు అనే ధాతు రూపం తెలుగులో ఏర్పడింది. నట్->నడ్->నడ్-అ->నడ్-అచ్->నడ్-అచ్ఉ>నడచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 407-08)

తమిళం- నట (ధా.), నటక్కయ్ (నా. వా.); మలయాళం- నటక్క (ధా.), నటత్త (నా. వా.); కన్నడం- నడ (ధా./నా. వా.) {DEDR- 3582: P. NO. 315}

నెలయు ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు నిలయ్->నెలయ్->నెల్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం కర్త్రర్థకంలో చేరి నెల అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మాసము, చంద్రుడు, పున్నము మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి.

నెలయు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నిలయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ధాత్వాద్యచ్చు ఇ ఎ గా మారి నెలయ్- అయింది. దాని మీద ఉకారం చేరి నెలయు ధాతువు తెలుగులో ఏర్పడింది. నిలయ్->నెలయ్->నెలయ్-ఉ>నెలయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 420)

తమిళం- నిలై (ధా.); మలయాళం- నిలెక్క (ధా.); కన్నడం- నెలసు (ధా.) {DEDR- 3675: P. NO. 325}

పరియు ధాతువుకు శ. ర. లో తప్పు, చెడు, మీఁది భాగము సారహీనమై చెక్కలు వాసిరాలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి పరియ శబ్దం ఏర్పడిండి. దీనికి శ. ర. లో బ్రద్ద అనే అర్థం కనిపిస్తోంది. "దిక్కులార్పులం బఱియలు సేయుచున్." (రా. యు. కాం.)

పరియు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పాయు ధాతువుకు శ. ర. లో తొలఁగు, చిక్కెడలు, పక్వపదార్థము కాలాతిక్రమణముచే మెత్తఁబడిచెడు, విడుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పాయ శబ్దం

ఏర్పడింది. దీనికి శ. ర. లో చీలిక, ఒక నదిలో నుండి చీలి పాఱిన నది, ఖండము, చర్మము లోనగు వాని ఖండము, మునుము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. జన్నిదంబు వ్రేట్లన్ బఁచివేసిన గతిన్ బాయలై పడిన యొడలును" (కవిక. 2. ఆ.)

పాయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పిడుచు ధాతువుకు శ. ర. లో రసములోనగువాని పిండు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ అనే ప్రత్యయం కర్మార్థంలో చేరి పిడుచ అనే శబ్దం ఏర్పడింది. దీనికి అన్నములోనగు వాని ముద్ద అనే అర్థం కనిపిస్తోంది. "సీ. పిడుచ ముద్దయనంగఁ బిండంబు వెలయును ..." (ఆం. భా. 2. 260.)

పిడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పిట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం -ట్ తెలుగులో అచ్చుల మధ్య డకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి పిడుచు అనే ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. పిట్->పిడ్->పిడ్-ఉ>పిడ్-ఉచ్->పిడ్-ఉచ్ఉ> పిడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 430)

తమిళం- పిటి (ధా.); మలయాళం- పిటియుక (ధా.); కన్నడం- పిటి (ధా.) {DEDR- 4183: P. NO. 370-71}

పెనయు ధాతువుకు శ. ర. లో కలయు, పెనఁగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు పిణ్->పెణ్->పెన్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం కరణార్థంలో చేరి పెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మెలిక, బంధము, రెండు పశువులను బంధించెడు బంధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... ప్రతతి భాతి మెడ హారముల పెన పుడమిఁదాఁక." (పాండు. 5. ఆ.)

పెనయు ధాతువుకు మూలద్రావిడ భాషలో పిణ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం పిణ్- పెణ్- పెన్- గా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి పెనయు ధాతువు తెలుగులో ఏర్పడింది. పిణ్->పెణ్->పెన్->పెన్-అ->పెన్-అయ్->పెన్-అయ్ఉ>పెనయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 435-36)

తమిళం- పిణై (ధా./నా. వా.); మలయాళం- పిణయుక, పిణెక్క (ధా.); కన్నడం- పెణె, పిణిల్ (ధా./నా. వా.) {DEDR: 4160: P. No- 368}

పొంగు ధాతువుకు శ. ర. లో ఉల్బణమగు, సంతోషించు, గర్వించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి పొంకము అనే శబ్దం ఏర్పడింది. మూలధాతువు పొ-జ్క్->పొంక్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో పొందిక అనే అర్థం కనిపిస్తోంది. "పంకజాతమ్ముల పొంకమొడలె." (పు. 1. ఆ.)

పొంగు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొ-జ్క్-, పొ-క్క్- అనే ధాతు రూపా కనిపిస్తున్నాయి. పొ-జ్క్- ధాతువులోని కకారం గకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి పొంగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ధాతువులోని వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చింది. పొ-జ్క్->పొ-జ్గ్->పొ-జ్గ్ఉ> పొఙ్గు>పొంగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 438-39)

తమిళం- పొఙ్కు (ధా./నా. వా.); మలయాళం- పొఙ్ఙుక, పొక్కుక (ధా.); కన్నడం- పొఙ్గు (ధా./నా.వా.) {DEDR- 4469: P. NO. 395}

పొందు ధాతువుకు శ. ర. లో (కన్ను) వాలు, ప్రాప్తించు, కలయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి పొంతము అనే శబ్దం ఏర్పడింది. మూలధాతువు పొర్-ఉన్త్->పొ-న్త్- గామారిన దశలోనే -అ ప్రత్యయం చేరి ఉంటుంది. దీనికి శ. ర. లో పొందు, స్నేహము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ధర్మసూతితోఁబొంతము మేలు" (సం.)

పొందు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పొర్-ఉన్త్-, పొర్-ఉత్త్-, పొర్-ఉ-, పొర్-అయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొర్-ఉన్త్- అనే ధాతువులోని రకారం వర్ణసమీకరణం

జరిగి లోపించింది. తకారం దకారంగా మారింది. ధాతువులోని వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి దాని మీద ఉకారం చేరి పొందు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొర్-ఉన్త్->పొ-ఉన్త్->పొ-న్త్->పొ-న్ద్->పొ-న్ద్ఉ>పొన్దు>పొందు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 441)

తమిళం- పొరున్తు (ధా.); మలయాళం- పొరున్నుక, పొరుత్తుక (ధా.); కన్నడం- పొర్దు, పొద్దు, పొందు, హొందు, ఒందు (ధా.) {DEDR- 4541: P. NO. 401-02}

పొగయు ధాతువుకు శ. ర. లో పొగగలదియగు, కుములు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు పొక్->పొగ్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పొగ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ధూమము అనే అర్థం కనిపిస్తోంది.

పొగయు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొయ్, పొక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొక్- అనే మూల ధాతువులోని కకారం గకారంగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి పొగయు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొక్->పొగ్->పొగ్-అ->పొగ్-అయ్->పొగ్-అయ్ఉ>పొగయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 438)

తమిళం- పుకై (ధా.); మలయాళం- పుకయుక, పుకెక్క (ధా.); కన్నడం- పొగె (ధా./నా. వా.) {DEDR: 4240: P. No- 375}

పొదలు ధాతువులోని -లు లోపించింది. మూల ధాతువు పొత్->పొద్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పొద అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒకటితోనొకటి పెనఁగొన్నబోదెలేని చిన్న చెట్లగుంపు, గుల్మిని అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పొదలు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -అలు అనుబంధంగా చేరి పొదలు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొత్->పొద్->పొద్-అ->పొద్-అల్->పొద్-అల్ఉ>పొదలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 440)

తమిళం- పొతిర్ (ధా.), పొతి (నా. వా.); మలయాళం- పొతిరుక (ధా.); కన్నడం- పొదట్ (ధా.) {DEDR- 4504: P. NO. 398}

పొలయు ధాతువుకు శ. ర. లో సంచరించు, వ్యాపించు, సమీపించు, ప్రవేశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి పొలపము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వ్యాపనము, వాసన, ప్రకాశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. పొలపమున విరియు పరువపుఁ....." (పా. 5. ఆ.)

పొలయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు

మట్టు ధాతువుకు శ. ర. లో త్రొక్కు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి మట్టము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కొలది అనే అర్థం కనిపిస్తోంది. "క. మతిచే నఘ రాశి నెల్ల మట్టము సేయున్." (భాగ. 6. స్కం.)

మట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో మణ్ట్-, మట్ట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మట్ట్- అనే మూల ధాతువుపై -ఉకారం చేరి మట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. మట్ట్->మట్ట్ఉ> మట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 451)

మాయు ధాతువుకు శ. ర. లో మలినమగు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి మాయము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మాయ అనే అర్థం కనిపిస్తోంది. "క. ... నీ మాయపు పర్వు వెస జయించితొలఁగుదున్ ." (హరి . పూ. 7. ఆ.)

మాయు ధాతువుకు మూలద్రావిడ భాషలో మా-, మాయ్-, మాచ్-, మా- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మాయ్- అనే మూల ధాతువుపై -ఉకారం చేరి మాయు ధాతువు తెలుగులో ఏర్పడింది.

మాయ్->మాయ్-ఉ>మాయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 458)

మీఁటు ధాతువుకు శ. ర. లో ఎగజిమ్ము, పొడుచు, (తేలు) కుట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మీట అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఏతపు మ్రాని క్రింది యరభాగము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. మీట నా బిస యన మీ ఱుత్పతన కీలము ....." (ఆం. భా. 2. 273.)

మీఁటు ధాతువుకు మూలద్రావిడ భాషలో మీళ్-, మీణ్-, మీట్ట్-, మీళ్-త్-అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మీణ్- ధాతువుకు టకారం వచ్చి దాని మీద ఉకారం చేరి మీణ్టుగా మారింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి మీంటు అని అయింది తరువాత పూర్ణానుస్వారం లోపించి మీఁటు ధాతువు తెలుగులో ఏర్పడింది. మీణ్->మీణ్-ట్-> మీణ్-ట్ఉ>మీణ్టు>మీంటు>మీఁటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 461)

తమిళం- మీట్టు (ధా.); మలయాళం- మీట్టుక, మిటిక్క (ధా.); కన్నడం- మీటు, మిడి (ధా)

మురియు ధాతువుకు శ. ర. లో నడుచునపుడు కులుకు, గర్వించు, తిరుగు, తెగు, విఱుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి మురిపము శబ్దం ఏర్పడింది. ఇందులో -ప ఆదేశంగా వచ్చింది. మురిపము శబ్దానికి శ. ర. లో నడకయందలి కులుకు, గర్వము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. నను౯ దీవ౯ జీరికి౯గొనని నీమై౯దీ౯గె మురిపంబు డెందంబు మరులు కొలిపె." (భార. ఆను. 1. ఆ. 50.) దీనికి మురిపెము అనే రూపాంతరం కూడా కనిపిస్తోంది.

మురియు ధాతువుకు మూలద్రావిడ భాషలో మూత్-, ముత్-, మూర్-, ముర్-, అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ముత్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకట రేఫగా మారింది. తరువాత అది సాధు రేఫగా మారి దాని మీద -ఇయు అనుబంధంగా చేరి మురియు ధాతువు తెలుగులో ఏర్పడింది. ముత్->ముఱ్->ముర్->ముర్-ఇ->ముర్-ఇయ్->ముర్-ఇయ్ఉ>మురియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 465). తమిళంలో ఈ ధాతువు ముఱై అనే రూపంలో ధా./నా. వా. కనిపిస్తోంది.

మురియు ధాతువుపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి మురియ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఖండము అనే అర్థం కనిపిస్తోంది. "ఇంతింతలు మురియలుగ" (హరి. ఉ. 4. ఆ.)

మురియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మురిపము శబ్దం దగ్గిర చూడండి.

మూరు ధాతువుకు శ. ర. లో అతిశయించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మూర శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రెండు జేనలకొల౯ది, హస్తము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మూరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మొనయు ధాతువుకు శ. ర. లో పూను, కలుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు మున్->అయ్->మొన్->అయ్->మొన్-గా మారిన దశలోనే -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మొన అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అగ్రము, వ్యూహము, సైన్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. అనిన విని యుత్తరుండ మ్మొన వలపట బెట్టి యరదమును బోవగనిచ్చిన." (భార. విరా. 4. ఆ.)

మొనయు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మున్-, మున్-అయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మున్-అయ్- అనే ధాతువులో ఉన్న ధాత్వాద్యచ్చు (ఉ) ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఒగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి మొనయు ధాతువు తెలుగులో ఏర్పడింది. మున్-అయ్->మొన్-అయ్->మొన్-అయ్ఉ> మొనయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 472-73)

తమిళం- మునై (ధా.); మలయాళం- మునక్క (ధా.); కన్నడం- ముని (ధా.), మొనె (నా. వా.)

{DEDR- 5021: P. NO. 454}

మొఱఁగు ధాతువుకు శ. ర. లో కుక్క కూయు, కూయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -గు వర్ణం లోపించింది. -అ ప్రత్యయం భావార్థంలో చేరి మొఱ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆర్తధ్వని అనే అర్థం కనిపిస్తోంది. "ద్వి. ....., మొఱ పెట్టుచున్నవి ముక్కంటి కనఁగ." (రా. బాల. కాం.)

మొఱఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో మొత్-, మొత్-ఉజ్క్-/క్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మొత్-ఉజ్క్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ధాతువులోని ककारం గకారంగా మారి చివర ఉకారం చేరింది. ధాతువులో ఉన్న వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చింది. దానికి ముందు -ఉ చేరింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారింది. మొత్-ఉజ్క్->మొఱ్-ఉజ్క్->మొఱ్-ఉజ్గ్->మొఱ్-ఉజ్గ్ఉ>మొఱుఙ్గు>మొఱుంగు>మొఱఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 473)

తమిళం- మొఱుమొఱు (ధా.); మలయాళం- మురళుక (ధా.); కన్నడం- మొఱె (ధా./నా. వా.)

వగచు ధాతువుకు శ. ర. లో శోకించు, పశ్చాత్తాపపడు, ఏడ్చు, దు:ఖించు, విచారించు, ఆలోచించు, తలచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -చు వర్ణం లోపించింది. మూలధాతువు వక్->వగ్- గా మారిన దశలోనే -అ ప్రత్యయం భావార్థంలో చేరి వగ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సంతాపము, దుఃఖము, శోకము, ఆలోచన, విధము, గతి, విలాసము, విచారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. వగలయ్యెను సుఖము లెల్ల వనితా మణికిన్." (ఆని. 2. ఆ.)

వగచు ధాతువుకు మూలద్రావిడ భాషలో వయ్-, వక్-అయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వక్-అయ్- ధాతువులోని ककारం లోపించి గకారం మారింది. ధాతువులో ఉన్న యకారం లోపించింది. దానికి -చు చేరి వగచు ధాతువు తెలుగులో ఏర్పడింది. వక్-అయ్->వగ్-అయ్->వగ్-అ->వగ్-అచ్->వగ్-అచ్ఉ>వగచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 482)

తమిళం- వకై (ధా.); కన్నడం- బగె (ధా./నా. వా.) {DEDR- 5025: P. NO. 471}

వట్టు ధాతువుకు శ. ర. లో ఇంకు, కృశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వట్టము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తరుగు, చిల్లర మార్చునపుడు పెట్టు నష్టము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో వత్-, వత్త్-అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వత్త్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో ద్విత్వ టకారంగా మారింది. దాని మీద -ఉకారం చేరి వట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. వత్త్->వట్ట్->వట్ట్ఉ>వట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 483-84)

తమిళం- వట్టు (ధా.); మలయాళం- వట్టుక (ధా.); కన్నడం- బఱె (ధా./నా.వా.) {DEDR- 5320: P. NO. 481}

వడియు ధాతువుకు శ. ర. లో కాఱు, ఇంకు, కృశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వడియము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో భోజనమప్పుడు నంజుకొను వ్యంజన విశేషము, వటకము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వడియు ధాతువుకు మూలద్రావిడ భాషలో వట్-, ఒట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వట్- ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి వడియు ధాతువు తెలుగులో ఏర్పడింది. వట్->వడ్->వడ్-ఇ->వడ్-ఇయ్->వడ్-ఇయ్ఉ>వడియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 484)

తమిళం- వటి (ధా.); మలయాళం- వటియుక (ధా.); కన్నడం- ఒడి (ధా.) {DEDR- 5221: P. NO. 472}

వదరు ధాతువుకు అడరు, ఉపయోగం లేని మాటలు ఊరకమాటాడు, ప్రేలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి వదర శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వదరుబోతు అనే అర్థం కనిపిస్తోంది. "ఆ.....పోయె, దిట్టి వదరగలఁడెయెచటనైన." (లక్ష్మీ. 4. ఆ.)

వదరు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో వత్-, ఒత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వత్- ధాతువులోని -తకారం దకారంగా మారింది. దానికి -అరు అనుబంధంగా చేరి వదరు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. వత్->వద్->వద్-అ->వద్-అర్->వద్-అర్ఉ>వదరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 485)

తమిళం- వతఱు (ధా.); కన్నడం- ఒదరు (ధా.) {DEDR- 5244: P. NO. 473}

వలియు ధాతువుకు శ. ర. లో సన్నగిల్లు, డయ్యు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వలిపము శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ప ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో మడుగు వస్త్రము, సన్నని తెల్ల వస్త్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వలియు ధాతువుకు మూలద్రావిడ భాషలో వల్-, ఒల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వల్- అనే మూల ధాతు రూపానికి -ఇయు అనుబంధంగా చేరి వలియు ధాతువు తెలుగులో ఏర్పడింది. వల్->వల్-ఇ->వల్-ఇయ్->వల్-ఇయ్ఉ>వలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 486-87)

తమిళం- వలి (ధా./నా. వా.); మలయాళం- వలయుక (ధా.) {DEDR- 5281: P. NO. 477}

వెచ్చు ధాతువుకు శ. ర. లో కాఁగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరి వెచ్చ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వేఁడిమి, కాఁక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ఉన్నత మండలో పరిహారముల్ వేఁడి నిట్టూర్పుల వెచ్చఁగంద." (భాగ. 4. స్కం.)

వెచ్చు- మూల ధాతు రూపం కనిపించటంలేదు.

వేసరు ధాతువుకు శ. ర. లో శ్రమపడు, నొచ్చు, విసుగు, విచారముబొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వేసరము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో శ్రమము అనే అర్థం కనిపిస్తోంది.

వేసరు ధాతువుకు మూలద్రావిడ భాషలో వేచ్-అత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం సకారంగా మారింది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. తరువాత సాధురేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి వేసరు ధాతువు తెలుగులో ఏర్పడింది. వేచ్-అత్->వేస్-అత్->వేస్-అఱ్->వేస్-అర్->వేస్-అర్ఉ>వేసరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 497)

తమిళం- వేచఱు (ధా.); మలయాళం- వేచాఱు (ధా.); కన్నడం- బేజారు, బేసఱ్(ఉ) (ధా./నా. వా.) {DEDR- 5524: P. NO. 504}

వ్రయ్యు ధాతువుకు శ. ర. లో బ్రద్దలగు, చీలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అ ప్రత్యయం కర్మార్థంలో చేరి వ్రయ్య శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వ్రక్క, ఖండము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. ..... నీదు జిహ్వ పలు వ్రయ్యలు వాయదు." (హరి. ఉ. 6. ఆ.)

వ్రయ్యును TVB లో ధాతువుగా చూపించలేదు.

వ్రయ్యు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

సొలయు ధాతువుపై -అ ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి సొలపము శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ప ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. మరియు తె. అ. ని. లో అర్థాలు కనిపించటం లేదు.

సొలయు ధాతువుకు మూలద్రావిడ భాషలో చొల్-అయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని చకారం సకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి సొలయు ధాతువు తెలుగులో ఏర్పడింది. చొల్-అయ్->సొల్-అయ్->సొల్-అయ్ఉ>సొలయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 502)

ఇతర ద్రావిడ భాషలకు సంబంధించిన రూపాలను TVB లో ఉదాహరించలేదు.

2. 1. -అంకి

1. అడ్డంకి

అడ్డు ధాతువుపై -అంకి ప్రత్యయం భావార్థంలోనూ, కర్త్రర్థంలోనూ చేరి అడ్డంకి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అడ్డి, నిరోధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అడ్డు- మూలధాతు రూపం మరియు అర్థం కోసం అడ్డము శబ్దం దగ్గిర చూడండి.

2. 2. -అంద/ము

1. ఒప్పందము

ఒప్పు ధాతువుపై -అంద/ము ప్రత్యయం భావార్థంలో చేరి ఒప్పందము శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అమ్మెడువాఁడును కొనెడువాఁడును ఈ వెలకు ఈ సరకు నింతమాత్రము ఇచ్చెదనని కాని తీసికొనియెదనని కాని చేసికొనెడు ఏర్పాటు అనే అర్థం కనిపిస్తోంది.

ఒప్పు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒ-, ఒక్-, ఒ-ప్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఒ-ప్-ధాతువులోని పకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి ఒప్పు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఒ-ప్->ఒ-ప్ప్->ఒ-ప్ప్ఉ>ఒప్పు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 316)

తమిళం- ఒప్పు (ధా./ నా. వా.); మలయాళం- ఒక్కుక (ధా.); కన్నడం- ఒప్పు, ఒర్పు (ధా./నా. వా.) {DEDR- 924: P. NO. 89}

2. 3. -అక/ము

1. అంపకము
2. అద్దకము
3. అమ్మకము
4. అల్లకము
5. ఇచ్చకము
6. ఉబ్బకము
7. ఎసకము
8. చల్లకము
9. డంపకము/దంపకము
10. తవ్వకము
11. తోడకము
12. తోమకము
13. నమ్మకము
14. నాటకము
15. నులక
16. పంపకము
17. పెంపకము
18. మాఅకము
19. వంటకము
20. వాడకము
21. వాలకము

అంపు ధాతువుకు శ. ర. లో ఆజ్ఞాపించు, పుచ్చు అనే అర్థాల కనిపిస్తున్నాయి. దీనిపై -అక

ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి అంపకము శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అంపుట, ప్రేషణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ....కట్నంబు లిచ్చి యుచిత సత్కారంబుల నంపకంబుఁ జేసి...."(మృ. వి. 3. 69.)

అద్దు ధాతువుకు శ. ర. లో తోచు, రంగువేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి అద్దకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వస్త్రమునకు రంగు వేయు అనే అర్థం కనిపిస్తోంది.

అద్దు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఆట్-, అట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం -ట్ తెలుగులో డకారంగాను తరువాత దకారంగా మారి ద్విత్వమయింది. దాని మీద -ఉకారం చేరి అద్దు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. అట్->అడ్->అద్->అద్ద్->అద్ద్ఉ>అద్దు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 281)

తమిళం- అటుంతుక (ధా.); మలయాళం- అటుంతుక (ధా.); కన్నడం- అట్టు, అద్దు, అజ్జు, ఎద్దు (ధా.) {DEDR- 285: P.NO. 27}

అమ్ము ధాతువుకు శ. ర. లో విక్రయించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి అమ్మకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విక్రయము అనే అర్థం కనిపిస్తోంది.

అమ్ము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అల్లు ధాతువుపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి అల్లకము శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అల్లుట, అల్లిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అల్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని లకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి అల్లు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 287)

తమిళం- అల్లు (ధా.); కన్నడం- అల్లు (ధా.) {DEDR- 260: P. NO. 25}

ఇచ్చు ధాతువుకు శ. ర. లో ఇడు, ఒసఁగు, దానము చేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఇచ్చకము అనే శబ్దం ఏర్పడింది. ఒసగబడినది అనే అర్థంలో కర్మార్థకం. ఇచ్చకము శబ్దానికి శ. ర. లో ప్రియవచనం అనే అర్థం కనిపిస్తోంది. "ఎట్లిచ్చకమయ్యె నీకు నివి" (కాళ. 2. ఆ.)

ఇచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో చీ-, చియ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చియ్- ధాతువులో ఉన్న పదాది చకారం, యకారం రెండూ లోపించాయి. -ఇ మిగిలింది. దానికి ద్విత్వ చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి ఇచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. చియ్->ఇయ్->ఇ->ఇచ్->ఇచ్చ్->ఇచ్చ్ఉ>ఇచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 291)

తమిళం/కన్నడం- ఈ (ధా./నా. వా.)

ఉబ్బు ధాతువుకు శ. ర. లో ఉబ్బరించు, పొంగు, లేచు, సంతోషించు, స్థూలించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఉబ్బకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆధిక్యము, ఉత్సాహము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. భారమునకుం దమకింపక యుబ్బ కంబునన్, ... " (పంచ. నా. 2. ఆ.)

ఉబ్బు ధాతువుకు మూలదక్షిణ ద్రావిడ భాషలో ఉత్-ఉవ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారి తరువాత సాధురేఫగా మారింది. వర్ణసమీకరణం జరిగి రకారం లోపించింది. -ఉవ్- లోని వకారం బకారంగా మారి ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి ఉబ్బు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉత్-ఉవ్->ఉఱ్-ఉవ్->ఉర్-ఉవ్->ఉ-ఉవ్->

ఉ-ఉబ్->ఉ-ఉబ్బ్->ఉ-బ్బ్->ఉబ్బ్ఉ>ఉబ్బు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 296)

తమిళం- ఉఱుత్తు, ఉఱుత్తుకి, ఉప్పు (ధా), ఉప్పల్ (నా. వా.); మలయాళం- ఉఱుప్పు (నా. వా.); కన్నడం- ఉబ్బు, ఉర్చు, ఉర్వు (ధా.) {DEDR- 666(b): P. NO. 65}

ఎసఁగు ధాతువుకు శ. ర. లో తనరు, అతిశయించు, విజృంభించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఎసకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అతిశయము, విజృంభణము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వెండి కొండపైఁగంధర ఖండమున్న యెసకంబున." (కాశీ. 6. ఆ.)

ఎసఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎయ్-, ఏ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఎయ్- ధాతువులోని -యకారం లోపించి సకారం వచ్చింది. దానికి -అగు అనుబంధంగా చేరి ఎసగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎయ్->ఎస్->ఎస్-అ>ఎస్-అగ్->ఎస్-అగ్ఉ>ఎసగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 310)

తమిళం- ఇయక్కమ్ (ధా.)

చల్లు ధాతువుకు శ. ర. లో (నీళ్లు) చల్లు, (విత్తనములు) చల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి చల్లకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చల్లుట అనే అర్థం కనిపిస్తోంది.

చల్లు ధాతువుకు మూలదక్షిణ ద్రావిడ భాషలో చళ్-, చెళ్-: తళ్-, తెళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చళ్- ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. అది ద్విత్వమయింది. దాని మీద -ఉకారం చేరి చల్లు ధాతువు తెలుగులో ఏర్పడింది. చళ్->చల్->చల్-ల్->చల్-ల్ఉ>చల్లు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి, 1961: 351-52)

తమిళం- చల్లు (ధా.); మలయాళం- తళిక్క (ధా.); కన్నడం- చల్లు, చెల్లు (ధా.)

డంచు ధాతువు శ. ర. లో దంచు ప్రేరణార్థక రూపంగా చూపించబడింది. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి డంపకము అనే శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ప ఆదేశంగా వచ్చింది. దీనికి తె. అ. ని. లో దంచడం, నలగ్గొట్టడం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి దంచు క్రియ ద్వారా ఏర్పడిన దంపకము అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది. "సీ.....డంపకములకు వంటకములకును ....." (భార. శాం. 5. ఆ. 393.) డంచ లేదా దంచబడినవి డంపకము. ఇక్కడ -అక ప్రత్యయం కర్మార్థకం.

డంచు ధాతువుకు మూలద్రావిడ భాషలో అడంచు అనే ధాతు రూపం కనిపిస్తుంది. వర్ణవత్యయం జరిగి డంచుగా మారింది.

త్రవ్వు ధాతువుకు శ. ర. లో ఖననము చేయు, ఖండించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తవ్వకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో మిరప జొన్న మొదలైన తోటల్లో గడ్డి గాదం పోవటానికి, భూమి గుల్లగా ఉండటానికి పారతో తవ్వటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తవ్వు ధాతువుకు మూలద్రావిడ భాషలో చట్-,/తట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తట్- ధాతువులోని టకారం లోపించింది. క్రావడి వచ్చి దానికి ద్విత్వ వకారం చేరింది. దానిపై -ఉకారం చేరి త్రవ్వు ధాతువు ఏర్పడింది. అది ఆధునిక కాలంలో క్రావడి లోపించి తవ్వు ధాతువుగా స్థిరపడింది. తట్->త->త-ర్->త-ర్-వ్->త-ర్-వ్వ్->త-ర్-వ్వ్ఉ>త్రవ్వు>తవ్వు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 398)

ఇతర భాషలకు సంబంధించిన ధాతు రూపాలను TVB లో ఉదాహరించలేదు.

తోఁడు ధాతువుకు శ. ర. లో కెల్లగించు, నూలిపోఁగు తీసి చుట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి

తోడకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో తవ్వకం అనే అర్థం కనిపిస్తోంది.

తోఁడు ధాతువుకు మూల దక్షిణ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో తోణ్-ట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. తోణ్-ట్- అనే మూల ధాతు రూపంలోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి తోండు ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి తోండు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి తోఁడు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. తోణ్-ట్->తోణ్-డ్->తోణ్-డ్ఉ>తోండు>తోండు>తోఁడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 397)

తమిళం- తోణ్టు (ధా.); మలయాళం- తోణ్టుక (ధా.); కన్నడం- తోడు (ధా.)

తోము ధాతువుకు శ. ర. లో (ముఱికిపోవ) రుద్దు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తోమకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తోముట అనే అర్థం కనిపిస్తోంది. "వ. పిడుక గొఱపంపుఁ దోమకంబు, నంబుటపుటనై." (ఆము. 4. ఆ.)

తోము ధాతువుకు మూలద్రావిడ భాషలో తోయ్-మ్ప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని యకారం లోపించి ఆ తరువాత ధాతువులోని పకారం లోపించింది. -మకారంపై ఉకారం చేరి తోము ధాతువు తెలుగులో ఏర్పడింది. తోయ్-మ్ప్->తో-మ్ప్->తో-మ్->తో-మ్ఉ>తోము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. ఇతర ద్రావిడ భాషా ధాతు రూపాలను TVB లో చూపించలేదు. (కృష్ణమూర్తి. 1961: 397)

నమ్ము ధాతువుకు శ. ర. లో నమ్మకము చేయు, విశ్వసించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి నమ్మకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నమ్మిక, విశ్వాసం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నమ్ము ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నయ్-మ్ప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దీని నుంచి న-మ్ప్- అనే మరో ధాతువు ఏర్పడింది. న-మ్ప్- ధాతువులోని పకారం లోపించి మకారంద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి నమ్ము ధాతువు తెలుగులో ఏర్పడింది. న-మ్ప్->న-మ్->న-మ్మ్->న-మ్మ్ఉ>నమ్ము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 410)

తమిళం- నమ్పు (ధా./నా. వా.); మలయాళం- నమ్పుక (ధా.), నమ్పిక్క (నా. వా.); కన్నడం- నమ్బు, నెమ్ము (ధా.) DEDR- 3600: P. NO. 317}

నాటు ధాతువుకు శ. ర. లో గ్రుచ్చుకొను, గ్రుచ్చు, (నేలను) నాఁటులోనగు వాని గ్రుచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి నాటకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో నాట్లు వేయటం, పైరు నాటటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నాటు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నాట్-, నాట్ట్- అనే రెండు ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నాట్- అనే మూల ధాతు రూపంపై -ఉకారం చేరి నాటు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. నాట్->నాట్-ఉ>నాటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 412-13)

తమిళం- నాట్టు (ధా.); మలయాళం- నాట్టుక (ధా.); కన్నడం- నాటు (ధా./నా.వా.)

నులియు ధాతువుకు శ. ర. లో ఏదైననొకటి తాఁకుటచే స్థానము దప్పి యిట్టటు తొలఁగు, పొడియగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి నులక శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మంచమల్లెడు సన్నని దారము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... చెలఁగుఁ ద్వక్సూత్రంబు నులక యనఁగ." (ఆం. భా. ద్వి. 26. 5.)

నులియు ధాతువుకు మూలద్రావిడ భాషలో నూ-ల్-, నొ-ల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి.

నూ-ల్- ధాతువులోని దీర్ఘం హ్రస్వంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి నులియు అనే ధాతువు ఏర్పడింది. నూ-ల్>ను-ల్->ను-ల్ఇ->ను-ల్ఇయ్->ను-ల్ఇయ్ఉ>నులియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 416)

తమిళం- నూల్ (ధా.); మలయాళం- నులెక్క (ధా.); కన్నడం- నులి (నా. వా.)

పంపు ధాతువుకు నియోగించు, పుచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి పంపకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పంచుట, పంపుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ....హత్తగఁ దెల్పి వారి బ్రణయంబునఁ బంపక మాచరించినన్."(హర. భక్త. విలాసము.1. ఆ.)

పంచు ధాతువుకు పూర్వ రూపం పనుచు అనేది. పనుచు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పణ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని మూర్ధన్య అనునాసికానికి దంతమూలీయ అనునాసికం వచ్చి దానికి -ఉచు అనుబంధంగా చేరి పనుచు అనే ధాతువు ఏర్పడింది. ఇదే ధాతువు తరువాతి కాలంలో పంచు అనే రూపాంతరంగా మారింది. పణ్->పన్->పన్-ఉ->పన్-ఉచ్-> పన్-ఉచ్ఉ> పనుచు>పంచు>పంపు అనేవిధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు.(కృష్ణమూర్తి. 1961: 425)

మాఱు ధాతువుకు నశించు, మాఱుపడు, వేఱురూపమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి మాఱకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మాఱుపు, ఒకటిచ్చి మరియొకటి పుచ్చుకొనుట, వినిమయం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. మాఱక మనఁగను మాఱుగడ యనంగ వినిమయ నాభిధ వెలయుచుండు." (ఆం. భా. 2. 267.)

మాఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో మాత్- అనే ధాతు రూపం కనిపిస్తుంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి ఉకారం చేరి మాఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. మాత్->మాఱ్-> మాఱ్-ఉ>మాఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 458)

తమిళం- మాఱు (ధా.); మలయాళం- మాఱుక (ధా./నా. వా.); కన్నడం- మాఱు (ధా./నా. వా.)

DEDR- 4834: P. NO. 429-30}

వండు ధాతువుకు శ. ర. లో వంటచేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అక ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వంటకము అనే శబ్దం ఏర్పడింది. డకారానికి టకారం వచ్చింది. దీనికి శ. ర. లో అన్నము అనే అర్థం కనిపిస్తోంది. "విచ్చలవిడి వంటకము సేసి చనదు భుజింపన్" (భార. శాం. 1. ఆ. 342.)

వండు ధాతువుకు మూలద్రావిడ భాషలో వన్-, వత్-, వన్-త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వన్-త్- ధాతువులో ఉన్న దంతమూలీయ తకారం మొదట శకటరేఫగా మారి తరువాత డకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి వన్డు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి వండు అనే ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. వన్-త్->వన్-ఱ్->వన్-డ్-> వన్-డ్ఉ>వన్డు>వండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 484-85)

తమిళం- వఱు (ధా.); మలయాళం- వఱుక్క (ధా.), వఱ్ఱు (నా. వా.) {DEDR- 5325: P. NO. 482}

వాడు ధాతువుకు శ. ర. లో మ్లానమవు, ఉపయోగపఱచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వాడకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో చిల్లర సామాను అరువు తీసుకొనుట అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... , వాడకంబులు గొన్న తోట లెల్లను ఒరులచేఁ గొల్లపోయె." (శుక. 2. ఆ. 360.)

వాడు ధాతువుకు మూలద్రావిడ భాషలో వాట్-. వట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం -ట ఇక్కడ డకారంగా మారింది. దానిపై -ఉకారం చేరి వాడు

ధాతువు తెలుగులో ఏర్పడింది. వాట్->వాడ్->వాడ్-ఉ>వాడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 488)

తమిళం- వటజ్కు (ధా.); మలయాళం- వటజ్ఞుక (ధా.); కన్నడం- బటకె, బటికె (ధా.) DEDR-5292: P. NO. 478}

వాలు ధాతువుకు శ. ర. లో అతిశయించు, క్రిందికిదిగు, ఒఱగు, వంగు, అతిక్రమించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వాలకము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మోసము, వేషము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వాని వాలక మెక మీర వానర లలామ ముగ నొ్గొని." (రామా. 7. ఆ.)

వాలు ధాతువుకు మూలదక్షిణ ద్రావిడ భాషలో వా-, వా-ళ్-, వళ్-అయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వా-ళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి వాలు ధాతువు తెలుగులో ఏర్పడింది. వా-ళ్->వా-ల్->వా-ల్ఉ>వాలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి, 1961: 489)

తమిళం- వళై (ధా.); మలయాళం- వళయుక (ధా.); కన్నడం- బళజ్కు, బళుజ్కు, బళుకు, బళ్కు (ధా.) {DEDR- 5314: P. NO. 480}

2. 4. -అట/ము

1. అలసట
2. ఇఱుకటము
3. త్రవ్వటము
4. త్రిప్పటము
5. పాపట

అలయు ధాతువుకు శ. ర. లో శ్రమపడు, ఆలస్యం చేయు, విసుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అట ప్రత్యయం భావార్థంలో చేరి అలసట అనే శబ్దం ఏర్పడింది. ఇక్కడ -స ఆదేశంగా వచ్చింది. దీనికి అలపు, ఆయాసము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అలయు ధాతువుకు మూలద్రావిడ భాషలో అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దీనికి -అయు అనుబంధంగా చేరి అలయు ధాతువు తెలుగులో ఏర్పడింది. అల్->అల్-అ>అల్-అయ్->అల్-అయ్ఉ> అలయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 285-86)

ఇఱుకు ధాతువుకు శ. ర. లో కొంచెపు తావుననడఁగు, రెంటిసందునఁ జిక్కి యదుముడువడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అట ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఇఱుకటము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇఱుకు చోటు అనే అర్థం కనిపిస్తోంది. "క. తఱుచగు పెను సందడిలో నిఱుకటమున బడ్డ నృపతి." (నై. 4. ఆ.)

ఇఱుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇత్-, ఇట్-, ఇత్-ఉజ్క్-, ఇత్-ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఇత్-ఉక్క్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. అనుబంధంగా చేరిన -ఉక్క్- లోని ఒక ककारం లోపించింది. దాని మీద ఉకారం చేరి ఇఱుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇత్-ఉక్క్->ఇఱ్-ఉక్క్-> ఇఱ్-ఉక్->ఇఱ్-ఉక్ఉ>ఇఱుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 293)

తమిళం- ఇఱుకు (ధా.)ఇఱుక్క (నా. వా.); మలయాళం- ఇఱుకుక (ధా.), ఇఱుక్కమ్, ఇఱుకు (నా. వా.); కన్నడం- ఇఱుకుక, ఇలుకు, ఇఱికు (ధా.) {DEDR- 524: P. NO. 52}

త్రవ్వు ధాతువుపై -అట ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి త్రవ్వటము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తవ్వుట అనే అర్థం కనిపిస్తోంది. "సీ.

త్రవ్వటంబులు తఱిఁ ద్రవ్వటంబులు వెట్టుఁ దగినట్టి....." (కళా. 4. ఆ.)

త్రవ్వు మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తవ్వకము శబ్దం దగ్గిర చూడండి.

త్రిప్పు ధాతువుకు శ. ర. లో తిరుగఁజేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అట ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి త్రిప్పటము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో తిప్పుడు, తిరుగుడు, పర్యటన, సంచారం, తిమ్మట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. ..... వినోదంబునకు బేతాళ బాలికలు త్రిప్పు త్రిప్పటంపు బల్లల చందంబున ....." (వరాహ. 5. 38. ఆ.)

త్రిప్పు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో తిర్-ఉప్ప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవత్యయం జరిగి ర'కారం త'కి విధింపబడింది. ఆ తరువాత ధాత్వాంతంలో ఉకారం చేరి త్రిప్పు ధాతువు తెలుగులో ఏర్పడింది. తిర్-ఉప్ప్->తిర్-ప్ప్->తిర్-ప్ప్ఉ>త్రిప్పు (తిప్పు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 398)

తమిళం- తిరుప్పు (ధా.); కన్నడం- తిరుమ్పు (ధా.)

పాయు ధాతువుకు శ. ర. లో తొలఁగు, చిక్కెడలు, పక్వపదార్థము కాలా తిక్రమణముచే మెత్తఁబడిచెడు, విడుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పాపట శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ప ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో కేశ వీధి అనే అర్థం కనిపిస్తోంది. "ఎ. గీ. పాపట బొసంగి యమోద భరమునించె." (కవి. 2. ఆ.)

పాయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 5. -అటి

1. ఓమటి

ఓము ధాతువుకు శ.ర.లో కాచు, రక్షించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అటి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఓమటి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అన్నము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. అన్నంబు వెలయుచుండు, బువ్వ యోమటి కూడు బోనము వంటకంబోరె మోగిరమన." (ఆం. భా. ద్వి. వై.)

ఓము ధాతువుకు మూలద్రావిడ భాషలో ఓయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది మూల దక్షిణ ద్రావిడ భాషలో ఒయ్-మ్ప్-, ఓ-మ్ప్- అనే విధంగా మార్పు చెందింది. ఓ-మ్ప్- అనే మూల ధాతువులోని పకారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి ఓము ధాతువు తెలుగులో ఏర్పడింది. ఓ-మ్ప్->ఓ-మ్->ఓ-మ్ఉ>ఓము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 319)

తమిళం- ఓమ్పు (ధా.); మలయాళం- ఓమ్పుక (ధా.); కన్నడం- ఓవు (క్రి. ధా.) {DEDR- 1056: P. NO. 100}

2. 6. -అడ/ము

1. అతకడము
2. కట్టడ
3. కట్టడము
4. కేరడము
5. చావడము
6. ముట్టడము
7. మెత్తడము

అతుకు ధాతువుకు శ. ర. లో అంటుకొను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అడ ప్రత్యయం భావార్థంలో చేరింది. దాని మీద బా. వ్యా. లోని తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి అతకడము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో అతకటం, రచించటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అతుకు ధాతువుకు పూర్వ రూపం అదుకు. అదుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో అచ్-, అత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. అత్- ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -ఉకు అనుబంధంగా చేరి అదుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇది తరువాతి కాలంలో అతుకు అనే విధంగా మార్పు చెందింది. అత్->అద్->అద్-ఉ->అద్-ఉక్->అద్-ఉక్ఉ>అదుకు>అతుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 281)

తమిళం- అత్తు (ధా.); మలయాళం- అతుకు, అతికు, అదుకు (ధా.) {DEDR- 145: P. NO. 15}

కట్టు ధాతువుకు శ. ర. లో (ఆవులోనగునది) గర్భము ధరించు, నిబద్ధమగు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి కట్టడ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నియమము, తీరు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. ఏయే కట్టడ లెవ్వరి, కాయ కట్టడలు తప్పకధిపతి ప్రజలన్...'' (కళా. 7. ఆ.)

కట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో కట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి కట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. కట్->కట్-ట్->కట్-ట్ఉ>కట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 320)

తమిళం, కన్నడం- కట్టు (ధా./నా. వా.); మలయాళం- కెట్టుక (ధా.) {DEDR- 1147: P. NO. 108}

కట్టు ధాతువుపై -అడ ప్రత్యయం కర్మార్థంలో చేరింది. దాని మీద బా. వ్యా. లోని తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కట్టడము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో ఇల్లు మొదలైన వాటి నిర్మాణం, బంధనం, కూర్పు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కట్టడ శబ్దం దగ్గిర చూడండి.

కేరు ధాతువుకు శ. ర. లో ఉత్సహించు, కుతూహలపడు, విజృంభించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడ ప్రత్యయం భావార్థంలో చేరింది. దాని మీద బా. వ్యా. లోని తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కేరడము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉపేక్ష, తిరస్కారము, తిరస్కారపు మాట, వంకర మాట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. ..... సంజ్ఞాదేవి బిడ్డలైన, మువ్వురను గేరడము సేయ.'' (హరి. పూ. 1. ఆ.)

కేరు ధాతువుకు మూలద్రావిడ భాషలో కయ్-అర్-, కెయ్-అర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఈ ధాతువులు మూలమధ్యద్రావిడ భాషలో కేర్- అనే విధంగా మార్పు చెందాయి. కేర్- ధాతువు మీద ఉకారం చేరి కేరు ధాతువు తెలుగులో ఏర్పడింది. కేర్->కేర్-ఉ>కేరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 335)

తమిళం- కేరు (ధా.); కన్నడం- కెరళ్ (ధా.) {DEDR- 2009: P. NO. 182}

చచ్చు ధాతువుకు కాలముచేయు, మరణించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. చచ్చు>చావుపై -అడ ప్రత్యయం భావార్థంలో చేరింది. దాని మీద బా. వ్యా. లోని తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి చావడము అనే శబ్దం ఏర్పడింది. ''ఇమ్మొయిన్ జావడమైన జూచి యది చందము గాదని యంటి గాక.''(భార. ఉద్యో. 3. 61.) 'చావు నోవులు చచ్చు నొచ్చులకగు.' (బా. వ్యా. 94) సూత్రం ప్రకారం చచ్చుకు చావు ఆదేశమయింది.

చచ్చు ధాతువుకు మూల దక్షిణ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో చాయ్-, చయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చాయ్- ధాతువులోని దీర్ఘం హ్రస్వంగా మారి చయ్- అని అయింది. చయ్-లోని యకారం లోపించి ద్విత్వ చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి చచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. చాయ్->చయ్->చ->చ-చ్->చ-చ్చ్->చ-చ్చ్ఉ>చచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన

చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 349)

తమిళం- చా (ధా.); చావు (నా. వా.); మలయాళం- చాక (ధా.), చాక్కు (నా. వా.); కన్నడం- సాయ్ (ధా.), సావు (నా. వా.) {DEDR- 2426: P. NO. 212}

ముట్టు ధాతువుకు శ. ర. లో తాకు, శత్రువును దాకు, మర్మముదాకు, ముట్టడించు, కడముట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడ ప్రత్యయం భావార్థంలో చేరింది. దాని మీద బా. వ్యా. లోని తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ముట్టడము అనే శబ్దం ఏర్పడింది. దీనికి నిర్బంధము, ముట్టడించుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తే. మొదల గాశీపురమునకు ముట్టడముగ సకల ....." (కాశీ. 5. ఆ.)

ముట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో ముత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో మూడు రకాలైన మార్పులకు లోనయింది. టకారంగాను, శకటరేఫగాను, తకారంగాను మార్పు చెందింది. (చూ. TVB పు. సం. 82-83). ఈ ధాతువులో దంతమూలీయ తకారం టకారంగా మారింది. అది (ట) ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి ముట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. ముత్->ముట్->ముట్ట్->ముట్ట్ఉ>ముట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 463)

తమిళం- ముట్టు (ధా./నా. వా.); మలయాళం- ముట్టుక (ధా.); కన్నడం- ముత్తు (ధా.) {DEDR- 5018: P. NO. 452}

మెత్తు ధాతువుకు శ. ర. లో మన్నులోనగువాని దళముగా పూయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అడ ప్రత్యయం భావార్థంలో చేరింది. దాని మీద బా. వ్యా. లోని తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి మెత్తడము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మెత్తుట అనే అర్థం కనిపిస్తోంది. "మంటి మెత్తడము." (వి. పు. 7. ఆ.)

మెత్తు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మెత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మెత్- ధాతువులోని తకారం ద్విత్వంగా మారి దాని మీద ఉకారం చేరి మెత్తు ధాతువు తెలుగులో ఏర్పడింది. మెత్->మెత్త్->మెత్త్ఉ>మెత్తు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 468)

తమిళం- మెత్తు (ధా.); కన్నడం- మెత్తు (ధా.) {DEDR- 5066: P. NO. 458}

2. 7. -అడి

1. అడలడి
2. అలజడి
3. ఒరవడి
4. కట్టడి
5. కొట్టడి
6. పోవడి
7. ముట్టడి
8. వెల్లడి

అడలు ధాతువుకు శ. ర. లో ఏడ్చు, శోకించు, విలపించు, భయపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడి ప్రత్యయం భావార్థంలో చేరి అడలడి శబ్దం ఏర్పడింది. దీనికి అలజడి, కలవరపాటు అనే అర్థాలు ఉన్నాయి. "చిత్తంబడలడి బడవడి నిట్టులన్" (భార. శాం. 1. ఆ. 56.)

అడలు ధాతువుకు మూలద్రావిడ భాషలో చట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం లోపించింది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- తెలుగులో -డకారంగా మారింది. దానికి -అలు అనుబంధంగా చేరి అడలు అనే ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. చట్->అట్->అడ్->అడ్-అ->

అడ్-అల్->అడ్-అల్ఉ>అడలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 281)

తమిళం- అటల్ (ధా./నా. వా); మలయాళం- అటల్ (ధా.); కన్నడం- అటల్ (ధా./నా. వా.) {DEDR-276: P. NO. 26}

అలయు ధాతువుకు శ. ర. లో శ్రమపడు, విసుగు, ఆలస్యముచేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడి ప్రత్యయం భావార్థంలో చేరి అలజడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆపద, క్లేశము, వ్యూహము, దుఃఖము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. అలజడి వచ్చుటకు మూలమది యెయ్యదియో." (సం.)

ఒరయు ధాతువుకు శ. ర. లో ఒరపెట్టు, రాచు, పరీక్షించు, వెదకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడి ప్రత్యయం భావార్థంలో చేరి ఒరవడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విద్యార్థులకు అక్షరాలు కుదరటానికి గురువు మొదలైన వాళ్లు రాసిన మేలు బంతి అనే అర్థం కనిపిస్తోంది. ఇక్కడ -వ ఆదేశంగా వచ్చింది.

ఒరయు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం మూల ధాతువులోని ఊ/ఓ గా మారింది. తరువాత దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి ఒరయు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఊర్->ఓర్->ఒర్->ఒర్-అ->ఒర్-అయ్->ఒర్-అయ్ఉ>ఒరయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 317)

తమిళం- ఉర, ఉరై (ధా./నా. వా.); మలయాళం- ఉరసుక (ధా.), ఉర (నా. వా.); కన్నడం- ఉర్దు, ఉద్దు, ఉజ్జు (ధా.) {DEDR- 665: P. NO. 64-65}

కట్టు ధాతువుపై -అడి ప్రత్యయం భావార్థంలో చేరి కట్టడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో నియతి, నియంత్రణ, అదుపు, నియమం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కట్టు- మూల ధాతు రూపం కోసం కట్టడ శబ్దం దగ్గిర చూడండి.

కొట్టు ధాతువుకు శ. ర. లో ప్రహరించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అడి ప్రత్యయం కర్మార్థంలో చేరి కొట్టడి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సామగ్రులుంచెడు గది, కోష్ఠము అనే అర్థాలు ఉన్నాయి. "చ. పరఁగెడు రస్తు కొట్టడులు....." (హంస. 1. ఆ. 119.)

కొట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో కొట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి కొట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. కొట్->కొట్-ట్->కొట్-ట్ఉ>కొట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 336)

తమిళం- కొట్టు (ధా./నా. వా.); మలయాళం- కొట్టన (ధా.); కన్నడం- కొట్టుక (ధా.) {DEDR- 2063: P. NO. 187}

పోవు ధాతువుకు శ. ర. లో సమీపము నుండి దూరమునకరుగు, చచ్చు, ఆరంభించు, కడచు, చెడు, కలయు, అగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడి ప్రత్యయం భావార్థంలో చేరి పోవడి శబ్దం ఏర్పడింది. దీనిలో -వ ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో నడత, ప్రవర్తనము, వాలకం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది పోబడి యొక్క రూపాంతరం. "సీ. దాడిబడి సొమ్ము పోబడి యెఱుంగక నోర గొలదు..." (విప్ర. 5 , ఆ. 40.)

పోవు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పో- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -వు చేరి పోవు ధాతువు తెలుగులో ఏర్పడింది. పో->పో-వ్->పో-వ్ఉ>పోవు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు.(కృష్ణమూర్తి.1961: 443-44)

తమిళం- పో (ధా.); మలయాళం- పోక (ధా.), పోకల్, పోక్కు (నా. వా.); కన్నడం- పో, పోగు, పోగుహ (ధా.) {DEDR- 4572: P. NO. 404-05}

ముట్టు ధాతువుపై -అడి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ముట్టడి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నిర్బంధము, ముట్టడించుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. అట్టి ముట్టడిఁ దన యత్తయు మామ పుట్టిన....." (విష్ణు. పూ. 3. ఆ.)

ముట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ముట్టడము శబ్దం దగ్గిర చూడండి.

వెలయు ధాతువుకు శ. ర. లో ప్రకాశించు, ప్రసన్నతనొందు, బయలుపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అడి ప్రత్యయం భావార్థంలో చేరింది. -లకారమ ద్విత్వమయి వెల్లడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బయలు, ప్రసిద్ధి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వెలయు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని మూర్ధన్య ళకారం తెలుగులో దంతమూలీయ లకారంగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి వెలయు ధాతువు తెలుగులో ఏర్పడింది. వెళ్->వెల్->వెల్-అ->వెల్-అయ్-> వెల్-అయ్ఉ>వెలయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 495)

తమిళం- విలై (ధా./నా. వా.); మలయాళం- విళయుక (ధా.); కన్నడం- బెళె (ధా./నా. వా.) {DEDR-5437: P. NO. 493-94}

2. 8. -అత

1. కొలత

కొలుచు ధాతువుకు శ. ర. లో ఉపాసించు, సేవించు, ధాన్యాదికము కొలతచేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అత ప్రత్యయం భావార్థంలో చేరి కొలత శబ్దం ఏర్పడింది. -లు లోని ఉత్వం ప్రత్యయంలోని -అ వల్ల అత్వంగా మారింది. దీనికి శ. ర. లో పరిమాణము, ధాన్యములోనగువాని కొలుచుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కొలుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 9. -అన/ము

1. ఒడ్డన/ఒడ్డనము
2. కట్టనము
3. విత్తనము

ఒడ్డు ధాతువుకు శ. ర. లో పందెమిడు, (వల) పఱచు, మొనయించు, చాఁచు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అన ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఒడ్డనము అనే శబ్దం ఏర్పడింది. -అన ప్రత్యయాన్ని భావార్థకంగా కూడా వాడవచ్చు. ఒడ్డనముకు శ.ర. లో పందెం, వ్యూహము, బెత్తములోనగువాని చేత జేయబడిన కేడెము, కేడెము అనే అర్థాలు ఉన్నాయి. "గీ. లూర్జితాక్షము లసువులు నొడ్డనములు ....." (భాగ. 6. ఆ.)

ఒడ్డు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కట్టు ధాతువు పై -అన ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కట్టనము అనే శబ్దం ఏర్పడింది. -అన ప్రత్యయం భావార్థంలో కూడా వస్తుంది. కట్టనముకు శ. ర. లో కానుక, బంధనం అనే అర్థాలు ఉన్నాయి. "సీ. గాండీవికిని మేలు కట్టనంబులమర్చి స్వర్గ పేటికలందు సంఘటించి." (జై. 7. ఆ.)

కట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కట్టడ శబ్దం దగ్గిర చూడండి.

విత్తు ధాతువుకు శ. ర. లో (విత్తనములు) చల్లు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అన ప్రత్యయం

కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి విత్తనము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విత్తు, బీజము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. విప్ర వరునకు దూమెడు విత్తనముల, నేల యొసగిన ఫలము వర్ణింతు వినుము...." (దశా. 5. 100)

విత్తు ధాతువుకు మూలద్రావిడ భాషలో విత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలధాతువులోని తకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి విత్తు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. విత్->విత్-త్->విత్-త్ఉ>విత్తు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 491)

తమిళం-విత్తు (ధా.); మలయాళం- వితెక్క (ధా.); కన్నడం- బిత్తు (ధా./ నా. వా.) {DEDR- 5401: P. NO. 489-90}

2. 10. -అర/ము

1. అబ్బురము
2. ఉబ్బరము
3. ఊఁదర
4. కలవరము
5. కావరము
6. దబ్బర
7. దెప్పరము
8. పాఁతఱ

అబ్బు ధాతువుకు శ. ర. లో దొరకు, ప్రాప్తించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అర ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి అబ్బురము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆశ్చర్యము అనే అర్థం కనిపిస్తోంది. "గీ. వర్తిలుట యబ్బురముగాన." (కళా. 5. ఆ.)

అబ్బు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉబ్బు ధాతువుపై -అర ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39 సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఉబ్బరము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కడుపు ఉబ్బుట, అతిశయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ప్రతి సంపత్తియు బొబ్బరయుబ్బరంబును" (భీ. 3. ఆ.)

ఉబ్బు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఉబ్బకము శబ్దం దగ్గిర చూడండి.

ఊఁదు ధాతువుపై -అర ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఊఁదర అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (కాయలు పండుటకును ఎలుకలు లోనగునవి చచ్చుటకును వేసెడు) పొగ అనే అర్థం కనిపిస్తోంది.

ఊదు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఊఁద శబ్దం దగ్గిర చూడండి.

కలఁగు ధాతువుకు కలఁకబాఱు, కలఁతపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి కలఁచు (సకర్మకం)గా మారింది. దాని మీద -అర ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కలవరము అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -వ ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో కలఁత, చింత అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కలఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో కల్-, కల్-అజ్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూల ధాతువు కల్- అజ్క్- లోని కకారం గకారంగా మారింది. దానికి ఉకారం చేరి కలఙ్గు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం చేరి కలంగు అని అయింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి కలఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. కల్-అజ్క్->కల్-అజ్గ్-> కల్-అజ్గ్ఉ>కలఙ్గు>కలంగు>కలఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 326)

తమిళం- కలఙ్కు (ధా.); మలయాళం- కలజ్ఞుక (ధా.); కన్నడం- కలకు, కలఙ్కు (ధా.) {DEDR-

1303: P. NO. 122}

కాచు ధాతువుపై -అర ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కావరము అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -వ కారం ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో క్రొవ్వు, మదము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. కిన్నర స్త్రీల జూచి లంఘింపఁ బాఱుఁ గావరం బెత్తి యుద్దామ కామ వికృతి, ..." (కాశీ . 3. ఆం. భా. ప్ర. 133.)

కాచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కావలి శబ్దం దగ్గిర చూడండి

దబ్బు ధాతువుకు శ. ర. లో చెప్పు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అర ప్రత్యయం కర్త్రర్థంలో చేరి దబ్బర (దబ్బఱ) శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బొంకు, మోసము, విపత్తు, తప్పు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. పనసుఁడెఱింగి దబ్బఱ వచ్చెననుచు." (రా. యు. కాం.)

దెప్పు ధాతువుకు శ. ర. లో (ఒకఁడు చేసిన కీడును మేలును) ఎదుట చెప్పు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అర ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి దెప్పరము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆపద, దుస్సహ వచనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "దెప్పరములు వల్కగాదగునే" (సం.)

దెప్పు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పాఁతు ధాతువుకు శ. ర. లో పూడుచు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అఱ ప్రత్యయం కర్మార్థంలో చేరి పాఁతఱ అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ధాన్యముంచుటకై నేల త్రవ్విన పల్లము, నిధి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తే. తనకు దొమ్మిది పాఁతఱల్ ధనము గలద, టంచు ....." (రసి. 1. ఆ.)

పాఁతు ధాతువుకు మూలద్రావిడ భాషలో పా-న్‌త్-. పా-త్‌త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పా-న్‌త్- ధాతువుకు ఉకారం చేరి పాన్తు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి పాంతు రూపం ఏర్పడింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి పాఁతు ధాతువు తెలుగులో ఏర్పడింది. పా-న్‌త్->పాన్‌త్-ఉ>పాన్తు> పాంతు>పాఁతు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 428-29)

తమిళం- పతుక్కు (ధా.), పాన్తు (నా. వా.); కన్నడం- పాతి (నా. వా.)

2. 11. -అఱు

1. చూపఱు

చూచు ధాతువుకు శ. ర. లో కనుఁగొను , వీక్షించు , యత్నించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అఱు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చూపఱు శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ప ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో చూచువారు అనే అర్థం కనిపిస్తోంది. ఇది శ. ర. లో విశేషణంగా చూపించబడింది. "చూపఱ నత్తెలుతాఁకు వెఱఁగు పడఁజేసె." (భార. కర్ణ. 3. ఆ.)

చూచు ధాతువుకు మూలద్రావిడ భాషలో చూ-, తూ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చూ- అనే మూల ధాతు రూపానికి -చు చేరి చూచు ధాతువు తెలుగులో ఏర్పడింది. చూ->చూ-చ్->చూ-చ్ఉ> చూచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 359)

తమిళం- చూట్టు (ధా./నా. వా.); మలయాళం- చూణ్టుక (ధా.); చూట్టు (నా. వా.); కన్నడం- సుట్టు (ధా.) {DEDR- 2658: P. NO. 230}

2. 12. -అలి

1. అరుగలి
2. ఉబ్బలి

3. కలగలి
4. కావలి
5. కూడలి
6. తిరగలి
7. తొంగలి
8. పొంగలి
9. వీవలి

అరుఁగు ధాతువుకు శ. ర. లో పోవు, గమించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అలి ప్రత్యయం భావార్థంలో చేరి అరుగలి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో జంకు, అనుమానం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అరుగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో చార్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. పదాది చవర్ణం లోపించింది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారి అర్- అనే రూపం ఏర్పడింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి అరుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. చార్->ఆర్->అర్->అర్-ఉ->అర్-ఉగ్-> అర్-ఉగ్ఉ>అరుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 284)

తమిళం- అరుకు (ధా./నా. వా.), అరుకర్, అరుకల్ (నా. వా.); మలయాళం- అరు, అరువు (నా. వా.); కన్నడం- అరగు, అరికు, అరుగు (నా. వా.) {DEDR- 222: P. NO. 21}

ఉబ్బు ధాతువుపై -అలి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఉబ్బలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బురద అనే అర్థం కనిపిస్తోంది. ''సీ. ..... వలికి బన్నీట వాక యుబ్బలికి గంధ.....'' (రసి. 6. ఆ.)

ఉబ్బు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఉబ్బకము శబ్దం దగ్గిర చూడండి.

కలగు ధాతువుపై -అలి ప్రత్యయం భావార్థంలో చేరి కలగలి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో నారుమడికి పెట్టే మొదటి తడుపు అనే అర్థం కనిపిస్తోంది.

కలగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కలవరము శబ్దం దగ్గిర చూడండి.

కాచు ధాతువుపై -అలి ప్రత్యయం భావార్థంలో చేరి కావలి శబ్దం ఎర్పడింది. దీనిలో -వకారం ఆదేశంగా వచ్చించి. దీనికి శ. ర. లో రక్షణము అనే అర్థం కనిపిస్తోంది. ''క. వెలినుండుఁ డిచ్చటికిఁ గావలి నేనుండంగఁ జొచ్చు వారుంగలరే.'' (ఉ. హరి. 2. ఆ.)

కాచు ధాతువుకు మూలద్రావిడ భాషలో కా- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -చు చేరి కాచు ధాతువు తెలుగులో ఏర్పడింది.

తమిళం- కా (ధా./ నా. వా.); మలయాళం- కాక్కుక (ధా.); కన్నడం- కా, కాయ్, కాయి (ధా.) {DEDR-1416: P. NO. 132{

కూడు ధాతువుపై -అలి ప్రత్యయం అధికరణార్థంలో చేరి కూడలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రెంటిమూటి కూడిక అనే అర్థం కనిపిస్తోంది. ''సీ. ..... గనుపట్టుఁ గుల్య కూడలి యన సంభేద మలరుచుండు.'' (ఆం. భా. 1. 164.)

కూడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కూటము శబ్దం దగ్గిర చూడండి.

తిరుగు ధాతువుపై -అలి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తిరుగలి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో విసుర్రాయిస, పిండి విసిరే రాతి యంత్రం, భ్రమణం, తిరగడం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి తిరగలి అనే మరో రూపం కూడా కనిపిస్తోంది.

తిరుగు ధాతువుకు మూల ద్రావిడ భాషలో తీర్-, తిర్-, తిర్-ఉక్-, తిర్-ఉవ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తిర్-ఉక్- ధాతువులోని కకారం గకారంగా మారి దాని మీద ఉకారం చేరి తిరుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. తిర్-ఉక్->తిర్-ఉగ్->తిర్-ఉగ్ఉ>తిరుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 383)

తమిళం- తిరి (ధా./నా. వా.); మలయాళం- తిరియుక (ధా.), తిరి (నా. వా.); కన్నడం- తిరి (ధా./నా. వా.) {DEDR- 3246: P. NO. 282}

తొంగు ధాతువుకు శ. ర. లో వాలు, శయనించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అలి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తొంగలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వాలునది, ప్రవించునది అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "తొంగలి ఱెప్పలందొలఁగఁ ద్రోయుచు." (స్వా. 2. ఆ.)

తొంగు ధాతువుకు మూలద్రావిడ భాషలో తొన్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులో ఉన్న దంతమూలీయాను నాసికానికి కంఠ్యానునాసికం వచ్చింది. ककారానికి గకారం వచ్చింది. ధాత్వాంతంలో ఉకారం చేరి తొఙ్గు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి తొంగు అని అయింది. తొన్క->తొఙ్క->తొఙ్గ->తొఙ్గఉ>తొఙ్గు>తొంగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 392-93)

తమిళం- తొఞ్కు (ధా.), తొఞ్కల్ (నా. వా.); మలయాళం- తొఞ్కుక (ధా.); కన్నడం- తొఙ్గు (ధా.)

పొంగు ధాతువుపై -అలి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పొంగలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పాలుచేర్చి పొంగించునట్టి అన్నము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... నాస దీఱంగఁ బొంగళ్లు భోజనంబొనరింపఁ బొడము దప్పి." (అని. 1. 41.)

పొంగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పొంకము శబ్దం దగ్గిర చూడండి.

వీచు ధాతువుకు (గాలి) విసరు, విసరు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అలి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి వీవలి శబ్దం ఏర్పడింది. ఇక్కడ -వ ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో గాలి, వాయువు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... జేరె మలయంపుఁ గమ్మ వీవలులనలుల." (ఆము. 5. ఆ.)

వీచు ధాతువుకు మూలద్రావిడ భాషలో వీ-, వీ-చ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వీ-చ్- అనే మూల ధాతువుపై ఉకారం చేరి వీచు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 493)

తమిళం- వీచు (ధా.); మలయాళం- వీచుక (ధా.); కన్నడం- బీసు, బిసు (ధా./నా. వా.) {DEDR- 5454: P. NO. 495-96}

2. 13. -అవ

చొరవ

చొచ్చు ధాతువుకు శ. ర. లో చొరఁబడు, ప్రవేశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. చొచ్చు ధాతువుకు బా. వ్యా. క్రి. 91. సూ. ప్రకారం చొరు ఆదేశమయింది. దానిపై -అవ ప్రత్యయం భావార్థంలో చేరి చొరవ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ప్రవేశము, బుద్ధికుశలత, అన్నము మీఁది యిచ్ఛ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. కలియుగంబు చొరవ యాసన్నంబయ్యె." (భార. శల్య. 2. ఆ. 305.)

చొచ్చు ధాతువుకు మూలమధ్య ద్రావిడ భాషలో చో-ళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని ళకారం లోపించి ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మరింది. దానికి ద్విత్వ చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి చొచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. చో-ళ్->చో->చొ->చొ-చ్->చొ-చ్చ్-> చొ-చ్చ్ఉ>చొచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 365-66)

తమిళం- తుర (ధా.); కన్నడం- చుర్చు, చుచ్చు (ధా.)

2. 14. -అవు

1. ఉరవు
2. ఎగవు

3. కెడవు
4. తగవు
5. తొడవు
6. నగవు
7. నెరవు
8. నెలవు
9. పొడువు/పొడవు
10. వెరవు

ఉరు ధాతువుకు శ. ర. లో శ్రేష్ఠమగు, తగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అవు ప్రత్యయం భావార్థంలో చేరి ఉరవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఔచిత్యము అనే అర్థం కనిపిస్తోంది. ''వ. ఉరవున నూఁకియు వెరవునఁ దాఁకియు.'' (ఉ. హరి . 6. ఆ.)

ఉరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఎగయు ధాతువుకు శ. ర. లో ఎగురు, పైకిలేచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అవు ప్రత్యయం భావార్థంలో చేరి ఎగవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఎగురుట, ఉడ్డీనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సూతు నరద మెగవు తొలఁగ ననియెన్.'' (క. 2. 381.)

ఎగయు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎయ్-, ఏ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఎయ్- అనే మూల ధాతువులోని యకారం లోపించి గకారం వచ్చింది. దానికి -అయు అనుబంధంగా చేరి ఎగయు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎయ్->ఎ->ఎగ్->ఎగ్-అ->ఎగ్-అయ్->ఎగ్-అయ్ఉ>ఎగయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 305)

తమిళం- ఇక (ధా.)

కెడయు ధాతువుపై -అవు ప్రత్యయం భావార్థంలో చేరి కెడవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి పాటు, పతనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. '' నేరమిమైఁ గెడవున శిని వీరుండిరువఱియ గాఁగ విందుని వ్రేసెన్.'' (క. 1. 94.)

కెడయు- మూల ధాతు రూపం కోసం కెడయిక శబ్దం దగ్గిర చూడండి.

తగు ధాతువుకు శ. ర. లో యుక్తమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అవు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తగవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తగుట, న్యాయము, ధనాది నిమిత్తమైన జగడము- మొదలైన అర్థాలు ఉన్నాయి. ''క. ..... తడవి కనుఁగొనఁగ వలయుఁ దగవు తగమియున్.'' (భార. శాం. 2. ఆ. 187.)

తగు ధాతువుకు మూలద్రావిడ భాషలో తాయ్-, తక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తక్- అనే మూల ధాతువులోని కకారం గకారంగా మారింది. దానికి మీద ఉకారం చేరి తగు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 373)

తమిళం- తకు (ధా.); మలయాళం- తకు (ధా.); కన్నడం- తగు (ధా.) {DEDR- 3005: P. NO. 260}

తొడు ధాతువుకు శ. ర. లో సొమ్ములు లోనగువాని తొడుగు, బాణము తొడుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అవు ప్రత్యయం కర్మార్థంలో చేరి తొడవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో భూషణము అనే అర్థం కనిపిస్తోంది. ''తొడవులు తొడువదు తొడవు తొడవు .'' (భాగ. 10. స్కం. పూ.)

తొడు ధాతువుకు మూలద్రావిడ భాషలో తొట్-, తుట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తొట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి తొడు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 394)

తమిళం- తొటు (ధా.); కన్నడం- తుడు, తొడు (ధా.)

నగు ధాతువుపై -అవు అనే ప్రత్యయం భావార్థంలో చేరి నగవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నవ్వు, హాసము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''నగవులు నురువులు నడలు రాయంచలు.'' (నీలా.

2. ఆ. 17.)

నగు ధాతువుకు మూలద్రావిడ భాషలో నవ్-, నక్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. నక్- అనే మూల ధాతువులోని ककारం గకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి నగు ధాతువు తెలుగులో ఏర్పడింది. నక్->నగ్->నగ్ఉ>నగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 406)

తమిళం- నకు (ధా.); నక్కల్ (నా. వా.); మలయాళం- నకెక్క (ధా.); కన్నడం- నగు, నగె (ధా./నా. వా.) {DEDR- 3569: P. NO. 314}

నెరయు ధాతువుపై -అవు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి నెరవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పూర్తి, వ్యాపనము, మార్గము, ఒకానొక చెట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. మ్రుగ్గింపఁగన న్నెరవులు విచ్చుటయు మేదిన్ ధరుఁడలరెన్." (హరి. ఉ. 3. ఆ.)

నెరయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నెరయిక శబ్దం దగ్గిర చూడండి.

నెలయు ధాతువుపై -అవు ప్రత్యయం అధికరణార్థంలో చేరి నెలవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ.ర.లో వాసస్థానము, స్థానము, పరిచయము అనే అర్థాలు ఉన్నాయి. "ఈ నెలవును బృందారకాధీనము." (భార. స్వ. 1. ఆ. 19.)

నెలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నెల శబ్దం దగ్గిర చూడండి.

పొడుగు ధాతువుపై -అవు అనే ప్రత్యయం భావార్థంలో చేరి పొడవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉన్నతి, ఎత్తు, మీఁదు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి పొ***డు***వు అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది. "పొడువు నందుండి వెసఁ దలక్రిందు గాఁగెడయించి."(పాండు. 5, ఆ.)- "గీ. పొడవు మిగిలిన పొందమ్మి ఓపువ్వు వోలె." (నైష. 1, ఆ. 68.)

పొడుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వెఱచు ధాతువుకు శ. ర. లో భయపడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అవు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి వెరవు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ.ర.లో ఉపాయము, జీవనోపాయము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. వెరవు చితంబదియ వాని వేల్పై యుండున్." (హరి. పూ. 7. ఆ.)

వెఱచు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి వెఱచు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. వెత్->వెఱ్->వెఱ్-అ->వెఱ్-అచ్->వెఱ్-అచ్ఉ>వెఱచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 494-95)

తమిళం- విఱ (ధా.), విఱప్పు (నా. వా.); మలయాళం- విఱెక్క (ధా.); కన్నడం- బెచ్చు, బెర్చు (ధా./నా. వా.)

2. 15. -అస/ము

1. గెంటసము
2. తారసము
3. బొక్కసము
4. వెక్కసము
5. వ్రాయసము/రాయసము

గెంటు ధాతువుకు శ. ర. లో చలించు, తొలఁగు, త్రోయు, ప్రయోగించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అస ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి గెంటసము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పరుషవచనము అనే అర్థం కనిపిస్తోంది. "క. అనుచు ననవింటి పెనుదంటనాడరాని గెంటసములాడి." (వసు. 4. ఆ.)

గెంటు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తారు ధాతువుకు శ. ర. లో సంచరించు, పోవు, కదియు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అస ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తారసము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమీపము, తలపాటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ఈరీతి నుభయ బలములుఁ దారసమునఁ బోరు నెడ." (జై. 5. ఆ.)

తారు ధాతువుకు మూలద్రావిడ భాషలో చార్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం లోపించి తకారం వచ్చి దీర్ఘమయింది. ధాత్వాంతంలో ఉకారం చేరి తారు ధాతువు తెలుగులో ఏర్పడింది. చార్->తార్->తార్ఉ>తారు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 380)

తమిళం- చార్ (ధా.); మలయాళం- చార (ధా.); కన్నడం- తారిసు, సార్ (ధా.)

బొక్కు ధాతువుకు శ. ర. లో ఏదేని నోరునిండవేసికొని తిను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -అస ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి బొక్కసము శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అర్థభారము, సప్తాంగములలో నొకటి కోశము, భాండాగారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తే. అస్థిగర్భిత తామ్రపేట్యన్విత మగు బొక్కసంబెత్తుకొని పోబోయెయనుచు." (కాశీ. 5. ఆ.)

బొక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో మూఁక్-, మోఁక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మోఁక్- అనే మూల ధాతువులోని దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. తరువాత అర్ధానుస్వారం లోపించింది. మకారం బకారంగా మారింది. ధాతువులోని ఁకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి బొక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. మోఁక్->మొఁక్->మొక్->బొక్->బొక్క్->బొక్క్ఉ>బొక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 449)

తమిళం- ముక్కు (ధా.); మలయాళం- మోవల్, మోకుక (ధా.); కన్నడం- ముక్కు (ధా.) {DEDR-4897: P. NO. 438}

వెక్కు ధాతువుకు శ. ర. లో వెక్కిలి విడుచు, ఏడ్చునపుడు వెక్కిలి వలె ధ్వనించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -అస ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వెక్కసము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దుస్సహవచనము అనే అర్థం కనిపిస్తోంది. "వ. ఉబ్బు దక్కి వెక్కసంబును వెల్లఁ బాటునుం గదిరి." (భార. ద్రో. 2. ఆ. 85.)

వెక్కు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వ్రాయు (రాయు) ధాతువుపై -అస అనే ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి వ్రాయసము (రాయసము) అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వ్రాఁత, జాబు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. ఆటఁ గుళిందు సేమ మరయుచుఁ దండ్రి వ్రాయసముఁ జూచి భక్తినంది యతఁడు." (జై. 8. ఆ.)

వ్రాయు ధాతువుకు మూలద్రావిడ భాషలో వర్-అయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి రకారం వ' కి విధింపబడింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారి ధాత్వాంతంలో ఉకారం చేరి వ్రాయు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. వర్-అయ్->వార్-అయ్->వార్-అయ్ఉ>వ్రాయు>(రాయు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 498)

తమిళం- వరై (ధా./నా. వా.); మలయాళం- వరయుక, వరియుక, వరెక్క (ధా.); కన్నడం- బరె, బరి (ధా./నా. వా.) {DEDR- 5263: P. NO. 475}

2. 16. -అసు

సొగసు

సొగయు ధాతువుపై -అసు అనే ప్రత్యయం కర్త్రర్థంలో చేరి సొగసు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అందము అనే అర్థం కనిపిస్తోంది. "ద్వి. సొగసులై సొలయక సొలయు భావములు గలిగి ....." (ద్వి. పరమ.-2. 103.)

సొగయు ధాతువుకు మూలద్రావిడ భాషలో చొయ్-అయ్-, చొవ్-అ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చొయ్-అయ్- ధాతువులోని చకారం సకారంగాను యకారం గకారంగాను మారాయి. ధాత్వాంతంలో ఉకారం చేరి సొగయు ధాతువు తెలుగులో ఏర్పడింది. చొయ్-అయ్->సొయ్-అయ్->సొగ్-అయ్->సొగ్-అయ్ఉ>సొగయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 501)

తమిళం- తొయ్ (ధా.), తొయ్యల్ (నా. వా.) {DEDR- 3513: P. NO. 308}

2. 17. -ఇ

1. ఎదిరి
2. కూయి/కుయ్యి
3. గంటి
4. చింపి
5. చేయి/చెయి
6. డప్పి
7. తడి
8. తిండి
9. తెంపి
10. తొలి
11. త్రిమ్మరి
12. నంగి
13. నత్తి
14. నలి
15. నెరి
16. నొప్పి
17. నొవ్వి
18. పుప్పి
19. బిగి
20. బొక్కి
21. మడి
22. ముడి
23. ముది
24. మురి
25. మూయి
26. మెలి
27. మొగి
28. మోపి
29. రోయి
30. విరి
31. వ్రాయి
32. సుడి

ఎదురు ధాతువుకు శ. ర. లో ఎదిరించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఎదిరి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విరోధి అనే అర్థం కనిపిస్తోంది. "ఎదిరికి హితమును బ్రియమును అమ్మాన నీ యాత్మ నెదిరి కెట్లు వోదున్." (భార. శాం. 1. ఆ. 341.)

ఎదురు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎత్-ఇర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని తకారం దకారంగా మారింది. -ఇర్ ఉర్-గా మారి దాని మీద ఉకారం చేరి ఎదురు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎత్-ఇర్->ఎత్-ఇ->ఎత్->ఎద్->ఎద్-ఉ->ఎద్-ఉర్->ఎద్-ఉర్ఉ>ఎదురు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 307)

తమిళం- ఇతిర్ (ధా.); మలయాళం- ఎతిర్క్క (ధా.), ఎతిర్ (నా. వా.); కన్నడం- ఇదిర్, ఎదిర్, ఎదుర్, ఎదురు (ధా.)

కూయు ధాతువుకు శ. ర. లో అఱచు, మొఱపెట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇ

ప్రత్యయం భావార్థంలో చేరి కూయి అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో కూత, అరుపు, మొర, దుర్వా ర్త అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి కుయ్యి అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది. "గీ. అకట యాఁడు కూయి నాల కూయిని లాఁతి .." (భార. విరా. 2. ఆ. 177.)

కూయు ధాతువుకు మూలద్రావిడ భాషలో కూయ్-, కూ-, కూక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కూయ్- అనే మూలధాతువుపై ఉకారం చేరి కూయు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 333)

తమిళం- కూ (ధా.); మలయాళం- కూకుక, కూవుక (ధా.); కన్నడం- కూ, కూగు (నా. వా.) {DEDR-1868: P. No. 170}

గంటు ధాతువుకు శ. ర. లో గాయము చేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి గంటి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గాయము, క్షతి, దుఃఖము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... గంటిఁ గూరయసరు గాఱిన నర్తించె, ..." (సం.)

గంటు- ధాతువుకు మూలద్రావిడ భాషలో కణ్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం గకారంగా మారింది. అనుబధంగా వచ్చిన తకారం టకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి గణ్టు రూపం ఏర్పడింది. ఆ తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి గంటు ధాతువు తెలుగులో ఏర్పడింది. కణ్-త్->గణ్-త్->గణ్-ట్->గణ్-ట్ఉ>గణ్టు> గంటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 343)

మలయాళం- కణ్టి (ధా.); కన్నడం- కణ్డి, గణ్డి (ధా.)

చినుగు ధాతువుకు శ. ర. లో వస్త్రాదికము ఛిన్నమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -చు ప్రత్యయం చేరి చించు (సకర్మకం)గా మారింది. దాని మీద -పు చేరి చింపు అయింది. చింపు మీద -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చింపి అనే శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో విశేషణంగా కనిపిస్తోంది. దీనికి శ. ర. లో చినిఁగినది అనే అర్థం కనిపిస్తోంది. "వ.చింపులైన మైమఱవులును." (జై. 5. ఆ.)

చినుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చేయు ధాతువుకు శ. ర. లో ఒనర్చు, కావించు, నిర్వహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చేయి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో హస్తము, పక్షము, కిరణము, తొండము, పట్టు, రెండు మూరల కొలది అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చేయొక కుప్పించి చివ్వున దాఁటుచు." (హరిశ్చ. 2. ఆ.)

చేయు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని పదాది కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. ధాత్వాదిలోని హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారి ధాతువు చివర ఉకారం చేరి చేయు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కెయ్->చెయ్->చేయ్->చేయ్-ఉ>చేయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 364)

తమిళం- చెయ్ (ధా.); మలయాళం- చెఇక్క (ధా.); కన్నడం- కెయ్, గెయ్ (ధా.)

డయ్యు ధాతువుకు శ. ర. లో బలహీనమగు, బడలు, కృశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి డప్పి/దప్పి అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -ప ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో నీరువట్టు, శ్రమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. ఆ ధర్మజుండు దప్పికోర్వక నీళ్లు త్రావుటకై ....." (భార. ఆర. 7. ఆ.)

డయ్యు ధాతువుకు మూలద్రావిడ భాషలో అట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఈ ధాతువు రెండు రకాలైన మార్పులకు లోనయింది. మొదట వర్ణవ్యత్యయం జరిగి, తరువాత మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- తెలుగులో డకారంగా మారింది. దానికి ద్విత్వ యకారం వచ్చి ధాత్వంతంలో ఉకారం చేరి డయ్యు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. డయ్యు తరువాత దయ్యు అనే విధంగా మార్పు చెందింది. అట్->ట్అ->డ్అ->డ-య్->డ-య్య్->డ-య్య్ఉ>డయ్యు>దయ్యు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 370)

తడియు ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు తట్->తడ్- గా మారిన దశలోనే -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి తడి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తేమ, నీరు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తడి తలడిగ్గి ముంప" (ఆము. 4. ఆ.)

తడియు ధాతువుకు మూలద్రావిడ భాషలో తట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది చళ్-/చణ్-. తళ్-/తణ్- అనే ధాతు రూపాల నుండి ఏర్పడింది. తట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి తడియు ధాతువు తెలుగులో ఏర్పడింది. తట్->తడ్->తడ్-ఇ->తడ్-ఇయ్-> తడ్-ఇయ్ఉ>తడియు అనే విధంగా దీన్ని రూప సాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 375)

తమిళం- తణ్ (ధా.); మలయాళం- తణియుక (ధా.); కన్నడం- తణ్ (ధా.) {DEDR- 3045: P. NO. 264-65}

తిను ధాతువుకు శ. ర. లో భుజించు అనే అర్థం కనిపిస్తోంది. (తిను) తిన్-త్- >(తిన్-ట్->తిన్-డ్-) అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. తరువాత అది డకారంగా మారింది. దానిపై -ఇ ప్రత్యయం కర్మార్థంలో చేరి తిండి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో భోజనము, ఆహారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ఉపవాసములఁ దద్దయును గృశింపక మేను తిండి చేఁ బోషించుచుండె నేని." (జై. 3. ఆ.)

తిను ధాతువుకు మూలద్రావిడ భాషలో తిన్-, తిన్-త్- అనే ధాతు రూపం కనిపిస్తుంది. తిన్- ధాతువుపై ఉకారం చేరి తిను ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 382)

తమిళం- తిన్ (ధా.); మలయాళం- తిన్నుక (ధా.); కన్నడం- తిన్, తిను, తిన్ను (ధా.) {DEDR- 3263: P. NO. 284}

తెగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి తెంచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం చేరి తెంపు అనేరూపం ఏర్పడింది. దీనిపై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తెంపి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విధవ, తెంపు యొక్క రూపాంతరము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎడ తెంపిగఁ గొందఱు పాయ వాఱఁగన్." (భార. విరా. 5. ఆ.)

తెగు ధాతువుకు మూలద్రావిడ భాషలో తెక్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం గకారంగా మారి దానికి ఉకారం చేరి తెగు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 388-89)

మలయాళం- తెకయుక (ధా.); కన్నడం- తెగె, తెగు (ధా.)

తొలుచు ధాతువుకు శ. ర. లో రంధ్రము చేయు, తోఁడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులో ఉన్న -చు లోపించి దానిపై -ఇ ప్రత్యయం కర్మార్థంలో చేరి తొలి అనే రూపం ఏర్పడింది. దీనికి శ. ర. లో ముందు, మొదలు, రంధ్రము, చక్ర మధ్య రంధ్రము, పిండిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... రోమముల్ చొచ్చి వెళ్లిన తొలుల్ చుక్క గుంపు." (చంద్రా. 1. ఆ.)

తొలుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో తొళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి తొలుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తొళ్->తొల్->తొల్-ఉ->తొల్-ఉచ్->తొల్-ఉచ్ఉ>తొలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 396)

తమిళం- తొళై (ధా.); మలయాళం- తుళెక్క (ధా.); కన్నడం- తొళె, తొళ్ళె (ధా.)

త్రిమ్మరు ధాతువుపై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి త్రిమ్మరి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇచ్చ వచ్చినట్టు తిరుగువాడు అనే అర్థం కనిపిస్తోంది. "క. ద్రిమ్మరియని యెల్ల వారు దెగడెడు నటుగాన్." (భో. 3. ఆ.)

త్రిమ్మరు ధాతువుకు మూలద్రావిడ భాషలో తిర్మ్-అత్-, తిర్-మత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తిర్- మత్-లోని రకారం వర్ణవ్యత్యయం జరిగి తి'కి విధింపబడింది. ధాతువులోని దంతమూలీయ తకారం మొదట శకటరేఫగా మారి ఆ తరువాత సాధురేఫగా మారింది. ధాతువులోని

మకారం ద్విత్వంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి త్రిమ్మరు ధాతువు తెలుగులో ఏర్పడింది. తిర్-మత్->తిర్-మఱ్->తిర్-మ్మఱ్->తిర్-మ్మఱ్ఉ>త్రిమ్మఱు>త్రిమ్మరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 398)

ఇతర భాషల ధాతు రూపాలను TVB లో ఉదాహరించలేదు.

నంగు ధాతువుకు శ. ర. లో ముక్కుతో మాటాడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇ ప్రత్యయం కర్మార్థంలో చేరి నంగి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ముక్కుతో మాటాడబడునది, (మాట) తుంబకము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నత్తు ధాతువుకు శ. ర. లో తడబడుచు మాటాడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి నత్తి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తడబడుచు మాటాడెడు వ్యాధి విశేషము అనే అర్థం కనిపిస్తోంది.

నత్తు ధాతువుకు మూలద్రావిడ భాషలో నయ్త్-, నెయ్త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నయ్త్- అనే మూల ధాతువులోని యకారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి నత్తు ధాతువు తెలుగులో ఏర్పడింది. నయ్త్->నత్త్->నత్త్ఉ>నత్తు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 408)

మలయాళం- నత్తుక, నెత్తుక (ధా.); కన్నడం- నత్తు, నెత్తు (ధా.)

నలియు ధాతువుకు శ. ర. లో నలఁగు అనే అర్థం కనిపిస్తోంది. ధాతువులోని -యు లోపించి నలి అనే శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ఇ ప్రత్యయం కర్మార్థకం. దీనికి శ. ర. లో రోగము, పొడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నలియు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నెరయు ధాతువుకు శ. ర. లో నిండు, నెరవేరు, వ్యాపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. నెరయులోని -యు వర్ణం లోపించి దానిపై -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి నెరి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వక్రత అనే అర్థం కనిపిస్తోంది. "సీ. మొలక చీఁకటి ..... నెరులు మించిన వీరి కురులయందు." (పాండు. 1. ఆ.)

నెఱయు ధాతువుకు మూలద్రావిడ భాషలో నిన్-, నిత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నిత్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ధాతువులోని ఇ/ఎ ఱగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి నెఱయు ధాతువు తెలుగులో ఏర్పడింది. నిత్->నిఱ్->నెఱ్->నెఱ్-అ->నెఱ్-అయ్->నెఱ్-అయ్ఉ>నెఱయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 420)

తమిళం- నిఱై (ధా./నా. వా.); మలయాళం- నిఱ (ధా.); కన్నడం- నెఱె (ధా./నా. వా.) {DEDR-3682: P. NO. 326}

నొచ్చు ధాతువుకు శ. ర. లో నొప్పిఁజెందు, దారిద్ర్యాదులచే పీడనొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి నొప్పి అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -ప ఆదేశంగా వచ్చి ద్విత్వమయింది. దీనికి శ. ర.లో బాధ, ఒప్పమి, ఆపద అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ....., నొప్పి పరిహరించి దయఁ గనుంగొను మనినన్." (జై. 7. ఆ.)

నొచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో నోయ్-, నో- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నో- ధాతువులోని దీర్ఘచ్చు హ్రస్వాచ్చుగా మారింది. దానికి ద్విత్వ చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి నొచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. నో->నొ->నొ-చ్->నొ-చ్చ్->నొ-చ్చ్ఉ>నొచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 421)

తమిళం- నో, నోయ్ (ధా./నా. వా.); మలయాళం- నోక (ధా.), నొయి, నోయి (నా. వా.); కన్నడం- నో, నొయ్యు, నోయు, నొయ్ (ధా.) {DEDR- 3793: P. NO. 339}

నొచ్చు ధాతువుపై -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి నొవ్వి అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -వ ఆదేశంగా వచ్చి ద్విత్వమయింది. దీనికి శ.ర.లో వేదన, వ్యాధి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క...., నొవ్విన్ వాఁడెగ్గులాడు నుత్తము నయినన్.'' (విజ్ఞా. ప్రా. కాం.)

నొచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నొప్పి శబ్దం దగ్గిర చూడండి.

పుచ్చు ధాతువుకు శ. ర. లో పుప్పిపట్టు, పోఁజేయు, గ్రహించు, పెఱుకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పుప్పి అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -ప ఆదేశంగా వచ్చి ద్విత్వమయింది. దీనికి శ. ర. లో వ్యాధిచేత పురుగు పడి గోరు లోనగునది పుచ్చుట అనే అర్థం కనిపిస్తోంది. ''వ. ..... ముక్కు నొక్కు పుప్పి చీమ దిండి మొదలుగాఁగల .....'' (ప్రబంధ. 605.)

పుచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో పుయ్-, అనే ధాతువు నుంచి పుచ్- అనే ధాతువు ఏర్పడింది. పుచ్- అనే ధాతువులోని చకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి పుచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. పుయ్-చ్>పుచ్->పుచ్-చ్->పుచ్-చ్ఉ>పుచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 432)

తమిళం- పుయ్ (క్రి. ధా.) {DEDR- 4281: P. NO. 378-79}

బిగియు ధాతువులోని -యు లోపించింది. మూలధాతువు విక్->బిక్->బిగ్- గా మారిన దశలోనే -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి బిగి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బిగువు అనే అర్థం కనిపిస్తోంది.

బిగియు ధాతువుకు మూలద్రావిడ భాషలో వియ్-, విక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. విక్- అనే మూల ధాతువులోని వకారం బకారంగా మారింది. ధాతువులో ఉన్న కకారం గకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి బిగియు ధాతువు తెలుగులో ఏర్పడింది. తెలుగు భాషలో వకార బకారాల వ్యత్యయం సాధారణాంశం. విక్->బిక్->బిగ్->బిగ్-ఇ->బిగ్-ఇయ్->బిగ్-ఇయ్ఉ>బిగియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 447)

తమిళం- విచి (ధా./నా. వా.); మలయాళం- విజ్ఞుక (ధా.); కన్నడం- బిగి (ధా./నా. వా.) {DEDR-5282: P. NO. 487}

బొక్కు ధాతువుపై -ఇ ప్రత్యయం చేరి బొక్కి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పండ్లులేనిది, మాంసము లేనిది అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

బొక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం బొక్కసము శబ్దం దగ్గిర చూడండి.

మడఁగు ధాతువుకు శ. ర. లో వంగు, మరలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -గు వర్ణంలోపించి దానిపై -ఇ ప్రత్యయం చేరి మడి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మడుఁగు వస్త్రము, వరిపొలము, కేదారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. మడి యనఁ గయ్య నానడరుఁ గేదారంబు.'' (ఆం. భా. ద్వి. 230.)

మడగు ధాతువుకు మూలద్రావిడ భాషలో మట్-, మళ్-, మణ్- అనే ధాతువులు కనిపిస్తున్నాయి. మట్- ధాతువులోని టకారంగా డకారంగా మారి దానికి -అగు అనుబంధంగా చేరి మడగు ధాతువు తెలుగులో ఏర్పడింది. మట్->మడ్->మడ్-అ->మడ్-అగ్->మడ్-అగ్ఉ>మడగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 451)

తమిళం- మటి (ధా.); మలయాళం- మటజ్ఞుక, మటక్కుక, మటియుక, మటుక్క (ధా.); కన్నడం- మడి. మణి (ధా.)

ముడుగు ధాతువుకు శ. ర. లో అడగు, వంగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -గు వర్ణం లోపించి దానిపై -ఇ ప్రత్యయం కర్మార్థంలో చేరి ముడి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దారములోనగు వాని ముడి, గ్రంథి, వెండ్రుకల ముడి మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. ''వీడిన ..... ముడిన్ వెడదోఁపుచు.''(పా. 1. ఆ.)

ముడుఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ముట్-ఉజ్క్-/అజ్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి ధాత్వాంతంలోని కకారం గకారంగా మారి దాని

మీద ఉకారం చేరి ముడుఙ్గు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ముడుంగు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారిముడుఁగుధాతువు తెలుగులోఏర్పడింది. ముట్-ఉజ్క్-->ముడ్-ఉజ్క్-->ముడ్-ఉజ్గ్-->ముడ్-జ్గ్ఉ>ముడుఙ్గు>ముడుంగు> ముడుఁగు(ముడుగు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 463)

తమిళం- ముటుఙ్కు (ధా./నా. వా.); మలయాళం- ముటఙుక (ధా./నా. వా.); కన్నడం- ముడుకు, ముడుగు, ముడుబు (ధా./నా. వా.) {DEDR- 4919: P. NO. 440}

ముదియు ధాతువులోని -యు లోపించింది. మూలధాతువు ముత్->ముద్- గా మారిన దశలోనే -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి ముది అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వార్ధకము, వృద్ధ, వృద్ధుడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. అచటి విప్రులు మెచ్చ రఖిల విద్యాప్రౌఢి ముది మది దప్పిన మొదటి వేల్పు." (స్వా. 1. ఆ.)

ముదియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ముదిమి శబ్దం దగ్గిర చూడండి.

మురియు ధాతువులోని -యు లోపించింది. ముత్-ముఱ్-ముర్- గా మారిన దశలోనే -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి మురి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గర్వము, నడకయందలి కులుకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... మునుకుం బిలిచినఁ గడింది మురితోనతఁడున్." (అచ్చ. కిష్కి. కాం.)

మురియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మురిపము శబ్దం దగ్గిర చూడండి.

మూయు ధాతువుకు శ. ర. లో మూతపెట్టు, కప్పు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. మూయు పై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మూయి అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో కప్పు, మూత అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మూయు ధాతువుకు మూలద్రావిడ భాషలో మూఁయ్-, మూ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూఁయ్- అనే మూల ధాతువులోని అర్ధానుస్వారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి మూయు ధాతువు తెలుగులో ఏర్పడింది. మూఁయ్->మూయ్->మూయ్ఉ>మూయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 466-67)

తమిళం- మూయ్ (ధా./నా. వా.)

మెలియు ధాతువుకు శ. ర. లో పెనఁగు అనే అర్థం కనిపిస్తోంది. ధాతువులోని -యు లోపించి మెలి శబ్దం ఏర్పడింది.ఇక్కడ -ఇ ప్రత్యయం భావార్థకం. మెలి శబ్దానికి శ. ర. లో మెలిక, మెలుసు, పెన అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మెలియు ధాతువుకు మూల ద్రావిడ భాషలో మిళ్-, మిణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మిళ్- ధాతువు ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం మెళ్-గా మారింది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి మెలియు ధాతువు తెలుగులో ఏర్పడింది. మిళ్->మెళ్->మెల్->మెల్-ఇ->మెల్-ఇయ్->మెల్-ఇయ్ఉ>మెలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 470)

తమిళం- మిళిర్ (ధా.); మలయాళం- మిటయుక (ధా.); కన్నడం- మిళిర్ (ధా./నా. వా.) {DEDR- 4871: P. NO. 434}

మొగియు ధాతువుకు శ. ర. లో పూను, కవియు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు మొయ్->మొగ్- గా మారిన దశలోనే -ఇ ప్రత్యయం భావార్థంలో చేరి మొగి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పూనిక, మొత్తము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. .... సత్రయాగంబు మొగిఁజేయుచున్న యమ్మునుల కడకు." (భార. ఆది. 1. ఆ.)

మొగియు ధాతువుకు మూలద్రావిడ భాషలో మొయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని యకారం గకారంగా మారింది. దానికి -ఇయు అనుబంధంగా చేరి మొగియు ధాతువు తెలుగులో ఏర్పడింది. మొయ్->మొగ్->మొగ్-ఇ->మొగ్-ఇయ్->మొగ్-ఇయ్ఉ>మొగియు అనే

విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 471)

తమిళం- ముయల్ (ధా./నా. వా.); కన్నడం- మొగసు (ధా.) {DEDR: 4967: P. NO- 445}

మోయు ధాతువుకు శ. ర. లో (భారము) వహించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మోపి అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -ప ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో ముండమోసినది, విధవ అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మోయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

రోయు ధాతువుకు శ. ర. లో రోతపడు, వెదకు, నిందించు, విడుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇ ప్రత్యయం కర్మార్థంలో చేరి రోయి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వేశ్యకిచ్చెడు శుల్కము, పందెము, కుదువ, ఎరవు, చేబదులు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. దమయంతి రోయిగా జూదము నీతో ....." (భార. ఆర. 2. ఆ. 222.)

రోయు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒత్-ఒయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులో ఉన్న దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ఆ తరువాత శకటరేఫ సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి సాధురేఫ ధాత్వాదికి వచ్చింది. ధాతువులో ఉన్న హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. -ఒయ్-లోని ఒకారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి రోయు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఒత్-ఒయ్->ఒఱ్-ఒయ్->ఒర్-ఒయ్->ర్ఒ-ఒయ్-> ర్ఓ-ఒయ్->ర్ఓ-య్-> ర్ఓ-య్ఉ>రోయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 479-80)

విరియు ధాతువుకు శ. ర. లో వికసించు, పగులు, వీడు, చెదరు, తొలఁగు, ఉప్పొంగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -యు లోపించి విరి శబ్దం ఏర్పడింది. మూల ధాతువు విర్- పై -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి విరి ఏర్పడింది. దీనికి శ. ర. లో పుష్పము అనే అర్థం కనిపిస్తోంది.

విరియు ధాతువుకు మూలద్రావిడ భాషలో విర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -ఇయు అనుబంధంగా చేరి విరియు ధాతువు తెలుగులో ఏర్పడింది.

వ్రాయు ధాతువుకు శ. ర. లో లిఖించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇ ప్రత్యయం కర్మార్థంలో చేరి వ్రాయి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అక్షరము, రేఖ, పాచిక మీఁది బొట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. తప్పు దాయంబు నకు నొక వ్రాయి విడిచెద." (ఉ. హరి. 3 , ఆ)

వ్రాయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వ్రాయసము శబ్దం దగ్గిర చూడండి.

సుడియు ధాతువుకు శ. ర. లో చుట్టిచుట్టి వీచు, చుట్టుకొను అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని -యు లోపించింది. మూల ధాతువు చుట్->చుడ్->సుడ్- గా మారిన దశలోనే -ఇ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి సుడి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జలావర్తనము, రోమావర్తనము, అనిలావర్తనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "అనువగు సుళ్ల నొప్పు మలయానిల వాహమునెక్కి." (స్వా. 6. ఆ.)

సుడియు ధాతువుకు మూలద్రావిడ భాషలో చుట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం -ట్- తెలుగులో డకారంగా మారింది. దానికి -ఇయు అనుబంధంగా చేరి సుడియు ధాతువు తెలుగులో ఏర్పడింది. చుట్->చుడ్->సుడ్->సుడ్-ఇ->సుడ్-ఇయ్->సుడ్-ఇయ్ఉ> సుడియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 501)

2. 18. -ఇక

1. అంజిక
2. అందిక
3. అదలిక
4. అమరిక
5. అరయిక
6. అలయిక
7. అల్లిక
8. ఆడిక
9. ఇగిరిక
10. ఇమిడిక

11. ఈనిక
12. ఊనిక
13. ఎడయిక
14. ఎనయిక
15. ఎన్నిక
16. ఏలిక
17. ఒనరిక
18. ఒమ్మిక
19. ఓడిక
20. ఓపిక
21. కదలిక
22. కదియిక
23. కలయిక
24. కానిక/కాన్క
25. కుదిరిక
26. కూడిక
27. కెడయిక
28. కోరిక
29. చిమిడిక
30. చీరిక
31. చీలిక
32. చేరిక
33. చాలిక
34. తరలిక
35. తీఱిక
36. తూనిక
37. తెగడిక
38. తేలిక
39. తొడరిక
40. తోఁపిక
41. దప్పిక
42. నచ్చిక
43. నమ్మిక
44. నెరయిక
45. పన్నికము
46. పీలిక
47. పూడిక
48. పూనిక
49. పొందిక
50. పొగడిక
51. పొదలిక
52. పొరలిక
53. పొలయిక
54. పొలియిక
55. పోలిక
56. బడలిక
57. మచ్చిక
58. మన్నిక
59. మలయిక
60. మసలిక
61. ముగియిక
62. మెదలిక
63. మెలిక
64. మొరయిక
65. మోపిక
66. వాడిక
67. సొగయిక
68. సొలయిక

అంజు ధాతువుకు శ. ర. లో భయపడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి అంజిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వెఱపు, భయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. అంజనేయుఁడు ....., నంజిక మీ చందమరయ వచ్చితిని." (రా. కిష్కిం. కాం.)

అంజు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో అయ్-న్చ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని యకారం లోపించి చకారం జకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి అన్జు ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి అంజు ధాతువు తెలుగులో ఏర్పడింది. అయ్-న్చ్->అ-న్చ్->అ-న్->అ-న్జ్->అ-న్జ్ఉ>అన్జు>అంజు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 283)

తమిళం- అంచు (ధా.), అంచిక్కయ్ (నా. వా.); మలయాళం- అంచుక (ధా.); అంచల్, అచ్చమ్ (నా. వా.);కన్నడం- అంజు (ధా.), అంజికె (నా. వా.) {DEDR- 55: P. NO. 6}

అందు ధాతువుకు శ. ర. లో కైకొను, గ్రహించు, పొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్మార్థంలో చేరి అందిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమీపము అనే అర్థం

కనిపిస్తోంది. ''చ. ..... మిథిలాపురంబు నకు నందిక యౌ ముని .....'' (అధ్యా. బాల . కాం.)

అందు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అదలు ధాతువుకు శ. ర. లో బెదరు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం చేరి అదలిక అనే శబ్దం ఏర్పడింది. ఈ ప్రత్యయం భయం, బెదురు అర్థాల్లో భావార్థకం. ఆజ్ఞ అనే అర్థంలో కర్త్రర్థకం. ''చ.... మాన మెల్ల గ్రక్కదలికలంగ కుండ దమ కాంతుని దెచ్చెదమన్న ..... '' (వరాహ. 4. 42.)

అదలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అమరు ధాతువుకు శ. ర. లో ఒప్పు, కుదురు, పొందికపడు, సిద్ధమగు, సిద్ధించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి అమరిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అందము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. సొమ్ముల యమరికల్ సొరిది నిరీక్షించి .....'' (పాంచా. 4. 15.)

అమరు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో చమ్-. అమ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చమ్- అనే మూల ధాతువులోని పదాది చకారం లోపించింది. దానికి -అరు అనుబంధంగా చేరి అమరు ధాతువు తెలుగులో ఏర్పడింది. చమ్->అమ్->అమ్-అ->అమ్-అర్->అమ్-అర్ఉ>అమరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 283)

తమిళం- అమర్ (ధా./నా. వా.); కన్నడం- అమర్ (ధా.), అమరికె, అమర్‌కె (నా. వా.) {DEDR-162: P. NO. 16}

అరయు ధాతువుకు శ. ర. లో వెదకు, విచారించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి అరయిక శబ్దం ఏర్పడింది. దీనికి అరయుట, విచారణ అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అరయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అలయు ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి అలయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అలపు, అలసట, శ్రమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. ... నలయికఁ జెంది దీనముఖుఁడై యేతెంచిన .....'' (జాహ్నవీ. 3. 51.)

అలయు మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అలసట శబ్దం దగ్గిర చూడండి.

అల్లు ధాతువుకు శ. ర. లో (తీఁగ) ప్రాఁకు, అల్లికవేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి అల్లిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అల్లుట, అనికి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. జడల యల్లిక లూడ్చి సంపెంగ నూనియ శిరసంటి...'' (పి. శకుం. 5. 41.)

అల్లు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అల్లకము శబ్దం దగ్గిర చూడండి.

ఆడు ధాతువుకు శ. ర. లో క్రీడించు, నర్తించు, చలించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం చేరి ఆడిక అనే శబ్దం ఏర్పడింది. -ఇక ప్రత్యయం కర్త్రర్థకంగానూ, భావార్థకంగానూ వాడవచ్చు. ఆడిక శబ్దానికి శ. ర. లో దూఱు, నింద అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. ..... దినంబుఁ గూల్చు నాడిక బంధుజీవ.....'' (వసు. 1. 107.)

ఆడు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఆట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి ఆడు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఆట్->ఆడ్->ఆడ్ఉ>ఆడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 288)

తమిళం- ఆటు (ధా.), ఆటల్ (నా. వా.); మలయాళం- ఆటుక (ధా.), ఆటల్ (నా. వా.); కన్నడం- ఆడు, ఆటు (ధా./ నా. వా.) {DEDR- 347: P. NO. 32-33}

ఇగురు ధాతువుకు శ. ర. లో ఇంకు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక అనే ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఇగిరిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో హవిస్సు అనే అర్థం కనిపిస్తోంది.

ఇగురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఇముడు ధాతువుకు శ. ర. లో అడఁగు, పొందుపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక

ప్రత్యయం భావార్థంలో చేరి ఇమిడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి పొందిక, అడకము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఇముడు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఈను ధాతువుకు శ. ర. లో (పశ్వాదులు) ప్రసవించు, కలిగించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఈనిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పశువులు ఈనుట, ఈత అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఈను ధాతువుకు మూలద్రావిడ భాషలో ఈ-, ఈన్-, ఈత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి.ఈన్- అనే ధాతువుకు ఉకారం చేరి ఈను ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 294)

తమిళం- ఈన్ (ధా.), ఈర్రమ్ (నా. వా.); మలయాళం- ఈనుక (ధా.), ఈర్రమ్ (నా. వా.); కన్నడం- ఈన్, ఈ, ఈయు (ధా.) {DEDR- 555: P. NO. 54}

ఊను ధాతువుకు శ. ర. లో అవలంబించు, పొందు, వహించు, (తోలును) మెత్తపరచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఊనిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆనిక, దిటవు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఊను ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊన్-, ఊత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఊన్- అనే మూల ధాతువుకు ఉకారం చేరి ఊను ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 303)

తమిళం- ఉఱుతి (ధా.); కన్నడం- ఊఱు (ధా.); మలయాళం- ఊన్నుక (ధా./నా. వా.) {DEDR- 763: P. NO. 75}

ఎడయు ధాతువుకు తొలఁగు, ఎడఁబాయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఎడయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర.లో ఎడబాటు, వియోగం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఎడయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎడ శబ్దం దగ్గిర చూడండి.

ఎనయు ధాతువుకు శ. ర. లో సరిపోలు, పొందు, పోలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఎనయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొందిక, సామ్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క, ..., ఎనయిక గని మోచి తెచ్చి యిచ్చి ననరెచుల్కని నరులు." (ఆము. 6. ఆ.)

ఎనయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎన శబ్దం దగ్గిర చూడండి.

ఎన్ను ధాతువుకు శ. ర. లో ఆక్షేపంచు, గణించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఎన్నిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఎనిక, గణనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ఎన్నికకు రోమకూపంబు లెన్ని గలవు, ..." (కాశీ. 2. 91.)

ఎన్ను ధాతువుకు మూలద్రావిడ భాషలో ఏఁణ్-, ఏఁళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఏఁణ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ణకారం లోపించి దంతమూలీయ నకారం వచ్చి ద్విత్వమయింది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాతువులోని అర్ధానుస్వారం లోపించింది. ధాతువుకు చివర ఉకారం చేరి ఎన్ను ధాతువు తెలుగులో ఏర్పడింది. ఏఁణ్->ఏఁ>ఏఁన్->ఏఁన్న్->ఎఁ-న్న్->ఎ-న్న్->ఎ-న్నఉ>ఎన్ను అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 308)

తమిళం- ఎణ్ణు (ధా.), ఎణ్ (నా. వా.); మలయాళం- ఎణ్ణుకె (ధా.), ఎణ్ (నా. వా.); కన్నడం- ఎణికె (ధా), ఎణ్ణికె (నా. వా.) {DEDR- 793: P. NO. 78}

ఏలు ధాతువుకు శ. ర. లో పరిగ్రహించు, పాలించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో నూ, భావార్థంలోనూ చేరి ఏలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రాజు, ఒరయఁడు అనే అర్థాలు కనిపిస్తు న్నా యి. "గీ. ..... గవని కాపరుల చేత నేలిక కుఁదమ రాకడ ....."

(నీలా. 2. 47.)

ఏలు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో యాళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని యకారం లోపించింది. ఆళ్- మిగిలింది. ఆ తెలుగులో ఏ గా మారింది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి ఉకారం చేరి ఏలు ధాతువు తెలుగులో ఏర్పడింది. యాళ్->ఆళ్->ఏల్->ఏల్-ఉ>ఏలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 313)

తమిళం- ఆళ్ (ధా.); మలయాళం- ఆళుక (ధా.); కన్నడం- ఆళ్ (ధా.)

ఒనరు ధాతువుకు శ. ర. లో కలుగు, పొసఁగు, సరిపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఒనరిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి పొందిక, పొంకము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. ఒనరిక తోట నాయు విదను గూడి....." (రా. సుం. 252.)

ఒనరు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -అరు అనుబంధంగా చేరి ఒనరు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఒన్->ఒన్-అ->ఒన్-అర్->ఒన్-అర్ఉ>ఒనరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 316)

ఒమ్ము ధాతువుకు శ. ర. లో ఒవ్వు, సరిపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఒమ్మిక అనేశబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇమిడిక, పొందిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. ....., యొమ్మిక గురుల నందు నిలిచిన వాఁడ."(రా. అ. కాం.)

ఒమ్ము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఓడు ధాతువుకు శ. ర. లో అపజయపడు, పాఱు, భయపడు, సంకోచించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఓడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తన ఇచ్చబారెడు నీరు, ప్రవాహము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ....., ఓడికలయి పువ్వుఁ దేనెలురలఁగ నొప్పెన్." (హరి. పూ. 7. ఆ.)

ఓడు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఓట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో డకారంగా మారింది. దానికి ఉకారం చేరి ఓడు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఓట్->ఓడ్-> ఓడ్-ఉ>ఓడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 319)

తమిళం- ఓటుక (ధా./నా. వా.); మలయాళం- వటియుక (ధా.)

కన్నడం- ఓట్కు (ధా.) తమిళ, మలయాళ, కన్నడ భాషలో మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం నిలిచి ఉండటం విశేషం.

ఓపు ధాతువుకు శ. ర. లో చాలు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ఓపిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో శక్తి, క్షమ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఓ పికవాణి నీకుఁ గల ఓపిక వాణికి లేదు." (హరిశ్చ. 5. ఆ.)

ఓపు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కదలు ధాతువుకు శ. ర. లో చలించు, ప్రయాణమగు, యత్నించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇకప్రత్యయం భావార్థంలో చేరి కదలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర.లో చలనము, యత్నము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. కదలికల జాఱు జిలుఁగు బయ్యెదల తోడ." (పర. 4. ఆ.)

కదలు ధాతువుకు మూలద్రావిడ భాషలో కట్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ఈ ధాతువులో మొదట డకారంగాను ఆ తరువాత దకారంగాను మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కదలు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కట్-అల్->కడ్-అల్->కద్-అల్->కద్-అల్ఉ>కదలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 322)

మలయాళం- కదర్తు (ధా.); కన్నడం- కదలు (ధా.)

కదియు ధాతువుకు శ. ర. లో దగ్గఱవచ్చు, సమానమగు, చేరు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి కదియిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో దగ్గరికి రావటం, దగ్గరికి చేరటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కదియు ధాతువుకు మూల దక్షిణ మూల మధ్య ద్రావిడ భాషలో కచ్-, కట్-, కత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కత్- ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి కదియు ధాతువు తెలుగులో ఏర్పడింది. కత్->కద్->కద్-ఇ->కద్-ఇయ్->కద్-ఇయ్ఉ>కదియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 322)

తమిళం- కతువు (ధా.); కన్నడం- కదె, కదుబు (ధా.) {DEDR- 1200: P. NO. 112}

కలయు ధాతువుకు శ. ర. లో కూడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి కలయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సంగమం అనే అర్థం కనిపిస్తోంది. ''క. కడు సౌఖ్యమె కోరు సతికి గలయిక తగునే.'' (పాండు. 5. 183.)

కలయు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కల్-అయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువు చివర ఉకారం చేరి కలయు ధాతువు తెలుగులో ఏర్పడింది. కల్-అయ్->కల్-అయ్ఉ>కలయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 326)

తమిళం- కల (ధా.); మలయాళం- కలరుక (ధా.); కన్నడం- కలి, కలె (ధా.) {DEDR- 1299: P. NO. 121}

కను ధాతువుకు శ. ర. లో చూచు, ప్రసవించు, తెలియు, పొందు, భాగ్యముఁ బొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్మార్థంలో చేరి కానిక అనే శబ్దం ఏర్పడింది. 'ఇక, -క, -పు ప్రత్యయాలు పరమగునపుడు కనునకు దీర్ఘంబగును' అనే వృత్తి ప్రకారం ధాతువు మొదటనున్న హ్రస్వం దీర్ఘమయింది. దీనికి శ. ర. లో కానుక, ఉపహారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''వృషముఁ గానిక యిచ్చి కరుణ జనింప బలికి.'' (భార. ఆను. 5. ఆ.)

కను ధాతువుకు మూలద్రావిడ భాషలో కణ్-, కాణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కణ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారి దానికి ఉకారం చేరి కను ధాతువు తెలుగులో ఏర్పడింది. కణ్->కన్->కన్-ఉ>కను అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 323)

తమిళం- కాణ్ (ధా./నా. వా.); మలయాళం- కాణుక (ధా.), కాణిక్క (నా. వా.); కన్నడం- కాణ్ (ధా./నా. వా.) {DEDR- 1443: P. NO. 134}

కుదురు ధాతువుకు శ. ర. లో అనుకూలమగు, స్థిరమగు, స్వస్థమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి కుదిరిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అమరిక, నిలుకడ, నెమ్మది అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కుదురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కూడు ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి కూడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చేరిక, సంయోగము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. ..... జక్కవల కూడిక వెలఁది గుబ్బలి కడగన్.'' (నీలా. 2. 24.)

కూడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కూటము శబ్దము దగ్గిర చూడండి.

కెడయు ధాతువుకు శ. ర. లో పడు, చచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి కెడయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పడుట, చావు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కెడయు ధాతువుకు మూలద్రావిడ భాషలో కిట్-, కెట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కెట్- ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -అయు అనుబంధంగా చేరి కెడయు ధాతువు తెలుగులో ఏర్పడింది. కెట్->కెడ్->కెడ్-అ->కెడ్-అయ్->కెడ్-అయ్ఉ>కెడయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 334)

తమిళం- కిట (ధా.), కిటప్పు (నా. వా.); మలయాళం- కిట (ధా.), కిటక్క (నా. వా.); కన్నడం- కెడె (ధా./నా. వా.) {DEDR- 1524: P. NO. 141}

కోరు ధాతువుకు శ. ర. లో ఇచ్ఛించు, కోరాడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం చేరి కోరిక అనేశబ్దం ఏర్పడింది. -ఇక ప్రత్యయం భావార్థకంగానూ, కర్మార్థకంగాను వాడబడుతోంది. కోరిక శ. ర. లో ఇచ్ఛ, కోరుట, వరము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. ....., గైకొన్నను విన్న గోరిక ను వ్రాసిన వారే ,.....'' (భల్లా. 5. ఆ.)

కోరు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కో-ఱ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది కొయ్-అర్-, కొచ్-అఱ్- అనే ధాతు రూపాల నుండి ఏర్పడింది. కో-ఱ్- అనే మూల ధాతువులోని శకటరేఫ సాధురేఫగా మారి దాని మీద ఉకారం చేరి కోరు ధాతువు తెలుగులో ఏర్పడింది. కో-ఱ్->కో-ర్->కోర్ఉ>కోరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 339)

తమిళం- కోరు (ధా.), కోరికై క్ (నా. వా.); మలయాళం- కోఱుక (ధా.), కోఱు (నా. వా.); కన్నడం- కోఱు, కోరు (ధా.), కోఱికె (నా. వా.) {DEDR- 2232: P. NO. 199}

చిముడు ధాతువుకు శ. ర. లో అన్నము పాకము మీఱనుడికి ముద్దయగు, పాకముచెడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చిమిడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చిమిడిన అన్నం అనే అర్థం కనిపిస్తోంది. ''గీ. చిమిడిక యనంగ లగడ .....'' (ఆం. భా. 2. 257.)

చిముడు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చీరు ధాతువుకు శ. ర. లో చీలుచు, పిలుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్మార్థంలో చేరి చీరిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చీలిక అనే అర్థం కనిపిస్తోంది. ''సీ. చికిలి తూపున మూఁడు చీరిక ల్లా జిహ్వా సించి.'' (కకు. 6. 87.)

చీరు ధాతువుకు మూలద్రావిడ భాషలో చివ్-, చిక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చివ్-ధాతువులోని వకారం లోపించి ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. అనుబంధంగా రకారం వచ్చి దాని మీద ఉకారం చేరి చీరు ధాతువు తెలుగులో ఏర్పడింది. చివ్->చి->చీ->చీ-ర్->చీ-ర్ఉ>చీరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 357)

మలయాళం- చీన్తుక (ధా.); కన్నడం- సిగురు, సిబురు, సివఱు, సివుఱు (ధా.)

చీలు ధాతువుకు శ. ర. లో విదారితమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం కర్మార్థంలో చేరి చీలిక అనేశబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పాయ, బ్రద్ద అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''కం. ....., చీలిక లొనరింప మిగులఁ జిడిముడి తోడన్.'' (చంద్రా. 3. 15.)

చీలు ధాతువుకు మూలద్రావిడ భాషలో కీ-ళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పదాది కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి చీలు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కీ-ళ్->చీ-ళ్->చీ-ల్->చీ-ల్ఉ>చీలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 358)

తమిళం- కీళ్ (ధా./నా. వా.); మలయాళం- చీళ్ (ధా.); కన్నడం- గీళు (ధా.) {DEDR- 1622: P. NO. 148}

చేరు ధాతువుకు శ. ర. లో ఒఱగు, సమీపించు, పొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి చేరిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కూడిక, సమీపము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ.....చేర్చుట చేరిక కది కడసారి యేమొ.'' (ఉ. రా. 6. 302.)

చేరు ధాతువుకు మూల దక్షిణ మూల మధ్య ద్రావిడ భాషలో చేర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి ఉకారం చేరి చేరు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961, 365)

తమిళం- చేర్ (ధా.); మలయాళం- చేరుక (ధా.); కన్నడం- సేర్ (ధా.) {DEDR- 2814: P. NO. 244}

చాలు ధాతువుకు శ. ర. లో కావలసినంతయగు, పర్యాప్తమగు, ఓపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి చాలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సామర్థ్యము అనే అర్థం కనిపిస్తోంది.

చాలు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో చాల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దాని మీద ఉకారం చేరి చాలు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 353-54)

తమిళం- చాల్ (ధా./నా. వా.); మలయాళం- చాల (ధా.); కన్నడం- సాల్, సాలు (ధా.)

తరలు ధాతువుకు శ. ర. లో ప్రయాణమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి తరలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో యాత్రా, ప్రయాణం, వెళ్లడం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తరలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తీఱు ధాతువుకు శ. ర. లో నశించు, పాయు, అవకాశపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి తీఱిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి తీఱుబడి, అవకాశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తీఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో తీర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి ఉకారం చేరి తీరు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961, 384-85). ర, ఱ ల మధ్య భేదం పాటించక పోవడం తెలుగు భాషా ప్రాచీన దశలోనే కనిపిస్తోంది. శ. ర. లోను TVB లో తీఱు, తీరు ధాతువులను వేర్వేరుగా చూపించారు. తీఱు ధాతువుకు నశించు, పాయు, అవకాశపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. తీరు ధాతువుకు చక్కఁబడు, శక్యమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తూఁగు ధాతువుకు తూను ఆదేశమయింది. దాని మీద -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తూనిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (త్రాసుతో) తూచుట, ఉన్మానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. ....., దూనిక చెడె శివ ద్రోహంబు దగిలే." (బస. 4, ఆ. 104. పు.) దీనిలో తూనిక శబ్దం బలం అనే అర్థంలో ప్రయోగించబడింది.

తూఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తూకము శబ్దం దగ్గిర చూడండి.

తెగడు ధాతువుకు శ. ర. లో ఉపేక్షింపబడు, తిరస్కరించు, ఉపేక్షించు, నిందించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తెగడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి తిట్టు, నింద అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తెగడు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో తెక్-, తెవ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తెక్- ధాతువులోని కకారం గకారంగా మారింది. దానికి అనుబంధంగా -అడు చేరి తెగడు ధాతువు తెలుగులో ఏర్పడింది. తెక్->తెగ్->తెగ్-అ-> తెగ్-అడ్->తెగ్-అడ్ఉ>తెగడు అనే విధంగా దీన్ని రూప సాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 392)

తమిళం- తెవ్వు (ధా.); కన్నడం- తెగట్ (ధా.)

తేలు ధాతువుకు నీళ్లలో మునుగక మీద సంచరించు, నీళ్లలో క్రీడించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తేలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో లఘుత్వము అనే అర్థం కనిపిస్తోంది. "చం.... పాల బుగ్గలును దేలిక చూపులు గోమలంపు టం, ..." (కవిరా. 2. 47.). ఇంపైనది, మనోహరమైనది అనే అర్థం పై పద్యంలో కనిపిస్తోంది.

తేలు ధాతువుకు మూల దక్షిణ మూల మధ్య ద్రావిడ భాషలో తే-ల్/ళ్ అనే ధాతు రూపం కనిపిస్తోంది. తే-ల్- ధాతువుకు ఉకారం చేరి తేలు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 392)

తమిళం- తెజ్కు (ధా.); కన్నడం- తేల్ (ధా.)

తొడరు ధాతువుకు శ. ర. లో కలుగు, యత్నించు, సక్తమగు, అనుసరించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి తొడరిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అనుసరణం అనే అర్థం కనిపిస్తోంది.

తొడరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తోఁచు ధాతువుకు శ. ర. లో ఉదయించు, భావముదయించు, ప్రత్యక్షమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తోఁపు (సకర్మకం)గా మారింది. దాని మీద -ఇక ప్రత్యయం చేరి తోఁపిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తలఁపు అనే అర్థం కనిపిస్తోంది.

తోఁచు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో తోన్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది ప్రాచీన తెలుగులో తోన్-చ్- అనే విధంగా మారింది. ధాత్వాంతంలోని చకారం మీద ఉకారం చేరి తోన్చు ధాతువు ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి తోంచు అని అయింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి తోఁచు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 397)

తమిళం- తోన్టు (ధా.); మలయాళం- తోన్నుక (ధా.); కన్నడం- తోఱ్, తోఱు (ధా.) {DEDR- 3556: P. NO. 313}

దయ్యు ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి దప్పిక అనే శబ్దం ఏర్పడింది. దీనిలో -ప ఆదేశంగా వచ్చింది. దీనికి శ. ర. లో దాహం , పిపాస అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. దప్పికిమ్మన మది దప్పినదా యనుఁ జెంబుఁ....." (హంస. 5. 70.)

దయ్యు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం డప్పి(దప్పి) శబ్దం దగ్గిర చూడండి.

నచ్చు ధాతువుకు శ. ర. లో నమ్ము అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి నచ్చిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి నమ్మిక అనే అర్థం కనిపిస్తోంది. "కం. ....., నారీ తిలకంబు మేని నచ్చిక యిచ్చం....."(వసు. 3. 119.)

నచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో నయ్-, నెయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నయ్- ధాతువులోని యకారం లోపించి ద్విత్వ చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి నచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. నయ్->న->నచ్->నచ్చ్->నచ్చ్ఉ>నచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 407)

తమిళం- నచ్చు (ధా.)/నా. వా.); కన్నడం- నచ్చు, నర్చు, నెచ్చు (ధా./నా. వా.){DEDR- 3576: P. NO. 314}

నమ్ము ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి నమ్మిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నమ్మకము యొక్క రూపాంతరము అనే అర్థం కనిపిస్తోంది. "గీ. ప్రజకు నమ్మికగా నిన్నుఁ బట్ట బద్దుఁ జేసె." (దశకు. 8. 51.)

నమ్ము- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నమ్మకము శబ్దం దగ్గిర చూడండి.

నెఱయు ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి నెరయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నెరయుట అనే అర్థం కనిపిస్తోంది. శ. ర. లో నెఱయు/నెరయు ధాతువులో ఒకే అర్థంలో కనిపిస్తున్నాయి.

నెఱయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నెరి శబ్దం దగ్గిర చూడండి.

పన్ను ధాతువుకు శ. ర. లో యుద్ధమునకు సిద్ధపడు, కలుగు, సిద్ధపఱచు, కలుగజేయు, ఏర్పఱచు, చేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి పన్నికము అనే శబ్దం ఏర్పడింది. వచ్చింది. దీనికి తె. అ. ని. లో పన్నుగడ, ఒప్పు, అందం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పన్ను ధాతువుకు మూల దక్షిణ మరియు మూలమధ్య ద్రావిడ భాషలో పణ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్యానునాసికానికి ద్విత్వ దంతమూలీయానునాసికం వచ్చి దాని మీద ఉకారం చేరి పన్ను ధాతువు తెలుగులో ఏర్పడింది. పణ్->పన్->పన్న్->పన్న్ఉ>పన్ను అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 426)

తమిళం- పణ్ణు (ధా.); మలయాళం- పణ్ణుక, పణియుక, పణిక్క (ధా.); కన్నడం- పణ్ణు (ధా.) {DEDR- 3884: P. NO. 347}

పీలు ధాతువు శ. ర. లో పిగులు యొక్క రూపాంతరంగా చూపించబడింది. దీనిపై -ఇక ప్రత్యయం కర్మార్థంలో చేరి పీలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వస్త్ర్ములోనగు వాని ఖండము అనే అర్థం కనిపిస్తోంది.

పీలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పూడు ధాతువుకు శ. ర. లో పల్లము మట్టిలోనగువానిచే నిండు, నిండు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పూడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నూయి మొదలగు వాని యందు అడుగున పూడిన మన్ను అనే అర్థం కనిపిస్తోంది.

పూడు ధాతువుకు మూలద్రావిడ భాషలో పూ-, పూ-ట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పూ-ట్- అనే మూల ద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి పూడు ధాతువు తెలుగులో ఏర్పడింది. పూ-ట్->పూ-డ్->పూ-డ్ఉ>పూడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 434)

తమిళం- పూటుక, పూణుక, పూన్తుక (ధా.); కన్నడం- పూట్(ఉ), హూట్(ఉ), హూణ్, హుణు (ధా.) {DEDR- 4376: P. NO. 386}

పూను ధాతువుకు శ. ర. లో కడఁగు, ఉద్యమించు, ధరించు, వహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి పూనిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కడక, ఉద్యమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. నీ యశో లక్ష్మిఁ బోలు పూనికలఁ దపము, ..." (కా. 2. ఆ.)

పూను ధాతువుకు మూలద్రావిడ భాషలో పూణ్-, పూన్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పూన్- ధాతువుపై ఉకారం చేరి పూను ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 434)

తమిళం- పూణ్ (ధా./నా. వా.); మలయాళం- పూట్టుక, పూనుక (ధా.); కన్నడం- పూణ్ (ధా./నా. వా.) {DEDR- 4361: P. NO. 385-86}

పొందు ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి పొందిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొంకము, చేరిక, కలయిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. పొందికకు దగిన యువతిని." (రామా. 5. ఆ.)

పొందు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పొంతము శబ్దం దగ్గిర చూడండి.

పొగడు ధాతువుకు శ. ర. లో స్తుతించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పొగడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొగడు, స్తుతి, స్తోత్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. పొగడిత యనంగఁ బొగడు నాఁ బొగడిక యన మెప్పు ....." (ఆం. భా. 1.114.)

పొగడు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పొక్-అట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం డకారంగా మారింది. ధాతువులోని పరుషం (క) సరళం (గ) గా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి పొగడు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొక్-అట్->పొక్-అడ్-> పొగ్-అడ్>పొగ్-అడ్ఉ>పొగడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 437-38)

తమిళం- పుకట్ (ధా./నా. వా.); మలయాళం- పుకటుక, పుకట్తుక (ధా.); కన్నడం- పొగట్, పొగటు (ధా./నా. వా.) {DEDR- 4235: P. NO. 375}

పొదలు ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి పొదలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పెంపు, వర్ధనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. ..... వాని పొదలికల వలన, సదసద్వివేకంబు జనియింపఁ బోదు." (విష్ణు. పూ. 2. ఆ.)

పొదలు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పొద శబ్దం దగ్గిర చూడండి.

పొరలు ధాతువుకు శ. ర. లో పొర్లు, ప్రవర్తిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి పొరలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొరలుట, లుఠనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. పొరలికఁ బయోధిఁ జెందిన బురద యెండి, ..." (చంద్రా. 1. ఆ.)

పొరలు ధాతువుకు మూలద్రావిడ భాషలో పుర్-అళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం పుర్-అళ్- పొర్-అళ్- అనే విధంగా మారింది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి ఉకారం చేరి పొరలు ధాతువు తెలుగులో ఏర్పడింది. పుర్-అళ్->పొర్-అళ్->పొర్-అల్->పొర్-అల్ఉ>పొరలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 442)

తమిళం- పురళ్(ధా.); మలయాళం- పురళుక(ధా.); కన్నడం- పొరళ్, పురళ్(ధా.) {DEDR- 4285: P. NO. 379}

పొలయు ధాతువుకు శ. ర. లో సంచరించు, వ్యాపించు, సమీపించు, ప్రవేశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి పొలయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సంచారము, వ్యాపనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పొలయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పొలియు ధాతువుకు చెడు, చచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి పొలియిక శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నాశము, మరణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పొలియు ధాతువుకు మూలద్రావిడ భాషలో పోఀల్-, పొన్-త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పోఀల్- అనే మూల ధాతువులోని దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాతువులోని అర్ధానుస్వారం లోపించి దానికి -ఇయు అనుబంధంగా చేరి పొలియు ధాతువు తెలుగులో ఏర్పడింది. పోఀల్->పొఀల్->పొల్-ఇ->పొల్-ఇయ్->పొల్-ఇయ్ఉ>పొలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 442)

తమిళం- పొన్ము (ధా.); మలయాళం- పొలియుక, పొలిక్క (ధా.); కన్నడం- పొందు (ధా.) {DEDR- 4571: P. NO. 404}

పోలు ధాతువుకు శ. ర. లో ఒప్పు, యుక్తమగు, శక్యమగు, సరిపోలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి పోలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సామ్యము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. శిబి పోలిక మరుత్తు చెల్వునను దిలీపు కరణి ....." (విక్ర. 2. 69.)

పోలు ధాతువుకు మూలదక్షిణ ద్రావిడ భాషలో పోల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి ఉకారం చేరి పోలు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 443)

తమిళం- పోల్ (ధా.); మలయాళం- పోలుక (ధా.); కన్నడం- పోల్, హోల్, ఓలు (ధా.) {DEDR- 4597: P. No. 406}

బడలు ధాతువుకు శ. ర. లో శ్రమపడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి బడలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అలయిక, అలపు, శ్రమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. ..... సమకూర్చు నాఀకటన్ బడలిక జెందనీక ....." (పారి. 1. 61.)

బడలు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో వట్-, వచ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వట్- అనే మూల ధాతువులోని వకారం తెలుగులో బకారంగా మారింది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- డకారంగా మారింది. దానికి -అలు అనుబంధంగా చేరి బడలు ధాతువు తెలుగులో ఏర్పడింది. వట్->బట్->బడ్->బడ్-అ->బడ్-అల్->బడ్-అల్ఉ>బడలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 446)

తమిళం- వటిళికై క్ (ధా.); కన్నడం- బటల్, బటలు (ధా.)

మచ్చు ధాతువుకు తె. అ. ని. లో ఆకర్షించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి మచ్చిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మోహము, ఆసక్తి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వాఀడును మచ్చిక వచ్చి యప్పిల్లతోఀ జర్లాటమాడుచు....." (వి. 3. 55.)

మచ్చు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మచ్చు ను శ. ర. లో ధాతువుగా చూపించలేదు. TVB లో ఇది ధాతువుగా కనిపిస్తోంది.

మను ధాతువుకు శ. ర. లో జీవించు, వర్తించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి మన్నిక అనే శబ్దం ఏర్పడింది. ఇక్కడ నకారం ఊనిక కోసం ద్విత్వంగా మారింది. దీనికి శ. ర. లో మన్నన, సమ్మానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. మన్నన మన్నిక మన్నింపనంగను బహుమాన...." (ఆం. భా. 1. 434.)

మను ధాతువుకు మూల ద్రావిడ భాషలో మన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి ఉకారం చేరి మను ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 452)

తమిళం- మన్ను (ధా.); మలయాళం- మన్నుక (ధా.) {DEDR- 4778: P. NO. 424-25}

మలయు ధాతువుకు శ. ర. లో తిరుగు, పెనగు, వ్యాపించు, ఉద్యమించు, ఉద్రేకించు, తపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి మలయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విహారము అనే అర్థం కనిపిస్తోంది.

మలయు ధాతువుకు మూల దక్షిణ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో వల్-, మల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మల్- ధాతువుకు -అయు అనుబంధంగా చేరి మలయు ధాతువు తెలుగులో ఏర్పడింది. మల్->మల్-అ->మల్-అయ్->మల్-అయ్ఉ>మలయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 455)

మలయాళం- వలయుక (ధా.)

మసలు ధాతువుకు తడయు, నీళ్లుమలమలకాగు, విహరించు, వెనుకకు తిరుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి మసలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మాంద్యము అనే అర్థం కనిపిస్తోంది. "అరుంగు మెఱుంగు మెట్టికల్ మసలిక ....." (పాంచా. 4. ఆ.)

మసలు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మచ్-, మట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మచ్- అనే మూల ధాతువులోని చకారం సకారంగా మారి దానికి -అలు అనుబంధంగా చేరి మసలు ధాతువు తెలుగులో ఏర్పడింది. మచ్->మస్->మస్-అ->మస్-అల్->మస్-అల్ఉ>మసలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 457)

తమిళం- మచకు, మచక్కమ్ (ధా.); మలయాళం- మటిక్కుక (ధా.); కన్నడం- మసల్, మసుళ్ (ధా.)

ముగియు ధాతువుకు శ. ర. లో సమాప్తమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి ముగియిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ముగింపు, సమాప్తి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ముగియు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ముక్-ఇ- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారానికి గకారం వచ్చి దానికి -యు అనుబంధంగా చేరి ముగియు ధాతువు తెలుగులో ఏర్పడింది. ముక్-ఇ->ముగ్-ఇ-> ముగ్-ఇయ్>ముగ్-ఇయ్ఉ>ముగియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 462)

తమిళం- ముకి (ధా.); కన్నడం- ముగి (ధా.) {DEDR- 4819: P. NO. 437}

మెదలు ధాతువుకు శ. ర. లో కొంచెము చలించు, సంచరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి మెదలిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మెదలుట అనే అర్థం కనిపిస్తోంది.

మెదలు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మిచ్-, మిత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మిత్- అనే ధాతువు ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం మెత్- అనే విధంగా మారింది. ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -అలు అనుబంధంగా చేరి మెదలు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. మిత్->మెత్->మెద్->మెద్-అ->మెద్-అల్->మెద్-అల్ఉ>మెదలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 468-69)

తమిళం- మితి (ధా./నా. వా); మలయాళం- మెతియుక, మెతిక్క (ధా.); కన్నడం- మిసుకు (క్రి. ధా.) {DEDR- 4861: P. NO. 433-34}

మెలియు ధాతువుపై -ఇక ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మెలిక శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మెలి, మెలుసు, పెన అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మెలియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మెలి శబ్దం దగ్గిర చూడండి.

మొరయు ధాతువుకు శ. ర. లో మ్రోయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి మొరయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి మొరపము, మ్రోత, ధ్వని అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "కం. పదమా మొరయిక చెలియా, ... " (రా. వి. 4. 64.)

మొరయు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మొర్-అయ్-, మొర్-అళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మొర్-అయ్- ధాతువు మీద ఉకారం చేరి మొరయు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 473)

తమిళం- మురల్ (ధా.); మలయాళం- మురళుక, మురుళుక (ధా.); కన్నడం- మొరళ్ (ధా./నా. వా.) {DEDR- 4873: P. NO. 446}

మోయు ధాతువుకు శ. ర. లో (భారము) వహించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి మోపిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో భారము (ఇది ఓపిక వంటిది.) అనే అర్థం కనిపిస్తోంది. దీనిలో -ప ఆదేశంగా వచ్చింది.

మోయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వాడు ధాతువుకు మ్లానమవు, ఉపయోగపఱచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి వాడిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చెప్పక చేయక యుంచిన యిల్లడ, ఉపనిధి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. .....ఇంత నయము, కలిగి యున్నది వాడిక" (కు. సం. 7, ఆ. 7.) ఇందులో వాడిక శబ్దం పోషణము అనే అర్థంలో ఉపయోగించబడింది.

వాడు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో వాట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- డకారంగా మారింది. దానికి ఉకారం చేరి వాడు ధాతువు తెలుగులో ఏర్పడింది. వాట్->వాడ్->వాడ్-ఉ>వాడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 488)

తమిళం- వటజ్కు (ధా.); మలయాళం- వటజ్జుక (ధా.); కన్నడం- బటకె, బటికె (ధా.) {DEDR- 5292: P. NO. 478}

సొగయు ధాతువుపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి సొగయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి సొగపు, చొక్కు, పారవశ్యం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

సొగయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం సొగసు శబ్దం దగ్గిర చూడండి.

సొలయు ధాతువుకు శ. ర. లో మూర్ఛపోవు, వెనుదీయు, వైముఖ్యమునొందు, వైరస్యమునొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇక ప్రత్యయం భావార్థంలో చేరి సొలయిక అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వైముఖ్యము అనే అర్థం కనిపిస్తోంది. "వ. అలయిక సొలయిక నొక నింత యొయ్యారంబుఁ ..... " (కళా. 6, ఆ. 224.)

సొలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం సొలపము శబ్దం దగ్గిర చూడండి.

2. 19. -ఇకి

1. ఉనికి/ఉన్కి
2. కోరికి/కోర్కి
3. చూడికి/చూడ్కి
4. తూనికి

5. పూనికి
6. పోలికి
7. మనికి
8. వినికి

ఉండు ధాతువుకు శ. ర. లో వసించు, వర్తించు, శేషించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి ఉనికి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉండుట, స్థితి, స్థానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. వేఱొక తెఱఁగున ..... యునికి లెస్స." (భార. విరా. 1. ఆ.)

ఉండు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కోరు ధాతువుపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి కోరికి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇచ్ఛ అనే అర్థం కనిపిస్తోంది. "చ. ..... కోర్కికిఁ గతమేమి పాండవుల గెల్చి ధరన్ ..... " (భార. ద్రో. 1. ఆ. 109.)

కోరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కోరిక శబ్దం దగ్గిర చూడండి.

చూచు ధాతువుకు -డు చేరి "చూడు చూచునకగు" వృత్తి చేత చూడుగా మారింది. దానిపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి చూడికి/చూడ్కి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చూపు, వీక్షణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. ..... కిఁ గొఱుకుడు జోరుండు దెలియ, కున్న ..." (పండితా. దీక్షా. 52, పొ.) "సీ. ఎఱగంటి చూడ్కిఁ దాయెతుల బాహులు వంచి ..... " (స్వా. 6, ఆ. 44.)

చూచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చూపఱు శబ్దం దగ్గిర చూడండి.

తూగు ధాతువుపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి తూనికి అనే శబ్దం ఏర్పడింది. తూగుకు తూను ఆదేశమయింది. తూనికి శబ్దానికి సూ. ని. లో తూనిక, త్రాసుతో తూచుట, ఉన్మానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తూగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తూకము శబ్దం దగ్గిర చూడండి.

పూను ధాతువుపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి పూనికి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కడఁక, ఉద్యమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ... యేరిది నన్నుఁ దెచ్చు పూనికి యేమి ... " (చిత్ర. భా. 5. ఆ. 138.)

పూను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పూనిక శబ్దం దగ్గిర చూడండి.

పోలు ధాతువుపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి పోలికి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పోలిక అనే అర్థం కనిపిస్తోంది. "క. ధేనువు నెత్తు పోలికి శల్యుండ ..... " (భార. శల్య . 1. ఆ. 153.)

పోలు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పోలిక శబ్దం దగ్గిర చూడండి.

మను ధాతువుపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి మనికి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జీవించుట, వసించుట, జీవనము, వాస స్థానము, స్థానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... కొరవు లొడ గూడి మనికి గార్యంబు." (భార. ఉద్యో. 3. ఆ. 258.)

మను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మన్నిక శబ్దం దగ్గిర చూడండి.

వినుధాతువుకు శ. ర. లో ఆకర్ణించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇకి ప్రత్యయం భావార్థంలో చేరి వినికి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వినుట, వినుకలి, ఆకర్ణనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... ముని కులములోన మిక్కిలి వినుకులు కలవాడవు వీవు." (భాగ. 1, స్కం.112.) దీనిలో వినుకులు అంటూ బహు వచన ప్రయోగం కనిపిస్తోంది. ఇది శాస్త్రీది శ్రవణము అనే అర్థంలో ఉపయోగించబడింది.

విను ధాతువుకు మూలద్రావిడ భాషలో విన్-, వెన్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. విన్- ధాతువుపై ఉకారం చేరి విను ధాతువు ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 490-91)

తమిళం- విన్ (ధా.); మలయాళం- వినవుక (ధా.)

2. 20. -ఇగ

1. నమ్మిగ

నమ్ము ధాతువుపై -ఇగ ప్రత్యయం భావార్థంలో చేరి నమ్మిగ శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో నమ్మిక యొక్క రూపాంతరంగా చూపించబడింది.

నమ్ము- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నమ్మకము శబ్దం దగ్గిర చూడండి.

2. 21. -ఇడి

1. అలికిడి
2. ఒత్తిడి
3. కలివిడి
4. గెలివిడి
5. తాఁకిడి
6. తెలివిడి
7. దోఁపిడి
8. నుఱిపిడి
9. పొక్కిడి
10. రాపిడి
11. రాయిడి
12. సొలిమిడి

అలుకు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి అలికిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చప్పుడు, ధ్వని అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అలుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -ఉకు అనుబంధంగా చేరి అలుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. అల్->అల్-ఉ->అల్-ఉక్->అల్-ఉక్ఉ>అలుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 286)

తమిళం- అలంపు, అలచు (ధా.); మలయాళం- అలక్కుక (ధా.); కన్నడం- అలంబు, అలుంబు, అలబు, అలుబు (ధా.) {DEDR- 246: P. NO. 24}

ఒత్తు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి ఒత్తిడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో రాపిడి, పీడనం, సమ్మర్దం, ఇతరుల నిర్ణయాలను ప్రభావితం చేయడానికి ఉపయోగించే పలుకుబడి లేదా అధికారం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఒత్తు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఒత్తుడు శబ్దం దగ్గిర చూడండి.

కలియు ధాతువుకు శ.ర.లో పొందు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి కలివిడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో అన్యోన్య మైత్రి, కలిసిమెలిసి ఉండటం, ఆనందం, సందడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిలో -వ ఆదేశంగా వచ్చింది.

కలియు ధాతువుకు మూలద్రావిడ భాషలో కల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -ఇయు అనుబంధంగా చేరి కలియు ధాతువు తెలుగులో ఏర్పడింది. కల్->కల్-ఇ->కల్-ఇయ్->కల్-ఇయ్ఉ> కలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 326)

గెలుచు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి గెలివిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గెలివి యొక్క రూపాంతరంగా చూపించబడింది. గెలివిడిలో -వ ఆదేశంగా వచ్చింది.

గెలుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం గెలువము శబ్దం దగ్గిర చూడండి.

తాఁకు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి తాఁకిడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో ఒత్తిడి, ఎద్దడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తాఁకు ధాతువుకు మూలద్రావిడ భాషలో తాయ్-న్క్-/క్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. తాయ్-న్క్- ధాతువులోని యకారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి తాన్కు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి తాంకు అనే రూపం ఏర్పడింది. పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి తాఁకు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. తాయ్-న్క్->తా-న్క్->తా-న్క్ఉ> తాన్కు>తాంకు>తాఁకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 380)

తమిళం- తాక్కు (ధా./నా. వా.); మలయాళం- తాక్కుక (ధా.); కన్నడం- తాకు, తాగు, తాజ్గు, (ధా./నా. వా.) {DEDR- 3150: P. NO.274}

తెలియు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి తెలివిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దృష్టాంతము, తెలియజేయుట అనే అర్థం కనిపిస్తోంది. "గీ. తెలివి యనఁగ నెఱుక యనఁ దెలివిడి యనఁ బరగు జ్ఞానంబు....." (ఆం. భా. ప్ర. 102.) దీనిలో -వ ఆదేశంగా వచ్చింది.

తెలియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెల్లము శబ్దం దగ్గిర చూడండి.

దోఁచు ధాతువుకు శ. ర. లో దొంగిలించు, అపహరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి దోఁపిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దోఁచుకొనుట, కొల్ల అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. పెంచుల బేరి దోపిళ్లు గాలిపటంబు సరిబేసి పుట చెండు చాకి మూట." (హంస. 3. ఆ. 146.) ఇక్కడ దోపిళ్లు బాలక్రీడావిశేషము అనే అర్థం లో వాడబడింది. దీనిలో -ప ఆదేశంగా వచ్చింది. ఈ ప్రయోగంలో -ఇడి ప్రత్యయం కర్త్రర్థకం.

దోఁచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నుఱుచు ధాతువుకు శ. ర. లో ధాన్యాదికము కాళ్లతో త్రొక్కినలుపు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి నుఱిపిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ధాన్యమును కాళ్లతో త్రొక్కి నుఱుచుట అనే అర్థం కనిపిస్తోంది. "వ. నుఱిపిడి కిం జొచ్చిన ప్రబల హలికుని లీల నేలం బెట్టి కాలంజమిరి." (భార. ద్రో. 3. ఆ. 268.) దీనిలో -ప ఆదేశంగా వచ్చింది.

నుఱుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పొక్కు ధాతువుపై -ఇడి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పొక్కిడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో బీట, బీటిక, పల్లకి బొంగులోని దోష విశేషం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. .....బంగరు పూఁత పొక్కిళ్ల వడువుఁ జూపెడు మేని వళుల వలన." (కళా. 3. ఆ. 83.)

పొక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొక్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం ద్విత్వంగా మారి దాని మీద ఉకారం చేరి పొక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొక్->పొక్క్->పొక్క్ఉ>పొక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 437)

తమిళం- పొక్కు (ధా.), పొక్కళమ్ (నా. వా.); మలయాళం- పొక్కుళిక్క (ధా.); కన్నడం- పుగుళ్, బొక్కె, బొబ్బె (ధా.), హోక్కు (నా. వా.) {DEDR- 4455: P. NO. 394}

రాయు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి రాపిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒరయిక అనే అర్థం కనిపిస్తోంది. రాపిడిలోని -ప ఆదేశంగా వచ్చింది. ఇది ఆమ్రేడితమునందు రారాపిడిగా మారుతోంది. "రారాపిళ్ల భుజాంగ దంబుల మణుల్ రాలఁగ." (స్వా. 4. ఆ.)

రాయు ధాతువుకు మూల దక్షిణ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో అర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి రకారం ధాత్వాదికి వచ్చింది. ధాత్వాదిలో ఉన్న హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. దానికి -యు అనుబంధంగా చేరి రాయు ధాతువు తెలుగులో ఏర్పడింది. అర్->ర్అ->ర్ఆ->ర్ఆ-య్->ర్ఆ-య్ఉ>రాయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 477-78)

తమిళం- అరై (ధా.); మలయాళం- అరయుక, అరెక్క (ధా.); కన్నడం- అరె. అరి (ధా./నా. వా.)

{DEDR- 228: P. NO. 21}

రాయు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి రాయిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒరయిక, ఉపద్రవము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. ..... నాడ వెఱతుమైన నాడకుండ రాదు కృష్ణుచేతి రాయిడి యింతంత యనఁగ రాదు....." (వి. పు. 5. ఆ.)

రాయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం రాయిడి శబ్దం దగ్గిర చూడండి.

సొలయు ధాతువుపై -ఇడి ప్రత్యయం భావార్థంలో చేరి సొలిమిడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సొమ్మ, మూర్ఛ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిలో -మ ఆదేశంగా వచ్చింది.

సొలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం సొలపము శబ్దం దగ్గిర చూడండి.

2. 22. -ఇణి

1. పంపిణి

పంపు ధాతువుకు శ. ర. లో ఆజ్ఞాపించు, పంపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇణి ప్రత్యయం భావార్థంలో చేరి పంపిణి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పంచిపెట్టుట అనే అర్థం కనిపిస్తోంది.

పంపు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 23. -ఇత/ము

1. ఇంపితము
2. తీరితము
3. పొగడిత
4. పోరితము
5. మప్పితము

ఇంచు ధాతువుకు శ. ర. లో ఇంపగు, మనోజ్ఞమగు, కోరు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై ప్రేరణార్థంలో -పు చేరి ఇంపు అయింది. దాని మీద -ఇత అనే ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ. 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఇంపితము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇంపైనది అనే అర్థం కనిపిస్తోంది.

ఇంచు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఇన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దాని మీద -చు చేరి ఇంచు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 291)

తమిళం- ఇని (ధా.); కన్నడం- ఇని, ఇనె (ధా.)

తీరు ధాతువుపై -ఇత ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తీరితము అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో తీర్పు, వ్యవహారాదుల పరిష్కారం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తీరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తీరిక శబ్దం దగ్గిర చూడండి.

పొగడు ధాతువుపై -ఇత ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పొగడిత అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో స్తుతి, కీర్తి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. పొగడితఁ గడు వెలితి చేసి ....." (సం.)

పొగడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పొగడిక శబ్దం దగ్గిర చూడండి.

పోరు ధాతువుకు శ. ర. లో కలహించు, యుద్ధము చేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇత ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి పోరితము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కలహము, యుద్ధము, స్పర్ధ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ..... పోరితంబులు లేక పొసఁగి యుందురు." (కాశీ. 3. ఆ.)

పోరు ధాతువుకు మూల దక్షిణ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో పోర్-, పొర్-అ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పోర్- ధాతువుపై ఉకారం చేరి పోరు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 443)

తమిళం- పొరు (ధా./నా. వా.); మలయాళం- పొరుక, పొరుతుక (ధా.); కన్నడం- పోర్ (ధా./నా. వా.) {DEDR- 4540: P. NO. 401}

మప్పు ధాతువుకు శ. ర. మరపు యొక్క రూపాంతరం అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇత ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి మప్పితము శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మితము, పరిమితము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపించబడింది. మరపు>మర్పు>మప్పు అయి ఉంటుంది.

మప్పు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 24. -ఇతి

1. కుడితి

కుడుచు ధాతువుకు శ. ర. లో అనుభవించు, త్రాగు, భుజించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇతి ప్రత్యయం కర్మార్థంలో చేరి కుడితి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బియ్యములోనగువాని కడుగు నీరు, తండురీణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కుడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉచు అనుబంధంగా చేరి కుడుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. కుట్->కుడ్->కుడ్-ఉ->కుడ్-ఉచ్->కుడ్-ఉచ్ఉ>కుడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 330)

తమిళం- కుటి (ధా./నా. వా.); మలయాళం- కుటిక్క (ధా.); కన్నడం- కుడి (ధా./నా. వా.) {DEDR- 1654: P. NO. 151}

2. 25. -ఇద/ము

1. ఒప్పిదము
2. కుక్కిదము
3. చెయిదము
4. తప్పిదము
5. పన్నిదము

ఒప్పు ధాతువుకు శ. ర. లో ఒప్పిదమగు, తగు, సమ్మతించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇద ప్రత్యయం కర్త్రర్థంలోనూ, భావార్థంలోనూ చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి ఒప్పిదము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అందము, అలంకారము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "కాళ్ళ యొప్పిదమాఁడు కట్టనుజ్వలనము సేయంగ."(భార. విరా. 1. ఆ. 228.)

ఒప్పు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఒప్పందము శబ్దం దగ్గిర చూడండి.

క్రుక్కు ధాతువుకు శ. ర. లో పేలు లోనగువానిజేతి బొటన వ్రేలి గోటితో చదుపు, అడఁచు, తుఱుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇద ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి కుక్కిదము (క్రుక్కిదము) అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో క్రిక్కిరిసిన, దట్టమైన, సంద్రమైన, అందమైన అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది తె. అ. ని. లో

విశేషణంగా చూపించబడింది. "ద్వి. గండరించిన యట్టి గతిఁ గుక్కిదముగ." (పండితా. దీక్షా. 274. పు.)

కుక్కు (క్రుక్కు) ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ కుత్-, కుత్-ఉక్క్-, కుత్-ఉమ్మ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కుత్-ఉక్క్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. తరువాత అది సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం క'కి విధించబడింది. ధాత్వాంతంలో ఉకారం చేరి క్రుక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. అది ఆధునిక కాలంలో కుక్కు అనే విధంగా మార్పు చెందింది. కుత్-ఉక్క్->కుట్-ఉక్క్->కుర్-ఉక్క్->కుర్-ఉక్క్ఉ>క్రుక్కు>(కుక్కు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 341)

మలయాళం- కుఱుమ్ముక (ధా.); కన్నడం- కుక్కు (ధా.)

చేయు ధాతువుపై -ఇద ప్రత్యయం కర్మార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి చెయిదము అనే శబ్దం ఏర్పడింది. ధాతువుకు మొదటనున్న దీర్ఘం హ్రస్వంగా మారింది. దీనికి శ. ర. లో పని, కృత్యము, చేష్ట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. కాని చెయిదములం సేయక ....." (భార. శాం. 2. ఆ. 406.)

చేయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేయి శబ్దం దగ్గిర చూడండి.

తప్పు ధాతువుకు శ. ర. లో తక్కు, అతిక్రమించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇద ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి తప్పిదము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దోషము అనే అర్థం కనిపిస్తోంది. "ద్వి. తనయుండు చేసిన తప్పిదమునకు గనలుచు బంధు వర్గము దెసఁ జూచి." (ద్వి. శ. సా. 1, ఆ. 43, పు.)

తప్పు ధాతువుకు మూలద్రావిడ భాషలో తప్-, తవ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తప్- అనే మూల ధాతువులోని పకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి తప్పు ధాతువు తెలుగులో ఏర్పడింది. తప్->తప్ప్->తప్ప్ఉ>తప్పు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 377)

తమిళం- తప్పు (ధా./నా. వా.); మలయాళం- తప్పుక (ధా.), తప్పు (నా. వా.); కన్నడం- తప్పు (క్రి. ధా./నా. వా.) {DEDR- 3071: P. NO. 267}

పన్ను ధాతువుపై -ఇద ప్రత్యయం చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి పన్నిదము అనే శబ్దం ఏర్పడింది. పన్ననది- పన్నిదము అన్నపుడు -ఇద ప్రత్యయం కర్త్రర్థకం. పన్నబడునది- పన్నిదము అన్నపుడు -ఇద ప్రత్యయం కర్మార్థకం. దీనికి శ. ర. లో జూదమునందు ఒడ్డెడు ధనాదికము, పాచికలు గవ్వలు మొదలగు వాని పాచికలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. యాట కౌ పన్నిదంబయి తనయాడు నాటకుఁ ....." (విష్ణు. పూ. 2. ఆ.)

పన్ను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పన్నికము శబ్దం దగ్గిర చూడండి.

2. 26. -ఇది

1. చెయిది

చేయు ధాతువుపై -ఇది ప్రత్యయం కర్మార్థంలో చేరి చెయిది అనే శబ్దం ఏర్పడింది. ఇది చెయ్దు అనే సంయుక్త రూపంతో కూడా కనిపిస్తోంది. దీనికి శ. ర. లో పని, కృత్యము, చేష్ట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. రాజు పెన్మాలతనంబు నొందె గొఱమాలిన దైవము చెయ్దు నక్కటా." మార్క. 1. ఆ.)

చేయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేయి శబ్దం దగ్గిర చూడండి.

2. 27. -ఇమి

1. ఒడ్డిమి
2. ఓరిమి
3. కలిమి
4. కూరిమి

5. చెలిమి
6. తాలిమి
7. నేరిమి
8. పేరిమి
9. పోఁడిమి/పోణిమి
10. పోరిమి
11. బడిమి
12. బలిమి
13. బ్రదిమి
14. ముదిమి
15. వేలిమి/వేల్మి

ఒడ్డు ధాతువుకు శ. ర. లో పందెమిడు, (వల) పఱచు, మొనయించు, అడ్డగించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రతయం కర్మార్థంలో చేరి ఒడ్డిమి అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒడ్డు, పందెం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''వ. ఆ శకుని యాడి యుధిష్ఠురుండొడ్డిన యొడ్డిమి యెల్ల గెలుచుచు వచ్చె.'' (భార. ఉద్యో. 1. ఆ. 22.)

ఒడ్డు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఓరుచు ధాతువుకు శ. ర. లో క్షమించు, సహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి ఓరిమి/ఓర్మి శబ్దం ఏర్పడింది. బా. కృ. 2. సూ. ప్రకారం -చు లోపించింది. దీనికి శ. ర. లో ఓర్పు, క్షమ అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఓరుచు/ఓర్చు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కలుగు ధాతువుకు శ. ర. లో అగు, ఉండు, ఓపు, పుట్టు, పొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం చేరి కలిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం -గు వర్ణం లోపించింది. దీనికి శ. ర. లో కలుగుట, సంపద అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఇట్టి మహిమ కలిమికిఁ గతమెయ్యది.'' (భార. ఆర. 4. ఆ. 189.). ఈ ప్రయోగంలో -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరింది. ఇది సంపద అనే అర్థంలో కర్మార్థకం. కలుగునది కలిమి అని అకర్మక ధాతువుగా గ్రహిస్తే కర్త్రర్థకం.

కలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కూరుచు ధాతువుకు శ. ర. లో ప్రియపడు, కూడబెట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం కర్మార్థంలో చేరి కూరిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం -చు వర్ణం లోపించింది. ''క. కూరిమి గల దినములలో, నేరము లెన్నఁడును గలుగ నేరవు.....'' (సు. శ. 38.)

కూరుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చెలయు ధాతువుకు శ. ర. లో విజృంభించు, చిమ్ము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చెలిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 2. ప్రకారం -యు వర్ణం లోపించింది. దీనికి శ. ర. లో స్నేహము అనే అర్థం కనిపిస్తోంది. ''క. చెలిమియు సంభాషణమును బలిమి వివాహంబు.....'' (భార. ఉద్యో. 2. ఆ. 46.)

చెలయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తాళు ధాతువుకు శ. ర. లో తాళికయగు, సహించు, నిదానించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తాలిమి/తాల్మి శబ్దం ఏర్పడింది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దీనికి శ. ర. లో క్షమ, ధైర్యం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. తడవుండుము మాకుఁ గాను దాలిమి తోడన్.'' (కళా. 7.స ఆ.)

తాళు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో తాళ్-. తాల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తాళ్- అనే మూల ధాతువుకు -ఉ చేరి తాళు ధాతువు తెలుగులో ఏర్పడింది. తాళ్->తాళ్-ఉ->తాళు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 381)

నేరుచు/నేర్చు ధాతువుకు శ. ర. లో ఓపు, అభ్యసించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి నేరిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం -చు వర్ణం లోపించింది. దీనికి శ. ర. లో నేరుపు/నేర్పు, సామర్థ్యం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఉ. ..... గడవంగ నీఁదఁగా నేరిమి యెట్లొకో కలుగ నేర్చె శిఖండికి నేమి సేయుదున్.'' (భార. భీష్మ. 1. ఆ. 54.).

నేర్వబడినది నేరిమి అంటే కర్మార్థకం.

నేరుచు/నేర్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో నేర్-, నే- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నేర్- అనే మూల ధాతువుకు -ఉచు అనుబంధంగా చేరి నేరుచు/నేర్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. నేర్->నేర్-ఉ>నేర్-ఉచ్->నేర్-ఉచ్ఉ>నేరుచు/నేర్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 421)

తమిళం- నేర్ (ధా./నా. వా.); మలయాళం- నేర్ (ధా.); కన్నడం- నేర్ (ధా./నా. వా.) {DEDR- 3770: P. NO. 336-37}

పేరు ధాతువుకు శ. ర. లో ఘనీభవించు, సాంద్రమగు, అతిశయించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి పేరిమి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గౌరవము, అతిశయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ఆ రక్కసి మూఁకలఁగని పేరిమి మెయివెంచి గాడ్పు బిడ్డడు....." (అచ్చ. రా. సుం. 100.)

పేరు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పేత్-, పెత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పేత్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం మొదట శకటరేఫగా మారింది. తరువాత అది సాధురేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి పేరు ధాతువు తెలుగులో ఏర్పడింది. పేత్->పేఱ్->పేర్->పేర్-ఉ>పేరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 437)

తమిళం- పిరై (ధా.); మలయాళం- పిరియుక, పిరజ్ఞుక (ధా.); కన్నడం- పెఱ్, పెఱు (ధా.)

పోఁడిమి శబ్దానికి స్పష్టమైన ధాతువేదీ కనబడటం లేదు. దీనికి శ. ర. లో ఒప్పు, సంపద, సౌఖ్యము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "నొచ్చియుఁబోఁడిమి చెడక." (భార. కర్ణ. 2. ఆ.). ఇక్కడ -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరింది.

పోరు ధాతువుపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి పోరిమి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో యుద్ధపాటవం, పోరాడటంలో నేర్పు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పోరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పోరితము శబ్దం దగ్గిర చూడండి.

బడియు ధాతువుకు శ. ర. లో (దృష్టిదోషపరిహారార్థము) దిగఁదీయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి బడిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం -యు లోపించింది. దీనికి శ. ర. లో బడియుట, చక్రాకారభ్రమణము, భూతబలి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. పురి చుట్టు బడిమి గాఁద్రిప్పి." (సా. 7. భా.)

బడియు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

బలియు ధాతువుకు శ. ర. లో స్థూలించు, అధికమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇమి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి బలిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం -యు లోపించింది. దీనికి శ. ర. లో దేహబలము, బలాత్కారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "లేలెమ్ము రణంబులో బలిమి చూపుము."(హరి. ఉ. 6. ఆ.)

బలియు ధాతువుకు మూలద్రావిడ భాషలో వల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వల్- ధాతువులోని వకారం బకారంగా మారింది. దానికి -ఇయు అనుబంధంగా చేరి బలియు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. వల్->బల్->బల్-ఇ->బల్-ఇయ్->బల్-ఇయ్ఉ>బలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 447)

తమిళం- వలి (ధా.); మలయాళం- వల్లుక (ధా.); కన్నడం- బల్, బలి (ధా.) {DEDR- 5276: P. NO. 476-77}

బ్రదుకు ధాతువుకు శ. ర. లో జీవించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి బ్రదిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 2. ప్రకారం -కు లోపించింది. దీనికి శ. ర. లో జీవనము అనే అర్థం కనిపిస్తోంది. "తే. ..... బ్రదిమి యెనిమిది నెలలొట భవ్యమతులు." (శి. వ. ఉ.

2. ఆ.)

బ్రదుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో వాట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది ప్రాచీన తెలుగు, కన్నడ భాషల్లో వట్-ఉద్-ఉజ్క్- అనే ధాతు రూపంగా ఉంది. ఇది తరువాతి కాలంలో వట్-ద్-ఉజ్క్- అనే విధంగా మారింది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో సాధురేఫగా మారింది. ధాతువులోని వకారం బకారంగా మారింది. ఆ తరువాత వర్ణవ్యత్యయం జరిగి రకారం బకారానికి విధింపబడింది. ధాత్వాంతంలో ఉకారం చేరి బ్రదుజ్కు అనే ధాతు రూపం నిష్పన్నమయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి, లోపించి బ్రదుకు అనే ధాతువు తెలుగులోఏర్పడింది. వట్-ఉద్-జ్క్->బట్-ఉద్-ఉజ్క్->బర్-ఉద్-ఉజ్క్->బర్-ద్-ఉజ్క్->బర్-ద్-ఉజ్క్ఉ>బ్రదుజ్కు>బ్రదుంకు>బ్రదుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 449-50)

తమిళం- వాట్ (ధా./నా. వా.); మలయాళం- వాటుక (ధా.); కన్నడం- బాట్, బాటు, బర్దుకు, బదుకు (ధా.) {DEDR- 5372: P. NO. 486}

ముదియు ధాతువుకు శ. ర. లో ముదిమి పొందు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి ముదిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం -యు లోపించింది. దీనికి శ. ర. లో వార్ధకము అనే అర్థం కనిపిస్తోంది. "చం. ..... నా ముదిమియు నీ కుమారు తనమున్ వరుసన్ విజయుండెఱింగెడున్....." (భార. ఉద్యో. 4. ఆ. 246.)

ముదియు ధాతువుకు మూలద్రావిడ భాషలో ముచ్-, ముత్-, మూ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ముత్- ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి ముదియు ధాతువు తెలుగులో ఏర్పడింది. ముత్->ముద్->ముద్-ఇ->ముద్-ఇయ్->ముద్-ఇయ్ఉ> ముదియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 463)

తమిళం- మూ (ధా.); మలయాళం- మూక్క (ధా.); కన్నడం- ముదు (ధా.)

వేలుచు ధాతువుకు హోమాగ్నియందు నేయి మొదలగు వాని సమర్పించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇమి ప్రత్యయం భావార్థంలో చేరి వేలిమి శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం -చు లోపించింది. దీనికి తె. అ. ని. లో హోమము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. నాల్గు కన్నుల వేల్పునకు వ్రేల్మి లెన్నేని జేసి మేలేమి జెందకున్న...." (అచ్చ. రా. బాల. 54.)

వేలుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో వేళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి వేలుచు/వేల్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. వేళ్->వేల్->వేల్-ఉ->వేల్-ఉచ్->వేల్-ఉచ్ఉ>వేలుచు>వేల్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 497)

తమిళం- వేళ్ (ధా.); మలయాళం- వేళ్క్క (ధా.); కన్నడం- బేళ్, బేళు (ధా.) {DEDR- 5544: P. NO. 506}

2. 28 -ఇలి

1. అంకిలి
2. పొక్కిలి
3. వెక్కిలి

అంకు ధాతువుకు తె. అ. ని. లో దొరుకు, లభించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇలి ప్రత్యయం భావార్థంలో చేరి అంకిలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కలఁత, అడ్డగింత, అడ్డి, ఆపద అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. మహిధరము సేయు నంకిలి మానుటయును." (కాశీ. 3)

అంకును TVB లో ధాతువుగా చూపించలేదు. దీనికి మూలధాతు రూపం కనిపించటం లేదు.

పొక్కు ధాతువుకు తె. అ. ని. లో శోకించు, పొగులు, వేదనపడు, పరితపించు, బొబ్బలెక్కు, ప్రకటితమవు, బెదురు, (సున్నం ఎక్కువ కావడం వల్ల) పుండవు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇలి ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పొక్కిలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బొడ్డు, గుంట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. వనితకు చాద్రులం బొడమినాటపు బొక్కిలి నిండి యుబ్బిజాల్." (వసు. 2. ఆ.)

పొక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొక్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి పొక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది.

వెక్కు ధాతువుకు తె. అ. ని. లో ఏడ్చేటప్పుడు వెక్కిలి ధ్వని వలె ధ్వనించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇలి ప్రత్యయం భావార్థంలో చేరి వెక్కిలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దప్పి మొదలైనవానిచేతఁ గలిగెడి వ్యాధి విశేషము అనే అర్థం కనిపిస్తోంది. ఇది ఎక్కిలి మరో రూపాంతరంగా శ. ర. లో చూపించబడింది.

వెక్కు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 29. -ఇవ/ము

1. ఉక్కివము

ఉక్కు ధాతువుకు శ. ర. లో చచ్చు, నలఁగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇవ ప్రత్యయం భావార్థంలో చేరి ఉక్కివము శబ్దం ఏర్పడింది. దీనిలో -ము వర్ణకం బా. వ్యా. తత్సమ. 39. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో కపటము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. గాండీవ మాదిగాఁగల యాయుధంబుల నుక్కివంబున నప్పుడొడిచి కొనఁగ....." (భార. ఆర. 1. ఆ.)

ఉక్కు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఉర్-ఉక్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని రకారం వర్ణ సమీకరణం జరిగి లోపించింది. ధాత్వాంతంలో ఉకారం చేరి ఉక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉర్-ఉక్క్->ఉ-ఉక్క్->ఉ-క్క్->ఉ-క్క్ఉ>ఉక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 295)

తమిళం- ఉక్కరమ్ (నా. వా.); మలయాళం- ఉరుక్కుక (ధా.); కన్నడం- ఉక్కు, ఉర్కు, ఉగ, ఉగి, ఉగె (ధా.) {DEDR- 568: P. NO. 56}

2. 30. -ఇవు

1. ఎరివు

ఎరియు ధాతువుకు తె. అ. ని. లో మండు, కాలు, పరితపించు, బాధపడు, నశించు, చచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఇవు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఎరివు అనే శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో బాధ, ఎరువు, గొర్రెల పెంట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తన నెమ్మనమున కెరవయు తోచిన." (ని. 10. 72.)

ఎరియు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఏర్-, ఎర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఎర్- అనే మూల ధాతు రూపానికి -ఇయు అనుబంధంగా చేరి ఎరియు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎర్->ఎర్-ఇ->ఎర్-ఇయ్->ఎర్-ఇయ్ఉ>ఎరియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 309)

తమిళం- ఎరి (ధా.); మలయాళం- ఎరియుక (ధా.), ఎరిక్క (నా. వా.)

2. 31. -ఇస

1. ఉక్కిస
2. తొక్కిస
3. దోఁకిస

ఉక్కు ధాతువుపై -ఇస ప్రత్యయం భావార్థంలో చేరి ఉక్కిస శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొడిదగ్గు అనే అర్థం కనిపిస్తోంది. "గీ. ఉక్కిసయును దగ్గుఁ బిక్కటిల్లె." (భాగ. 6. స్కం.)

ఉక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఉక్కివము శబ్దం దగ్గిర చూడండి.

త్రొక్కు ధాతువుకు శ. ర. లో పాదముతో నదుము అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇస ప్రత్యయం భావార్థంలో చేరి తొక్కిస శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మల్లబంధ విశేషము అనే అర్థం కనిపిస్తోంది.

తొక్కు (త్రొక్కు) ధాతువుకు మూలద్రావిడ భాషలో తొట్-క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో సాధురేఫగా మారింది. తరువాత వర్ణవ్యత్యయం జరిగి రకారం త'కి విధింపబడింది. అనుబంధంగా వచ్చిన ककారం ద్విత్వంగా మారి దానిపై ఉకారం చేరి త్రొక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇది ఆధునిక తెలుగులో తొక్కు అనే విధంగా వ్యవహరించబడుతోంది. తొట్-క్->తొర్-క్->తొర్-క్క్->తొర్-క్క్ఉ>త్రొక్కు>(తొక్కు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 400)

తమిళం- ఉటక్కు (ధా.); మలయాళం- తొటిక్క (ధా.); కన్నడం- తుటి (ధా.)

దోకు ధాతువుక శ. ర. లో నేలను ఎదురుగ చెక్కు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఇస ప్రత్యయం భావార్థంలో చేరి దోఁకిస శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దోఁకుట అనే అర్థం కనిపిస్తోంది.

దోఁకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 32. -ఉ

కొన్ని ధాతువులు ఎలాంటి మార్పు లేకుండా నామవాచకాలుగా కూడా వ్యవహరించబడతాయి. వ్యాకరణ సంప్రదాయం ప్రకారం వాటి మీద -ఉ ప్రత్యయం విధించి నా. వా. (కృదంతం)గా చూపిస్తారు. ఇలాంటివి తెలుగులో 358 వరకు కనిపిస్తున్నాయి. వాటిన్నింటిని ఈ విభాగంలో వివరిస్తాను.

1. అంటు
2. అగలు
3. అచ్చు
4. అడరు
5. అడలు
6. అడుకు
7. అడ్డు
8. అదరు
9. అదుకు
10. అన్ను
11. అమ్ము
12. అఱు
13. అఱుము
14. అలము
15. అలరు
16. అలుకు
17. ఆరు
18. ఇగురు
19. ఇఱుకు
20. ఇలుకు
21. ఇవురు
22. ఈడు
23. ఉక్కు
24. ఉచ్చు
25. ఉట్టు
26. ఉడుకు

27. ఉదురు
28. ఉప్పు
29. ఉబుకు
30. ఉబ్బు
31. ఉరువు
32. ఉఱుము
33. ఉలుకు
34. ఊఁకు
35. ఊఁటు
36. ఊరు
37. ఎక్కు
38. ఎగురు
39. ఎచ్చు
40. ఎడరు
41. ఎత్తు
42. ఎదుగు
43. ఎదురు
44. ఎసరు
45. ఏకు
46. ఏరుగు/ఏర్పు
47. ఒంటు
48. ఒట్టు
49. ఒడ్డు
50. ఒత్తు
51. ఒదుగు
52. ఒనరు
53. ఒప్పు
54. ఒమ్ము
55. ఒఱగు
56. ఒసఁగు
57. ఓడు
58. ఓపు
59. కందు
60. కక్కు/క్రక్కు
61. కగ్గు
62. కచ్చు
63. కట్టు
64. కడుగు/కడువు
65. కదలు
66. కదుము
67. కదురు
68. కనరు
69. కనలు
70. కను
71. కప్పు
72. కమరు
73. కరఁగు
74. కఱుకు
75. కసరు
76. కాఁగు
77. కాఱు
78. కాలు
79. కుంటు
80. కుందు
81. కుట్టు
82. కుదుపు
83. కుదురు
84. కునుకు
85. కుర్రు
86. కులుకు
87. కుళ్లు
88. కూడు
89. కూరుకు/కూర్కు
90. కెలఁకు
91. కొంకు
92. కొంచు
93. కొట్టు
94. కొదుకు
95. కొఱుకు
96. కొలుచు
97. కొసరు
98. కోరు
99. క్రందు
100. క్రుంకు
101. క్రుమ్ము
102. క్రొవ్వు
103. క్రోలు
104. గంటు
105. గతుకు
106. గిఱుకు
107. గిలుబు
108. గిల్లు
109. గీఁటు
110. గుంజు

111. గెంటు
112. గ్రుద్దు
113. చిందు
114. చిక్కు
115. చిటుకు
116. చిదుము
117. చినుకు/చిన్కు
118. చినుగు
119. చిమ్ము
120. చిలుకు
121. చివుకు
122. చెంగు
123. చెండు
124. చెక్కు
125. చెదరు
126. చెనకు
127. చెప్పు
128. చెమరు
129. చెరలు
130. చెరువు
131. చేఁదు
132. చేఁపు
133. చేరు
134. చదురు
135. చదువు
136. చమురు
137. చల్లు
138. చాటు
139. చాఁదు
140. చాఁపు
141. చారు
142. చాలు
143. చుండు
144. చుట్టు
145. చూఁడు
146. చొక్కు
147. చోఁకు
148. చోపు
149. జంకు
150. జాఱు
151. జిలుగు
152. జుడుగు
153. జుట్టు
154. జోకు
155. డిందు
156. డిగ్గు
157. డెప్పు
158. డొంకు
159. డొంగు
160. డోఁకు
161. తక్కు
162. తగులు/తవులు
163. తగ్గు
164. తట్టు
165. తనుకు
166. తన్ను
167. తప్పు
168. తమకు
169. తఱుము
170. తలఁకు
171. తసుకు
172. తాఁకు
173. తిట్టు
174. తినుకు
175. తిముురు
176. తిరుగు
177. తీరు
178. తీఱు
179. తుమ్ము
180. తుఱుము
181. తూఁగు
182. తూరు
183. తెగటు
184. తెగడు
185. తేలు
186. తొట్టు
187. తొడుకు
188. తొడుగు
189. తొనఁకు
190. తొఱఁగు
191. తొలఁకు
192. తోలు
193. త్రిక్కు
194. త్రుళ్లు

195. త్రొక్కు
196. దగ్గు
197. దబ్బు
198. దాఁటు
199. దుముకు
200. దువ్వు
201. దూఱు
203. దెంగు
204. దెప్పు
205. ద్రొబ్బు
206. నంజు
207. నక్కు
208. నగు
209. నగ్గు
210. నచ్చు
211. నట్టు
212. నడుఁకు
213. నత్తు
214. నఱకు/నఱుకు
215. నఱుము
216. నలుఁగు
217. నవ్వు
218. నసుగు
219. నాటు
220. నాడు
221. నాను
222. నిండు
223. నిక్కు
224. నిలుగు
225. నుగ్గు
226. నుచ్చు
227. నుడుగు/నుడువు
228. నుఱుము
229. నుసులు
230. నెగడు
231. నెట్టు
232. నెరవు
233. నెవులు
234. నొక్కు
235. నొగులు
236. నొడువు
237. నోము
238. పండు
239. పంపు
240. పంబు
241. పగటు
242. పగులు
242. పట్టు
243. పదరు
244. పన్ను
245. పరువు/పర్వు
246. పలుకు
247. పలుము
248. పాఁతు
249. పాడు
250. పాము
251. పాలు
252. పిండు
253. పిక్కు
254. పిత్తు
255. పీరు
256. పుచ్చు
257. పుట్టు
258. పుడుకు
259. పులుము
260. పూడు
261. పెట్టు
262. పెటులు
263. పెనఁగు
264. పెరుఁగు
265. పేను
266. పేరు
267. పొంగు
268. పొంచు
269. పొందు
270. పొక్కు
271. పొగడు
272. పొడుగు
273. పొదుగు
274. పొనరు
275. పొరలు
276. పోరు
277. పోలు
278. ప్రబ్బు

279. ప్రాఁకు
280. బడలు
281. బిఱ్ఱు
282. బెగడు
283. బెడఁగు
284. బెదరు
285. బెళఁకు
286. బెళుకు
287. బొంకు
288. బొక్క
289. బొల్లు
290. బ్రతుకు
291. మక్క
292. మగుచు
293. మచ్చు
294. మట్టు
295. మఱుంగు
296. మసరు
297. మసలు
298. మాఁగు
299. మాఁటు
300. మాటు
301. మాడు
302. మాను
303. మాఱు
304. మాలుగు/మాల్గు
305. మిగులు
306. మిడుకు
307. మినుకు
308. మించు
309. మీటు
310. ముక్క
311. ముచ్చు
312. ముట్టు
313. మునుగు
314. మూలుగు/మూల్గు
315. మెచ్చు
316. మెట్టు
317. మెత్తు
318. మెఱుము
319. మొక్క
320. మొగ్గు/మ్రొగ్గు
321. మొట్టు
322. మొత్తు
323. మొఱఁగు
324. మొఱుఁగు
325. మ్రొక్క
326. రజ్జు
327. రేఁగు
328. రోఁజు
329. ఱక్క
330. ఱువ్వు
331. ఱోలు
332. లాగు
333. వక్క
334. వండు
335. వట్టు
336. వడఁకు
337. వదరు
338. వదలు
339. వనరు
340. వాఁగు
341. విజ్జు
342. విత్తు
343. వినుఁ
344. విఱుగు
345. విసరు
346. విసుగు
347. వీడు
348. వెక్క
349. వెచ్చు
350. వెలుఁగు
351. వ్రాలు
352. సడలు
353. సణగు
354. సలుపు
355. సాగు
356. సొరుగు
357. స్రుక్క
358. హెచ్చు

అంటు ధాతువు శ. ర. లో తాఁకు, (నూనె) రాచు అనే అర్థాల్లో ధాతువుగా, స్పర్శము,

అంటరాని వస్తువు యొక్క స్పర్శము, కూడిక, స్నేహము, అశౌచము, ముట్టు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ద్వి. ..... వీని యంటున కేను వేఁగుచుండుదును.'' (రా. సుం. కాం.)

అంటు ధాతువుకు మూలద్రావిడ భాషలో అణ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. అణ్- పై -టు చేరి అణ్టు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి అంటు ధాతువు తెలుగులో ఏర్పడింది. అణ్->అణ్-ట్->అణ్-ట్ఉ>అణ్టు>అంటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 280)

తమిళం- అణ్టు (ధా.), అంటయ్ (నా. వా.); మలయాళం- అనయుక (ధా.), అనవు (నా. వా.); కన్నడం- అణ్టు (ధా./నా. వా.) {DEDR- 620: P. NO. 13}

అగలు- ధాతువు శ. ర. లో భేదిల్లు, పెల్లగిల్లు అనే అర్థాల్లో క్రియగాను, అగరువు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

అగలు ధాతువుకు మూల మధ్య ద్రావిడ భాషలో చాయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది మూల దక్షిణ ద్రావిడ భాషలో చవర్ణం లోపించి ఆయ్-గా మారింది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. దానికి -అల్- అనే అనుబంధం చేరి ఆయ్-అల్- అనే మరో రూపం ఏర్పడింది. ఆయ్-అల్- అనే మూల ధాతువులోని ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. యకారానికి బదులు గకారం వచ్చి ధాత్వాంతంలో ఉకారం చేరి అగలు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఆయ్-అల్->అయ్-అల్->అగ్-అల్-> అగ్-అల్ఉ>అగలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 278)

తమిళం- అకల్ (ధా.); కన్నడం- అగల్, అగలు (ధా.), అగపెలు (నా. వా.); మలయాళం- అకలుక (ధా.)

అచ్చు ధాతువు శ. ర. లో అప్పుపడు, ఇచ్చు, దండుగిచ్చు అనే అర్థాల్లో క్రియగాను, ముద్ర, విధము, సాలెవాని సాధన విశేషము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. ..... యచ్చున నానతిచ్చు భవదారణంబిదికోటి సేయదే.'' (భో. 7. ఆ.)

అచ్చు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అడరు ధాతువు శ. ర. లో అతిశయించు, పూను, కలుగు, త్వరపడు, వర్ధిల్లు, విజృంభించు, వ్యాపించు అనే అర్థాల్లో క్రియగాను, ఆధిక్యము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క. .... ఱేఁడున కొదయొదవని పెంపున నడరొందుచు.'' (అచ్చ. అ. కాం.)

అడరును TVB లో ధాతువుగా ఉదాహరించలేదు. మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అడలు ధాతువు శ. ర. లో ఏడ్చు, విలపించు, శోకించు, భయపడు అనే అర్థాల్లో క్రియగాను, శోకము, భయము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. ..... వెడవెడ దెలిసియు మగుడ నిగుడ నడలున.'' (సం.)

అడలు- మూల ధాతు రూపం కోసం అడలడి శబ్దం దగ్గిర చూడండి.

అడుకు ధాతువు శ. ర. లో దొంతిగనిడు అనే అర్థంలో క్రియగాను, దొంతి, వడ్లు నానఁబోసి వేఁచి కొట్టినవి, చిపిటము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది ''క. అడుకులు దిన్నట్లగునే కడుపునఁ గుట్టెత్తినపుడు.'' (భార. ద్రో. 4. ఆ. 89.)

అడుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో అట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉకు అనుబంధంగా చేరి అడుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. అట్->అడ్->అడ్-ఉ->అడ్-ఉక్->అడ్-ఉక్ఉ>అడుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 281)

తమిళం- అటుక్కు (ధా./నా. వా.); మలయాళం- అటుక్కుక (ధా.); కన్నడం- అడకు, అడుకు (ధా.), అడకిల్, అడికిల్ (నా. వా.) {DEDR- 80: P. NO. 8}

అడ్డు ధాతువు శ. ర. లో అడ్డగించు అనే అర్థంలో క్రియగాను, అడ్డగింత అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''పొరనేత్రముల కడ్డు చొరకమున్న.'' (కాశీ. 3. ఆ.)

అడ్డు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అదరు/అదురు ధాతువు శ.ర.లో చలించు అనే అర్థంలో క్రియగాను, చలనము, మిడుఁగుఱులు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ద్వి. అదరును బెదరు నెయ్యంబు తియ్యంబు.'' (భాగ. 8. స్క.ం.)

అదరు/అదురు మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అదుకు ధాతువు శ. ర. లో అతుకు అనే అర్థంలో క్రియగాను, అతుకుట, అతికినతావు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

అదుకు- మూల ధాతు రూపం కోసం అతకడము శబ్దం దగ్గిర చూడండి.

అన్ను ధాతువు తె. అ. ని. లో మత్తిల్లు, పరమశమవు అనే అర్థాల్లో క్రియగాను, అందం, చక్కదనం, శోభ, పారవశ్యం, అహంకారం, గర్వం మొదలైన అర్థాల్లో నా. వా. గా వ్యవహరించబడుతోంది.

అన్ను- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అమ్ము ధాతువు శ. ర. లో విక్రయించు అనే అర్థంలో క్రియగాను, బాణము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

అమ్ము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అఱు ధాతువు క్షయించు, నశించు, అనే అర్థాల్లో క్రియగాను, అఱ్ఱు, కంఠము, సమీపము అనే అర్థాల్లో నా. వా. గా వ్యవహరించబడుతోంది. ''సీ.ఇందు బింబముఁజూచిచెందుప్పుఁగలుసావి యఱులెత్తి నాకంగ నాసపడిన.''(కాశీ. 3. ఆ.)

అఱు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అఱుము ధాతువు శ. ర. లో ఆక్రమించు, ప్రతీక్షించు అనే అర్థాల్లో క్రియగాను, అలము, ఆక్రమణము అనే అర్థాల్లో నా. వా. గా వ్యవహరించబడుతోంది. ''క. అతండఱుమెడలకమఱియునేసె నధికరయమునన్.''(భార. భీష్మ. 2. ఆ. 306.)

అఱుము ధాతువుకు మూలద్రావిడ భాషలో చాత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకట రేఫగా మారింది. పదాది చవర్ణం లోపించింది. ధాత్వాది దీర్ఘచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాతువుకు -ఉము అనుబంధంగా చేరి అఱుము ధాతువు తెలుగులో ఏర్పడింది. చాత్->ఆత్->అత్->అఱ్->అఱ్-ఉ->అ ఱ్-ఉమ్->అఱ్-ఉమ్ఉ>అఱుము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 285)

అలము ధాతువు శ. ర. లో కవియు, ఆక్రమించు, కౌఁగిలించు, పరిగ్రహించు అనే అర్థాల్లో క్రియగాను, అఱుము, ఆక్రమణము, శాకవిశేషము అనే అర్థాల్లో నా. వా. గా వ్యవహరించబడుతోంది. ''చ. అలమునఁదున్మి వైవుఁడు.'' (భార. ఆర. 5. ఆ.) ''క. అలములు దుంపలు నమలుచు.'' (అచ్చ. సుం. కాం.)

అలము ధాతువుకు మూలద్రావిడ భాషలో అళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -అము అనుబంధంగా చేరి అలము ధాతువు తెలుగులో ఏర్పడింది. అళ్->అల్->అల్-అ->అల్-అమ్->అల్-అమ్ఉ>అలము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 285)

తమిళం- అళై (ధా.); కన్నడం- అళుంబు (ధా.)

అలరు ధాతువు శ. ర. లో వికసించు, సంతోషించు అనే అర్థాల్లో క్రియగాను, పుష్పము, సంతోషము అనే అర్థాల్లో నా. వా గా కనిపిస్తోంది. ''మిగుల నలరొంది.'' (అచ్చ. సుం. కాం.)

అలరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అలుకు ధాతువు శ. ర. లో భయపడు, ఇల్లులోనగువాని నలుకు అనే అర్థాల్లో క్రియగాను, భయము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''నా మీద నలుకు లేక తఱుమున్.'' (క. 1. 229.)

అలుకు- మూల ధాతు రూపం కోసం అలికిడి శబ్దం దగ్గిర చూడండి.

ఆరు ధాతువు శ. ర. లో కలుగు, నిండు అనే అర్థాల్లో క్రియగాను, రోమావళి అనే అర్థంలో నా. వా గా వ్యవహరించబడుతోంది.

ఆరు ధాతువుకు మూలద్రావిడ భాషలో చార్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది మూల దక్షిణ

ద్రావిడ భాషలో ఆర్-గా మారింది. దానిపై ఉకారం చేరి ఆరు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 289-90)

తమిళం- ఆర్ (ధా./నా. వా.); మలయాళం- ఆర (ధా.); కన్నడం- ఆర్ (ధా.), ఆరు (నా. వా.)

ఇగురు ధాతువు శ. ర. లో ఇంకు అనే అర్థంలో క్రియగాను, చిగురు, పండ్ల చుట్టునుండు కండ అనే అర్థాల్లో నా. వా గా కనిపిస్తోంది.

ఇగురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఇఱుకు ధాతువు శ. ర. లో కొంచెము తావుననడగు, రెంటి సందున జిక్కి యదుముడువడు అనే అర్థాల్లో క్రియగాను, ఇఱుకటము, గొంది అనే అర్థాల్లో నా. వా. గా వ్యవహరించబడుతోంది. "పాతాళ భవన కోటికెల్లనుగ్రంబైన ఇఱుకున నున్న మీ తండ్రి." (హరి. ఉ. 7. ఆ.)

ఇఱుకు- మూల ధాతు రూపం కోసం ఇఱుకటము శబ్దం దగ్గిర చూడండి.

ఇలుకు ధాతువు తె. అ. ని లో బెణుకు అనే అర్థంలో క్రియగాను, బెణుకు అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఇలుకు మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఇవురు ధాతువు శ. ర. లో ఇంకు అనే అర్థంలో క్రియగాను, చిగురు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. (చూ. శ. ర. 86.)

ఇవురును TVB లో ధాతువుగా ఉదాహరించలేదు. దీనికి మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఈడు ధాతువు శ. ర. లో చాఁగు, జాఱు, పిదుకు అనే అర్థాల్లో క్రియగాను, ప్రాయము అనే అర్థంలో నా. వా. గా వ్యవహరించబడుతోంది.

ఈడు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఈట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని ప్రత్యేక వర్ణం తెలుగులో అచ్చుల మధ్యన డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి ఈడు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఈట్->ఈడ్->ఈడ్ఉ>ఈడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 293-94)

తమిళం- ఈట్టు (ధా.); కన్నడం- ఈడు (ధా.)

ఉక్కు ధాతువు శ. ర. లో చచ్చు, నలఁగు అనే అర్థాల్లో క్రియగాను, ఆయస్సారము, శౌర్యము, స్థైర్యము అనేఅర్థాల్లో నా.వా గా వ్యవహరించబడుతోంది. "చ. అని వినిపించినన్ బలముఱాంతకు లుక్కున బేర్చి యవ్వనంబునఁగల....." (వి. పు. 7. ఆ.)

ఉక్కు- మూల ధాతు రూపం కోసం ఉక్కివము శబ్దం దగ్గిర చూడండి.

ఉచ్చు ధాతువు శ. ర. లో నాటివెడలు అనే అర్థంలో క్రియగాను, ఉరి, వాగుర అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఉచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊర్-, ఉర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఉర్- అనే మూల ధాతువులోని రకారం లోపించి ద్విత్వ చకారం వచ్చింది. దాని మీద ఉకారం చేరి ఉచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉర్->ఉ->ఉ-చ్->ఉ-చ్చ్->ఉ-చ్చ్ఉ>ఉచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 295)

తమిళం- ఊర్, ఉరువు (ధా.); కన్నడం- ఉర్చు, ఉచ్చు (ధా.)

ఉట్టు ధాతువు శ. ర. లో కాఱు, స్రవించు అనే అర్థాల్లో క్రియగాను, ఉప్పు పండదగిన నేల అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఉట్టు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉడుకు ధాతువు శ. ర. లో తపించు అనే అర్థంలో క్రియగాను, తాపము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "రూపఱియున్నఁగని యుడుకాఱుఁగాక." (భార. ఉద్యో. 3. ఆ. 117.)

ఉడుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉదురు ధాతువు తె. వ్యు. కో. లో భయపడు, బెదరు, పారిపోవు, వణకు, కంపించు, గర్వించు

అనే అర్థాల్లో క్రియగాను, ఉద్ధతి, గర్వం అనే అర్థాల్లో నా. వా. గా వ్యవహరించబడుతోంది.

ఉదురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉప్పు ధాతువు శ. ర. లో ఆవిరిపోక యుడికించు అనే అర్థంలో క్రియగాను, లవణము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఉప్పు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఉప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పకారం ద్విత్వంగా మారి దాని మీద ఉకారం చేరి ఉప్పు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉప్->ఉప్-ప్->ఉప్-ప్ఉ->ఉప్పు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 297-98)

తమిళం- ఉవి (ధా.)

ఉబుకు ధాతువు శ. ర. లో పొంగు అనే అర్థంలో క్రియగాను, పొంగుట అనే అర్థంలో నా. వా. గా వ్యవహరించబడుతోంది.

ఉబుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉబ్బు ధాతువు శ. ర. లో ఉబ్బరించు, పొంగు, లేచు, సంతోషించు, స్థూలించు అనే అర్థాల్లో క్రియగాను , సంతోషము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఉబ్బు- మూల ధాతు రూపం కోసం ఉబ్బకము శబ్దం దగ్గిర చూడండి.

ఉరువు ధాతువు శ. ర. లో పరిహరించు అనే అర్థంలో క్రియగాను, రూపము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ద్వి. ....., యురువేది తేజంబునుబ్బును దక్కి." (విష్ణు. పూ. 2. ఆ.)

ఉరువు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊర్-, ఉర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఉర్- అనే మూల ధాతువుకు -ఉవు అనుబంధంగా చేరి ఉరువు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉర్->ఉర్-ఉ->ఉర్-ఉవ్->ఉర్-ఉవ్ఉ>ఉరువు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961, 299)

తమిళం- ఉరి (ధా.), ఉరివై (నా. వా.); మలయాళం- ఉరియుక, ఉరిక్క (ధా.), ఉరి (నా. వా.); కన్నడం- ఉరిచు, ఉర్చు, ఉచ్చు (ధా.) {DEDR- 652: P. NO. 63}

ఉఱుము ధాతువు గర్జించు అనే అర్థంలో క్రియగాను, గర్జనము, వీరహుంకారము, ఉడుము అనే అర్థాల్లో నా. వా గా వ్యవహరించబడుతోంది. "గీ. ఉఱుములు నార్పులును బొబ్బలు రవడి నెగడన్." (కాళ. 2. ఆ.)

ఉఱుము ధాతువుకు మూలద్రావిడ భాషలో ఉత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -ఉము అనుబంధంగా చేరి ఉఱుము ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉత్->ఉఱ్->ఉఱ్-ఉ->ఉఱ్-ఉమ్->ఉఱ్-ఉమ్ఉ>ఉఱుము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 300)

తమిళం- ఉఱుము (ధా.), ఉఱుక్కు (నా. వా.); మలయాళం- ఉఱుంపుక (ధా.), ఉఱుంపల్ (నా. వా.); కన్నడం- ఒఱల్, ఒఱలు, ఒర్లు (ధా./నా. వా.) {DEDR- 718: P. NO. 70-71}

ఉలుకు ధాతువు శ. ర. లో భయపడు అనే అర్థంలో క్రియగాను, భయము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "నరాలి యులివు విని యుల్లమునఁ గడు నులుకు వుట్ట." (ఆ. 3. 174.)

ఉలుకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఉళ్-క్-, ఉళ్-ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఉళ్-ఉక్క్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. అనుబంధంగా వచ్చిన ద్విత్వ ककారంలో ఒక ककారం లోపించింది. ధాత్వాంతంలో ఉకారం చేరి ఉలుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉళ్-ఉక్క్-> ఉల్-ఉక్క్->ఉల్-ఉక్->ఉల్-ఉక్ఉ>ఉలుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 301)

తమిళం- ఉట్కు (ధా./నా. వా.); మలయాళం- ఉళుక్క (ధా.); కన్నడం- ఉలకు (ధా.) {DEDR- 703: P. NO. 69}

ఊఁకు ధాతువు శ. ర. లో పూను అనే అర్థంలో క్రియగాను, పూనిక అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. .... దర్పము నేర్పును నేర్పడంగనొక్కూఁకున వేయు చేతుల హోగ్రశరావళి పింజ .....''(భాగ. 10. స్కం. ఉ.)

ఊఁకు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊన్-, ఉన్న్-, ఊజ్-క్-, ఊన్-క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఊజ్-క్- అనే మూల ధాతువుపై ఉకారం చేరి ఊజ్కు అని అయింది. వర్గ పంచ మాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ఊంకు అనే రూపం ఏర్పడింది. తరువాత పూర్ణానుస్వారం లోపించి అర్ధానుస్వారం వచ్చి ఊఁకు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఊజ్-క్->ఊజ్-క్ఉ>ఊజ్కు> ఊంకు>ఊఁకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 301-02)

తమిళం- ఊక్కు (ధా./నా. వా.); మలయాళం- ఊక్కు, ఊక్కమ్ (ధా.), ఊక్కన్, ఉజ్కు (నా. వా.) ; కన్నడం- ఉజ్క్-ఇసు (ధా.) {DEDR- 729: P. NO. 71}

ఊఁటు ధాతువు తె. అ. ని. లో పొడుచు, పశువులు మొదలైనవి నీళ్లు తాగిపోవు అనే అర్థాల్లో క్రియగాను, పసిపిల్లల ముడ్డి నుంచి కారే ద్రవం, చెమ్మ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఊఁటు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఊరు ధాతువు శ. ర. లో లోపల నుండి జలాదికము వెలికిఁదోఁచు, నాను, తడిగలదియగు, పుట్టు అనే అర్థాల్లో క్రియగాను, ఏఁడికోల లేని నాఁగలి, గ్రామము, దేశము, దేశాంతరము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''రాజొకడూర లేఁడు.'' (సా. 2. ఆ.)

ఊరు ధాతువుకు మూలద్రావిడ భాషలో చూత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పదాది చవర్ణం లోపించి ఊత్- అనే విధంగా మారింది. ఊత్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. తరువాత శకటరేఫ సాధురేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి ఊరు ధాతువు తెలుగులో ఏర్పడింది. చూత్->ఊత్->ఊఱ్->ఊర్->ఊర్ఉ>ఊరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 304)

తమిళం- ఊఱు (ధా.), ఊఱల్ (నా. వా.); మలయాళం- ఊఱుక (ధా.); కన్నడం- ఊఱు (ధా.) {DEDR- 761: P. NO. 74}

ఎక్కు ధాతువు శ. ర. లో అతిశయించు, ఇష్టమగు, సిద్ధించు, ఆరోహించు అనే అర్థాల్లో క్రియగాను, వింటినారి, ప్రేరేపణ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఆత్మనలందురిమంద చేష్టుఁడై ఎక్కుడించిన.'' (సం.)

ఎక్కు ధాతువుకు ఎయ్-న్క్/క్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఎయ్-లోని యకారం లోపించింది. అనుబంధంగా వచ్చిన -క్క్- మీద ఉకారం చేరి ఎక్కు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎయ్-క్క్->ఎ-క్క్->ఎ-క్క్ఉ>ఎక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 305)

తమిళం- ఎక్కు (ధా.); మలయాళం- ఎక్కుక (ధా.); కన్నడం- ఎక్కు (ధా.) {DEDR- 766: P. NO. 76}

ఎగురు ధాతువు తె. అ. ని. లో ఎగరవేయు, ఎగయు, పైకిలేచు, పైకిపొంగు అనే అర్థాల్లో క్రియగాను, ఎగరడం, పొగరు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఎగురు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎయ్-, ఏ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఎయ్- అనే మూల ధాతువులోని యకారం లోపించి గకారం వచ్చింది. దానికి -ఉరు అనుబంధంగా చేరి ఎగురు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎయ్->ఎ->ఎగ్->ఎగ్-ఉ->ఎగ్-ఉర్->ఎగ్-ఉర్ఉ>ఎగురు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 306)

తమిళం- ఇవర్ (ధా.); కన్నడం- ఎగురు (ధా.)

ఎచ్చు ధాతువు శ. ర. లో అధికమగు అనే అర్థంలో క్రియగాను, ఆధిక్యము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఎచ్చు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఎడరు ధాతువు శ. ర. లో భగ్నమగు అనే అర్థంలో క్రియగాను, ఆపద, భంగము, సందు, ఎడారి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''గీ. ..... వలనఁ బుట్టు నెడరు వొందక యుండంగఁ గొడుకునోపె.....''(భార. శాం. 1. ఆ.)

ఎడరు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇట్-అర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఈ ధాతువు ఎట్-అర్- అనే విధంగా మార్పు చెందింది. ఎట్-అర్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి ఎడరు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇట్-అర్->ఎట్-అర్->ఎడ్-అర్->ఎడ్-అర్ఉ>ఎడరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 306)

ఎత్తు ధాతువు శ. ర. లో కలుగు, పుట్టు, బయలుదేఱు మొదలైన అర్థాల్లో క్రియగాను, చదరంగపు ఎత్తు, ఉన్నతి, ఉపాయము మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. తమ్ముల యెత్తు చిత్ర చరితమ్ము.'' (వసు. 5. ఆ.) (చూ. శ. ర. 126.)

ఎత్తు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో ఏత్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీ తకారం ఇక్కడ ఎలాంటి మార్పులకు లోనుకాలేదు. ధాత్వాదిలోని దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారి ధాత్వాంతంలో ఉకారం చేరి ఎత్తు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఏత్-త్->ఎత్-త్->ఎత్-త్ఉ>ఎత్తు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 307)

తమిళం-ఏఱ్ఱు (ధా.), ఏఱ్ఱమ్ (నా. వా.); మలయాళం- ఏఱ్ఱుక (ధా.); కన్నడం- ఎత్తు (ధా.) {DEDR-916: P. NO. 88}

ఎదుగు ధాతువు తె. అ. ని. లో పెరుగు, ఈడువచ్చు, సమర్థుడు, సమీపించు, అతిశయించు అనే అర్థాల్లో క్రియగాను, పెరుగుదల, వృద్ధి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఎదుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఎదురు ధాతువు శ. ర. లో ఎదిరించు అనే అర్థంలో క్రియగాను, పురోభాగము, ఎదుటివాఁడు, వలపుకత్తె వలచిన వానికిచ్చు ధనము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఎదురోర్వవలయు.'' (భార. కర్ణ . 1. ఆ. 313.)

ఎదురు- మూల ధాతు రూపం కోసం ఎదిరి శబ్దం దగ్గిర చూడండి.

ఎసరు ధాతువు శ. ర. లో మీఱు అనే అర్థంలో క్రియగాను, వంటకై కాఁగఁబెట్టిన నీరు అనే అర్థంలో నా. వా. గా వ్యవహరించబడుతోంది.

ఎసరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఏకు ధాతువు శ. ర. లో దూదిని చక్కఁజేయు, దూఱు అనే అర్థాల్లో క్రియగాను, ఏకిన దూది చుట్ట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. (చంద్ర.)

ఏకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో ఎచ్-, ఏ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఏ- అనే మూల ధాతువుకు -కు అనుబంధంగా చేరి ఏకు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 310)

తమిళం- ఎహ్‌కు (ధా.); మలయాళం- ఎక్కుక (ధా.); కన్నడం- ఎక్కు (ధా.)

ఏరుగు/ఏర్గు ధాతువు శ. ర. లో విష్ఠించు అనే అర్థంలో క్రియగాను, విష్ఠ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఏరుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఏర్-, ఎర్-, ఎర్-ఉక్‌క్-/ఉన్క్-అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఏర్- అనే మూల ధాతు రూపానికి -ఉగు అనుబంధంగా చేరి ఏరుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఏర్->ఏర్-ఉ->ఏర్-ఉగ్->ఏర్-ఉగ్ఉ>ఏరుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 312)

తమిళం- ఎరుకు (ధా.), ఎరు (నా. వా.); మలయాళం- ఎరుకుక (ధా.), ఎరు (నా. వా.); కన్నడం- ఎరుబు, ఏరు, ఎరణ (నా. వా.) {DEDR- 813: P. NO. 80}

ఒంటు ధాతువు శ. ర. లో ఇముడు, అనుకూలించు, చేరు అనే అర్థాల్లో క్రియగాను, గ్రామ సమూహము, పురుషుల కర్ణభూషణము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఒంటు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఒట్టు ధాతువు కలుగు, ఉంచు, రగుల్చు అనే అర్థాల్లో క్రియగాను, శపథము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఒట్టు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఒడ్డు ధాతువు శ. ర. లో పందెమిడు, (వల) పఱచు, ఒగ్గు, చాఁచు, మొనయించు, ఆడ్డగించు, దాఁటు అనే అర్థాల్లో క్రియగాను, తీరము, పందెము, వ్యూహము, పూనికి, అడ్డపాటు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. ..... సుధన్వుండు సుదమతమ ప్రాణంబు లొడ్డుగానొడ్డి.'' (భార. ఉద్యో. 2. ఆ. 68.)

ఒడ్డు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఒత్తు ధాతువు శ. ర. లో పొడుచుకొను, ఒఱగు, ఘనమగు మొదలైన అర్థాల్లో క్రియగాను, అదుముడు, తఱుఁచుదనము, మెత్త మొదలైన అర్థాల్లో నా. వా . గా కనిపిస్తోంది. ''సీ. చేదోయి యొత్తునఁ జేసి నెత్తురులైన యవయంబులు నోర సవర చేయు.'' (సై. 2. ఆ.)

ఒత్తు- మూల ధాతు రూపం కోసం ఒత్తుడు శబ్దం దగ్గిర చూడండి.

ఒదుగు ధాతువు శ. ర. లో సమృద్ధమగు అనే అర్థంలో క్రియగాను, సమృద్ధి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

ఒదుగు మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఒనరు ధాతువు శ. ర. లో కలుగు, పొసఁగు, ఒప్పు అనే అర్థాల్లో క్రియగాను, పొందిక, ఇంపు అనేఅర్థాల్లోనా.వా.గావ్యవహరించబడుతోంది. ''సీ.....యంతటనుదామరలుదృష్టి,కొనరుగైకొని.'' (రాఘు. 3. ఆ.)

ఒనరు- మూల ధాతు రూపం కోసం ఒనరిక శబ్దం దగ్గిర చూడండి.

ఒప్పు ధాతువు శ. ర. లో ఒప్పిదమగు, సమ్మతించు, తగు అనే అర్థాల్లో క్రియగాను, అందము, తప్పుకామి, సమ్మతి అనే అర్థాల్లో నా. వా . గా కనిపిస్తోంది. ''ఆ కామిని యొప్పునఁజూడ్కి తగులు మీఱిన.'' (భార. ఆర. 6. ఆ.)

ఒప్పు- మూల ధాతు రూపం కోసం ఒప్పందము శబ్దం దగ్గిర చూడండి.

ఒమ్ము ధాతువు శ. ర. లో ఒవ్వు, సరిపడు అనే అర్థాల్లో క్రియగాను, బలుపు, స్థాల్యము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఒమ్ము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఒఱగు ధాతువు శ. ర. లో వంగు, వ్రాలు అనే అర్థాల్లో క్రియగాను, ఒఱగుదిండు, వంపు అనే అర్థాల్లో నా. వా. గా వ్యవహరించబడుతోంది. ''ఒఱగు మీఁదటఁజేరి.'' (కళా. 8. ఆ.)

ఒఱగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒత్-అన్క్-, ఉత్-అన్క్-, అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఒత్-అన్క్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి ఒఱన్కు అనే రూపం ఏర్పడింది. తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ఒఱంకు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి ఒఱఁగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. అర్ధానుస్వారం కూడా లోపించి ఒఱగు అనే రూపం ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 317)

తమిళం- ఉఱుఙ్కు, ఉఱుకు (ధా.), ఉఱుక్కమ్, ఉఱుక్కు (నా. వా.); మలయాళం- ఉఱుఙ్ఙుక (ధా.), ఉఱుక్కమ్, ఉఱుక్కు (నా. వా.); కన్నడం- ఉఱుగు (ధా.) {DEDR- 707: P. No. 69}

ఒసఁగు ధాతువు శ. ర. లో ఇచ్చు అనే అర్థంలో క్రియగాను, ఈవి, త్యాగము, బహుమానము

అనే అర్థాల్లో నా. వా . గా కనిపిస్తోంది. ''ఎ. గీ. చూచి సామాజికులు తమ సొమ్ములెల్ల, నొసఁగులు గ వైవ.'' (ప్రభా. 4. ఆ.)

ఒసఁగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఒయ్-, ఒచ్-, ఒత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఒచ్- అనే మూల ధాతువులోని చకారం సకారంగా మారింది. దానికి -అగు అనుబంధంగా చేరి ఒసగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఒచ్->ఒస్->ఒస్-అ->ఒస్-అగ్->ఒస్-అగ్ఉ> ఒసగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 318-19)

తమిళం- ఒయ్ (ధా.), ఒయ్యల్ (నా. వా.); కన్నడం- ఒసగె (నా. వా.) {DEDR- 984: P. NO. 94}

ఓడు ధాతువు శ. ర. లో అపజయపడు, పాఱు, భయపడు, సంకోచించు అనే అర్థాల్లో క్రియగాను, కుండలోనగు వాని తూటు, ధార అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఓడు- మూల ధాతు రూపం కోసం ఓడిక శబ్దం దగ్గిర చూడండి.

ఓపు ధాతువు శ. ర. లో చాలు అనే అర్థంలో క్రియగాను, ఓపిక అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. ..... బొప్పినఁ జెల్ల నీ నిలుపు నోపును జూతము గాక యిచ్చటన్.'' (భార. విరా. 5. ఆ. 93.)

ఓపు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కందు ధాతువు శ. ర. లో తపించు, నలుపగు అనే అర్థాల్లో క్రియగాను, తాపము, నలుపు, బిడ్డ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. కలాపూర్ణుండు నివ్విధంబున నవ్వనిత డెందంబు కందువాపి.'' (కళా. 7. ఆ.)

కందు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కన్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో మొదట శకటరేఫగా ఆ తరువాత డకారంగా తరువాత దకారంగా మారింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కందు ధాతువు తెలుగులో ఏర్పడింది. కన్-త్->కన్-ట్->కన్-డ్->కన్-ద్->కన్-ద్ఉ>కన్దు>కందు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 424)

తమిళం- కట్టు (ధా.); మలయాళం- కన్నిక (ధా.); కన్నడం- కందు (ధా./నా. వా.) {DEDR- 1414: P. NO.131}

కక్కు/క్రక్కు ధాతువు శ. ర. లో కడుపులోనిది వెలిపుచ్చు, వెడలించు అనే అర్థాల్లో క్రియగాను, అంపము ఱాయి లోనగు వానికిఁ గలుగఁజేసెడు గఱుకు అనేఅర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క. కక్కుల కొడవలి పోలెన్.'' (భో. 4. ఆ. 60.)

క్రక్కు/కక్కు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కగ్గు ధాతువు తె. వ్యు. కో. లో నల్లబడు, కందు, వివర్ణమగు అనే అర్థాల్లో క్రియగాను, వివర్ణం అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

కగ్గు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కచ్చు ధాతువు శ. ర. లో సారెలు లోనగువాని నడపు అనేఅర్థంలో క్రియగాను, గర్వము, ఱేకు, సిగబంతి, పెద్ద వాసము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. వరుసతో నోషధీ వల్లీ మతల్లులు కాంతి వైభవ లక్ష్మి కచ్చు వదల.'' (కాశీ. 1. ఆ.)

కచ్చు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కట్టు ధాతువు శ. ర. లో ఆవులోనగునది గర్భము ధరించు, నిబద్ధమగు, బంధించు, ఆరోపించు, కూడబెట్టు, నిర్మించు అనే అర్థాల్లో క్రియగాను, బంధము, తొట్టికట్టు, వస్త్రధారణము మొదలైన అర్థాల్లో నా. వా . గా కనిపిస్తోంది. ''కాళ్ల యెొప్పిదమాఁడు కట్టు నుజ్జ్వలము చేయంగ.'' (భార. విరా. 1. ఆ. 228.)

కట్టు- మూల ధాతు రూపం కోసం కట్టడ శబ్దము దగ్గిర చూడండి.

కడుగు/కడువు ధాతువు శ. ర. లో ప్రక్షాలించు అనే అర్థంలో క్రియగాను, బియ్యములోనగునవి కడిగిన నీరు, తండురీణము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

కడుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో కట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- తెలుగులో డకారంగా మారింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి కడుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. కట్->కడ్->కడ్-ఉ->కడ్-ఉగ్->కడ్-ఉగ్ఉ>కడుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 321-22)

తమిళం- కటువు (ధా.); మలయాళం- కటుకుక (ధా.); కన్నడం- కర్చు (ధా.); కర్చు, కచ్చు (నా. వా.) {DEDR- 1369: P. NO. 127}

కదలు ధాతువు శ. ర. లో చలించు, ప్రయాణమగు, యత్నించు అనే అర్థాల్లో క్రియగాను, చలనము, యత్నము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. తలఁపుల సందడి దండడించిన తల్మి కదలు ....." (భార. ఆర. 7. ఆ.)

కదలు- మూల ధాతు రూపం కోసం కదలిక శబ్దం దగ్గిర చూడండి.

కదుము ధాతువు శ. ర. లో ఆక్రమించు అనే అర్థంలో క్రియగాను, దెబ్బతగిలిన చోట నెత్తురు కట్టుకొని వాఁచు వాఁపు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

కదుము ధాతువుకు మూలద్రావిడ భాషలో కత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని తకారం దకారంగా మారింది. దానికి -ఉము అనుబంధంగా చేరి కదుము ధాతువు తెలుగులో ఏర్పడింది. కత్->కద్->కద్-ఉ->కద్-ఉమ్->కద్-ఉమ్ఉ>కదుము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 322)

తమిళం- కతువు (ధా/నా. వా.); కన్నడం- కదుబు (ధా.) {DEDR- 1200: P. NO. 112}

కదురు ధాతువు శ. ర. లో అతిశయించు, కలుగు, విజృంభించు అనే అర్థాల్లో క్రియగాను, నూలు వడికెడు కదురు, తర్కువు అనే అర్థాల్లో నా. వా . గా కనిపిస్తోంది. "కదురు తుంగాకు తుంగలు కలయ విడిచి." (హంస. 5. 47.) ఇక్కడ కదురు తృణవిశేషం అనే అర్థాన్నిస్తోంది.

కదురు ధాతువుకు మూలద్రావిడ భాషలో కత్-, కయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కత్- అనే మూల ధాతువులోని తకారం దకారంగా మారింది. దానికి -ఉరు అనుబంధంగా చేరి కదురు ధాతువు తెలుగులో ఏర్పడింది. కత్->కద్->కద్-ఉ->కద్-ఉర్->కద్-ఉర్ఉ>కదురు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 322-23)

తమిళం- కతిర్, కటుముక (ధా./నా. వా.); మలయాళం- కటయుక (ధా.); కన్నడం- కటి (ధా.) {DEDR- 1193: P. NO. 112}

కనరు ధాతువు తె. అ. ని. లో వెగటవు, వెగటుచూపు, అసహ్యించుకొను, కోప్పడు అనే అర్థాల్లో క్రియగాను, వెగటు, కోపం, కందగడ్డ, నస, అసహ్యం, చేదు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

కనరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కనలు ధాతువు శ. ర. లో కోపగించు, మండు అనే అర్థాల్లో క్రియగాను, కోపము, మంట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "కన్నులం గనలునఁ గెంపు పెంపడరఁగా." (హరి. ఉ. 4. ఆ.)

కనలు ధాతువుకు మూలద్రావిడ భాషలో కన్-, కత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కన్- అనే మూల ధాతువు కన్-అల్- అనే రూపంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కనలు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 323)

తమిళం- కణల్ (ధా./నా. వా.); మలయాళం- కనలుక, కనెక్క (ధా.), కానల్ (నా. వా.); కన్నడం- కనల్ (ధా./నా. వా.) {DEDR- 1406: P. NO. 131}

కను ధాతువు శ. ర. లో చూచు, ప్రసవించు, తెలియు, భాగ్యముఁబొందు, పొందు అనే అర్థాల్లో క్రియగాను, నేత్రము, చెఱకులోనగువాని గనుపు క్రింద గుంట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. " కనుగల నింటఁ జొక్కపుఁ జవుల్ పుట్టించి." (వసు. 3. ఆ.)

కను- మూల ధాతు రూపం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

కప్పు ధాతువు శ. ర. లో క్రమ్ము, ఆచ్ఛాదించు అనే అర్థాల్లో క్రియగాను, ఆచ్ఛాదనము, ఇంటిపై

కప్పు, నలుపు, చీకటి, దంతక్షతము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "చ.....మునుకొని కప్పు మూఁకయును ముట్ట." (హన. 4. ఆ.)

కప్పు ధాతువుకు మూలద్రావిడ భాషలో కప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పకారం ద్విత్వంగా మారింది. దాని మీద ఉకారం చేరి కప్పు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 324)

తమిళం- కప్పు (ధా.); మలయాళం- కప్పుక, కమ్ముక (ధా.); కన్నడం- కప్పు, కవి (ధా.) {DEDR-1221: P. NO. 113-14}

కమురు ధాతువు శ. ర. లో కాలు అనే అర్థంలో క్రియగాను, కాలిన కంపు, కమ్మరు యొక్క రూపాంతరం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. అన్నంబు కమరు వలచుచున్నది." (షౌ. 5. ఆ.)

కమరు ధాతువుకు మూలద్రావిడ భాషలో కవ్-, కమ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కమ్- అనే మూల ధాతువుకు -అరు అనుబంధంగా చేరి కమరు ధాతువు తెలుగులో ఏర్పడింది. కమ్->కమ్-అ->కమ్-అర్->కమ్-అర్ఉ>కమరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 324)

తమిళం- కమఱు (ధా.); మలయాళం- కమర్క్క (ధా.); కన్నడం- కమరు (ధా.) {DEDR- 1230: P. NO. 115}

కరఁగు ధాతువు శ. ర. లో ద్రవించు అనే అర్థంలో క్రియగాను, కరఁగుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

కరఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో కర్-అజ్క్-/అక్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. కర్-అజ్క్- లోని కకారం గకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కరజ్గు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి కరంగు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి కరఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 325)

తమిళం- కరై (ధా.); మలయాళం- కరక్కుక (ధా.); కన్నడం- కరగు, కరజ్గు, కర్గు (ధా.) {DEDR-1292: P. NO. 120}

కఱుకు ధాతువు శ. ర. లో రాచు అనే అర్థంలో క్రియగాను, మందాకు మాడ్చి రాచిన పొడి అనే అర్థంలో నా. వా గా కనిపిస్తోంది. "గీ. కఱుకు కఱుకునఁ గుత్తుక గఱచి గఱచి." (వేం. వంచ. 4. ఆ. 577.) ఇక్కడ కఱుకు నఱుకుట మున్నగు వానియందగు ధ్వన్యనుకరణము అనే అర్థంలో కనిపిస్తోంది.

కఱుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కసరు ధాతువు శ. ర. లో చలించు, కోపించు అనే అర్థాల్లో క్రియగాను, కోపము, వానగాలి, ఝంఝ, పెచ్చు, లాభము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఎ. గీ. .... గలఁక మా మీఁది పనిలేని కసరు తెలుపఁ ....." (ఆము. 5. ఆ.)

కసరు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కచ్-, కత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కచ్- అనే మూల ధాతువులోని చకారం సకారంగా మారి దానికి -అరు అనుబంధంగా చేరి కసరు ధాతువు తెలుగులో ఏర్పడింది. కచ్->కస్->కస్-అ->కస్-అర్->కస్-అర్ఉ>కసరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 327)

తమిళం- కతవు (ధా.); మలయాళం- కయర్క, కయఱుక (ధా.); కన్నడం- కసరు (ధా.) {DEDR-1186: P. NO. 112}

కాఁగు ధాతువు శ. ర. లో తపించు, కోపపడు అనే అర్థాల్లో క్రియగాను, పెద్దబాన అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ఆ. ..... కాఁగు కడవ పనఁటి బరగు ఘటాఖ్యలు ....." (ఆం. శే. 23.)

కాఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో కా-జ్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని అనునాసికం పూర్ణానుస్వారంగా మారి కకారం గకారంగా మారి దాని మీద ఉకారం చేరి కాంగు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి కాఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది.

కా-జ్క్ ->కా-జ్గ్->కాజ్గ్ఉ>కాంగు>కాఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 328)

తమిళం- కాఙ్కు, కాజ్కై (నా. వా.); కన్నడం- కాఙ్కె (నా. వా.)

కాఱు ధాతువు శ. ర. లో స్రవించు, రాలు అనే అర్థాల్లో క్రియగాను, అజ్ఞానము, కళ్ళు నీఱుకాఱు మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. ..... అ, క్కాఱు విడిచి తన కంటెను , ... ''(భార. ఆను. 4. ఆ. 202.)

కాఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో కాల్-, కాత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కాత్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి ఉకారం చేరి కాఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. కాత్->కాఱ్->కాఱ్ఉ>కాఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 329)

తమిళం- కాల్ (ధా.); మలయాళం- కాలుక (ధా.) {DEDR- 1478: P. NO. 138}

కాలు ధాతువు శ. ర. లో దగ్ధమగు అనే అర్థంలో క్రియగాను, పాదము, పాతిక, మంచపుఁగోడులోనగునది అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''కంగటి కాలు నమ్మదగు కైదువు.'' (జై. 5. ఆ.)

కాలు ధాతువుకు మూలద్రావిడ భాషలో కా- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దీనికి -ళ్- అనే ప్రత్యయం కనిపిస్తోంది. ఈ ప్రత్యయం (-ళ్-) దంతమూలీయ లకారంగా మారింది. దానికి ఉకారం చేరి కాలు ధాతువు తెలుగులో ఏర్పడింది. కా-ళ్->కా-ల్->కా-ల్ఉ>కాలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 329)

మలయాళం- కాళుక (ధా.), కాళల్ (నా. వా.) {DEDR- 1500: P. NO. 139}

కుంటు ధాతువు తె. అ. ని. లో నశించు, పోవు, ఒకే కాలితో నడుచు అనే అర్థాల్లో క్రియగాను, కుంటితనం అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

కుంటు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుణ్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులో అనుబంధంగా ఉన్న తకారం టకారంగా మారి దాని మీద ఉకారం చేరి కుణ్టు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి కుంటు ధాతువు తెలుగులో ఏర్పడింది. కుణ్-త్->కుణ్-ట్-> కుణ్-ట్ఉ>కుణ్టు>కుంటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 330)

మలయాళం- కుణ్టన్ (నా. వా.); కన్నడం- కుణ్టు (ధా./నా. వా.)

కుందు ధాతువు శ. ర. లో క్రుంగు, తగ్గు, దు:ఖించు, కాలు చక్కఁగా నేలనానించక నడచు, శోకించు అనే అర్థాల్లో క్రియగాను, తక్కువ, దు:ఖము, శోకము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''హెచ్చు కుందాడియు.'' (నై. 7. ఆ.)

కుందు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కున్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో మొదట శకటరేఫగా మారింది. వర్గపచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చింది. డకారంగా తరువాత దకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి కుందు ధాతువు తెలుగులో ఏర్పడింది. కున్-త్->కున్-ట్->కున్-డ్->కున్-ద్->కున్-ద్ఉ>కున్దు>కుందు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 331)

తమిళం- కుణ్టు (ధా./నా. వా.); కన్నడం- కున్దు (ధా.)

కుట్టు ధాతువు శ. ర. లో ఆకు కుట్టు, గుడ్డలు కుట్టు, తేలు లోనగునవి కుట్టు అనే అర్థాల్లో క్రియగాను, కుట్టుడు, పొయిలో క్రిక్కిరిసి యుండు బూడిదలోనగునది, కొంచెపు కడుపు నొప్పి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. జంట ముత్తెపుఁ గుట్టు జంటి జ్రైకల నంటి బిగి గుబ్బ చన్నులు పిక్కటిల్ల.'' (ఉ. రా. 6. ఆ. 131.)

కుట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని

టకారం ద్విత్వంగా మారి దాని మీద ఉకారం చేరి కుట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. కుట్->కుట్-ట్->కుట్-ట్ఉ> కుట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 330)

తమిళం- కొట్టు (ధా./నా. వా.); మలయాళం- కొట్టుక (ధా.), కొటుక్క (నా. వా.);కన్నడం- కుటుకు (ధా.) {DEDR- 2064: P. NO. 187}

కుదుపు ధాతువు తె. అ. ని. లో కదల్చు, కుదుచు అనే అర్థాల్లో క్రియగాను, కదలిక, చలనం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

కుదుపు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కుదురు ధాతువు శ. ర. లో అనుకూలమగు, స్థిరమగు, స్వస్థమగు అనే అర్థాల్లో క్రియగాను, అమరిక, అగసాలెవాని కుంపటి, నిలుకడ మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. దీనికిఁ జేరును గుదురును గవ్వంబును నేమిగావలయు.'' (వీర. 3. ఆ.)

కుదురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కునుకు ధాతువు తె. అ. ని. లో కాంతిహీనమవు, నిద్రవల్ల తూగు, కునికిపడు మొదలైన అర్థాల్లో క్రియగాను, కొద్దిపాటి నిద్ర అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

కునుకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కూన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. దానికి -ఉకు అనుబంధంగా చేరి కునుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కూన్->కున్->కున్-ఉ->కున్-ఉక్->కున్-ఉక్ఉ>కునుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 331)

తమిళం- కుని (ధా.); మలయాళం- కునియుక (ధా.); కన్నడం- కునుఙ్గు, కునుగు (ధా.)

కుర్రు ధాతువు తె. అ. ని. లో కూతపెట్టు, కూయు అనే అర్థాల్లో క్రియగాను, కూత, మూలుగు, మిట్ట అనే అర్థాల్లో నా. వా . గా కనిపిస్తోంది.

కుర్రు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కులుకు ధాతువు శ. ర. లో శృంగారముగా కుదులు, పూయు, పోయు, వెదచల్లు, వేయు అనే అర్థాల్లో క్రియగాను, శృంగారపు కుదిలిక, వణకుఁట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. ..... తోడ నలపుఁ దెల్పెడు కుల్కు టెలుగు తోడ.'' (పర. 4. ఆ.)

కులుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కుళ్లు ధాతువు తె. అ. ని. లో చెడిపోవు, కుములు, అసూయపడు అనే అర్థాల్లో క్రియగాను, కపటం, మనోవ్యధ, కుళ్లిన పదార్థం, మురికి, అసూయ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

కుళ్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుట్-ళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- తెలుగులో (ఈ ధాతువులో) సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం క'కి విధింపబడింది. అనుబంధంగా ఉన్న ళకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి క్రుళ్లు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఇది ఆధునిక తెలుగులో కుళ్లు అనే రూపంతో వ్యవహరించబడుతోంది. (కృష్ణమూర్తి. 1961: 342)

తమిళం- కుటై (ధా./నా. వా.); మలయాళం- కుటియుక (ధా.); కన్నడం- కొటె (ధా./నా. వా.) {DEDR- 1822" P. NO. 164-65}

కుడుచు ధాతువుపై -ఉ ప్రత్యయం చేరి కూడు శబ్దం నిష్పన్నమైంది. కూడు ధాతువు శ. ర. లో తగు, పొందు అనే అర్థాల్లో క్రియగాను, అన్నము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. ..... కూడుం, జీరనిడి సాకతంబు సేసినఁ జూలున్.'' (భార. విరా. 1. ఆ. 219.)

కూడు- మూల ధాతు రూపం కోసం కూటము శబ్దం దగ్గిర చూడండి.

కూరుకు/కూర్కు ధాతువు శ. ర. లో నిద్రించు అనే అర్థంలో క్రియగాను, నిద్ర అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''కూరుకు రాదు రేయి నాకెన్నఁడు.'' (భాగ. 10. స్కం.)

కూరుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కూ- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది కూర్-క్-

అనే విధంగా మార్పు చెందింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కూర్కు అనే రూపం ఏర్పడింది. సంయుక్తం అసంయుక్తంగా మారి కూరుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కూర్-క్->కూర్-క్ఉ>కూర్కు>కూరుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 334)

తమిళం- కూర్ (ధా.); మలయాళం- కూచుక (ధా.)

కెలఁకు ధాతువు శ. ర. లో కలపెట్టు, పెల్లగించు అనే అర్థాల్లో క్రియగాను, దిక్కు, పార్శ్వము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "చ. ఘన ఘోషము లెల్ల కెలంకులన్ భయంకరములుగా." (భార. ఆర. 3. ఆ. 297.)

కెలకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కెళ్-, కెణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కెళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -అకు అనుబంధంగా చేరి కెలకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కెళ్->కెల్->కెల్-అ->కెల్-అక్->కెల్-అక్ఉ> కెలకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 335)

తమిళం- కిళఱు, కిళ్ళు, కిళై (ధా.); మలయాళం- కిళెక్క (ధా.), కిళ (నా. వా.) {DEDR- 1588: P. NO. 146}

కొంకు ధాతువు శ. ర. లో భయపడు, వెనుదీయు, సంకోచించు అనే అర్థాల్లో క్రియగాను, భయము, వెనుదీయుట, సంకోచము అనే అర్థాల్లో నా. వా . గా కనిపిస్తోంది. "గీ. ..... గొంకు కొసరింతయును లేక కూలద్రోవు." (విక్ర. 3. ఆ.)

కొంకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కో- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దీనికి -ఙ్క్- అనుబంధంగా చేరింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కొఙ్కు అనే రూపం ఏర్పడింది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. వర్గపంచమాక్షరం పూర్ణానుస్వారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కొంకు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 335)

తమిళం- కొన్ (నా. వా.); మలయాళం- కోచ్చుక (ధా.); కన్నడం- కొఙ్కు (ధా.), కొక్కె (నా. వా.)

కొంచు ధాతువు తె. వ్యు. కో. లో సంకోచించు, మందగించు, భయపడు, కొసరు అనే అర్థాల్లో క్రియగాను, మదం, గర్వం, కొంకు, సందేహం, తక్కువ, లోపం, మురికి, చెమట, మత్తు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

కొంచు ధాతువుకు మూలద్రావిడ భాషలో కో-న్చ- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కొన్చు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి కొంచు ధాతువు తెలుగులో ఏర్పడింది. కో-న్చ->కొ-న్చ->కొ-న్చఉ>కొన్చు>కొంచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 337)

కొట్టు ధాతువు శ. ర. లో ప్రహరించు అనే అర్థంలో క్రియగాను, ప్రహరము, సామగ్రులుంచెడు గది అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "కొట్లు బేహారుల గొనబుటంగడులంద." (అచ్చ. బాల. కాం.)

కొట్టు- మూల ధాతు రూపం కోసం కొట్టము శబ్దం దగ్గిర చూడండి.

కొదుకు ధాతువు తె. అ. ని. లో జంకు, భయపడు, తక్కువవు, వర్ణలోపంగా మాట్లాడు, మాటలు నమలు అనే అర్థాల్లో క్రియగాను, సంకోచం, జంకు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

కొదుకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కొత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని తకారం దకారంగా మారింది. దానికి -ఉకు అనుబంధంగా చేరి కొదుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కొత్->కొద్->కొద్-ఉ->కొద్-ఉక్->కొద్-ఉక్ఉ>కొదుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 336)

తమిళం- కొత్తు (ధా.); కన్నడం- కొదలు, కొద్లు (ధా./నా. వా.)

కొఱుకు ధాతువు శ. ర. లో కఱచు అనే అర్థంలో క్రియగాను, మేహరోగ విశేషము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. కొఱుకునకు లేక మూషక కోటి చేరకునికి ." (శుక. 3. ఆ. 245.)

కొఱుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కొత్-, కొత్-ఉజ్క్-/-ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కొత్-ఉక్క్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. అనుబంధంగా ఉన్న ద్విత్వ ककారంలో ఒక ककారం లోపించింది. ధాత్వాంతంలో ఉకారం చేరి కొఱుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కొత్-ఉక్క్->కొఱ్-ఉక్క్->కొఱ్-ఉక్->కొఱ్-ఉక్ఉ>కొఱుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 337)

తమిళం- కొఱి (ధా.); మలయాళం- కొఱిక్క (ధా.); కన్నడం- కొఱుకు, కొఱకు, కుఱుకు, కుఱుఱ్కు (ధా.) {DEDR- 2164: P. NO. 195}

కొలుచు ధాతువు శ. ర. లో ఉపాసించు, సేవించు, ధాన్యాదికము కొలత చేయు అనే అర్థాల్లో క్రియగాను, ధాన్యము, వరి ధాన్యము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. కొలుచు యవలు సెనగలు మినుములు .....'' (మార్క. 2. ఆ.)

కొలుచు- మూల ధాతు రూపం కోసం కొలువు శబ్దం దగ్గిర చూడండి.

కొసరు ధాతువు శ. ర. లో విజృంభించు, సంకోచించు అనే అర్థాల్లో క్రియగాను, కోరిక, ఏదేనొక వస్తువును దీసికొన్న దానికిచ్చెడు పెచ్చు, ప్రార్థనము, సంకోచము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. మ్రొక్కులు పల్కు మోడి విసరుల్ కసరుల్ కొసరుల్ చెలంగ.'' (శశాం. 3. ఆ.)

కొసరు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుచ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ధాత్వాద్యచ్చు ఉ ఒగా మారింది. ధాతువులోని చకారం సకారంగా మారింది. దానికి -అరు అనుబంధంగా చేరి కొసరు ధాతువు తెలుగులో ఏర్పడింది. కుచ్->కొచ్->కొస్->కొస్-అ->కొస్-అర్->కొస్-అర్ఉ>కొసరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 338)

కన్నడం- కొసరు (ధా./నా. వా.)

కోరు ధాతువు తె. అ. ని. లో వరించు, వాంఛించు, అభిలషించు మొదలైన అర్థాల్లో క్రియగాను, వంతు, పాలు, భాగం మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

కోరు- మూల ధాతు రూపం కోసం కోరిక శబ్దం దగ్గిర చూడండి.

క్రందు ధాతువు శ. ర. లో మ్రోఁగు, విలపించు అనే అర్థాల్లో క్రియగాను, మ్రోఁత, సందడి, ఉపద్రవము, తఱుచు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. ... నొక్క చింతయు లేక వీచుల క్రందడంగిన జలధివోలె.'' (భార. శాం. 4. ఆ. 412.)

క్రందు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

క్రుంకు ధాతువు శ. ర. లో మునుఁగు, అస్తమించు, చచ్చు అనే అర్థాల్లో క్రియగాను, మునుక అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

క్రుంకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుర్-జ్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి రకారం క'కి విధింపబడింది. ధాత్వాంతంలో ఉకారం చేరి క్రుఙ్కు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి క్రుంకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కుర్-జ్క్->కుర్-జ్క్ఉ>క్రుఙ్కు>క్రుంకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 341)

క్రుమ్ము ధాతువు శ. ర. లో పొడుచు అనే అర్థంలో క్రియగాను, కొమ్ముల పొడుపు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. కులుకు గుబ్బల ఱొమ్ము గ్రుమ్ము లేర్పడి గ్రుచ్చితని వారఁ గౌఁగిట ననఁగి పెనఁగి.'' (ఉ. హరిశ్చ. 4. ఆ. 132.)

క్రుమ్ము ధాతువుకు మూలద్రావిడ భాషలో కుఱ్-మ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని శకటరేఫ సాధురేఫగా మారింది. ధాతువులోని మకారం ద్విత్వ మకారంగా మారి దాని మీద ఉకారం చేరి వర్ణవ్యత్యయం జరిగి రకారంక'కివిధింపబడింది. అప్పుడు క్రుమ్ము ధాతువు తెలుగులో ఏర్పడింది. కుఱ్-మ్->కుర్-మ్->కుర్-మ్మ్->కుర్-మ్మ్ఉ>క్రుమ్ము>(కుమ్ము)అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 342)

క్రొవ్వు ధాతువు శ. ర. లో మదించు అనే అర్థంలో క్రియగాను, మదము, మెదడు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. ఇవ్విధమున శినివీరుని, క్రొవ్వు చెఱచి.....'' (భార. శల్య. 1. ఆ. 228.)

క్రొవ్వు ధాతువుకు మూలద్రావిడ భాషలో కోట్-, కొట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కొట్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం సాధురేఫగా మారింది. ధాత్వాంతంలో ద్విత్వ వకారం వచ్చింది. ధాత్వాంతంలో ఉకారం చేరి క్రొవ్వు ధాతువు తెలుగులో ఏర్పడింది. కొట్->కొర్->కొర్-వ్-> కొర్-వ్వ్->కొర్-వ్వ్ఉ>క్రొవ్వు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 342)

క్రోలు ధాతువు శ. ర. లో అనుభవించు, తిను, త్రాగు, గ్రహించు అనే అర్థాల్లో క్రియగాను, క్రోవి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''బెబ్బులి గొంతుక్రోల్ గఱచి పెళ్లున మ్మా రెడ ద్రెళ్ల దాఁటుచు.'' (ఆము. 3. ఆ.)

క్రోలు ధాతువుకు మూలద్రావిడ భాషలో కోర్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి రకారం క'కి విధింపబడింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి క్రోలు ధాతువు తెలుగులో ఏర్పడింది. కొర్-అల్->కోర్-అల్->కోర్-ల్ఉ> క్రోలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 343)

తమిళం- కోలు (ధా.); మలయాళం- కోరుక (ధా.); కన్నడం- కొళ్లు (ధా.) {DEDR- 2233: P. NO. 199}

గంటు ధాతువు శ. ర. లో గాయము చేయు అనే అర్థంలో క్రియగాను, గనుపు, ముడి, రూకలముడి, వెండ్రుకల ముడి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. కన్ను కనుపు గంటు గనుపంచనఁగఁ బర్వమమరు.'' (ఆం. భా. ద్వి. వ.)

గంటు- మూల ధాతు రూపం కోసం గంటి శబ్దం దగ్గిర చూడండి.

గతుకు ధాతువు శ. ర. లో ఎంగిలి తిను అనే అర్థంలో క్రియగాను, ఎంగిలి తినుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

గతుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

గిఱుకు ధాతువు శ. ర. లో అక్షరములు బటువుగా నేర్పడక వ్రాయక వంకర కొంకరగా గీచు, తప్పు వ్రాతను తుడుచు అనే అర్థాల్లో క్రియగాను, తుడుపు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

గిఱుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కీత్-. కిత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కిత్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం ¯ తెలు¯గులో శకటరేఫగా మారింది. దానికి -ఉకు అనుబంధంగా చేరి గిఱుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కిత్->గిఱ్->గిఱ్-ఉ->గిఱ్-ఉక్-> గిఱ్-ఉక్ఉ> గిఱుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 344)

తమిళం- కీఱుక్కు (ధా./నా. వా.); మలయాళం- కీఱుక, కీఱుక్క, కీచుక్క (ధా.), కీఱు (నా. వా.); కన్నడం- గీఱు (ధా./నా. వా.) {DEDR- 1623: P. NO. 148-49}

గిలుబు ధాతువు తె. వ్యు. కో. లో అపహరించు అనే అర్థంలో క్రియగాను, దొంగతనం, వంచన, మోసం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

గిలుబు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

గిల్లు ధాతువు శ. ర. లో నఖక్షతము చేయు, ఆకులు లోనగువాని గోయు అనే అర్థాల్లో క్రియగాను, నఖక్షతము అనే అర్థంలో నా. వా . గా కనిపిస్తోంది.

గిల్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో కిళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం గకారంగా మారింది. ధాతువులో ఉన్న మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారి ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి గిల్లు ధాతువు తెలుగులో ఏర్పడింది. కిళ్->గిళ్->గిల్->గిల్-ల్-> గిల్-ల్ఉ>గిల్లు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 345)

తమిళం- కిళ్లు (ధా./నా. వా.); మలయాళం- కిళ్లుక (ధా.), కిళ్లల్ (నా. వా.); కన్నడం- గిణ్డు (ధా.)

{DEDR- 1589: P. NO. 146}

గీఁటు ధాతువు తె. అ. ని. లో పళ్లు కొరుకు, కొట్టు, కన్ను కొట్టు, చిమ్ము, చీల్చు అనే అర్థాల్లో క్రియగాను, రేఖ, గీత, గర్వం, నుదుటిరాత, అనాదరణ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

గీఁటు ధాతువుకు మూలద్రావిడ భాషలో కీత్త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం గకారంగా మారింది. ధాతువులోని దంతమూలీయ ద్విత్వ తకారంలో ఒక తకారం లోపించింది. ఒక దంతమూలీయ తకారం టకారంగా మారింది. దానికి ఉకారం చేరి గీటు ధాతువు తెలుగులో ఏర్పడింది. కీత్త్->కీత్->గీత్->గీట్->గీట్ఉ>గీటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 345)

తమిళం- కీఱు (ధా./నా. వా.); మలయాళం- కీఱుక (ధా.), కీఱు (నా. వా.); కన్నడం- కీతు (నా. వా.)

{DEDR- 1624: P. NO. 149}

గుంజు ధాతువు శ. ర. లో ఈడ్చు, ఉదుకు అనే అర్థాల్లో క్రియగాను, తాడు ఈఁదులోనగువాని మోవు మొదలు, తాటితేగ మొనయందు బుఱ్ఱలో నుండెడు గిజురు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. ఈఁత గుంజు మొదలుగ దిన దొరకొనియె జనము." (కాళ. 3. ఆ.)

గుంజు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుమ్-చ్/-జ్ అనే ధాతు రూపం కనిపిస్తోంది. కుమ్-జ్-లోని పరుషం (క) సరళం (గ) గా మారింది. వర్గపంచమాక్షరం పూర్ణానుస్వారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరిం గుంజు ధాతువు తెలుగులో ఏర్పడింది. కుమ్-జ్->గుమ్-జ్->గుమ్-జ్ఉ> గుంజు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 346)

తమిళం- కుముక్కు (ధా.); కన్నడం- గుంజు, కుమ్ము (ధా.) {DEDR- 1850: P. NO. 167-68}

గెంటు ధాతువు శ. ర. లో చలించు, తొలఁగు, త్రోయు, ప్రయోగించు అనే అర్థాల్లో క్రియగాను, చలనము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. ..... జక్కిలి గింతనాదు ధృతికి గెంటు లేదు." (కళా. 3. ఆ.)

గెంటు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

గ్రుద్దు ధాతువు శ. ర. లో పిడికిటితో పొడుచు అనే అర్థంలో క్రియగాను, పిడికిటి పోటు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

గ్రుద్దు ధాతువుకు మూలద్రావిడ భాషలో కుఱ్-ద్-. గుర్-ద్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. గుర్-ద్- అనే మూల ధాతువులోని రకారం వర్ణవ్యత్యయం జరిగి గ' కి విధింపబడింది. అనుబంధంగా వచ్చిన దకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి గ్రుద్దు ధాతువు తెలుగులో ఏర్పడింది. గుర్-ద్->గుర్-ద్ద్->గుర్-ద్ద్ఉ>గ్రుద్దు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 349)

తమిళం- కుట్టు (ధా.); కన్నడం- గుర్దు, గుద్దు (ధా.) {DEDR- 1850: P. NO. 167}

చిందు ధాతువు శ. ర. లో నీళ్లు పాత్రము నందుండి తొనఁకిపడు, రాలు, వ్యాపించు అనే అర్థాల్లో క్రియగాను, గీతప్రబంధ విశేషము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. గీతంబు దరువు జక్కిణి చిందు మొదలుగా నొక్కొక్క వర్ణంబు నుగ్గడించి." (వి. పు. 7. ఆ.)

చిందు ధాతువుకు మూలద్రావిడ భాషలో చిమ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. చిమ్-లోని మకారం లోపించి నకారం వచ్చింది. దాని మీద -దు చేరి చిన్దు ధాతువు ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి చిందు ధాతువు తెలుగులో ఏర్పడింది. చిమ్->చిన్->చిన్-ద్->చిన్-ద్ఉ>చిన్దు> చిందు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 355)

తమిళం- చిన్తు (ధా.); మలయాళం- చిన్తుక, చించుక, చినఱుక (ధా.); కన్నడం- సీఱు (ధా.)

చిక్కు ధాతువు శ. ర. లో కృశించు, తక్కు, తగులు, దొరకు, మిగులు అనే అర్థాల్లో క్రియగాను, మెలి, సంకటము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. చెదిరిన యలకుల చిక్కు చక్కఁగ దీర్చి." (శుక. 1. ఆ. 61.)

చిక్కు- మూల ధాతు రూపం కోసం చిక్కము శబ్దం దగ్గిర చూడండి.

చిటుకు ధాతువు తె. అ. ని. లో చిటికలు చేయు అనే అర్థంలో క్రియగాను, సరసం, చిరుచప్పుడు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

చిటుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చిదుము ధాతువు శ. ర. లో గిల్లు, పువ్వులు లోనగువానిఁగోయు, త్రుంచు, వైచు అనే అర్థాల్లో క్రియగాను, చిగురు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. చిదుముఁడీ చిదుములు మదకోకోలా బలా ....." (చంద్ర.)

చిదుము ధాతువుకు మూలద్రావిడ భాషలో కిచ్-, కిత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కిత్- అనే మూల ధాతువులోని ककారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -ఉము అనుబంధంగా చేరి చిదుము ధాతువు తెలుగులో ఏర్పడింది. కిత్->చిత్->చిద్->చిద్-ఉ->చిద్-ఉమ్->చిద్-ఉమ్ఉ>చిదుము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 355)

కన్నడం- కిత్తు (ధా.)

చినుకు/చిన్కు ధాతువు శ. ర. లో కాఱు అనే అర్థంలో క్రియగాను, వర్షబిందువు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ఆ. చిప్పలోనఁ బడ్డ చినుకు ముత్యంబాయె, నీళ్ల బడ్డ చినుకు నీళ్లఁగలసె." (వేమన. 2. ఆ. 136.)

చినుకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో చిన్-, చిత్-, ఇత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చిన్- అనే మూల ధాతువుకు -ఉకు అనుబంధంగా చేరి చినుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. చిన్->చిన్-ఉ->చిన్-ఉక్->చిన్-ఉక్ఉ>చినుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 355)

తమిళం- చిణుక్కు (ధా.); మలయాళం- చినఞ్ఞుక (ధా.); కన్నడం- జినుగు, జినుంగు (ధా./నా. వా.) {DEDR- 2520: P. NO. 220}

చినుగు ధాతువు తె. అ. ని. లో చిల్లిపడు, చీలికలవు, బద్దలవు అనే అర్థాల్లో క్రియగాను, చిల్లి, రంధ్రం, పేలిక, చిరుగు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

చినుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చిమ్ము ధాతువు శ. ర. లో మీటు అనే అర్థంలో క్రియగాను, పొడుచుట, వైచుట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. క్రొవ్వాఁడికొమ్ముల కొనల చిమ్మునవ లాహక సమూహము వకావకలు గాఁగ." (అని. 4. ఆ.)

చిమ్ము ధాతువుకు మూలద్రావిడ భాషలో చిర్-మ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణసమీకరణం జరిగి రకారం లోపించింది. మకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి చిమ్ము ధాతువు తెలుగులో ఏర్పడింది. చిర్-మ్->చి-మ్->చి-మ్మ్->చి-మ్మ్ఉ>చిమ్ము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 356)

కన్నడం- చిమ్ము (ధా.)

చిలుకు ధాతువు శ. ర. లో చిందు, ప్రసరించు, మీఱు, చల్లు, త్రెచ్చు అనే అర్థాల్లో క్రియగాను, కొలికి, గొండ్లెము, బాణము, బాణము యొక్క యలుఁగు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. శిథిలత్వమొందిన చెంగావి జడముడి చిలుకూడి నెలపువ్వు చెంపవట్ట." (పాండు. 5. ఆ.)

చిలుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చివుకు ధాతువు శ. ర. లో తడియగుటచే సారహీనమగు, సారహీనమగు అనే అర్థాల్లో క్రియగాను, ఎగయుట లోనగువాని యందగు ధ్వన్యనుకరణము (చివుక్కు యొక్క రూపాంతరము.) అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ద్వి. చివుకున మింటికెగయు నిప్పుల కుప్పలు." (విష్ణు. పూ. 2. ఆ.)

చివుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కివ్-/కీ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కివ్-

అనే మూల ధాతువులోని కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. దానికి -ఉకు అనుబంధంగా చేరి చివుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కివ్->చివ్->చివ్-ఉ->చివ్-ఉక్->చివ్-ఉక్ఉ>చివుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 356)

తమిళం- చీట్, చీత్తయ్ (ధా.); మలయాళం- చీక, చీజ్ఞుక (ధా.)

చెంగు ధాతువు శ. ర. లో తొలఁగు, వెనుదీయు అనే అర్థాల్లో క్రియగాను, చెఱుఁగు, వాద్య విశేషము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "వ. .... గిన్నెరలు జెంగు లుపాంగంబులుఁ దాళంబులు మొదలగు....."(ఉ. రా. 5. ఆ.)

చెంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చెండు ధాతువు శ.ర.లో ఖండించు అనే అర్థంలో క్రియగాను, కందుకము, పూబంతి, బాలక్రీడా విశేషము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. కందుకము చెండు బంతి నాఁగను దనర్చు." (ఆం. భాం. ద్వి. 164.)

చెండు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెణ్-, కిణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కెణ్- అనే మూల ధాతువులోని కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. ధాత్వాంతంలో -డు చేరి చెణ్డు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి చెండు ధాతువు తెలుగులో ఏర్పడింది. కెణ్->చెణ్->చెణ్-డ్->చెణ్-డ్ఉ చెణ్డు>చెండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 361)

తమిళం- కెణ్టు (ధా.); కన్నడం- కిణ్టి (ధా.)

చెక్కు ధాతువు శ. ర. లో (రత్నములను) పొదుగు, చెక్కలు చేయు అనే అర్థాల్లో క్రియగాను, చెక్కడము, చెక్కిలి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "బగరువుఁ జెక్కుల జెలంగు చవుకట్టుల మెఱుంగు." (రా. వి. 2. ఆ.)

చెక్కు- మూల ధాతు రూపం కోసం చెక్క శబ్దం దగ్గిర చూడండి.

చెదరు ధాతువు శ. ర. లో నీళ్ల బొట్టు లోనగునవి యెగిరిపడు అనే అర్థంలో క్రియగాను, చెదరుట, కలఁత అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. ..... య, వ్వనిత మదిఁ జెదరు గదురున,....." (భో. 7. ఆ.)

చెదరు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -అరు అనుబంధంగా చేరి చెదరు ధాతువు తెలుగులో ఏర్పడింది. కెత్->చెత్->చెద్->చెద్-అ->చెద్-అర్-> చెద్-అర్ఉ>చెదరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 361)

తమిళం- చితర్ (ధా.); మలయాళం- చితఱుక (ధా.), చితర్ (నా. వా.); కన్నడం- కెదరు (ధా.)

చెనకు ధాతువు శ. ర. లో ఎదిరించు, తాఁకు అనే అర్థాల్లో క్రియగాను, ఎదిరించుట, తాఁకుట, (గోటి) నొక్కు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. దినదినంబును గసి కాటుఁ జెనకు వలన, దప్పిదీఱని తమకంబు." (పాండు. 3. ఆ.)

చెనకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెణ్-, కెళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కెణ్- అనే మూల ధాతువులోని కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. దానికి -అకు అనుబంధంగా చేరి చెనకు ధాతువు తెలుగులో ఏర్పడింది. కెణ్->చెణ్->చెన్-> చెన్-అ->చెన్-అక్->చెన్-అక్ఉ>చెనకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 361-62)

మలయాళం- కిణయుక (ధా.); కన్నడం- కెణకు (ధా.) {DEDR- 1944: P. NO. 177}

చెప్పు ధాతువు శ. ర. లో వచించు అనే అర్థంలో క్రియగాను, పాదరక్ష అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. పలుకు, మాట అనే అర్థాల్లో కూడా ఈ ధాతువు నా. వా. గా కనిపిస్తోంది. "గీ. సారసంసారమెల్ల నిస్సారమేల, చేయనెత్తదు వలదు నా చెప్పు సేయు." (కు. సం. 7. ఆ. 40.)

చెప్పు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. పకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి చెప్పు ధాతువు తెలుగులో ఏర్పడింది. కెప్->చెప్->చెప్-ప్->చెప్-ప్ఉ>చెప్పు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 362)

తమిళం- చెప్పు (ధా.); మలయాళం- చెప్పుక (ధా.)

చెమరు ధాతువు తె. వ్యు. కో. లో కరగు అనే అర్థంలో క్రియగాను, చెమట, స్వేదం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

చెమరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చెరలు ధాతువు తె. అ. ని. లో ఉత్సహించు, ఉత్సాహపడు అనే అర్థాల్లో క్రియగాను, ఉత్సాహం అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

చెరలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చెరువు ధాతువు శ. ర. లో గ్రుచ్చు, చెక్కు అనే అర్థాల్లో క్రియగాను, చెక్కుట, తటాకము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "వ. మలయా నిలంబు మలయు పలుచని ఠావులకు వలయుఁ జెరువులు సెరివి." (ఉ. హరి. 5. ఆ.)

చెరువు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చేఁదు ధాతువు శ. ర. లో ఆకర్షించు అనే అర్థంలో క్రియగాను, షడ్రసములలో నొకటి, తిక్తము అనే అర్థాల్లో నా. వా. కనిపిస్తోంది. "సీ. చేఁదు భోజనము చేసిన మొక్కలీఁడు దక్షా ధ్వరధ్వంస దీక్షా ధికారి." (వరాహ. 6. ఆ. 89.)

చేఁదు- మూల ధాతు రూపం కోసం చేఁద శబ్దం దగ్గిర చూడండి.

చేఁపు ధాతువు శ. ర. లో పాలుద్రవించు అనే అర్థంలో క్రియగాను, పాలద్రవము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. శూలి నాంచారి పాలిండ్ల చూచుకములు, పాల చేఁపున గిలిగింత వాఱుటయును." (హర. 2. ఆ. 95.)

చేపు ధాతువుకు మూలద్రావిడ భాషలో చే- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -పు చేరి చేపు ధాతువు తెలుగులో ఏర్పడింది. చే->చే-ప్->చే-ప్ఉ>చేపు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 364)

తమిళం- చేక్కు (ధా.), చేక్కై క్ (నా. వా.); కన్నడం- చేపు (ధా.) {DEDR- 2803: P. NO. 243}

చేరు ధాతువు శ. ర. లో ఒఱగు, సమీపించు, పొందు, అనే అర్థాల్లో క్రియగాను, మిరియము లోనగు సంబారములు చేర్చి కాఁచిన చింతపండు రసము, సమీపము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "వ. ..... మోరుల చేరుల మలఁకలై జాఱు సెలయేఱులును." (య. 2. ఆ.)

చేరు- మూల ధాతు రూపం కోసం చేరిక శబ్దం దగ్గిర చూడండి.

చదురు ధాతువు తె. వ్యు. కో. లో హాస్యమాడు అనే అర్థంలో క్రియగాను, చాతుర్యం, నేర్పు, చతురోక్తి, విధం, రీతి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

చదురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చదువు ధాతువు శ. ర. లో పఠించు అనే అర్థంలో క్రియగాను, పఠనము, విద్య అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. ..... నచ్చదువులు తెచ్చినాఁడ వచ్యుత లీలలన్." (రా. యు. కాం.)

చదువు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చమురు ధాతువు శ. ర. లో రాచు అనే అర్థంలో క్రియగాను, నెయ్యి నూనె లోనగునది అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. రాని వారలు వైపుఁ డరసి కాఁగిన చమురుఁగొప్పెరలలోన." (జై. 4. ఆ.)

చమురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చల్లు ధాతువు శ. ర. లో (నీళ్లు) చల్లు, (విత్తనములు) చల్లు అనే అర్థాల్లో క్రియగాను, చల్లుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

చల్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో చళ్-, చెళ్-, తళ్-, తెళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారి ద్విత్వమైంది. దాని మీద ఉకారం చేరి చల్లు ధాతువు తెలుగులో ఏర్పడింది. చళ్->చల్->చల్ల్->చల్ల్ఉ>చల్లు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 351-52)

తమిళం- చల్లు (ధా.); కన్నడం- చల్లు, చెల్, చెల్లు, చెలఱ్ఱు (ధా.) {DEDR- 2384: P. NO. 209}

చాటు ధాతువు శ. ర. లో చాటించు, విశదపఱచు అనే అర్థాల్లో క్రియగాను, మఱుఁగు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. కొంగు చాటున వర్ధిల్లు కుచభరమున." (హర. 4. ఆ. 11.)

చాటు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో చాత్త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులో ఒక దంతమూలీయ తకారం లోపించింది. మరో దంతమూలీయ తకారం తెలుగులో టకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి చాటు ధాతువు తెలుగులో ఏర్పడింది. చాత్త్->చాత్->చాట్->చాట్-ఉ>చాటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 352)

తమిళం- చాట్టు (ధా./నా. వా.); మలయాళం- చాట్టుక (ధా.);కన్నడం- సాఱు (ధా.) {DEDR- 2486: P. NO. 217}

చాఁదు ధాతువు శ. ర. లో (గట్టి వస్తువును నీళ్లుపోసి) ఱాచు అనే అర్థంలో క్రియగాను, బొట్టు పెట్టుకొనుటకు పూయుటకు నగు నల్లని ద్రవద్రవ్యవిశేషము, కాలునపుడు కాష్ఠమునందు ద్రవించెడుద్రవము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ద్వి. పలుచని చాఁదునఁ బట్టెలు దీర్చి." (హరిశ్చ. 2. భా.)

చాఁదు ధాతువుకు మూలద్రావిడ భాషలో చాయ్-, చెయ్-, తేయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చాయ్- అనే మూల ధాతువులోని యకారం లోపించి అనుబంధంగా -దు చేరి చాదు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 353)

తమిళం- తేయ్ (ధా.); మలయాళం- తేయుక (ధా.); కన్నడం- తే. తేయు (ధా.) {DEDR- 3458: P. NO. 303}

చాఁపు ధాతువు శ. ర. లో చాఁగఁజేయు అనే అర్థంలో క్రియగాను, చాఁచుట, పడుగు కొలది వస్త్రము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఎ. గీ. పొదల దూఱిన నీఁట చాఁపుల వెడల్చి." (ఆము. 6. ఆ.)

చాఁపు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చారు ధాతువు శ. ర. లో పొరకకట్టయడుగుతో నుఱిచిన కళ్లము నూడ్చు అనే అర్థంలో క్రియగాను, సున్నము కలిసిన కల్లు, మిరియములోనగు సంబారములను చేర్చి కాఁచిన చింతపంటి రసము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఉ. ..... తియ్యని పాయసంబులున్ , జారులు బిండి వంటలును ....." (హర. 2. ఆ. 31.)

చారు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చాలు ధాతువు శ. ర. లో కావలిసినంతయగు, పర్యాప్తమగు, ఓపు అనే అర్థాల్లో క్రియగాను, వరుస, దున్నునపుడు కట్టుచే నేర్పడిన రేఖ, ధార, పర్యాప్తి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "మ. అమరన్ గ్రొవ్వెరి తేనె చాలు కొణతాలందందలాగించి." (శశాం. 2. ఆ.)

చాలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చుండు ధాతువు శ. ర. లో ఆకులులోనగునది సెగచే శుష్కించు అనే అర్థంలో క్రియగాను, తలమీఁద ఉప్పు పూచినట్టు పూచెడు వ్యాధి విశేషము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

చుండు ధాతువుకు మూలద్రావిడ భాషలో చుళ్-, చుణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి.చుణ్- అనే మూల ధాతువుకు అనుబంధంగా -డు చేరి చుణ్డు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి చుండు ధాతువు తెలుగులో ఏర్పడింది.చుణ్->చుణ్-డ్->

చుణ్-డ్ఉ>చుణ్డు>చుండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 358-59)

తమిళం- చుణ్టు (ధా./నా. వా.); కన్నడం- సుండు (ధా.) {DEDR- 2662: P. NO. 231}

చుట్టు ధాతువు శ. ర. లో చుట్టగాఁజుట్టు, తిరిగిరాజేయు అనే అర్థాల్లో క్రియగాను, చుట్టిరాఁజేయుట, ఆడుదాని కాలి జుట్టన వ్రేలి యుంగరము. అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. .... మొలమోపి పెక్కు చుట్లన్ ....." (భార. విరా. 1. ఆ.)

చుట్టు- మూల ధాతు రూపం కోసం చుట్ట శబ్దం దగ్గిర చూడండి.

చూఁడు ధాతువు శ. ర. లో కాల్చు అనే అర్థంలో క్రియగాను, వాఁత అనే అర్థంలో నా. వా. గా. కనిపిస్తోంది. "సీ. కినుకతో రెచ్చి దొడ్డిన గల్లు చూఁడ్పాడి మొదవుల లేఁగల బొదివి....." (నీలా. 3. ఆ. 55.) ఇక్కడ చూఁడు పశువుల గర్భం అనే అర్థంలో కనిపిస్తోంది.

చూఁడు ధాతువుకు మూలద్రావిడ భాషలో చూఁట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరిం చూఁడు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 359)

తమిళం- చుటు (ధా./నా. వా.); మలయాళం- చుటుక (ధా.); కన్నడం- సుడు (ధా./నా. వా.) {DEDR-2654: P. NO. 229-30}

చొక్కు ధాతువు శ. ర. లో పరవశమగు అనే అర్థంలో క్రియగాను, పారవశ్యము, చొక్కుపొడి, మూర్ఛ, మోహము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. అని వనజముఖులు చొక్కనఁ దనువెఱుఁగక పలుకుచుండ." (రుక్మా. 3. ఆ.)

చొక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో చో-, చోర్-, చొర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చొర్- అనే మూల ధాతువులోని రకారం వర్ణసమీకరణం జరిగి లోపించింది. ద్విత్వ కకారం అనుబంధంగా వచ్చి దాని మీద ఉకారం చేరి చొక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. చొర్->చొ->చొ-క్->చొ-క్క్->చొ-క్క్ఉ>చొక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 365)

తమిళం- చొక్కు (ధా./నా. వా.); మలయాళం- చొరుకుక, చురుకుక (ధా.); కన్నడం- సొర్కు, సొక్కు (ధా./నా. వా.) {DEDR- 2853: P. NO. 247}

చోఁకు ధాతువు తె. వ్యు. కో. లో తగులు, తాకు, గ్రహపీడాదులు ఆవేశించు, ఆవహించు అనే అర్థాల్లో క్రియగాను, స్పర్శం, తాకుడు, దెబ్బ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

చోఁకు ధాతువుకు మూలద్రావిడ భాషలో చోయ్-, తోయ్-, చో(య్)-కు/-న్కు అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చో(య్)-న్కు అనే మూల ధాతువులోని యకారం లోపించింది. అప్పుడు చోన్కు రూపం ఏర్పడింది. తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి చోంకు అని అయింది. పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి చోఁకు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 366)

తమిళం- తోయ్ (ధా.); మలయాళం- చోకు (ధా.); కన్నడం- సోకు, సోణ్కు (ధా.), సొక్కు, సోకు (నా. వా.)

చోపు ధాతువు శ. ర. లో కలఁచు, త్రోలు, తఱుము అనే అర్థాల్లో క్రియగాను, కలఁత అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "పోఁగు వాఱించి గొబ్బునఁజోపు వెట్టించి." (రామా. 2. ఆ.)

చోపు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో చో-, చోప్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చోప్- ధాతువు మీద ఉకారం చేరి చోపు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 366)

తమిళం- ఓచ్చు (ధా.); కన్నడం- సోవు (ధా.)

జంకు ధాతువు శ. ర. లో భయపడు, సంకోచపడు అనే అర్థాల్లో క్రియగాను, భయము, సంకోచము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఉ. కొల్లగ నెల్ల పైరులను గొంకును జంకును లేక మేయఁగా." (నీలా. 2. ఆ. 54.)

జంకు ధాతువుకు మూలద్రావిడ భాషలో చణ్-క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం జకారంగా మారింది. మూర్ధన్యానునాసికం కంఠ్యానునాసికం మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి జఙ్కు అని అయింది. ఆ తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి జంకు ధాతువు తెలుగులో ఏర్పడింది. చణ్-క్->జణ్-క్->జజ్-క్->జజ్-క్ఉ> జఙ్కు>జంకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 366-67)

తమిళం- చఙ్కు (ధా.); కన్నడం- జఙ్కిసు (ధా.) {DEDR- 2281: P. NO. 202}

జాఱు ధాతువు శ. ర. లో జరగు, ఊఱుకు, వదలు, స్రవించు అనే అర్థాల్లో క్రియగాను, జాఱుడు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. జాఱుడు జరుగుడు జాఱుపు జాఱన గళనంబు దనరును....." (ఆం. భా. ప్ర.143.)

జాఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో చా-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పరుషం (చ) సరళం (జ) గా మారింది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. చా-త్->జా-త్->జా-ట్->జా-ట్ఉ>జాఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 368)

తమిళం- చాఱు (ధా.); మలయాళం- చాఱుక (ధా.); కన్నడం- జాఱు (ధా./నా. వా.) {DEDR- 2482: P. NO. 216-17}

జిలుగు ధాతువు తె. వ్యు. కో. లో అక్షరాల్ని గొలుసు కట్టుగా రాయు అనే అర్థంలో క్రియగాను, చిక్కు, గొలుసు కట్టు రాత అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

జిలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

జుఱుగు ధాతువు తె. అ. ని. లో తప్పుకొను, వెనుదీయు, సంకోచించు, మోసగించు, వంచించు అనే అర్థాల్లో క్రియగాను, కపటం, మోసం, వంచన, దొంగతనం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

జుఱుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

జుఱ్ఱు ధాతువు శ. ర. లో పీల్చు అనే అర్థంలో క్రియగాను, పీల్చుట, పీల్చుటయందగు ధ్వన్యనుకరణము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "జుఱ్ఱునం గ్రుక్కెఁడు గ్రుక్కెఁడే మధువు గ్రోలుచు." (కళా. 6. ఆ.)

జుఱ్ఱు- మూల ధాతు రూపం కోసం జుఱ్ఱ శబ్దం దగ్గిర చూడండి.

జోకు ధాతువు శ. ర. లో తిట్టు అనే అర్థంలో క్రియగాను, తిట్టుట అనే అర్థంలో నా. వా గా కనిపిస్తోంది.

జోకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

డిందు ధాతువు శ. ర. లో అడఁగు, ఇంకు, క్రుంగు, మ్రొగ్గు అనే ఆర్థాల్లో క్రియగాను, అడఁకువ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

డిందు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇట్-, ఇట్-క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఇట్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం తెలుగులో డకారంగా మారింది. తరువాత వర్ణవ్యత్యయం జరిగి డకారం పదాదికి వచ్చింది. దానికి -న్ద్- అనుబంధంగా చేరింది. దాని మీద ఉకారం చేరి డిన్దు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి డిందు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇట్->ఇడ్->డ్ఇ->డ్ఇ-న్->డ్ఇ-న్ద్->డ్ఇ-న్ద్ఉ>డిన్దు>డిందు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 371)

తమిళం- ఇటి (ధా.)

డిగ్గు ధాతువు శ. ర. లో దిగు అనే అర్థంలో క్రియగాను, తక్కువ అనే అర్థంలో నా.వా. గా కనిపిస్తోంది. " ఎ, గీ. ఒక్క రూపాకాని ఎక్కుడు డిగ్గును, గానరాదు ముఖ వికాసమునకు." (నిర్వ. 1. ఆ.) ఇది డిగు యొక్క రూపాంతరం.

డిగ్గు/డిగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇట్-, ఇట్-క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి.

ఇట్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం డకారంగా మారింది. తరువాత వర్ణవ్యత్యయం జరిగి డకారం పదాదికి వచ్చింది. దానికి -గు అనుబంధంగా చేరి డిగు ధాతువు తెలుగులో నిష్పమయింది. ఇట్->ఇడ్->డ్ఇ->డ్ఇ-గ్->డ్ఇ-గ్ఉ>డిగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 370)

తమిళం- ఇటి (ధా.); మలయాళం- ఇటిక (ధా.); కన్నడం- ఇటి (ధా.) {DEDR- 502: P. NO. 48}

డెప్పు ధాతువు తె. అ. ని. లో తిట్టు, దూషించు, ఎత్తిపొడుచు అనే అర్థాల్లో క్రియగాను, నింద, ఎత్తిపొడుపు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

డెప్పు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎట్ప్ప్-, టేప్ప్- అనే మూల ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. టేప్ప్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం తెలుగులో డకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి డకారం పదాదికి వచ్చింది. ధాత్వాదిలో దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి డెప్పు ధాతువు తెలుగులో ఏర్పడింది. టేప్ప్->డేప్ప్->డెప్ప్->డెప్ప్ఉ>డెప్పు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 372)

కన్నడం- ఇటి (ధా.)

డొంకు ధాతువు శ. ర. లో ఇంకు, ఎండు, అడఁగు అనే అర్థాల్లో క్రియగాను, వంకర అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ద్వి. గూను డొంకులు దీఱు." (రా. అ. కాం.)

డొంకు- మూల ధాతు రూపం కోసం డొంక శబ్దం దగ్గిర చూడండి.

డొంగు ధాతువు శ. ర. లో డాఁగు అనే అర్థంలో క్రియగాను, చెట్టులోని తొఱ్ఱ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

డొంగు- మూల ధాతు రూపం కోసం దొంగ శబ్దం దగ్గిర చూడండి.

డోఁకు ధాతువు శ. ర. లో ఓకిలించు, గడ్డిలోనగు దాని నెదురుగాఁజెక్కు అనే అర్థాల్లో క్రియగాను, ఓకిలింత అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

డోఁకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తక్కు ధాతువు శ. ర. లో తప్పు, విడుచు, టక్కు చేయు అనే అర్థాల్లో క్రియగాను, మిగులు, టక్కు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ద్వి. నక్క తక్కులు నీవట్టి తానకంబులును, ..." (హరిశ్చ. 1. భా.)

తక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో తన్క్-, తక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తక్క్- అనే మూల ధాతువుపై ఉకారం చేరి తక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది.

తమిళం- తఱ్కు (ధా./నా. వా.); మలయాళం- తఱ్కుక (ధా.); కన్నడం- దక్కు (ధా./నా. వా.) {DEDR- 3014: P. NO. 260}

తగులు/తవులు ధాతువు శ. ర. లో చిక్కు, పట్టు, తాఁకు, సక్తమగు, ఆంటు, పొసఁగు అనే అర్థాల్లో క్రియగాను, ఆసక్తి, అభిలాష, తగులాటము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. ఎంత యోటు వడిన నంతియ జూదంబు, నందుఁ దగులుఁజలము నతిశయిల్లు." (సం.)

తగులు- మూల ధాతు రూపం కోసం తగులము శబ్దం దగ్గిర చూడండి.

తగ్గు ధాతువు శ. ర. లో తక్కువగు, వెనుకకుఁదీయు, తెగిపడు అనే అర్థాల్లో క్రియగాను, తక్కువ, త్రివర్గమునందొకటి యగు క్షయము అనే అర్థాల్లో నా. వా గా కనిపిస్తోంది.

తగ్గు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో తట్-ఉన్క్-, తట్-ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తట్-ఉక్క్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- సాధురేఫగా మారింది. వర్ణసమీకరణం జరిగిరకారంలోపించింది. అనుబంధంగాఉన్నద్విత్వకకారం ద్విత్వ గకారంగా మారి దాని మీద ఉకారం చేరి తగ్గు ధాతువు తెలుగులో ఏర్పడింది. తట్-ఉక్క్->తర్-ఉక్క్->త-ఉక్క్->త-ఉగ్గ్->త-గ్గ్->త-గ్గ్ఉ>తగ్గు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 374)

తమిళం- తాట్ (ధా.); మలయాళం- తాటుక (ధా.); కన్నడం- తాట్ (ధా.) {DEDR- 3178: P. NO.

276}

తట్టు ధాతువు శ. ర. లో కలుగు, తోఁచు, చఱచు అనే అర్థాల్లో క్రియగాను, శబ్దదోషములలోని నొకటి, దరి, పార్శ్వము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''చ. జవరఁదనంబు గల్గి మఱి జల్లిని బొల్లును దట్టు ప్రోవనుం, దవులక.'' (బల్లా. 1. ఆ.)

తట్టు ధాతువుకు తట్- అనే మూల ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం ద్విత్వమయి దానికి ఉకారం చేరి తట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. తట్->తట్-ట్->తట్-ట్ఉ>తట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 374)

తమిళం- తట్టు (ధా./నా. వా.); మలయాళం- తట్టు (ధా.); కన్నడం- తట్టు (ధా./నా. వా.) {DEDR-3039: P. NO. 264}

తనుకు ధాతువు శ. ర. లో కలుగు, జ్వలించు, ప్రకాశించు, తపించు అనే అర్థాల్లో క్రియగాను, తాపము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''గీ. ..... పాకశాస, నుని కరము సేరెనెంతయుఁ దనుకు సొచ్చి.'' (హరి. పూ. 4. ఆ.)

తనుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో తణ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. దానికి -ఉకు అనుబంధంగా చేరి తనుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. తణ్->తన్->తన్-ఉ->తన్-ఉక్->తన్-ఉక్ఉ>తనుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 376)

తమిళం/కన్నడం- తణల్ (ధా.)

తన్ను ధాతువు శ. ర. లో పాదముతో తాడనము చేయు, ఒరయు అనే అర్థాల్లో క్రియగాను, పాదతాడనము అనే అర్థంలో నా.వా.గా కనిపిస్తోంది. ''సీ.....ఒంటి తన్ననఁ గొసగుడిపి యుడిపి.'' (దశ. 9. ఆ. 3.)

తన్ను ధాతువుకు మూలద్రావిడ భాషలో తళ్-, తణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తణ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. అది ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి తన్ను ధాతువు తెలుగులో ఏర్పడింది. తణ్->తన్->తన్-న్->తన్-న్ఉ>తన్ను అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 376-77)

తమిళం- తళ్ళు (ధా.); మలయాళం- తళ్ళుక (ధా.); కన్నడం- తళ్ళు (ధా.)

తప్పు ధాతువు శ. ర. లో తక్కు, తప్పుచేయు, అతిక్రమించు అనే అర్థాల్లో క్రియగాను, తప్పిదము అనే అర్థంలో నా.వా.గా కనిపిస్తోంది. ''గీ. భూభుజుల తప్పెయది వారిఁ బొదియున్న, ధరణి సామ్రాజ్య భూతంబు తప్పుగాక.'' (కాశీ. 4. ఆ. 202.)

తప్పు- మూల ధాతు రూపం కోసం తప్పిదము శబ్దం దగ్గిర చూడండి.

తమకు ధాతువు శ. ర. లో చలించు అనే అర్థంలో క్రియగాను, విధము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. వలరాజు నెత్త పలకతమకు నంగను పట్టు వీఁపున నేపారి.'' (పాండు. 3. ఆ.)

తమకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తఱుము ధాతువు శ. ర. లో కశతో కొట్టు అనే అర్థంలో క్రియగాను, కశ, మౌర్ఖ్యము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. మొఱిగెడు కుకవులఁ బద్యపుఁ దఱుటులగొని వ్రేయవలదె... .....'' (నన్నయ భట్టీయ ఛందస్సు.)

తఱుము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తలఁకు ధాతువు శ. ర. లో చలించు, భయపడు అనే అర్థాల్లో క్రియగాను, చలనము, భయము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

తలకు ధాతువుకు మూలద్రావిడ భాషలో చళ్-, తళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -అకు

అనుబంధంగా చేరి తలకు ధాతువు తెలుగులో ఏర్పడింది. తళ్->తల్->తల్-అ->తల్-అక్-> తల్-అక్ఉ> తలకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 379)

కన్నడం- తళర్ (ధా.), తళ్ళణ, తళ్ళజ్క (నా. వా.) {DEDR- 3104: P. NO. 270}

తసుకు ధాతువు శ. ర. లో ప్రేమ కలిగినట్టు చేష్టించు అనే అర్థంలో క్రియగాను, ప్రేమకలిగినట్టు చేయు చేష్ట, టక్కు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "చ. తసుకులు మూల్గులగ్గలికె తాఁకులు సోఁకులు....."(రాధికా. 2. ఆ. 143.)

తసుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తాఁకు ధాతువు శ. ర. లో మార్కొను, అంటు, (యుద్ధము) ముట్టు అనే అర్థాల్లో క్రియగాను, తాఁకుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "అతఁడు దక్క నొరులు భీష్మ తాఁకోర్వరు." (భార. ఉద్యో. 4. ఆ. 101.)

తాఁకు- మూల ధాతు రూపం కోసం తాఁకిడి శబ్దం దగ్గిర చూడండి.

తిట్టు ధాతువు శ. ర. లో శపించు, నిందించు అనే అర్థాల్లో క్రియగాను, శాపము, నింద అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. ..... తపసి తిట్టునఁ బ్లవమయ్యెఁదత్ క్షణంబ."(పాండు. 5. ఆ.)

తిట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో తిట్-, చిట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తిట్- అనే మూల ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి తిట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. తిట్->తిట్-ట్->తిట్-ట్ఉ>తిట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 382)

తమిళం- తిట్టు (ధా./నా. వా.); కన్నడం- తిట్టు (ధా./నా. వా.) {DEDR- 3220: P. NO. 279}

తినుకు ధాతువు శ. ర. లో ముక్కి ముక్కి విష్ఠించు అనే అర్థంలో క్రియగాను, ముక్కి ముక్కి విష్ఠించుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. ..... తిను, కనఁగ గుదవేదనంబు గాఁదనరు నభవ." (ఆం. భా. ప్ర. 150.)

తినుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో తిణ్-ఉక్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. అనుబంధంగా ఉన్న -ఉక్క్- లోని ఒక ककారం లోపించింది. ధాత్వాంతంలో ఉకారం చేరి తినుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. తిణ్-ఉక్క్->తిన్-ఉక్క్->తిన్-ఉక్->తిన్-ఉక్ఉ>తినుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 382)

తమిళం- తిణుజ్కు (ధా.); మలయాళం- తిక్కు (ధా./నా. వా.); కన్నడం- తిణుకు, తిణికు (ధా.) {DEDR- 3222: P. NO. 279-80}

తిమురు ధాతువు త్వరపడు, ఉద్రేకించు, ఒళ్లువిఱుచు, గర్వించు అనే అర్థాల్లో క్రియగాను, తిమ్మిరి, గర్వము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క...దిమురున జండ ప్రభుఁడని కుముదంబులు మోముమోడ్చి కుముదములయ్యెన్." (రసి. 5. ఆ.)

తిమురు ధాతువుకు మూలద్రావిడ భాషలో తిమ్-, తివ్-, తిక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తిమ్- అనే మూల ధాతువుకు -ఉరు అనుబంధంగా చేరి తిమురు ధాతువు తెలుగులో ఏర్పడింది. తిమ్->తిమ్-ఉ->తిమ్-ఉర్->తిమ్-ఉర్ఉ>తిమురు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 382)

తమిళం- తిమిర్, తిముఱు (ధా.); మలయాళం- తిమిరుక (ధా.); కన్నడం- తింబు (ధా./నా. వా.) {DEDR- 3233: P. NO. 280}

తిరుగు ధాతువు శ. ర. లో సంచరించు, పరిభ్రమించు, వెనుకకు మరలు, మరలవచ్చు, పరివేష్ఠించు అనే అర్థాల్లో క్రియగాను, తిరుగుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "క. ..... కడియన్న, ట్లిలనే తిరుగులు తిరిగినఁ గలుగదు....."(పాండు. 4. ఆ.)

తిరుగు- మూల ధాతు రూపం కోసం తిరగలి శబ్దం దగ్గిర చూడండి.

తీరు ధాతువు శ. ర. లో చక్కఁబడు, శక్యమగు అనే అర్థాల్లో క్రియగాను, చక్కన, విధము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''చ. కొమ్మొగులు వన్నియఁ గేరును గొప్ప తీరు.....'' (నీలా. 2. 19.)

తీరు- మూల ధాతు రూపం కోసం తీరిక శబ్దం దగ్గిర చూడండి.

తీఱు ధాతువు శ. ర. లో నశించు, పాయు, అవకాశపడు అనే అర్థాల్లో క్రియగాను, సంధి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''రాజ్యము పాలులేక తీఱున కొడబాటు గల్గిన నెఱుంగమి వెట్టరె.'' (భార. ఉద్యో. 3. ఆ. 102.)

తీఱు- మూల ధాతు రూపం కోసం తీరిక శబ్దం దగ్గిర చూడండి.

తుమ్ము ధాతువు శ. ర. లో క్షుతము చేయు అనే అర్థంలో క్రియగాను, క్షుతము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఆ. ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు గుప్త వర్తనములుగాఁగ జలుపవలయు...'' (భార. విరా. 1. ఆ.
187.)

తుమ్ము ధాతువుకు మూలద్రావిడ భాషలో తుమ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి తుమ్ము ధాతువు తెలుగులో ఏర్పడింది. తుమ్->తుమ్-మ్->తుమ్-మ్ఉ>తుమ్ము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 386)

తమిళం- తుమ్ము (ధా./నా. వా.); మలయాళం- తుమ్మిక, తుమ్పిక (ధా./నా. వా.)

తుఱుము ధాతువు శ. ర. లో తుఱుము పీటతో పొడిపొడిచేయు, కొప్పుగా ముడుచు, కొప్పున చెరువు అనే అర్థాలలో క్రియగాను, పొడి, కొప్పు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''మలఁగంగాఁదుఱుమిడి'' (భార. వి. 1. ఆ. 291.)

తుఱుము ధాతువుకు మూలద్రావిడ భాషలో తుత్-ఉమ్ప్/-ఉప్ప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. తుత్-ఉమ్ప్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. అనుబంధంగా ఉన్న ఉమ్ప్- లోని -ప్ లోపించి మకారానికి ఉకారం వచ్చి తుఱుము ధాతువు తెలుగులో ఏర్పడింది. తుత్-ఉమ్ప్->తుఱ్-ఉమ్ప్->తుఱ్-ఉమ్->తుఱ్-ఉమ్ఉ>తుఱుము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 386)

కన్నడం- తురువు (ధా.)

తూఁగు ధాతువు శ. ర. లో ఊఁగు, కూరుకు, చలించు, నడచు అనే అర్థాల్లో క్రియగాను, ఊఁగుట, కూరుకుపాటు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''గీ .... తూఁగు తందర యనంగ మనును నిద్రా విశేషంబు...''(ఆం. భా. ప్ర. 141.)

తూఁగు- మూల ధాతు రూపం కోసం తూకము శబ్దం దగ్గిర చూడండి.

తూరు ధాతువు శ. ర. లో (సన్నగా) తూరపడు అనే అర్థంలో క్రియగాను, ధాన్యముతో కలిసియున్న గల్లపొట్టు మొదలైనది అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''గీ. తప్ప తంకర తూరు నాన్.'' (ఆం. భా. ద్వి. 138.)

తూరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తెగటు ధాతువు శ. ర. లో త్రుళ్లు అనే అర్థంలో క్రియగాను, త్రుళ్లు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

తెగటును TVB లో ధాతువుగా చూపించలేదు. దీనికి మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తెగడు ధాతువు శ. ర. లో ఉపేక్షింపబడు, తిరస్కరించు, ఉపేక్షించు, నిందించు అనే అర్థాల్లో క్రియగాను, నింద అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క. హిత కా, ర్యగతులఁ జెప్పఁగఁదెగడుఁ, బొగడగు,'' (భార. కర్ణ. 1. ఆ.)

తెగడు- మూల ధాతు రూపం కోసం తెగడిక శబ్దం దగ్గిర చూడండి.

తేలు ధాతువు శ. ర. లో నీళ్లలో మునుగక మీద సంచరించు, నీళ్లలో క్రీడించు, స్నానము చేయు, తేలగిల్లు, పొడచూపు అనే అర్థాల్లో క్రియగాను, వృశ్చికము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క.

తేలు వలె మీటి యమ్ముని, పాలుఁడు పోవుటయు." (సుద. 4. ఆ. 100.)

తేలు- మూల ధాతు రూపం కోసం తేలిక శబ్దం దగ్గిర చూడండి.

తొట్టు ధాతువు శ. ర. లో వ్యాపించు, ప్రవహించు, స్రవించు, ఎగదట్టు మొదలైన అర్థాల్లో క్రియగాను, చెఱువు లోపలి పొలము, స్పృక్కు, పడుటయందగు ధ్వన్యనుకరణము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. అట్టి హరిపట్టి కోలన్ దొట్టున యంత్రంబున పడిన." (పాంచా. 2. ఆ.)

తొట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో చొట్-, తొట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తొట్- అనే మూల ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి తొట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. తొట్->తొట్-ట్->తొట్-ట్ఉ>తొట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 393)

తమిళం- తొటు (ధా.); మలయాళం- తొటుక్క (ధా.); కన్నడం- తుడు, తొడు (ధా.) {DEDR- 3482: P. NO. 306}

తొడుకు ధాతువు శ. ర. లో పట్టు, ఒడిసిపట్టు, ఒడియు, గ్రహించు అనే అర్థాల్లో క్రియగాను, ఆవు, దొంగమేత అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. తొడుకు దినఁబోవు పసరము బడిఁ బోకుము." (భో. 6. ఆ.)

తొడుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో తొట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉకు అనుబంధంగా చేరి తొడుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. తొట్->తొడ్->తొడ్-ఉ->తొడ్-ఉక్->తొడ్-ఉక్ఉ>తొడుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 394)

తమిళం- తొటు (ధా.); మలయాళం- తొటుక (ధా.), తొటల్ (నా. వా.); కన్నడం- తుడుకు, తుడికు, తుడుఙ్కు (ధా.) {DEDR- 3480: P. NO. 306}

తొడుగు ధాతువు శ. ర. లో (భూషణాదులు) ధరించు, (వింట బాణము) సంధించు అనే అర్థాల్లో క్రియగాను, ఆభరణము, కవచము, బాణము, గవుసెన, ముండ్లకంప అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. తొడుగులు సడలి కుత్తుక లెండి వెడరూపులై పడ్డ వీరభటులు." (జై. 2. ఆ.)

తొడుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తొనఁకు ధాతువు శ. ర. లో తొలఁకు అనే అర్థంలో క్రియగాను, తొట్రుపాటు అనే అర్థంలో నా. వా గా కనిపిస్తోంది. "క. ..... తొనఁకు సొరఁగననికిఁ దొలఁగఁ దోలిరి రథముల్." (భార. కర్ణ. 1. ఆ. 110.)

తొనఁకు ధాతువుకు మూలద్రావిడ భాషలో తుళ్-, తుణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తుణ్- అనే మూల ధాతువులోని ధాత్వాద్యచ్చు ఉ ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఒ గా మారింది. ధాతువులో ఉన్న మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. దానికి -అకు అనుబంధంగా చేరి తొనకు ధాతువు తెలుగులో ఏర్పడింది. తుణ్->తొణ్-> తొన్->తొన్-అ->తొన్-అక్-> తొన్-అక్ఉ>తొనకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 394)

తమిళం- తుణుకు, తుణకు (ధా.)

తొఱఁగు ధాతువు శ. ర. లో విడుచు అనే అర్థంలో క్రియగాను, విడివడుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ఎ. గీ. ఏర్పదాఁటులలోఁ దొఱఁగెఱుఁగఁబడునె." (ఉ. హరి. 4. ఆ.)

తొఱఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో తుత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ధాత్వాద్యచ్చు ఉ ఒగా మారింది. దానికి -అగు అనుబంధంగా చేరి తొఱగు ధాతువు తెలుగులో ఏర్పడింది. తుత్->తుఱ్->తొఱ్->తొఱ్-అ->తొఱ్-అగ్->తొఱ్-అగ్ఉ>తొఱగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 395)

తమిళం- తుఱ (ధా.); కన్నడం- తొఱె (ధా.) {DEDR- 3365: P. NO. 294}

తొలఁకు ధాతువు శ. ర. లో తొనఁకు, చలించు, అతిశయించు, ప్రకాశించు అనే అర్థాల్లో క్రియగాను, చలనము, అల అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''వారి దేవతల్ తొలఁకుల కేలఁదాపనిడితో మఁగలంకడఁగెన్.''(ఆము. 4. ఆ.)

తొలఁకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తోలు ధాతువు శ. ర. లో (పసులు లోనగువాని) నడపించు అనే అర్థంలో క్రియగాను, చర్మము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క. తోలు దిగవిడిచి నాగము లీలఁ బొలుచు మాడ్కి.....'' (భార. శాం. 4. ఆ. 368.)

తోలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

త్రిక్కు ధాతువు శ. ర. లో తక్కు అనే అర్థంలో క్రియగాను, బాధ, చిక్కు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. ద్రిక్కులు వెట్టనొల్లఁ జనరేయని క్రమ్మఱఁ బాఱి వాఁడువే.....'' (రా. యు. కాం.)

త్రిక్కు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

త్రుళ్లు ధాతువు శ. ర. లో ఎగిరిపడు, గర్వించు అనే అర్థాల్లో క్రియగాను, ఎగిరిపాటు, గర్వము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''మ. దనుజ వ్రాతము త్రుళ్లడరించి.....'' (భార. ఉద్యో. 1. ఆ. 139.)

త్రుళ్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో తుళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఈ ధాతువుకు రకారం దుష్టప్రామాణీకరణం వల్ల వచ్చి ఉంటుంది. తుళ్- ధాతువులోని ళకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి తుళ్ళు ధాతువు తెలుగులో ఏర్పడింది. రకారం ఆధునిక భాషలో చేరి ఉంటుంది .తుళ్->తుళ్-ళ్->తుళ్-ళ్ఉ>తుర్ళ్-ళ్ఉ>త్రుళ్లు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 399)

తమిళం- తుళ్లు (ధా./నా. వా.); మలయాళం- తుళ్లుక (ధా.), తుళ్లల్ (నా. వా.); కన్నడం- తుళ్లు (ధా.) {DEDR- 3364: P. NO. 294}

త్రొక్కు ధాతువు పాదముతో నదుము అనే అర్థంలో క్రియగాను, త్రొక్కుడు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. గొరిజల త్రొక్కునం బ్రిదిలి కుండలి భర్తయొదుంగ.'' (లక్ష్మీ. 3. ఆ.)

త్రొక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో చూట్-, తొట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తొట్- అనే మూలధాతువులోని ప్రత్యేక వర్ణం రకారంగా మారి వర్ణవ్యత్యయం జరిగి త'కి విధింపబడింది. దానికి అనుబంధంగా ద్విత్వ కకారం వచ్చి దాని మీద ఉకారం చేరి త్రొక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. తొట్->తొర్->తొర్-క్->తొర్-క్క్->తొర్-క్క్ఉ> త్రొక్కు(తొక్కు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 400)

తమిళం- ఉటక్కు (ధా.); మలయాళం- తొటక్క (ధా.); కన్నడం- తుట (ధా.)

దగ్గు ధాతువు శ. ర. లో కాసముచేయు అనే అర్థంలో క్రియగాను, కాసము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఆ. వగరు పుట్టె వంతఁ బెగలె దంతంబులు నుక్కిసయును దగ్గుఁ బిక్కటిల్లె.'' (భాగ. 6. స్కం. 61.)

దగ్గును TVB లో ధాతువుగా చూపించలేదు. దీనికి మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దబ్బు ధాతువు శ. ర. లో చెప్పు అనే అర్థంలో క్రియగాను, మాట, దబ్బడము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. ఉల్లములోన నేమనుచు నుందువొ యేనొక దబ్బు దబ్బెదన్.'' (సా. 1. ఆ.)

దబ్బు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దాఁటు ధాతువు శ. ర. లో లంఘించు, తరించు, ఉల్లంఘించు అనే అర్థాల్లో క్రియగాను, లంఘనము, సమూహము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. రాయంచ దాఁటులు మ్రోయు లేఁదేఁటులు.....''(విక్ర. 3. ఆ.)

దాఁటు ధాతువుకు మూలద్రావిడ భాషలో చాణ్ట్-, చాట్ట్-, తాణ్ట్-, తాట్ట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తాణ్ట్- అనే మూల ధాతువులోని తకారం దకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి దాణ్టు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి

దాంటు అని అయింది. దాంటు లోని పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి దాఁటు ధాతువు తెలుగులో ఏర్పడింది. తాణ్ట్->దాణ్ట్->దాణ్టు>దాంటు>దాఁటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 401)

తమిళం- తాణ్టు (ధా./నా. వా.); మలయాళం- తాణ్టుక (ధా.), తాణ్టు (నా. వా.); కన్నడం- తాణ్టు (ధా.), దాటు, దాణ్టు (ధా./నా. వా.) {DEDR- 3158: P. NO. 274}

దుముకు ధాతువు శ. ర. లో ఉఱుకు గంతువేయు అనే అర్థాల్లో క్రియగాను, గంతు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "క. దుముకులు వైచుచు నాయా సమయంబుల ....."(వేం. పంచ. 1. ఆ. 618.)

దుముకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దువ్వు ధాతువు శ. ర. లో (దువ్వెనతో తల) చిక్కుదీయు, నిమురు అనే అర్థాల్లో క్రియగాను, పులి, చిఱుత పులి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "దువ్వుఁజూచి నక్క యొడలు గాల్చుకొన్న వడువున." (ఉ. హరి. 4. ఆ.)

దువ్వు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊట్-, ఉట్-, ఉట్-అవ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఉట్-అవ్- అనే ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- తెలుగులో అచ్చుల మధ్యన డకారంగా మారింది. తరువాత డకారం దకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి దకారం ధాత్వాదికి వచ్చింది. అనుబంధంగా వచ్చిన -అవ్- లోని అ లోపించి వకారం ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి దువ్వు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉట్-అవ్->ఉడ్-అవ్->ఉద్-అవ్->ఉద్-వ్->ద్ఉ-వ్->ద్ఉ-వ్వ్->ద్ఉ-వ్వ్ఉ>దువ్వు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 403)

తమిళం- ఉటు (ధా.); మలయాళం- ఉటియుక (ధా.), ఉటిచ్చిల్ (నా. వా.); కన్నడం- ఊడు (క్రి. ధా.) {DEDR- 686: P. NO. 67}

దూఱు ధాతువు శ. ర. లో నిందించు అనే అర్థంలో క్రియగాను, నింద అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. ..... దొరకు గులనాశ నుండను దూఱు వేలె." (భార. ఉద్యో. 3. ఆ. 341.)

దూఱు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో తూత్-, తూత్త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తూత్- అనే మూల ధాతువులోని తకారం దకారంగా మారింది. ధాతువులో ఉన్న దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారి దాని మీద ఉకారం చేరి దూఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. తూత్-->దూత్->దూఱ్->దూఱ్ఉ>దూఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 403)

తమిళం- తూఱు (ధా.); మలయాళం- తూఱ్ఱుక (ధా.); కన్నడం- దూఱు (ధా./నా. వా.) {DEDR- 3397: P. NO.
297}

దెంగు ధాతువు తె. అ. ని. లో సంభోగించు అనే అర్థంలో క్రియగాను, సంభోగం అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

దెంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దెప్పు ధాతువు తె. అ. ని. లో తిట్టు, దూషించు, ఎత్తిపొడుచు అనే అర్థాల్లో క్రియగాను, నింద, ఎత్తిపొడుపు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. డెప్పుకు దెప్పు రూపాంతరం.

దెప్పు- మూల ధాతు రూపం కోసం డెప్పు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ద్రొబ్బు ధాతువు తె. అ. ని. లో నెట్టు, తోయు, దొంగిలించు, రమించు అనే అర్థాల్లో క్రియగాను, తిట్టు, నింద అనే అర్థాల్లో నా. వా గా కనిపిస్తోంది.

ద్రొబ్బు ధాతువుకు మూలద్రావిడ భాషలో తొర్-బ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని తకారం దకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం ద'కి విధించబడింది. అనుబంధంగా వచ్చిన బకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి ద్రొబ్బు ధాతువు తెలుగులో

ఏర్పడింది. తొర్-బ్->దొర్-బ్->దొర్-బ్బ్->దొర్-బ్బ్ఉ>ద్రొబ్బు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 406)

కన్నడం- డొబ్బు, దొబ్బు (ధా.)

నంజు ధాతువు శ. ర. లో (కూరలోనగు వ్యంజనములను) తిను అనే అర్థంలో క్రియగాను, విషము, నెత్తురు చచ్చి తెల్లపాఱుట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "నాలుక బంతి వ్రేలఁబడి నంజునదోఁగి." (స్వా. 5. ఆ.)

నంజు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నక్కు ధాతువు శ. ర. లో ఒదుఁగు అనే అర్థంలో క్రియగాను, మ్రాని యతుకు బంగారపు బిల్ల, బంగారు నఱకఁగా నడుమఁగనుపట్టెడు నిగ్గు, నాఁగటి కఱ్ఱు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. నక్కు టెక్కుఁ జెక్కు నాతుక చెక్కులు."(చంద్ర.)

నక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో నట్-క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులో ఉన్న ప్రత్యేక వర్ణం సాధురేఫగా మారింది. ఆ తరువాత వర్ణసమీకరణం జరిగి రకారం లోపించింది. అనుబంధంగా వచ్చిన కకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి నక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. నట్-క్->నర్-క్->న-క్->న-క్క్->న-క్క్ఉ>నక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 406)

తమిళం- నటుక్క (ధా.); కన్నడం- నక్కు? (ధా.) {DEDR- 3260: P. NO. 320}

నగు ధాతువు శ.ర.లో హసించు, అపహసించు అనే అర్థాల్లో క్రియగాను, హాసము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "క. నగునగు వెన్నెల నిగనిగ." (అచ్చ. బాల. కాం.)

నగు- మూల ధాతు రూపం కోసం నగవు శబ్దం దగ్గిర చూడండి.

నగ్గు ధాతువు తె. వ్యు. కో. లో నలినలి అగు, ముక్కముక్కలగు, చూర్ణమగు అనే అర్థాల్లో క్రియగాను, తక్కువదనం అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

నగ్గు ధాతువుకు మూలద్రావిడ భాషలో నార్-, నేర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నార్- అనే మూల ధాతువులోని ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. రకారం లోపించింది. గకారం అనుబంధంగా వచ్చి ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి నగ్గు ధాతువు తెలుగులో ఏర్పడింది. నార్->నర్->న->న-గ్->న-గ్గ్->న-గ్గ్ఉ>నగ్గు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 407)

తమిళం- నేరి (ధా./నా. వా.); మలయాళం- నేరియుక, నెరియుక (క్రి. ధా.); కన్నడం- నగ్గు, నక్కు (ధా.)

నచ్చు ధాతువు శ. ర. లో నమ్మి అనే అర్థంలో క్రియగాను, ఆలస్యము, బాధ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "క. జడ కుచ్చును మెడ హెచ్చును నడనచ్చును గచ్చులేనినలు పశుమేనున్." (చంద్ర. వి. 1. ఆ. 71.)

నచ్చు- మూల ధాతు రూపం కోసం నచ్చిక శబ్దం దగ్గిర చూడండి.

నట్టు ధాతువు. తె. అ. ని. లో ఆడ్డు, ఆగు అనే అర్థంలో క్రియగాను, నటుడు, నర్తకుడు, నాట్యం, ఆలస్యం, ఆటంకం, అడ్డు మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

నట్టు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నడుఁకు ధాతువు శ. ర. లో వడఁకు, కంపించు అనే అర్థాల్లో క్రియగాను, కంపము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

నడుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో నట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉకు అనుబంధంగా చేరి నడుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. నట్->నడ్->నడ్-ఉ->నడ్-ఉక్->నడ్-ఉక్ఉ>నడుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 408)

తమిళం- నటుఙ్కు (ధా.), నటుక్కమ్, నటుక్కు (నా. వా.); మలయాళం- నటుఙ్ఙుక (ధా.); కన్నడం- నడుగు, నడగు (ధా.) {DEDR- 3585: P. NO. 316}

నత్తు ధాతువు శ. ర. లో తడఁబడుచు మాటాడు అనే అర్థంలో క్రియగాను, ముక్కు పోఁగు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ.....గెంపు చొకాటపు నత్తు ముత్తెపుం, గుంపుల జెక్కుటద్దములఁ గూర్చిన ....''(ముకుంద. 2. ఆ. 19.)

నత్తు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నత్తి శబ్దం దగ్గిర చూడండి.

నఱుకు/నఱుకు ధాతువు శ. ర. లో ఖండించు అనే అర్థంలో క్రియగాను, నఱుకుడు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

నఱుకు ధాతువుకు నత్-, అత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నత్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -అకు అనుబంధంగా చేరి నఱుకు శబ్దం ఏర్పడింది. నత్->నఱ్->నఱ్-ఉ->నఱ్-ఉక్->నఱ్-ఉక్ఉ>నఱుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 410)

ఇతర భాషా ధాతు రూపాలను TVB లో ఉదాహరించలేదు.

నఱుము ధాతువు శ. ర. లో పొడిచేయు అనే అర్థంలో క్రియగాను, పొడి అనే అర్థంలో నా. వా గా కనిపిస్తోంది. ''చ. నఱుమ యిరష్టు కృష్ణుఁడు నినాదము భూగగనాంతరంబునన్.'' (భార. ద్రో. 3. ఆ. 210.)

నఱుము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నలుఁగు ధాతువు శ. ర. లో నలియగు అనే అర్థంలో క్రియగాను, స్నానమప్పుడు మేనఱాచు కొనుటకు కొన్ని గంధ ద్రవ్యములు చేర్చి నూఱెడు పిండి, ఉద్వ ర్తనము మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

నలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నవ్వు ధాతువు శ. ర. లో హసించు, వికసించు, పరిహసించు, అపహసించు అనే అర్థాల్లో క్రియగాను, హాసము, వికాసము, పరిహాసము, అపహాసము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. నను వనితల యెడను బెండ్లి నవ్వున మృతి వచ్చిన .....'' (సం.)

నవ్వు ధాతువుకు మూలద్రావిడ భాషలో నవ్-, నక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నవ్- అనే మూల ధాతువులోని వకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి నవ్వు ధాతువు తెలుగులో ఏర్పడింది. నవ్->నవ్-వ్->నవ్-వ్ఉ>నవ్వు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 412)

నసుగు ధాతువు తె. అ. ని. లో అస్పష్టంగా చెప్పు, గొణుగు, జంకు, కొంకు అనే అర్థాల్లో క్రియగాను, అస్పష్టంగా చెప్పే మాట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

నసుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నాటు ధాతువు శ. ర. లో గ్రుచ్చుకొను, (నేలను) నాఱులోనగు వానిగ్రుచ్చు అనే అర్థాల్లో క్రియగాను, నాట్పము, నాటుట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''మున్పడినస యహార్య కూటములు నాటిన నాటుల వెంబడిన్.'' (చంద్రా. 1. ఆ.)

నాటు- మూల ధాతు రూపం కోసం నాటకము శబ్దం దగ్గిర చూడండి.

నాడు ధాతువు శ. ర. లో నాటు అనే అర్థంలో క్రియగాను, దేశము, జనపదము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. ..... నేదేశంబున నేనాట నేవీట నేత్రోవనేక్రేవ .....'' (ఆము. 4. ఆ.)

నాడు ధాతువుకు మూలద్రావిడ భాషలో నాట్-, నేట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నాట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి నాడు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 412)

తమిళం- నటు (ధా.), నటల్ (నా. వా.); మలయాళం- నటుక (ధా.); కన్నడం- నడు, నెడు (ధా.)

{DEDR- 3583: P. NO. 315-16}

నాను ధాతువు శ. ర. లో ద్రవద్రవ్యము సోఁకున బహుకాలముండు అనే అర్థంలో క్రియగాను, నానుక్రోవి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''గీ. మౌను గుతికంటు మెడనూలు నాను తీఁగె, కంటసరి కంటె యంచనఁగాను...'' (ఆం. భా. ద్వి. 148.)

నాను ధాతువుకు మూలద్రావిడ భాషలో నాన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాత్వాంతంలో ఉకారం చేరి నాను ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 413)

తమిళం- నాన్తు (ధా.), నాన్తల్ (నా. వా.); మలయాళం- నాన్తుక (ధా.); కన్నడం- నాన్ (ధా.)

{DEDR- 3630: P. NO. 320-21}

నిండు ధాతువు శ. ర. లో పూర్ణమగు అనే అర్థంలో క్రియగాను, పూర్ణత అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. నిండు మనంబున నవ్యనవనీత సమానము.'' (భార. ఆది. 1. ఆ. 100.)

నిండు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో నిన్-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం మొదట శకటరేఫగా మారింది. ఆ తరువాత అది డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి నిన్డు అనే రూపం ఏర్పడింది. వర్గపంచ మాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి నిండు ధాతువు తెలుగులో ఏర్పడింది. నిన్-త్->నిన్-ఱ్->నిన్-డ్->నిన్-డ్ఉ>నిన్డు>నిండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 414)

ఇతర ద్రావిడ భాషలకు సంబంధించిన రూపాలను TVB లో ఉదాహరించలేదు.

నిక్కు ధాతువు శ. ర. లో ఉన్నతమగు, గర్వించు, అతిశయించు, వర్ధిల్లు అనే అర్థాల్లో క్రియగాను, ఉన్నతి, గర్వము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''చ.....కసముఁ దాకెడు నిక్కునఁ జూపరబ్బురంబున సెలయేళ్లతోడ.....''(య. 1. ఆ.)

నిక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో నిళుక్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని ళకారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి నిక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. నిళుక్క->నిక్క->నిక్కఉ>నిక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 413)

కన్నడం- నిల్కు, నిళ్కు (ధా.)

నిలుగు ధాతువు శ. ర. లో ఒళ్లు విఱుచు కొను అనే అర్థంలో క్రియగాను, నిలుగుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

నిలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నుగ్గు ధాతువు శ. ర. లో నలఁగు అనే అర్థంలో క్రియగాను, చూర్ణము, ఖండము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''గీ. నురుము నుగ్గు పొడుము పొడి సురుము సున్ని చూరనంగను విలసిల్లుఁ జూర్ణమభవ.'' (ఆం. భా. ద్వి. 229.)

నుగ్గు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నుత్-ఉన్క్-, నుత్-ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నుత్-ఉక్క్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. అనుబంధంగా ఉన్న ద్విత్వ కకారం ద్విత్వ గకారంగా మారింది. దాని మీద ఉకారం చేరింది. వర్ణసమీకరణం జరిగి ధాతువులోని శకటరేఫ లోపించి నుగ్గు ధాతువు తెలుగులో ఏర్పడింది. నుత్-ఉక్క్->నుఱ్-ఉక్క్->నుఱ్-ఉగ్గ్->ను-ఉగ్గ్->ను-గ్గ్->ను-గ్గ్ఉ>నుగ్గు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 415)

తమిళం- నుఱుక్కు (ధా.), నుఱుక్కు (నా. వా.); కన్నడం- నుగ్గు, నుర్గు, నుఱుగు (ధా.)

నుచ్చు ధాతువు శ. ర. లో నుచ్చుపాఁతలు చుట్టు అనే అర్థంలో క్రియగాను, గొఱ్ఱెలమేకల పెంట్రుక అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. నెల్లి కొయ్యలు ద్రచ్చి నుచ్చులంటించినం బెచ్చు పెరుఁగు.....'' (స్వా. 4. ఆ. 60.)

నుచ్చు మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నుడుగు/నుడువు ధాతువు శ. ర. లో చెప్పు అనే అర్థంలో క్రియగాను, మాట అనే అర్థంలో నా.

వా. గా కనిపిస్తోంది. "క. ఉడుపతి మకుటుండు చెవుల నొనరని నుడుగుల్ నొడివిన....."

నుడుగు ధాతువును TVB లో నుడువు గా చూపించారు. నుడువు ధాతువుకు మూలద్రావిడ భాషలో నొట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారింది. ధాత్వాద్యచ్చు ఒ ఉగా మారింది. దానికి -ఉవు అనుబంధంగా చేరి నుడువు ధాతువు తెలుగులో ఏర్పడింది. సహజంగా ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం మూలద్రావిడ భాషలోని ఉ,ఒ లు తెలుగులో ఒగా మారతాయి. కాని ఈ ధాతువులో ఉన్న నొట్- ధాతువులోని ఒ ఉగా మారింది. ఇది కన్నడం నుంచి ఎరవు తెచ్చుకున్న ధాతువయి ఉంటుందని భద్రిరాజు కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. నుడువు ధాతువుకు నుడుగు, నొడువు, నొడుగు అనే రూపాంతరాలు కనిపిస్తున్నాయి. నొట్->నొడ్->నుడ్-> నుడ్-ఉ->నుడ్-ఉవ్-> నుడ్-ఉవ్ఉ>నుడువు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 416)

తమిళం- నొటి (ధా./నా. వా.); మలయాళం- నొటిక్క (ధా.); కన్నడం- నుడి (ధా./నా. వా.) {DEDR-3784: P. NO. 338}

నుఱుము ధాతువు శ. ర. లో చూర్ణము చేయు, చంపు అనే అర్థాల్లో క్రియగాను, చూర్ణము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "పదఘట్టనంబులఁ జదిసి ఱాలు నుఱుము గాఁగ." (భార. ఆది. 6. ఆ.)

నుఱుము ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నూత్-, నుత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నుత్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -ఉము అనుబంధంగా చేరి నుఱుము ధాతువు తెలుగులో ఏర్పడింది. నుత్->నుఱ్->నుఱ్-ఉ->నుఱ్-ఉమ్->నుఱ్-ఉమ్ఉ>నుఱుము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 416)

నుసులు ధాతువు శ. ర. లో మెదలు అనే అర్థంలో క్రియగాను, లాఘవము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "వ. నుసులు లేక మానంబు మనంబునకు ధనంబుగా."(ఉ. హరి. 3. ఆ.)

నుసులు ధాతువుకు మూలద్రావిడ భాషలో నుచ్-, నుయ్-, నుట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నుచ్- అనే మూల ధాతువులోని చకారం సకారంగా మారింది. దానికి -ఉలు అనుబంధంగా చేరి నుసులు ధాతువు తెలుగులో ఏర్పడింది. నుచ్->నుస్->నుస్-ఉ->నుస్-ఉల్-> నుస్-ఉల్ఉ>నుసులు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 417)

కన్నడం- నుసుళ్ (ధా./నా. వా.) {DEDR- 3714: P. NO. 331}

నెగడు ధాతువు శ. ర. లో బయలుమెఱయు, వర్ధిల్లు అనే అర్థాల్లో క్రియగాను, తుంతునాగము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ద్వి. ఒడ్డనములు నెగళ్లు." (రా. యు. కాం.)

నెగడు ధాతువుకు మూలద్రావిడ భాషలో నిక్-అట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాత్వాద్యచ్చు ఇ ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఎగా మారింది. నిక్- లోని కకారం గకారంగా మారింది. అనుబంధంగా ఉన్న అట్- లోని ప్రత్యేక వర్ణం డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి నెగడు ధాతువు తెలుగులో ఏర్పడింది. నిక్-అట్->నెక్-అట్->నెక్-అడ్->నెగ్-అడ్->నెగ్-అడ్ఉ>నెగడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 418)

తమిళం- నికట్ (ధా.); మలయాళం- నికళుక (ధా.), నికట్తుక (నా. వా.); కన్నడం- నెగట్, నెగటు (ధా.) {DEDR- 3661: P. NO. 324}

నెట్టు ధాతువు శ. ర. లో పూనిత్రోయు అనే అర్థంలో క్రియగాను, పూనిక, బాలక్రీడావిశేషము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఎ. గీ. ..... ద్విజావళి మ్రోల నెట్టు గా నిలువనేర్తు నాత్మ యోగంబుఁ....." (హన. 1. ఆ.)

నెట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో నెత్-, నెత్త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నెత్త్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో ద్విత్వ టకారంగా మారింది. దాని మీద

ఉకారం చేరి నెట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. నెత్త్->నెట్ట్->నెట్ట్ఉ>నెట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 419)

తమిళం- నెట్టు (ధా./నా. వా.); మలయాళం- ఎట్టుక (ధా.) {DEDR- 3760: P. NO. 336}

నెరవు ధాతువు తె. వ్యు. కో. లో గుమికూడు అనే అర్థంలో క్రియగాను, స్థానం, చుట్టుముట్టు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

నెరవు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నెర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -అవు అనుబంధంగా చేరి నెరవు ధాతువు తెలుగులో ఏర్పడింది. నెర్->నెర్-అ->నెర్-అవ్->నెర్-అవ్ఉ> నెరవు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 419)

తమిళం- నిరై (ధా.); కన్నడం- నెరె (ధా./నా. వా.)

నెవులు ధాతువు తె. అ. ని. లో బాధపడు, నెగులు, నొగులు అనే అర్థాల్లో క్రియగాను, బాధ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

నెవులు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నేమ్-, నెవ్వ్-, ఏవ్-, ఎవ్వ్-, నెవ్-, నెక్- అనే మూల ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నెవ్- అనే మూల ధాతువుకు -ఉలు అనుబంధంగా చేరి నెవులు ధాతువు తెలుగులో ఏర్పడింది. నెవ్->నెవ్-ఉ->నెవ్-ఉల్->నెవ్-ఉల్ఉ>నెవులు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 420)

తమిళం- నెకు (ధా.), ఎవ్వమ్ (నా. వా.); కన్నడం- నెగరు (ధా.) {DEDR- 3733: P. NO. 333}

నొక్కు ధాతువు శ. ర. లో అదుము అనే అర్థంలో క్రియగాను, అదుముడు వలనఁ గలిగిన పల్లము, ముడుత అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ప్రిదిలి కైరవదళ శ్రేణి నొక్కులు దీఱె." (స్వా. 3. ఆ.)

నొక్కు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నొగులు ధాతువు శ. ర. లో ఎడలు, వికలమగు, నొచ్చు అనే అర్థంలో క్రియగాను, వికలమగుట, నొప్పి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క. తనువు నొగిలించు కంటెను మనము నొగుల్చుటయె హింస మదిఁ బరికింపన్....."

నొగులు ధాతువుకు మూలద్రావిడ భాషలో నొయ్-అల్-, నొవ్-అల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నొయ్-అల్ అనే మూల ధాతువులోని యకారం గకారంగా మారింది. అనుబంధంగా వచ్చిన -అల్- -ఉల్- గా మారి ధాత్వాంతంలో ఉకారం చేరి నొగులు ధాతువు తెలుగులో ఏర్పడింది. నొయ్-అల్->నొగ్-అల్->నొగ్-ఉల్->నొగ్-ఉల్ఉ>నొగులు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 421)

నొడువు ధాతువు తె. అ. ని. లో చెప్పు, రచించు, స్తుతించు, పఠించు అనే అర్థాల్లో క్రియగాను, పలుకు, మాట, పదం, నొడి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

నొడువు ధాతువుకు మూలద్రావిడ భాషలో నొట్-ఉవ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి నొడువు ధాతువు తెలుగులో ఏర్పడింది. నొట్-ఉవ్->నొడ్-ఉవ్->నొడ్-ఉవ్ఉ>నొడువు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 422)

నోము ధాతువు శ. ర. లో వ్రతముచేయు, పోగొట్టు అనే అర్థాల్లో క్రియగాను, వ్రతము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ద్వి. మానసంబున రంగమందిరుం జేరి యానోము తానోమి యానోము కరణి." (ద్వి. పరమ. 5. ఆ. 406.)

నోము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పండు ధాతువు శ. ర. లో ఫలించు, శయనించు అనే అర్థాల్లో క్రియగాను, ఫలము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "క. వలరాచయాఁకు మామిడి సెలగొమ్మను బండుఁగ్రోలు చిలుకయు పోలెన్." (సాంబో. 1. 94.)

పండు ధాతువుకు మూలద్రావిడ భాషలో పణ్-ట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని

టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి పణ్డు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి పండు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. పణ్-ట్->పణ్-డ్->పణ్-డ్ఉ>పణ్డు> పండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 424-25)

తమిళం- పటును (ధా.); మలయాళం- పటుక్క (ధా./నా. వా.); కన్నడం- పణ్ (ధా.), పణ్ణు (నా. వా.) {DEDR- 4004: P. NO. 356-57}

పంపు ధాతువు శ. ర. లో ఆజ్ఞాపించు, పంపించు అనే అర్థాల్లో క్రియగాను, ఆజ్ఞ, ఆజ్ఞాపింపబడిన పని, పంపకము, వరిమళ్ల వరుస, మారణకర్మము, తులామాన విశేషము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "పాలు పంపని యీక యేలి మాటలన మమ్మలుకఁదీర్చెదరు." (భార. ఉద్యో. 3. ఆ. 9.)

పంపు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పంబు ధాతువు శ. ర. లో అతిశయించు అనే అర్థంలో క్రియగాను, ఎద్దుమీద వేసెడు పెద్దసిద్దె అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పంబు ధాతువుకు మూలద్రావిడ భాషలో పర్-అమ్ప్-, పర్-ఉమ్ప్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పర్-అమ్ప్- అనే మూల ధాతువులోని రకారం వర్ణసమీకరణం జరిగి లోపించింది. అనుబంధంగా వచ్చిన -అమ్ప్- లోని పకారం బకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి పంబు ధాతువు తెలుగులో ఏర్పడింది. పర్-అమ్ప్->ప-అమ్ప్->ప-మ్ప్->ప-మ్బ్->ప-మ్బ్ఉ>పంబు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 426)

తమిళం- పంపు (ధా.); మలయాళం- పరక్క (ధా.); కన్నడం- పర్చు (ధా.) {DEDR- 3949: P. NO. 352}

పగటు ధాతువు శ. ర. లో ప్రకటించు అనే అర్థంలో క్రియగాను, ప్రకాశము, లావణ్యము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఆ. వచ్చి మదికి మెచ్చు వచ్చు నచ్చెలి వింత పగటుఁజూచి." (శుక. 1. ఆ.)

పగటు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పగులు ధాతువు శ. ర. లో భిన్నమగు అనే అర్థంలో క్రియగాను , చీలిక అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పగులు ధాతువుకు మూలద్రావిడ భాషలో పయ్-, పయ్-క్-, పయ్-జ్క్-, పయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పయ్-క్- అనే మూల ధాతువులోని యకారం లోపించి కకారం గకారంగా మారింది. దానికి -ఉలు అనుబంధంగా చేరి పగులు ధాతువు తెలుగులో ఏర్పడింది. పయ్-క్->ప-క్->ప-గ్-> ప-గ్ఉ-> ప-గ్ఉల్->ప-గ్ఉల్ఉ> పగులు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 422-23)

తమిళం- పకు (ధా.); మలయాళం- పకయుక, పకుక్క, పకుక (ధా.), పకుప్పు (నా. వా.); కన్నడం- బగి, బగరు (ధా./నా. వా.) {DEDR- 3808: P. NO. 340-41}

పట్టు ధాతువు శ. ర. లో చెల్లు, బహుకాలము చెల్లు, పద్దుపట్టు మొదలైన అర్థాల్లో క్రియగాను, గ్రహణము, పద్దు, పూఁత, వాసస్థానము మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "నిడువాలిక కస్తురిపట్టువెట్టి." (పా. 1. ఆ.) (చూ. శ. ర. 543-44.)

పట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో పత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం ఈ ధాతువులో ద్విత్వ టకారంగా మారింది. దానిపై ఉకారం చేరి పట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. మూలద్రావిడ భాషలోని దంతమూలీయ తకారం తెలుగులో మూడు రకాలైన మార్పులకు లోనయింది. శకటరేఫగా, టకారంగా, తకారంగా మారిన ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. (కృష్ణమూర్తి. 1961: 81-83). పత్->పట్->పట్-ట్->పట్-ట్ఉ>పట్టు అనే విధంగా దీన్ని రూపసాధన

చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 423)

తమిళం- పట్టు (ధా.); మలయాళం- పట్టు (ధా.); కన్నడం- పట్టు (ధా.) {DEDR- 4034: P. NO. 359-60)

పదరు ధాతువు శ. ర. లో త్వరపడు, కోపించు, చలించు, ఆక్షేపించు అనే అర్థాల్లో క్రియగాను, త్వరితపు మాట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ఎ. గీ. ..... ననుపు నెఱవాది బంటు పంతంపుఁబదరులు." (స్వా. 6. ఆ.)

పదరు ధాతువుకు మూలద్రావిడ భాషలో పత్-అత్-, పత్-, పచ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పత్-అత్- అనే మూల ధాతువులోని తకారం దకారంగా మారింది. అనుబంధంగా వచ్చిన అత్- లోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. తరువాత సాధురేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి పదరు ధాతువు తెలుగులో ఏర్పడింది. పత్-అత్->పద్-అత్->పద్-అఱ్-> పద్-అఱ్ఉ>పదఱు>పదరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 425)

తమిళం- పతఱు (ధా.), పఱ్ఱమ్ (నా. వా.); మలయాళం- పతఱుక (ధా.); కన్నడం- పదఱు (ధా.) {DEDR- 3920: P. No. 349}

పన్ను ధాతువు శ. ర. లో యుద్ధమునకు సిద్ధపడు, కలుగు, ఏర్పఱచు, చేయు అనే అర్థాల్లో క్రియగాను, కప్పము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పన్ను- మూల ధాతు రూపం కోసం పన్నికము శబ్దం దగ్గిర చూడండి.

పరువు/పర్వు ధాతువు తె. వ్యు. కో. లో వ్యాపించు, ధావనం చేయు, పరుగెత్తు అనే అర్థాల్లో క్రియగాను, ధావనం, పరుగెత్తటం, కోసుదూరం, అశ్వగతిభేదం, వాటం, ఒరుపు, జారుడు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

పరువు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పర్-ఉవ్/అవ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. పర్-ఉవ్- ధాత్వాంతంలో ఉకారం చేరి పరువు/పర్వు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 427)

తమిళం- పరవు (ధా.); కన్నడం- పర్వు, పర్చు (ధా.)

పలుకు ధాతువు శ. ర. లో మాటాడు, అను, నిందించు అనే అర్థాల్లో క్రియగాను, మాట, నింద, పక్షిధ్వని, వీణాదిస్వరము, విద్య, ఖండము, విత్తులోపలి భాగము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. పాఁపమేపరిపచ్చ పలుకులఁ జెంగల్వ దొరఱాలఁ దీరిన దూలమున." (య. 1. ఆ.)

పలుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో పాణ్-, పాళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పాళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. ధాత్వాది దీర్ఘచ్చు హ్రస్వాచ్చుగా మారింది. దానికి -ఉకు అనుబంధంగా చేరిపలుకుధాతువుతెలుగులోఏర్పడింది. పాళ్->పాల్->పల్->పల్-ఉ->పల్-ఉక్->పల్-ఉక్ఉ>పలుకు అనేవిధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 427-28)

తమిళం- పణి, పలుక్కు (ధా./నా. వా.); మలయాళం- పణిక్క (ధా.) {DEDR- 3887: P. NO. 347}

పలుము ధాతువు శ. ర. లో ప్రలాపించు అనే అర్థంలో క్రియగాను, ప్రలాపము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పలుము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పాఁతు ధాతువు శ. ర. లో పూడుచు అనే అర్థంలో క్రియగాను, భూమిలోనగు వాని లోపల దిగినట్టి పర్వతములోనగు వాని యథోభాగము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "తాలిమి పాఁతెడలి." (నిర్వ. 8. ఆ.)

పాఁతు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పాఁతఱ శబ్దం దగ్గిర చూడండి.

పాడు ధాతువు శ. ర. లో పాటపాడు అనే అర్థంలో క్రియగాను, పాటినేల, పల్లె అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. .....పాడు నాఁగను దనరు నప్రహత విశేషము." (ఆం. భా. ద్వి. 7.)

పాడు ధాతువుకు మూలద్రావిడ భాషలో పాట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి పాడు ధాతువు తెలుగులో ఏర్పడింది. పాట్->పాడ్->పాడ్ఉ>పాడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 428)

తమిళం-పాటు (ధా.),పాట్టు(నా. వా.);మలయాళం-పాటుక
(ధా.),పాట్టు;కన్నడం-పాడు(ధా.)పాడు,పాట (నా. వా.)

పాము ధాతువు శ. ర. లో రుద్దు, రాచు అనే అర్థాల్లో క్రియగాను, సర్పము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పాము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పాలు ధాతువు శ. ర. లో తెల్లనగు అనే అర్థంలో క్రియగాను, భాగము, వంతు, వశము, సమీపము, క్షీరము మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "క.....పాలుపడిన బ్రాహ్మణునకు నరకపాతమగు శూద్ర కర్మ కర్తృత్వమున్." (భార. శాం. 5. ఆ.)

పాలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పిండు ధాతువు శ.ర.లో పాలు పితుకు, రసము పిడుచు అనే అర్థాల్లో క్రియగాను, సమూహము, గుంపు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "అచ్చరలేమ పిండు." (భార. శాం. 3. ఆ.)

పిండు ధాతువుకు మూలద్రావిడ భాషలో పిట్-న్త్-, పిట్-న్చ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పిట్-న్త్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం తెలుగులో డకారంగా మారింది. తరువాత వర్ణవ్యత్యయం జరిగింది. అనుబంధంగా వచ్చిన -న్త్- లోని తకారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి పిన్డు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి పిండు ధాతువు తెలుగులో ఏర్పడింది. పిట్-న్త్->పిడ్-న్త్->పిడ్-న్->పిన్-డ్->పిన్-డ్ఉ>పిన్డు>పిండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 430)

కన్నడం- పిణ్డు, హిణ్డు (ధా.)

పిక్కు ధాతువు శ. ర. లో వెనుదీయు, వంచించు అనే అర్థాల్లో క్రియగాను, మర్మము, వంచన అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "చ. పలుకుల లోనఁ బిక్కులొక పానుపునన్ బొలయల్క....." (అహల్యా. 2. ఆ. 78.)

పిక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో పిన్- ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని నకారం లోపించింది. ధాతువుకు అనుబంధంగా ద్విత్వ కకారం వచ్చి దాని మీద ఉకారం చేరి పిక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 429)

తమిళం- పిన్డు (ధా.); కన్నడం- పిఙ్గు (ధా.) {DEDR- 4205: P. NO. 373}

పిత్తు ధాతువు శ. ర. లో అపానవాయువు విడుచు అనే అర్థంలో క్రియగాను, అపానవాయువు అనే అర్థంలో నా. వా గా కనిపిస్తోంది.

పిత్తు ధాతువుకు మూలద్రావిడ భాషలో పీత్-, పిత్త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పిత్త్- అనే మూల ధాతు రూపానికి ఉకారం చేరి పిత్తు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 430)

కన్నడం- హూసు (ధా.)

పీలు ధాతువు శ. ర. లో పిగులు యొక్క రూపాంతరంగా చూపబడింది. ఇది క్షీరధార, గుమ్మ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

పీలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పుచ్చు ధాతువు శ. ర. లో పుప్పిపట్టు, గ్రహించు, పెఱుకు అనే అర్థాల్లో క్రియగాను, ఆముదపు మడ్డి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. ..... నేతిలో నాముదపు పుచ్చు నిండనించి....." (చంద్ర. వి. 1. ఆ. 65.)

పుచ్చు- మూల ధాతు రూపం కోసం పుప్పి శబ్దం దగ్గిర చూడండి.

పుట్టు ధాతువు శ. ర. లో జన్మించు అనే అర్థంలో క్రియగాను, జన్మము అనే అర్థంలో నా. వా. గా

కనిపిస్తోంది. ''కల్ప తరువునకుఁ బుట్టు రుచిర ఫలమన మనుమ క్షితిపతి.'' (ని. 1. 36.)

పుట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో పుట్- అనే ధాతువు కనిపిస్తోంది. ధాతువులోని టకారంగా ద్విత్వంగా మారి దాని మీద ఉకారం చేరి పుట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. పుట్->పుట్-ట్->పుట్-ట్ఉ>పుట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 432)

కన్నడం- పుట్టు, హుట్టు, ఉట్టు (ధా.)

పుడుకు ధాతువు శ. ర. లో కొంచెముగా ఇచ్చు, ఇచ్చు, (ఐదు వ్రేళ్లతో) గ్రహించు. అనే అర్థాల్లో క్రియగాను, ఈవి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''పుడుకుల కొలకు.'' (అచ్చ. కాం.)

పుడుకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో పుట్-ఉజ్క్-, పుట్-ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పుట్-ఉక్క్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారింది. అనుబంధంగా ఉన్న ఉక్క్- లోని ఒక కకారం లోపించింది. ధాత్వాంతంలో ఉకారం చేరి పుడుకు ధాతువు తెలుగులో ఏర్పడింది. పుట్-ఉక్క్->పుడ్-ఉక్క్->పుడ్-ఉక్->పుడ్-ఉక్ఉ>పుడుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 432-33)

కన్నడం- పుడుకు, పుడుఙ్కు, హుడుకు, హుడకు, హుడికు (క్రి. ధా.) {DEDR- 4251: P. NO. 376}

పులుము ధాతువు శ. ర. లో రుద్దు, నలుపు, ఉసుము, కొట్టు అనే అర్థాల్లో క్రియగాను, కుష్ఠురోగము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. ..... కుష్ఠములు మన గుష్టనఁ బులుమన విలసిల్లు.....'' (ఆం. భా. ద్వి. 128.)

పులుము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పూడు ధాతువు శ. ర. లో పల్లము మట్టిలోనగు వానిచే నిండు, నిండు అనే అర్థాల్లో క్రియగాను, పూడిక అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పూడు- ధాతువు మూల ధాతు రూపం కోసం పూడిక శబ్దం దగ్గిర చూడండి.

పెట్టు ధాతువు శ. ర. లో కలుగు, ఉంచు, ధరించు, ఇచ్చు, మోపు మొదలైన అర్థాల్లో క్రియగాను, దెబ్బ, ఈవి, (పెట్టువోఁతలు) మాఱు, ఆవృత్తి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''తే. ... నినముఁగూడి యున్న యగ్నికిఁబెట్లు రాకుండ నెట్లు.'' (కళా. 7. ఆ.)

పెట్టు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పెట్-, వెట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పెట్- అనే మూల ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి పెట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. పెట్->పెట్ట్->పెట్ట్ఉ>పెట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 435)

మలయాళం- పెట్టు (ధా.); కన్నడం- పెట్టు (ధా.)

పెటులు/పెట్లు ధాతువు శ. ర. లో పెట్లు అనే అర్థంలో క్రియగాను, పెట్లుగ్రోవి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. పెటులు చప్పుడు లాత్మబీరుస్వయంగ్రాహ.....'' (స్వా. 5. ఆ.)

పెటులు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో పెట్-, వెట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పెట్- అనే మూల ధాతు రూపానికి -ఉలు అనుబంధంగా చేరి పెటులు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇది పెడులు ధాతువుకు రూపాంతరం. పెట్->పెట్-ఉ->పెట్-ఉల్-> పెట్-ఉల్లు>పెటులు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 435)

తమిళం- వెటి (ధా./నా. వా.); మలయాళం- వెటియుక (ధా.), వెటి (నా. వా.); కన్నడం- పెటల్, పెట్టల్, పెట్లు (ధా.) {DEDR- 5473: P. NO. 497}

పెనఁగు ధాతువు శ. ర. లో పెనఁగొను, చుట్టుకొను, కలయు, యుద్ధము చేయు, మాఱాడు అనే అర్థాల్లో క్రియగాను, పెనఁకువ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''పెనఁగీక పెనఁగిన.'' (ఆము. 6. ఆ.)

పెనఁగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో పిణ్-అఙ్క్-,

పిణ్-అక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పిణ్-అజ్క్- అనే మూల ధాతువులో ఉన్న ధాత్వాద్యచ్చు (ఇ) ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్ర ప్రకారం ఎగా మారింది. ఆ తరువాత మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. ధాతువుకు అనుబంధంగా ఉన్న అజ్క్- లోని కకారం గకారంగా మారింది. దాని మీద ఉకారం చేరింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చింది. అది తరువాత అర్ధానుస్వారంగా మారింది. అప్పుడు పెనఁగు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. పిణ్-అజ్క్->పెణ్-అజ్క్->పెన్-అజ్క్->పెన్-అజ్గ్->పెన్-అజ్గ్ఉ>పెనజ్గు>పెనంగు>పెనఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 435)

తమిళం- పిణజ్కు (ధా.); మలయాళం- పిణయుక (ధా.); కన్నడం- పెణగు, పెణసు, పెణె (ధా.) {DEDR- 4160: P. NO. 368}

పెరుఁగు ధాతువు శ. ర. లో వర్ధిల్లు, ఎదుగు అనే అర్థాల్లో క్రియగాను, దధి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పెరుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పెరుగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి. పెరుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో పేర్-, పెర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పెర్- అనే మూల ధాతు రూపానికి అనుబంధంగా -ఉగు చేరి పెరుగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. పెర్->పెర్-ఉ->పెర్-ఉగ్->పెర్-ఉగ్ఉ>పెరుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 436)

తమిళం- పెరుక్కు (ధా.); మలయాళం- పెరుకుక, పెరుక్కుక (ధా.); కన్నడం- పెర్చు, పెచ్చు, పెాచ్చు, ఎచ్చు (ధా./నా. వా.) {DEDR- 4411: P. NO. 389-90}

పేను ధాతువు శ. ర. లో దారము పేఁడు అనే అర్థంలో క్రియగాను, తలయందు పట్టెడు జంతు విశేషము, యూకము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. ..... పెచ్చు పెరిగి యుండెఁదల పేను తలన్వెసఁ జొచ్చినట్లుగా.'' (కుచే. 2. ఆ. 11.)

పేను- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పేరు ధాతువు శ. ర. లో ఘనీభవించు, సాంద్రమగు, అతిశయించు అనే అర్థాల్లో క్రియగాను, నామము, కీర్తి, దండ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. పెనఁకువమము నోర్చి కొనుము పేరును బెంపున్.'' (హరి. ఉ. 9. ఆ.)

పేరు- మూల ధాతు రూపం కోసం పేరిమి శబ్దం దగ్గిర చూడండి.

పొంగు ధాతువు శ. ర. లో ఉల్బణమగు, సంతోషించు, గర్వించు, అనే అర్థాల్లో క్రియగాను, ఉల్బణము, సంతోషము, గర్వము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''చ.... బొడవగు వహ్ని కీలములుఁ బొంగునుగా.''(ఆము.1. ఆ.)

పొంగు- మూల ధాతు రూపం కోసం పొంకము శబ్దం దగ్గిర చూడండి.

పొంచు ధాతువు శ. ర. లో ఏదేని నుద్దేశించి మఱుఁగుపడి కనుపెట్టి యుండు అనే అర్థంలో క్రియగాను, ఏదేని నుద్దేశించి మఱుఁగుపడి కనుపెట్టి యుండుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

పొంచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పోర్-, పార్-, పొర్-ఉన్చ్-, పార్-న్చ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొర్-ఉన్చ్- అనే మూల ధాతువులోని రకారం వర్ణసమీకరణం జరిగి లోపించింది. ధాత్వాంతంలో ఉకారం చేరి పొన్చు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి పొంచు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొర్-ఉన్చ్->పొ-న్చ్->పొ-న్చ్ఉ>పొన్చు>పొంచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 441)

తమిళం- పార్ (ధా.); మలయాళం- పార్క్క (ధా.); కన్నడం- పార్ (ధా.) {DEDR- 4091: P. NO. 363}

పొందు శ. ర. లో (కన్ను) వాలు, ప్రాప్తించు, కలయు అనే అర్థాల్లో క్రియగాను, పొందిక, స్నేహము, సంధి, ప్రాప్తి, అభేదము, ఆనుకూల్యము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''తే. ఎట్లు

పుడమి జేనికి నీకును బొందు బెరసె.'' (అచ్చ. సుం. కాం.)

పొందు- మూల ధాతు రూపం కోసం పొంతము శబ్దం దగ్గిర చూడండి.

పొక్కు ధాతువు శ. ర. లో దు:ఖించు, బొబ్బలేచు, ఉలుకు అనే అర్థాల్లో క్రియగాను, దు:ఖము, బొబ్బ, ఎండిలేచిన పెల్ల, జనశ్రుతి విశేషము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఆ. కడుపున పొక్కు మాన్పి కావయ్య.''

పొక్కు- మూల ధాతు రూపం కోసం పొక్కిడి శబ్దం దగ్గిర చూడండి.

పొగడు ధాతువు శ. ర. లో స్తుతించు అనే అర్థంలో క్రియగాను, స్తుతి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''త్రిజగంబులం బొగడు పొంపిరివోప సహస్ర వర్షముల్.'' (ని. 3. 65.)

పొగడు- మూల ధాతు రూపం కోసం పొగడిక శబ్దం దగ్గిర చూడండి.

పొడుగు ధాతువు శ. ర. లో ఉన్నతమగు, వర్ధిల్లు అనే అర్థాల్లో క్రియగాను, మీఁదు, ఉన్నతి, ఎత్తు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. తల పొడుగు ధనము పోసిన వెలయాలికి నిజము లేదు.'' (సు. శ. 55.)

పొడుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పొదుగు ధాతువు శ. ర. లో క్రమ్ము, (రత్నములులోనగువాని) చెక్కు, కప్పు, పక్షులు గ్రుడ్లను ఱెక్కలతో కప్పు అనే అర్థాల్లో క్రియగాను, పొత్తిగుడ్డ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క. మెత్తగాఁబొదు గలరించి కుమారు నునిచి రాదాదులటన్.'' (ద్వా. 3. ఆ. 51.)

పొదుగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పొత్-, పొత్-అయ్-, పొత్-ఉఱ్క్-, పొత్-ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొత్- అనే మూల ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -ఉగు అనుబంధంగా చేరి పొదుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొత్->పొద్->పొద్-ఉ->పొద్-ఉగ్-> పొద్-ఉగ్ఉ>పొదుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 440)

తమిళం- పొతుక్కు (ధా.); మలయాళం- పొతియుక, పొత్తుక (ధా.); కన్నడం- పొదుఱ్కు, పుదుగు, హొదుగు (ధా.) {DEDR- 4509: P.NO. 350}

పొనరు ధాతువు శ. ర. లో ఆగు, పొసఁగు అర్థాల్లో క్రియగాను, పొందిక, ఇంపు (ఒనరుకు మొదటి రూపం) అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

పొనరు ధాతువుకు మూలద్రావిడ భాషలో పుణ్-అర్ అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇది మూల దక్షిణ ద్రావిడ భాషలో పొణ్-అర్ అనే విధంగా మారింది. పొణ్-అర్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి పొనరు ధాతువు తెలుగులో ఏర్పడింది.పొణ్-అర్->పొన్-అర్->పొన్-అర్ఉ>పొనరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 440-41)

తమిళం- పుణర్ (ధా.); మలయాళం- పుణరుక (ధా.); కన్నడం- పొణర్ (ధా.)

పొరలు ధాతువు శ. ర. లో పొర్లు, ప్రవర్తిల్లు అనే అర్థాల్లో క్రియగాను, పొరలిక అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఎ. గీ. సారెమోపును బొరలును సదరమైన.'' (ఉ. హరి. 3. ఆ.)

పొరలు- మూల ధాతు రూపం కోసం పొరలిక శబ్దం దగ్గిర చూడండి.

పోరు ధాతువు శ. ర. లో కలహించు, యుద్ధముచేయు అనే అర్థాల్లో క్రియగాను, కలహము, యుద్ధము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. పోరను మృత సంజీవని కారణమున నిహతులయ్యుఁగారసురవరుల్.'' (భార. ఆది. 3. 103.)

పోరు- మూల ధాతు రూపం కోసం పోరితము శబ్దం దగ్గిర చూడండి.

పోలు ధాతువు శ. ర. లో ఒప్పు, యుక్తమగు, శక్యమగు, సరిపోలు అనే అర్థాల్లో క్రియగాను, ఒప్పు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క. ..... పోలికల పోలయ్యెఁదరులఁ బొందు తరఁగలన్.'' (హరి. పూ. 7. ఆ.)

పోలు- మూల ధాతు రూపం కోసం పోలిక శబ్దం దగ్గిర చూడండి.

ప్రబ్బు ధాతువు శ. ర. లో వ్యాపించు, వర్తిల్లు, అతిశయించు, వర్ధిల్లు, నిందించు, కలయు అనే అర్థాల్లో క్రియగాను, నింద అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. .... పంకజ సూతిపై నెఱయఁ బ్రబ్బిడి వేగమగ్నిఁ జొచ్చెదన్.'' (కాశీ. 5. ఆ.)

ప్రబ్బు ధాతువుకు మూలద్రావిడ భాషలో పట్-బ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం ప'కి విధింపబడింది. అనుబంధంగా ఉన్న బకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి ప్రబ్బు ధాతువు తెలుగులో ఏర్పడింది. పట్-బ్->పర్-బ్->పర్-బ్బ్->పర్-బ్బ్ఉ>ప్రబ్బు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 444)

తమిళం- పరంపు (ధా.); కన్నడం- పర్వు, పర్చు, హబ్బు (ధా.) {DEDR- 3949: P. NO. 351-52}

ప్రాఁకు ధాతువు శ. ర. లో ఎక్కు, ఱొమ్ముతో జరగు అనే అర్థాల్లో క్రియగాను, తీఁగ యల్లుటకు సమీపమున నిడుకొయ్య లోనగునది, ఉపఘ్నము, మాలిన్యము, పాఁచి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. కన్నీరు జడిగొని క్రమ్మఁ బ్రాఁకెక్కిన కమ్ర కపోల భాగములు గలిగి.'' (భార. అర. 7. ఆ.)

ప్రాఁకు ధాతువుకు మూలద్రావిడ భాషలో పర్-అఙ్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి రకారం ప'కి విధింపబడింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. తరువాత ధాత్వాంతంలో ఉకారం చేరి ప్రాఙ్కు అనేరూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ప్రాంకు అని అయింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి ప్రాఁకు ధాతువు తెలుగులో ఏర్పడింది. పర్-అఙ్క్->పర్-అఙ్క్ఉ>పార్-అఙ్క్ఉ>ప్రాఙ్కు>ప్రాంకు>ప్రాఁకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 444)

తమిళం- పర (ధా.);మలయాళం-పరత్తుక(ధా.);కన్నడం- పరెపు (ధా./నా. వా.) {DEDR- 3949: P. NO. 351-52}

బడలు ధాతువు శ. ర. లో శ్రమపడు అనే అర్థంలో క్రియగాను, శ్రమము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

బడలు- మూల ధాతు రూపం కోసం బడలిక శబ్దం దగ్గిర చూడండి.

బిఱ్ఱు ధాతువు శ. ర. లో బిరుసగు అనే అర్థంలో క్రియగాను, తడిక బిగువుగా నిలుచుటకై దారముగట్టి ఈడ్చి ఆనించెడు కొయ్య, ఉద్ధతి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఆ. తడికె బిఱ్ఱు పెట్ట తలుపుతో సరియౌనె.....'' (వేమ. 2. భా. 418.)

బిఱ్ఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని వకారం బకారంగా మారింది. దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారి ద్విత్వమయింది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం మూల ధాతువులోని అచ్చు ఎ ఇగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి బిఱ్ఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. వెత్->బెత్->బెఱ్->బిఱ్->బిఱ్-ఱ్->బి-ఱ్-ఱ్ఉ>బిఱ్ఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 447)

తమిళం- వెఱి (ధా.); కన్నడం- బిఱు (ధా.), బిఱస, బిఱుసు, బిఱిసు, బిఱుసు (నా. వా.) {DEDR-5439: P. NO. 494}

బెగడు ధాతువు శ. ర. లో భయపడు అనే అర్థంలో క్రియగాను, భయము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. బెగడంతకంతకు మిగిలిన నింతికిఁ బదముల నట.....'' (భార. విరా. 2. ఆ. 101.)

బెగడు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

బెడఁగు ధాతువు శ. ర. లో అందగించు అనే అర్థంలో క్రియగాను, అందము, విలాసము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఆ. .....వీరుండు హంసల నడ బెడంగుఁజూచి నగుచు.'' (భార. ఆర. 2. ఆ. 12.)

బెడగు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని వకారం బకారంగా మారింది. టకారంగా డకారంగా మారింది. దానికి -అగు అనుబంధంగా చేరి బెడగు

ధాతువు తెలుగులో ఏర్పడింది. వెట్->బెట్->బెడ్->బెడ్-అ->బెడ్-అగ్->బెడ్-అగ్ఉ>బెడగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 448)

తమిళం- విటజ్కు (ధా.), విటజ్కన్ (నా. వా.); మలయాళం- వెటిప్పు (ధా.); కన్నడం- బెడజ్గు, బెడగు (ధా.) {DEDR- 5472: P. NO. 497}

బెదరు ధాతువు శ. ర. లో భయపడు అనే అర్థంలో క్రియగాను, భయము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

బెదరు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో వెత్-అఱ్-/ఇర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని వకారం బకారంగా మారింది. తకారం దకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి బెదఱు రూపం ఏర్పడింది. బెదఱు శకటరేఫ సాధురేఫగా మారి బెదరు ధాతువు తెలుగులో ఏర్పడింది. వెత్-అఱ్->వెద్-అఱ్->బెద్-అఱ్ఉ>బెదఱు>బెదరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 448)

తమిళం- వితఱు (ధా./నా. వా.); కన్నడం- బెదఱ్, బెదఱు (ధా./నా. వా.)

బెళఁకు ధాతువు శ. ర. లో చలించు, ఒరయు అనే అర్థాల్లో క్రియగాను, చలనము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. ..... పిడికెడు నడుము తా బెళఁకుఁజూప." (అని. 5. ఆ.)

బెళకు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని వకారం బకారంగా మారింది. దానికి -అకు అనుబంధంగా చేరి బెళకు ధాతువు తెలుగులో ఏర్పడింది. వెళ్->బెళ్->బెళ్-అ->బెళ్-అక్->బెళ్-అక్ఉ>బెళకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 449)

కన్నడం- బెళగు (ధా.)

బెళుకు ధాతువు శ. ర. లో తళతళమని ప్రకాశించు అనే అర్థంలో క్రియగాను, తళతళమను ప్రకాశము అనే అర్థలో నా. వా. గా కనిపిస్తోంది. "చ. బెళుకులు చిమ్ము చుంగలికి బిత్తరి చూపు ....." (కళా. 1. ఆ.)

బెళుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

బొంకు ధాతువు శ. ర. లో అసత్యమాడు అనే అర్థంలో క్రియగాను, అసత్యవచనము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ఆ. జల్లి బురుడ బొంకు పొల్లు దబ్బఱ హుళక్కి నానసత్య మభవ." (ఆం. భా. ప్ర. 119.)

బొంకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పొయ్-జ్క్-, పొయ్-క్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొయ్-జ్క్- అనే మూల ధాతువులోని యకారం లోపించింది. పకారం బకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి బొజ్కు అనే రూపం ఏర్పడింది. ఆ తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి బొంకు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొయ్-జ్క్->పొ-జ్క్->పొ-జ్క్ఉ> బొ-జ్క్ ఉ>బొజ్కు>బొంకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 449)

తమిళం- పొయ్ (ధా./నా. వా.); మలయాళం- పొయ్ (ధా.); కన్నడం- పుసి (ధా./నా. వా.) {DEDR-4531:
P. NO. 400}

బొక్కు ధాతువు శ. ర. లో ఏదేని నోరు నిండ వేసికొని తిను అనే అర్థంలో క్రియగాను, నిండిన నోరు, బొక్క అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

బొక్కు- మూల ధాతు రూపం కోసం బొక్కసము శబ్దం దగ్గిర చూడండి.

బొల్లు ధాతువు శ. ర. లో అసత్యమాడు అనే అర్థంలో క్రియగాను, అసత్యము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

బొల్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పకారం బకారంగా మారింది. మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారి ద్విత్వమయింది. దాని

మీద ఉకారం చేరి బొల్లు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొళ్->బొళ్->బొల్->బొల్-ల్->బొల్-ల్ఉ>బొల్లు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 449)

తమిళం- పొళ్లల్ (నా. వా.); మలయాళం- పొళ్లు (ధా.); కన్నడం- పొళ్లు (ధా.)

బ్రతుకు ధాతువు శ. ర. లో జీవించు అనే అర్థంలో క్రియగాను, జీవనము, స్థితి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. ..... నీ బ్రతుకు బయల్గాను నాలీ పయ్యర కుఱ్ఱా.'' (నీలా. 3. ఆ)

బ్రతుకు- మూల ధాతు రూపం కోసం బ్రదిమి శబ్దం దగ్గిర చూడండి.

మక్కు ధాతువు శ. ర. లో కాంతిహీనమగు, నవయు, చచ్చు, గీఱు అనే అర్థాల్లో క్రియగాను, మాలిన్యము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. ధూళి మక్కెక్కి మగళుల తిప్పలు రేఁగున వడువున గాలినాడెడు వెఱకల.'' (ఆము. 6. ఆ.)

మక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో మళ్-, మణ్-, మట్-క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మట్క్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం ఈ ధాతువులో సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం మ'కి విధింపబడింది. ధాతువులోని ककారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి మ్రక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఆ తరువాత రకారం లోపించి మక్కు అనే విధంగా మార్పు చెందింది. మట్-క్-->మర్-క్->మర్-క్క్->మర్-క్క్ఉ>మ్రక్కు>మక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 450)

తమిళం- మక్కు (ధా./నా. వా.)

మగుచు ధాతువు తె. వ్యు. కో. లో క్రమ్మరు, తిరుగు, పోవు, తొలఁగు, బాగుపడు మొదలైన అర్థాల్లో క్రియగాను, తిరగటం, నివృత్తి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మగుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మచ్చు ధాతువు తె. అ. ని. లో ఆకర్షించు అనే అర్థంలో క్రియగాను, మీదికట్టడం, మిద్దె, డాబా, అటక అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో మర్-చ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని రకారం వర్ణసమీకరణం జరిగి లోపించింది. చకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి మచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. మర్-చ్->మ-చ్->మ-చ్చ్->మ-చ్చ్ఉ>మచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 451)

కన్నడం- మర్చు (ధా./నా. వా.)

మట్టు ధాతువు శ. ర. లో త్రొక్కు అనే అర్థంలో క్రియగాను, త్రొక్కుడు, కుదురు, ప్రదేశము, మితి, పర్యంతము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఎ. గీ. .... కాలి మట్టుల నడంచుఁ గటకమును నింకను నంచు.....'' (పా. 1. ఆ.)

మట్టు- మూల ధాతు రూపం కోసం మట్టము శబ్దం దగ్గిర చూడండి.

మఱుంగు ధాతువు శ. ర. లో చాటగు, సంతాపించు అనే అర్థాల్లో క్రియగాను, చాటు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క. విడిపించుకొని మఱుంగున నడచెఁ బ్రతి చరిత్ర.....'' (కళా. 4. ఆ.)

మఱుగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో మత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి మఱుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. మత్->మఱ్->మఱ్-ఉ->మఱ్-ఉగ్->మఱ్-ఉగ్ఉ>మఱుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 454)

తమిళం- మఱుకు (ధా.), మఱి (నా. వా.); మలయాళం- మఱుకుక (ధా.); కన్నడం- మఱుగు, మఱగు (ధా.) {DEDR- 4761: P. NO. 422-23}

మసరు ధాతువు తె. వ్యు. కో. లో పొగరెక్కు, మదించు అనే అర్థాల్లో క్రియగాను, గర్వం, అహంకారం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మసరు ధాతువుకు మూలద్రావిడ భాషలో మచ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం సకారంగా మారింది. దానికి -అరు అనుబంధంగా చేరి మసరు ధాతువు తెలుగులో ఏర్పడింది. మచ్->మస్->మస్-అ->మస్-అర్->మస్-అర్ఉ>మసరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 456)

తమిళం- మతర్ (ధా.), మతమ్ (నా. వా.)

మసలు ధాతువు తె. వ్యు. కో. లో ఆలస్యం చేయు, బాగుచేయు, ప్రవర్తించు అనే అర్థాల్లో క్రియగాను, ఆలస్యం, నివాసం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మసలు- మూల ధాతు రూపం కోసం మసలిక శబ్దం దగ్గిర చూడండి.

మాఁగు ధాతువు శ. ర. లో కమియబండు అనే అర్థంలో క్రియగాను, మాలిన్యము, ముఖమునందలినల్లనిపొడ అనేఅర్థాల్లోనా.వా.గాకనిపిస్తోంది. "సీ.....విలసిల్లుమణులఘృణుల దెసల్ మాఁగు విరియ." (రా. యు. కాం.)

మాఁగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో మాయ్-న్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మాయ్-న్క్- ధాతువులోని యకారం లోపించి మా-న్క్- అనే మరో ధాతువు ఏర్పడింది. మా-న్క్- లోనికకారం గకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి మాన్గు అని అయింది. ఆ తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చింది. అప్పుడు మాన్గు అనే రూపం మాంగు అనే విధంగా మారింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి మాఁగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. మా-న్క్->మా-న్గ్->మా-న్గ్ఉ>మాన్గు>మాంగు>మాఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. ((కృష్ణమూర్తి. 1961: 457)

కన్నడం- మాగు (ధా.)

మాఁటు ధాతువు శ. ర. లో తగుటముగొను అనే అర్థంలో క్రియగాను, తగులము, మాఁతు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మాఁటు ధాతువుకు మూలద్రావిడ భాషలో మాత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని దంతమూలీయ తకారం ఈ ధాతువులో టకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి మాటు ధాతువు తెలుగులో ఏర్పడింది. మాత్->మాట్->మాట్ఉ>మాటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 457)

తమిళం- మాట్టు (ధా.) {DEDR- 4836: P. NO. 430}

మాటు ధాతువు శ. ర. లో మఱుగుపఱచు అనే అర్థంలో క్రియగాను, మఱుగు, తడవ, వేటగాని దాగుడు పల్లము, ఉపశయము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "స. సభగడంగి పల్మాటు పరాభవించితి." (భార. భీష్మ. 3. ఆ. 449.)

మాటు ధాతువుకు మూలద్రావిడ భాషలో మాత్-, మాత్త్-అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని దంతమూలీయ తకారం టకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి మాటు ధాతువు తెలుగులో ఏర్పడింది. మాత్->మాట్->మాట్-ఉ>మాటు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 457)

తమిళం- మాట్టు (క్రి. ధా.)

మాడు ధాతువు తె. అ. ని. లో కాలు, దగ్ధమవు అనే అర్థాల్లో క్రియగాను, మంట ఎక్కువై అడుగంటుకొన్న అన్నం అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

మాడు ధాతువుకు మూలద్రావిడ భాషలో మా-, మాణ్-ట్-, మాట్ట్-, మాట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మాట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి మాడు ధాతువు తెలుగులో ఏర్పడింది. మాట్->మాడ్->మాడ్ఉ>మాడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 457)

తమిళం- మాట్టు (ధా.) {DEDR- 4801: P. NO. 426-27}

మాను ధాతువు శ. ర. లో విడుచు అనే అర్థంలో క్రియగాను, మ్రాను యొక్క రూపాంతరం అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "మ. ..... తరు నమ్రత్వము గానలో ముసలి మానుల్ గావితర్కింపఁగన్." (వసు. 1. ఆ.)

మాను ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మాణ్-, మాళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మాణ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి మాను ధాతువు తెలుగులో ఏర్పడింది. మాణ్->మాన్->మాన్ఉ>మాను అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 457)

తమిళం- మాళ్ (ధా.); కన్నడం- మాణ్, మాణు (ధా.) {DEDR- 4831: P. NO. 429}

మాఱు ధాతువు శ. ర. లో నశించు, మాఱుపడు, వేఱురూపమగు అనే అర్థాల్లో క్రియగాను, ఎదురు, తడవ, రెండవతూరి పెట్టదగిన భోజన పదార్థము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "చ. ఒసపరి జాణఁడొక్కఁడ యుగ్మలి చేరువ మాఱు వెట్టఁగా." (నై. 7. ఆ.)

మాఱు- మూల ధాతు రూపం కోసం మాఱకము శబ్దం దగ్గిర చూడండి.

మాలుగు/మాల్గు ధాతువు శ. ర. లో సోమరితనముఁబొందు అనే అర్థంలో క్రియగాను, సోమరితనము, బెస్తల భుజము మీఁది తడి మడత పొత్తులు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

మాలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మిగులు ధాతువు శ. ర. లో శేషించు, అతిశయించు, మట్టుమీఱు అనే అర్థాల్లో క్రియగాను, శేషము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. ..... చెక్కడులిచి మేడల కిడ్డ మిగులె భూములకు డిగ్గు." (ఆము. 2. ఆ.)

మిగులు ధాతువుకు మూలద్రావిడ భాషలో మియ్-, మీ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూల దక్షిణ ద్రావిడ భాషలో మిక్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మిక్- లోని కకారం గకారంగా మారింది. దానికి -ఉలు అనుబంధంగా చేరి మిగులు ధాతువు తెలుగులో ఏర్పడింది. మిక్->మిగ్-> మిగ్-ఉ->మిగ్-ఉల్->మిగ్-ఉల్ఉ>మిగులు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 459)

తమిళం- మికు (ధా.); మలయాళం- మికుక, మికెక్క (ధా.); కన్నడం- మిక్కు (ధా./నా. వా.) {DEDR-4838:
P. NO. 430-31}

మిడుకు ధాతువు శ. ర. లో బ్రదుకు, త్రుళ్లు, కదలు, సంచరించు, పరితపించు, ఎండు అనే అర్థాల్లో క్రియగాను, జీవము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "మిడుకుమాలఁగనేసి." (ఉ. హరి. 3. ఆ.)

మిడుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మినుకు ధాతువు శ. ర. లో మినుకు మినుక్కుమను అనే అర్థంలో క్రియగాను, మినుకు మినుక్కుమను కాంతి, కిరణము, తాళిబొట్టు, చిన్నబంగారు నాణెము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "చుఱుకు మినుకు ఱేని కొడుకు." (రామా. 6. ఆ.)

మినుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మించు ధాతువు శ. ర. లో అతిశయించు, అతిక్రమించు అనే అర్థాల్లో క్రియగాను, పురుషపాద తర్జన్యాభరణము, మెఱుపు, ప్రకాశము, ఆధిక్యము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. బాల పల్లవములు లీలలు పాలివోవ మించారు కెంగేలి మేలిమియును." (హరి. ఉ. 7. ఆ.)

మించు ధాతువుకు మూలద్రావిడ భాషలో మి-న్చ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువుపై ఉకారం చేరి మిన్చు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి మించు ధాతువు తెలుగులో ఏర్పడింది. మి-న్చ్->మి-న్చ్ఉ>మిన్చు>మించు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 460)

తమిళం- మించు (ధా./నా. వా.); మలయాళం- మించుక (ధా.); కన్నడం- మించు (ధా.)

మీఁటు ధాతువు శ. ర. లో ఎగఁజిమ్ము, పొడుచు, (తేలు) కుట్టు అనే అర్థాల్లో క్రియగాను, ఉద్రేకము, పెంపు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "వ....విదియచందురుని యందంబున నానాటికి మీటు గలిగి పెరుఁగుచు."(య. 2. ఆ.)

మీఁటు- మూల ధాతు రూపం కోసం మీట శబ్దం దగ్గిర చూడండి.

ముక్కు ధాతువు శ. ర. లో చెడు, (ఏదైన కష్టమైన పనిని చేయునపుడు) శ్వాసమును బిగఁబట్టు అనే అర్థాల్లో క్రియగాను, చంచువు, చూచుకము, నాసిక అనే అర్థాల్లో నా. వా. కనిపిస్తోంది.

ముక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో మూఁత్-క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. వర్ణసమీకరణం జరిగి శకటరేఫ లోపించింది. అనుబంధంగా వచ్చిన ఁకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరింది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారి ముక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. మూఁత్-క్->మూఱ్-క్->ముఱ్-క్->ము-క్->ము-క్క్->ము-క్క్ఉ>ముక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 462)

తమిళం- ముక్కు (ధా.); మలయాళం- ముక్కుక, మిక్కుక (ధా.), ముక్కల్, ముక్కమ్ (నా. వా.) కన్నడం- ముక్కిరి, ముక్కరె (ధా) {DEDR- 4896: P. NO. 438}

ముచ్చు ధాతువు తె. వ్యు. కో. లో పోవు, నష్టమగు, ముడుచుకొను, సంకోచపర్చు అనే అర్థాల్లో క్రియగాను, దొంగ, చోరుడు, మనసుదాచి మాటలాడకుండా ఉండేవారు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ముచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో ముచ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి ముచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. ముచ్->ముచ్చ్->ముచ్చ్ఉ>ముచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 462)

తమిళం/మలయాళం/కన్నడం- ముచ్చు (ధా.)

ముట్టు ధాతువు శ. ర. లో తాఁకు, శత్రువును దాఁకు, మర్మము దాఁకు, ముట్టడించు, కడముట్టు అనే అర్థాల్లో క్రియగాను, తాఁకుడు, (ఆడుదాని) రజస్సు, కొఱముట్టు పరికరము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఆ. వాహనములు వానివాని ముట్టులు నొక్క వలనుగా నొనర్చి." (భార. మౌ. 1. ఆ. 133.)

ముట్టు- మూల ధాతు రూపం కోసం ముట్టడము శబ్దం దగ్గిర చూడండి.

మునుగు ధాతువు తె. అ. ని. లో స్నానం చేయు, మగ్నమవు, క్రుంకు, అస్తమించు, అనే అర్థాల్లో క్రియగాను, తలమునిగే వరకు నీళ్లలోకి పోవడం, తలను ముంచడం, స్నానం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మునుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో మూఁళ్-, మూఁణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూఁణ్- అనే ధాతువులోని మూర్ధన్యానునాసికం దంతమూలీయానునాసికంగా మారింది. ధాత్వాదిలోని దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాతువులోని అర్ధానుస్వారం లోపించి దానికి -ఉగు అనుబంధంగా చేరి మునుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. మూఁణ్-> ముఁన్->మున్->మున్-ఉ->మున్-ఉగ్->మున్-ఉగ్ఉ>మునుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 464)

తమిళం- ముఱ్ఱు (ధా.); మలయాళం- ముఱ్ఱుక (ధా.); కన్నడం- ముణుగు, ముణిగు (ధా.)

మూలుగు/మూల్గు ధాతువు శ. ర. లో నొప్పి వలని బాధచే ఒక విధముగా ధ్వనించుస, కూయు అనే అర్థాల్లో క్రియగాను, మూలుగుట, కుంథనము, ప్రసాధని అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మూలుగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో మూళ్- ముళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి మూలుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. మూళ్->మూల్->మూల్-ఉ->మూల్-ఉగ్->మూల్-ఉగ్ఉ>మూలుగు అనే విధంగా దీన్ని రూపసాధన

చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 467)

మలయాళం- మూళుక (ధా.); కన్నడం- ములుకు, ములుగు (ధా.)

మెచ్చు ధాతువు శ. ర. లో శ్లాఘించు, లక్ష్యపెట్టు అనే అర్థాల్లో క్రియగాను, శ్లాఘన, ప్రీతి, బహుమానము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "నా తలఁపు వేగమె చెప్పిన మెచ్చు వెట్టెదన్." (వీర. 2. ఆ.)

మెచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో మెయ్-, మియ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మెయ్- అనే మూల ధాతువులోని యకారం లోపించి ద్విత్వ చకారం వచ్చింది. దాని మీద ఉకారం చేరి మెచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. మెయ్->మె->మె-చ్->మె-చ్చ్->మె-చ్చ్ఉ>మెచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 467)

తమిళం- మెచ్చు (ధా.); కన్నడం- మెచ్చు, మచ్చు (ధా.)

మెట్టు ధాతువు శ. ర. లో త్రొక్కు అనే అర్థంలో క్రియగాను, త్రొక్కుడు, సోపానము, తిప్ప, కొండ మొదలైన అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఏ మెట్టియ్యది మెట్టుగాది దివనంబు." (రా. ఆర. కాం.)

మెట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో మెట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి మెట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. మెట్->మెట్ట్->మెట్ట్ఉ>మెట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 468)

తమిళం-మెట్టు (ధా.); మలయాళం- మేటుక (ధా.);కన్నడం- మెట్టు (ధా./నా. వా.) {DEDR- 5057: P. NO. 457}

మెత్తు ధాతువు శ. ర. లో మన్నులోనగువాని దళముగా పూయు అనే అర్థంలో క్రియగాను, మన్నులోనగు వాని దళముగా పూసిన పూఁత అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "సీ. మూసి ముల్లడిచి గుమ్ముల కొల్చుపై మెత్తు తాడ్వఁడు పస్తైన నుండుఁగాని." (పాండు. 4. ఆ.)

మెత్తు- మూల ధాతు రూపం కోసం మెత్తడము శబ్దం దగ్గిర చూడండి.

మెఱుము ధాతువు శ. ర. లో నాటిన శల్యాదికము ఇటునటు మెదల్చు అనే అర్థంలో క్రియగాను, పిల్లమెఱుము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "చ. మెఱుములు వైచుచున్ నెగసి మేఘములంటుచు." (రా. యు. కాం.)

మెఱుము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మొక్కు ధాతువు శ. ర. లో దండము పెట్టు, ముడుగు అనే అర్థాల్లో క్రియగాను, దండము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

మొక్కు- మూల ధాతు రూపం కోసం మొక్కుడు శబ్దం దగ్గిర చూడండి.

మొగ్గు/మ్రొగ్గు ధాతువు తె. వ్యు . కో. లో వాలు, ఒరగు, నేలకూలు, కిందపడు, చూపునిలుపు అనే అర్థాల్లో క్రియగాను, హెచ్చు, ఆధిక్యం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

మ్రొగ్గు ధాతువుకు మూలద్రావిడ భాషలో మొట్-గ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మొట్-గ్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం మ'కి విధించబడింది. అనుబంధంగా ఉన్న గకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి మ్రొగ్గు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇది ఆధునిక తెలుగులో మొగ్గు గా వ్యవహరించబడుతోంది. మొట్-గ్-> మొర్-గ్->మొర్-గ్గ్->మొర్-గ్గ్ఉ>మ్రొగ్గు>(మొగ్గు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 476)

మొట్టు ధాతువు శ. ర. లో తలమీఁద పిడికిటఁబొడుచు అనే అర్థంలో క్రియగాను, తలమీఁద పిడికిటఁబొడుచుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

మొట్టు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మొత్తు ధాతువు శ. ర. లో కొట్టు, నఱకు అనే అర్థాల్లో క్రియగాను, దెబ్బ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "మ్రుచ్చు కూళ్లకుఁ బోయి మొత్తులఁబడి."

మొత్తు ధాతువుకు మూలద్రావిడ భాషలో మొత్త్-, మోత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మొత్త్- అనే మూల ధాతువుపై ఉకారం చేరి మొత్తు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 472)

తమిళం- మొత్తు (ధా./నా. వా.); మలయాళం- మోతుక (ధా.), మోత (నా. వా.); కన్నడం- మోదు (ధా./నా. వా.) {DEDR- 5117: P. NO. 462-63}

మొఱఁగు ధాతువు శ. ర. లో పొంచు, వంచించు అనే అర్థాల్లో క్రియగాను, వంచన అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. ఇది మించి మొఱంగని యెఱింగి తిరిగి పోవుచు.'' (భాగ. 10. స్కం. పూ.)

మొఱఁగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మొఱుఁగు ధాతువు శ. ర. లో కుక్కకూయు, కూయు అనే అర్థాల్లో క్రియగాను, కుక్కకూత, కూత అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''తే. అనుచు నేరని మొఱుగు లిట్లాడటయును.'' (వి. పు. 6. ఆ.)

మొఱుఁగు మూల ధాతు రూపం కోసం మొఱ శబ్దం దగ్గిర చూడండి.

మ్రొక్కు ధాతువు శ. ర. లో నమస్కరించు అనే అర్థంలో క్రియగాను, నమస్కారము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

మ్రొక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో మొట్-అక్క్-, మొట్-అక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మొట్-అక్క్- అనే మూల ధాతువులో ఉన్న ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో సాధురేఫగా మారింది. ఆ తరువాత వర్ణవ్యత్యయం జరిగి రకారం మ'కి విధింపబడింది. ధాత్వాంతంలో ఉకారం చేరి మ్రొక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. మొట్-అక్క్->మొర్-అక్క్->మొర్-క్క్->మొర్-క్కఉ> మ్రొక్కు>(మొక్కు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 476)

కన్నడం- మొట్టు, మొటుగు (ధా.)

రజ్జు ధాతువు శ. ర. లో ప్రేలు అనే అర్థంలో క్రియగాను, వ్యర్థ భాషణము, ఆత్మస్తుతి, వికత్థము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. ..... సిరి జూదమునఁ గొని రజ్జులేటికి సమయంబరు దెంచెఁదొంటి చందము గలదె.'' (సం.)

రజ్జు ధాతువుకు మూలద్రావిడ భాషలో అర్-జ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి రకారం పదాదికి వచ్చింది. అనుబంధంగా ఉన్న జకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి రజ్జు ధాతువు తెలుగులో ఏర్పడింది. అర్-జ్->ర్అ-జ్->ర్అ-జ్జ్->ర్అ-జ్జ్ఉ>రజ్జు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 477)

కన్నడం- అర్చు (ధా.)

రేఁగు ధాతువు శ. ర. లో ఎగయు, విజృంభించు, ఉద్రేకించు అనే అర్థాల్లో క్రియగాను, బదరి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''తే. ..... రిత్త బుద్ధి నకట రేఁగుఁ బువ్వులు రస మాను నెట్లు బేలవైతిగాక.'' (భార. ఆర. 6.)

రేఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎత్-అఱ్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం శకటరేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి శకటరేఫ ధాత్వాదికి వచ్చింది. శకటరేఫ తరువాత సాధురేఫగా మారింది. అనుబంధంగా వచ్చిన అఱ్క్- లోని కకారం గకారంగా మారి దాని మీద ఉకారం చేరింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి రేంగు అనే రూపం ఏర్పడింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి రేఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎత్-అఱ్క్->ఎఱ్-అఱ్క్->ఎర్-అఱ్క్->ఏర్-అఱ్క్->ఏర్-అఱ్క్-> ర్ఏ-జ్గ్ఉ>రేఙ్గు>రేంగు>రేఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 479)

తమిళం- రేఙ్కు (ధా.); కన్నడం- రేగు (ధా.)

రోఁజు ధాతువు శ. ర. లో నిట్టూర్చు, నిశ్వసించు అనే అర్థాల్లో క్రియగాను, నిశ్వాసము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

రోఁజు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒర్-అన్జ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది.

వర్ణవ్యత్యయం జరిగి రకారం ధాత్వాదికి వచ్చింది. ధాత్వాదిలో ఉన్న హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి రోన్జు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి రోంజు అని అయింది. తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి రోఁజు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఒర్-అన్జ్->ర్ఒ-అన్జ్->ర్ఒ-న్జ్->ర్ఓ-న్జ్->ర్ఓ-న్జ్ఉ>రోన్జు>రోంజు>రోఁజు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 479)

తమిళం- ఉర (ధా.); కన్నడం- ఉర, ఉరు (ధా.) {DEDR- 648: P. No. 62}

అక్కు ధాతువు శ. ర. లో గీఱు అనే అర్థంలో క్రియగాను, గీఱ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. చెక్కుల అక్కులున్ మిగుల మోవిని బంటి నొక్కులన్.'' (రాజ. 2. ఆ.)

అక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో అఱ్-క్-అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి అకారం ధాత్వాదికి వచ్చింది. అనుబంధంగా ఉన్న కకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి అక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. అఱ్-క్->ఱ్అ-క్->ఱ్అ-క్క్->ఱ్అ-క్క్ఉ>అక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 480)

ఱువ్వు ధాతువు శ. ర. లో విసరివైచు అనే అర్థంలో క్రియగాను, రెక్కల గాలి చప్పుడు, కూలుట యందగు ధ్వన్యనుకరణము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''ఉ. ఱువ్వను మ్రోఁతతో నెదురెఱుంగని వీఁక బరాక్ర మించుచో.'' (భో. 3. ఆ.)

ఱువ్వు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఉఱ్-వ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి అకారం ధాత్వాదికి వచ్చింది. అనుబంధంగా ఉన్న వకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి ఱువ్వు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉఱ్-వ్->ఱ్ఉ-వ్->ఱ్ఉ-వ్వ్->ఱ్ఉ-వ్వ్ఉ> ఱువ్వు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 480)

కన్నడం- ఉఱుబు, ఉఱువు, ఉఱ్వు (ధా.)

ఱోలు ధాతువు శ. ర. లో బాధచే నఱచు, విలపించు అనే అర్థాల్లో క్రియగాను, దంచుట రుబ్బుట లోనగువానికి ఉపయోగించెడు సాధనము, ఉలూఖము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

ఱోలు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒఱ్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి అకారం పదాదికి వచ్చింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి ఱోలు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఒఱ్-అల్->ఱ్ఒ-అల్->ఱ్ఓ-అల్-> ఱో-ల్->ఱోల్ఉ>ఱోలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 480)

లాగు ధాతువు శ. ర. లో ఆకర్షించు అనే అర్థంలో క్రియగాను, ఆకర్షణము, విధము, సమ్మతి అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. లాగులు చక్కెర బురులు క్కెఱలు.'' (ప్రబంధ. 112.) ఇక్కడ లాగు భక్ష్య విశేషము అనే అర్థంలో ఉపయోగించబడింది.

లాగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వక్కు ధాతువు శ. ర. లో బక్కటిల్లు, కృశించు అనే అర్థాల్లో క్రియగాను, వక్కు కొంగ, బకము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

వక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో వఱ్-క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణసమీకరణం జరిగి అకారం లోపించింది. కకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి వక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. వఱ్-క్->వ-క్->వ-క్క్->వ-క్క్ఉ>వక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 482)

కన్నడం- బక్క, బక్కట (ధా.)

వండు ధాతువు శ. ర. లో వంటచేయు అనే అర్థంలో క్రియగాను, చెఱువు లోనగువాని యడుగున నుండెడి యొండిన బురద వండ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

వండు- మూల ధాతు రూపం కోసం వంటకము శబ్దం దగ్గిర చూడండి.

వట్టు ధాతువు శ. ర. లో ఇంకు, కృశించు, అనే అర్థాల్లో క్రియగాను, వరుగు, ఎండిన పక్కు,

దూలములోనగు వానికి బలముకయి వేసెడు కట్ట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

వట్టు- మూల ధాతు రూపం కోసం వట్టము శబ్దం దగ్గిర చూడండి.

వడఁకు ధాతువు శ. ర. లో కంపించు అనే అర్థంలో క్రియగాను, కంపము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "అంకురముల్ సుపెరదంబులంఘ్రుల వడంకుల్ దీఱె." (పా. 5. ఆ.)

వడఁకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో వట్-, వళ్-, వణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -అకు అనుబంధంగా చేరి వడకు ధాతువు తెలుగులో ఏర్పడింది. వట్->వడ్->వడ్-అ->వడ్-అక్-> వడ్-అక్ఉ>వడకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 484)

తమిళం- వళై (ధా.) ; కన్నడం- బళ్కు, బళకు, బణకు (ధా.)

వదరు ధాతువు శ. ర. లో అడరు, ఉపయోగములేని మాటలు ఊరక మాటాడు, ప్రేలు అనే అర్థాల్లో క్రియగాను, చేఁతిసొర, సొరకాయ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "ఆ ..... వదరు పుట్టె నెట్టి వరమొనయనుచు." (భార. ఆర. 3. ఆ. 54.)

వదరు- మూల ధాతు రూపం కోసం వదర శబ్దం దగ్గిర చూడండి.

వదలు ధాతువు శ. ర. లో ఊడు, వీడు, విడుచు అనే అర్థాల్లో క్రియగాను, విడుపు అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ఉ. ..... మూర్ఛకున్ లోనయి చాప ముష్టి వదలుంగను మూఁతయుఁగల్గు నట్లుగన్." (రా. యు. కాం.)

వదలు ధాతువుకు మూలద్రావిడ భాషలో వచ్-, వత్-, ఒచ్-, ఒత్-, వట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వత్- అనే మూల ధాతువులోని తకారం దకారంగా మారింది. దానికి -అలు అనుబంధంగా చేరి వదలు ధాతువు తెలుగులో ఏర్పడింది. వత్->వద్->వద్-అ->వద్-అల్->వద్-అల్ఉ>వదలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 485)

కన్నడం- బటల్ (ధా.)

వనరు ధాతువు తె. అ. ని. లో చింతించు, దీనమైన మాటలు పలుకు, ఏడ్చు, ఒప్పు, ఉండు అనే అర్థాల్లో క్రియగాను, చింత, వీలు, అవకాశం, సౌకర్యం అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

వనరు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఊళ్-, ఉళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఉళ్- ధాతువులోని ఉ>ఒ గా మారింది. ఆ తరువాత మూర్ధన్య ళకారానికి మూర్ధన్య ణకారం వచ్చింది. పిమ్మట మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. ధాత్వాదిలో ఉన్న ఒ ఉచ్చారణ విధేయంగా మార్పు చెందగా వకారం వచ్చింది. దానికి -అరు అను బంధంగా చేరి వనరు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉళ్->ఒళ్->ఒణ్->ఒన్->వన్->వన్-అ->వన్-అర్->వన్-అర్ఉ>వనరు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 485)

తమిళం-ఉణఙ్కు(ధా.); మలయాళం-ఉణఙ్కుక (ధా.); కన్నడం-ఒణగు(ధా./నా. వా.){DEDR-601: P. NO. 59}

వాఁగు ధాతువు శ. ర. లో వదరు, మ్రోఁగు అనే అర్థాల్లో క్రియగాను, సెలయేఱు, సైన్యము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "చ. వనములయందుఁ గ్రుమ్మరుచు వాఁగుల వ్రంతల నీరు ద్రావి." (రా. యు. కాం.)

వాఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో వాయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని యకారం లోపించి -గు అనుబంధంగా చేరి వాఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. వాయ్->వాగ్->వాగ్ఉ> వాఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 487)

తమిళం- వాఙ్కు (ధా./నా. వా.); కన్నడం- బయ్, బయ్యు(ధా.), బాఙ్కు (నా. వా.){DEDR- 5337: P. NO. 483}

విఱు ధాతువు శ. ర. లో వ్యాపించు అనే అర్థంలో క్రియగాను, తన్నుకొనుటయందగు

ధ్వన్యనుకరణము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. ..... క్రిందఁబడిన రాహత్తులుఁగూలి విజ్జున దన్నుకొనెడి హరులు.'' (జై. 5. ఆ.)

విజ్జు ధాతువుకు మూలద్రావిడ భాషలో విర్-జ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని రకారం వర్ణసమీకరణం జరిగి లోపించింది. అనుబంధంగా ఉన్న జకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి విజ్జు ధాతువు తెలుగులో ఏర్పడింది. విర్-జ్->వి-జ్->వి-జ్జ్->వి-జ్జ్ఉ>విజ్జు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 490)

విత్తు ధాతువు శ. ర. లో (విత్తనములు) చల్లు అనే అర్థంలో క్రియగాను, విత్తనము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

విత్తు- మూల ధాతు రూపం కోసం విత్తనము శబ్దం దగ్గిర చూడండి.

వినుధాతువు శ. ర. లో ఆకర్ణించు అనే అర్థంలో క్రియగాను, ఆకాశము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''వినుపుష్పవృష్టి గురిసెన్.'' (మార్క. 2. ఆ.)

వినుమూల ధాతు రూపం కోసం వినికి శబ్దం దగ్గిర చూడండి.

విఱుగు ధాతువు శ. ర. లో తునియు, ఓడు, పాకము చెడు అనే అర్థాల్లో క్రియగాను, తునియుట అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''క.. నెఱుఁగని నా నిష్ఠురతకు నేడు విఱుగులన్ విఱిగెనొకొ ప్రియుని చిత్తము....'' (ప్రభా. 5. ఆ.)

విఱుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

విసరు ధాతువు శ. ర. లో బయలుపడు, వీచు, ఆడించు, వేయు అనే అర్థాల్లో క్రియగాను, ఆడించుట, వీచుట, వేయుట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. తలిరాకు పిరంగి విసరు తాఁకెననంగన్.'' (అని. 3. ఆ.)

విసరు ధాతువుకు మూలద్రావిడ భాషలో విచ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం సకారంగా మారింది. దానికి -అరు/ఉరు అనుబంధంగా చేరి విసరు/విసురు ధాతువు తెలుగులో ఏర్పడింది. విచ్->విస్->విస్-అ-> విస్-అర్->విస్-అర్ఉ>విసరు(విసురు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 492)

తమిళం- విచిఱు (ధా.); మలయాళం- విసరుక (ధా.); కన్నడం- బిసుడు, బిసుర్ (ధా.)

విసుగు ధాతువు శ. ర. లో నిర్వేదించు అనే అర్థంలో క్రియగాను, నిర్వేదము అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది.

విసుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో విచ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం సకారంగా మారింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి విసుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. విచ్->విస్->విస్-ఉ->విస్-ఉగ్->విస్-ఉగ్ఉ>విసుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 492)

తమిళం- విచుక్కు (ధా.); మలయాళం- విచక్క (ధా.) {DEDR- 5386: P. NO. 488}

వీడు ధాతువు శ. ర. లో వదలు, విశదమగు, కొనసాగు, వర్ధిల్లు అనే అర్థాల్లో క్రియగాను, పట్టణము, కట్నము, దండు, శిబిరము, పథికజనసమూహము, దొమ్మరవాండ్ర సమూహము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''క. నడపించి పంచ వటమున విసియించెను వీడు.'' (భార. మౌ. 1. ఆ. 180.)

వీడు ధాతువుకు మూలద్రావిడ భాషలో వీట్-, విట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వీట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి వీడు ధాతువు తెలుగులో ఏర్పడింది. వీట్->వీడ్->వీడ్ఉ>వీడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 493)

తమిళం- వీటు (ధా.); కన్నడం- బీడు (ధా.) {DEDR- 5452: P. NO. 496}

వెక్కు ధాతువు శ. ర. లో వెక్కిలి విడుచు, ఏడ్చునపుడు వెక్కిలి ధ్వని వలె ధ్వనించు అనే అర్థాల్లో క్రియగాను, వెక్కిలి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''వివశత నొంది మేను నిడు వెండ్రుక వెట్టఁగ వెక్కు మీఱి.'' (హరి.ఉ. 8. ఆ.)

వెక్కు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వెచ్చు ధాతువు శ. ర. లో కాఁగు అనే అర్థంలో క్రియగాను, వేఁడిమి అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. "ఆకటి చిచ్చు వెచ్చునన్." (భీ. 2. ఆ.)

వెచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెయ్-, వెచ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వెచ్- అనే మూల ధాతువులోని చకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి వెచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. వెచ్->వెచ్-చ్->వెచ్-చ్ఉ>వెచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 494)

తమిళం- వెచ్చణల్ (ధా.), వెచ్చ (నా. వా.) ; కన్నడం- బెచ్చనె (ధా.)

వెలుఁగు ధాతువు శ. ర. లో ప్రకాశించు, జ్వలించు అనే అర్థాల్లో క్రియగాను, ప్రకాశము, కిరణము, ఎండ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "మ. తళుకుం బ్రొద్దు వెలుంగు క్రొంబసిఁడి నిద్దాచోపుడుం గట్టియన్. (చంద్రా.1. ఆ.)

వెలుఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెళ్-, విళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వెళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి వెలుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. వెళ్->వెల్->వెల్-ఉ->వెల్-ఉగ్-> వెల్-ఉగ్ఉ> వెలుఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 495-96)

తమిళం- విళజ్కు, విలక్కు (ధా./నా. వా.); మలయాళం- విళజ్ఞుక, వెళుక్క (ధా.);కన్నడం- బెళగు (ధా.)

వ్రాలు ధాతువు శ. ర. లో పక్షి క్రిందికి దిగు, ఒఱగు, మీఱు, తగ్గు అనే అర్థాల్లో క్రియగాను, అక్షరములు, సంతకము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. "గీ. .....వ్రాసి నాతండు తుదిఁ దన వ్రాలు పెట్ట నమ్మఁగల పత్రమిది యంద్రు నాగరకులు." (విజ్ఞా. 3. కాం. 109.)

వ్రాలు ధాతువుకు మూలద్రావిడ భాషలో వట్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం వ'కి విధింపబడింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి వ్రాలు ధాతువు తెలుగులో ఏర్పడింది. వట్-అల్->వర్-అల్->వార్-అల్->వార్-అల్ఉ>వ్రాలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 498)

తమిళం-వటుక్కు(ధా./నా. వా.); మలయాళం-వటుక్కుక(ధా.), వటుక్కల్ (నా. వా.){DEDR-5298: P. NO. 478}

సడలు ధాతువు శ. ర. లో ఊడు, జాఱు, వదలు, అనే అర్థాల్లో క్రియగాను, ఊడుట, జాఱుట, వదలుట అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

సడలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

సణగు ధాతువు తె. వ్యు. కో. లో అస్పుటంగా ధ్వనిచేయు, గొణుగు అనే అర్థాల్లో క్రియగాను, బాధ, అస్పుట వాక్కు అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

సణగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

సలుపు ధాతువు తె. అ. ని. లో చేయు అనే అర్థంలో క్రియగాను, నొప్పి, బాధ, పోటు, జ్వరం అనే అర్థాల్లో నా.వా. గా కనిపిస్తోంది.

సలుపు ధాతువుకు మూలద్రావిడ భాషలో చళ్-, చెళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చళ్- అనే మూల ధాతువులోని చకారం సకారంగా మారింది. మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఉపు అనుబంధంగా చేరి సలుపు ధాతువు తెలుగులో ఏర్పడింది. చళ్->సళ్->సల్-> సల్-ఉ->సల్-ఉప్->సల్-ఉప్ఉ>సలుపు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 500)

కన్నడం- సళె, సెళె (ధా.)

సాగు ధాతువు శ. ర. లో పోవు, ప్రవర్తిల్లు, యత్నించు, జరగు అనే అర్థాల్లో క్రియగాను, కృషి, వ్యవసాయం అనే అర్థాల్లో నా. వా. కనిపిస్తోంది.

సాగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

సొరుగు ధాతువు శ. ర. లో మూర్ఛిల్లు అనే అర్థంలో క్రియగాను, మూర్ఛ అనే అర్థంలో నా. వా. గా కనిపిస్తోంది. ''వ. పైఁబైఁబెరుఁగు సొరుగునన్ ధరంబడి పొరలి.'' (సా. 3. ఆ.)

సొరుగు మూల ధాతు రూపం కనిపించటం లేదు.

స్రుక్కు ధాతువు శ. ర. లో వెనుదీయు, భయపడు, ముడుఁగు మొదలైన అర్థాల్లో క్రియగాను, చిక్కు, దు:ఖము శోకము అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది. ''సీ. చూర్ణాల కంబుల స్రుక్కు చక్కఁగఁ దీర్చి నలువు .....'' (నై. 7. ఆ.)

స్రుక్కు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో చుర్-జ్క్-, చుర్-క్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చుర్-క్క్- అనే మూల ధాతువులోని చకారం సకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం స'కి విధింపబడింది. ధాత్వాంతంలో ఉకారం చేరి స్రుక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. చుర్-క్క్->సుర్-క్క్-> సుర్-క్క్ఉ>స్రుక్కు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 502)

తమిళం- చురుఙ్కు (ధా.), చురుక్కు (ధా./నా. వా.); మలయాళం- చురుఙ్ఙుక (ధా.), చురుక్కమ్ (నా. వా.);

కన్నడం- సుర్కు, సుక్కు (ధా.), సుర్కు, సుక్కు, సుఙ్కు, సొక్కు (నా. వా.) {DEDR- 2687: P. NO. 233}

హెచ్చు ధాతువు శ. ర. లో అధికమవు, చెలరేగు అనే అర్థాల్లో క్రియగాను, గొప్పతనం, ఎక్కువ అనే అర్థాల్లో నా. వా. గా కనిపిస్తోంది.

హెచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో పెచ్చ్-, పెర్-చ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పెచ్చ్- అనే మూల ధాతువుపై ఉకారం చేరి పెచ్చు ధాతువు ఏర్పడింది. పకారానికి హకారం వచ్చింది. ఇది కన్నడం నుంచి ఎరవు తెచ్చుకొన్న పదం అయి ఉంటుంది. (కృష్ణమూర్తి. 1961: 502)

కన్నడం- హెచ్చు (ధా.)

2. 33. -ఎన

1. ఈర్పెన
2. ఉప్పెన
3. కందెన
4. కుంటెన
5. కుందెన
6. జంకెన (జంకె)
7. డొంకెన
8. దీవెన/దీవన
9. దువ్వెన
10. బొక్కెన
11. వడ్డెన/వడ్డన
12. వీవెన/వీవన

ఈర్చు ధాతువుకు శ. ర. లో (ఈర్పెనతో ఈళ్లను) ఈడ్చు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఎన ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఈర్పెన శబ్దం ఏర్పడింది. ఇక్కడ ప్రౌ. వ్యా. కృ. 3. సూ. ప్రకారం చకారానికికి పకారం వచ్చింది. దీనికి శ. ర. లో ఈళ్ల నీర్చెడు దువ్వెన అనే అర్థం కనిపిస్తోంది. ''గీ. వెలయు లీక్షా వికర్షి

యీర్పెన యనఁగ." (ఆం. భా. 2. 168.)

ఈర్చు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉబ్బు ధాతువుపై -ఎన ప్రత్యయం భావార్థంలో చేరి ఉప్పెన శబ్దం ఏర్పడింది. ఇక్కడ ప్రౌ. వ్యా. కృ. 3. సూ. ప్రకారం బకారానికికి పకారం వచ్చింది. దీనికి శ. ర. లో సముద్రోల్బణము, విజృంభణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. ..... జనుండు వారుప్పెన మోహరజ్జుల సముద్ధతిం గట్టుచు ధర్మ్మమ్రోలఁద." (శివ. ఉ. 2. ఆ.)

ఉబ్బు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఉబ్బకము శబ్దం దగ్గిర చూడండి.

కందు ధాతువుకు శ. ర. లో తపించు, నలుపగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఎన ప్రత్యయం భావార్థంలో చేరి కందెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బండి యిరుసునకుఁ బూసెడి మసి అనే అర్థం కనిపిస్తోంది. "సీ. బండి కందెన తోడఁ బ్రతివచ్చు మైచాయ...." (నైష. 7. ఆ. 93.)

కందు- మూల ధాతు రూపం కోసం కందు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కుంటు ధాతువుకు శ. ర. లో కాలునేలఁజక్కఁగా మోపక నడచు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఎన ప్రత్యయం కర్త్రర్థంలో చేరి కుంటెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తార్చెడువాడు అనే అర్థం కనిపిస్తోంది. "సీ. కుంటెన నిన్నంపె గొర్కినొకఁడు." (రాజ. 2. ఆ.)

కుంటు- మూల ధాతు రూపం కోసం కుంటు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కుందు ధాతువుకు శ. ర. లో క్రుంగు, తగ్గు, దుఃఖించు, కాలుచక్కఁగా నేలనానించక నడచు, శోకించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఎన ప్రత్యయం కర్త్రర్థంలో చేరి కుందెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కుంది, ఓలగుంట, ఒకానొక చెట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ..... వికస్వర రూపము నైన కుందెనన్ బ్రచుర విశేష ధాన్యమిడి....."(భల్లా. 4. ఆ. 3.)

కుందు- మూల ధాతు రూపం కోసం కుందు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

జంకు ధాతువుకు శ. ర. లో భయపడు, సంకోచపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఎన ప్రత్యయం కర్త్రర్థంలో చేరి జంకెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బెదరింపు అనే అర్థం కనిపిస్తోంది. "చ. జంకెన నెఱి చూపు చూచి పలికెంజలితాధర పల్లవాగ్రయై." (పా. 1. ఆ.) దీనికి ఇదే అర్థంలో జంకె అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది.

జంకు- మూల ధాతు రూపం కోసం జంకు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

డొంకు ధాతువుపై -ఎన ప్రత్యయం కర్త్రర్థంలో చేరి డొంకెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వంకర అలుగుల యీటె అనే అర్థం కనిపిస్తోంది. "ఈటెల డొంకెన లంగటార్లబల్ కత్తుల నత్తలంబులును." (కళా. 8. ఆ.)

డొంకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం డొంక శబ్దం దగ్గిర చూడండి.

దీవించు ధాతువుకు శ. ర. లో ఆశీర్వదించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఎన ప్రత్యయం భావార్థంలో చేరి దీవెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆశీర్వాదము అనే అర్థం కనిపిస్తోంది. దీనికి దీవన అనే మరో రూపం కూడా కనిపిస్తోంది. "క. ..... బ్రాహ్మణుల దీవన లెసఁగఁగు ధర్మసుతుఁడు వాసవలీలన్." (భార. ఆర. 3. ఆ. 123.)

దువ్వు ధాతువుకు శ. ర. లో (దువ్వెనతో తల) చిక్కుదీయు, నిమురు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఎన ప్రత్యయం కర్త్రర్థంలో చేరి దువ్వెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దువ్వుటకు ఉపయుక్తమైన సాధనము, కంకతిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... కుంతలము దీర్పఁగగొను దంతపు దువ్వెన యనఁగ ధవళిమ దోఁచెన్." (స్వా. 3. ఆ. 2.)

దువ్వు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం దువ్వు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

బొక్కు ధాతువుకు శ. ర. లో ఏదేని నోరు నిండా వేసికొనితిను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఎన ప్రత్యయం కర్త్రర్థంలో చేరి బొక్కెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గుఱ్ఱమునకు ఉలువలు పెట్టెడు తోలు సంచి, నీళ్లెత్తి పోసెడు తోలు సంచి, నీళ్లు చేదెడి ఇనుప పాత్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ..... చేఁద బొక్కెన యనంగఁ దద్భేద మొప్పుచుండు." (ఆం. భా. 2. 200.)

బొక్క- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం బొక్కసము శబ్దం దగ్గిర చూడండి.

వడ్డించు ధాతువుకు శ. ర. లో భోజ్యపదార్థము పళ్లెమునందుంచు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ఎన ప్రత్యయం భావార్థంలో చేరి వడ్డెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వడ్డించుట అనే అర్థం కనిపిస్తోంది. దీనికి వడ్డన అనే మరో రూపం కూడా కనిపిస్తోంది. "సీ. అన్నాది వ్యాసమలరు వడ్డనయన....." (ఆం. భా. 2. 260.)

వీచు ధాతువుపై -ఎన ప్రత్యయం కరణార్థంలో చేరి వీవెన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విసనకర్ర అనే అర్థం కనిపిస్తోంది. దీనికి వీవన అనే మరో రూపం కూడా కనిపిస్తోంది. "సీ. ..... గద్దియల్ సవరించి వలినాలి గాడ్పు వీవనలు వైచి....." (అచ్చ. రా. అయో. 104.)

వీచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వీవలి శబ్దం దగ్గిర చూడండి.

2. 34. -ఎస/ము

1. అబ్బెసము

అబ్బు ధాతువుకు శ. ర. లో దొరకు, ప్రాప్తించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ఎస ప్రత్యయం భావార్థంలో చేరి బా. వ్యా. తత్సమ. 39. సూత్రం ప్రకారం -ము వర్ణకం వచ్చి అబ్బెసము శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అలవాటు, అభ్యాసము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అబ్బు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 35. -క

1. అలుక/అల్క
2. ఆఁక
3. ఎఱుక
4. కడఁక
5. కలఁక
6. కాఁక
7. కానుక
8. కినుక/కిన్క
9. కూఁక
10. తునుక
11. నడక
12. నలఁక
13. నూక
14. పుట్టుక
15. పోక
16. మడఁక
17. మలఁక
18. ముదుక
19. మునుక/మున్క
20. మూఁక
21. మొలక
22. రాక
23. వంక
24. వాడుక
25. వీఁక
26. వేడుక
27. వ్రక్క

అలుగు ధాతువుకు శ. ర. లో కోపము చేయు, ద్రోహము తలఁచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి అలుక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. ఇది అల్క అనే సంయుక్త రూపంతో కూడా కనిపిస్తోంది. దీనికి శ. ర. లో కోపము, ద్రోహచింత అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆటుసేయ ద్విజాన్యు డల్కకొ." (ఆము. 4. ఆ.)

అలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఆఁగు ధాతువుకు శ. ర. లో అణఁగు, అడ్డగించు, నిషేధించు, మోచు, కాపాడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి ఆఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో అడ్డగింత, చెర, నిషేధం అనే అర్థాలు

కనిపిస్తున్నాయి. "సీ. కికురించిరిచ్చి పుచ్చికొను చోటుల వారలాఁకకు లోనుగా కప్పు ద్రోచి." (స్వా. 3. ఆ.)

ఆఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఆ-. ఆన్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఆన్- ధాతువుకు -గు అనుబంధంగా చేరి ఆన్గు ధాతువు తెలుగులో ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణా ను స్వారం వచ్చి ఆంగు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి ఆఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 288)

తమిళం- ఆప్పు (ధా.); మలయాళం- ఆప్పు (ధా.), ఆప్పమ్ (నా. వా.); కన్నడం- ఆపు (ధా.) {DEDR- 340: P. NO. 32}

ఎఱుగు ధాతువుకు శ. ర. లో తెలియు అనే అర్థం కనిపిస్తోంది. శ. ర. లో ఎఱుఁగు అని అర్ధానుస్వారంతో కనిపిస్తోంది. దీనిపై -క ప్రత్యయం చేరి ఎఱుక శబ్దం ఏర్పడింది. -క ప్రత్యయం భావార్థంలోనూ, కర్త్రర్థంలోనూ వస్తుంది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం తెలివి, పరిచయం, సోదె, గుఱుతు, జోస్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క.చదివిన యెఱుకలకు సరియె చదువని యెఱుకల్." (లక్ష్మీ. 4. ఆ.)

ఎఱుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో చేత్-, చాత్-, అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఈ రెండు ధాతువులు మూలదక్షిణ ద్రావిడ భాషలో ఏత్-, ఆత్- అనే ధాతువులుగా మారినాయి. ఏత్- అనే మూలధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారి దానికి -ఉగు అనుబంధంగా చేరి ఎఱుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఏత్->ఏఱ్->ఎఱ్->ఎఱ్-ఉ->ఎఱ్-ఉగ్->ఎఱ్-ఉగ్ఉ>ఎఱుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 309)

తమిళం- ఆఱి (ధా./నా. వా.); మలయాళం- అఱియుక (ధా.); కన్నడం- అఱి (ధా./నా. వా.) {DEDR- 314: P. NO. 29}

కడఁగు ధాతువుకు శ. ర. లో యత్నించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి కడఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో యత్నము అనే అర్థం కనిపిస్తోంది. "ఉ. దానినంటం దఱిమెన్ వరాహము కడంక నదర్శితమయ్యె నయ్యెడన్." (విక్ర. 3. ఆ.)

కడఁగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కలఁగు ధాతువుపై -క ప్రత్యయం భావార్థంలో చేరి కలఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో కలుగుట, కంటితెవులు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. అద టేది కలఁక నీ రాని తమ్ములు ఘనకాల మహిమ చేత నోలిఁ బొలియ." (రాఘవ. 3. 126.)

కలఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కలవరము శబ్దం దగ్గిర చూడండి.

కాఁగు ధాతువుకు శ. ర. లో తపించు, కోపపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి కాఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో జ్వరము, తాపము, తపము, కోపము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. మధ్యమ గుణాశ్రయమై నెఱకాఁక నెన్ని జన్మాంతరముల్ వహించియు." (వసు. 2. ఆ.)

కాఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కాఁగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కను ధాతువుపై -క ప్రత్యయం కర్మార్థంలో చేరి కానుక శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కానిక అనే అర్థం కనిపిస్తోంది. "క. ....., ప్రకరంబులు మొదలగు కానుకలందు కొనన్, సుయోధనుని నియమించెన్." (భాగ. 10. స్కం. ఉ.)

కను- మూలధాతు రూపం మరియు అర్థం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

కినియు ధాతువుకు శ. ర. లో కోపించు, సమీపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి కినుక శబ్దం ఏర్పడింది. 'కినియు ముదియు కుత్వంబగు' అనటం చేత కినుక

అనే రూపం ఏర్పడింది. ధాతువులోని -యు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో అలుక, కోపము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు విల్లు వ్రేల్మిడిం దునిమి....." (భార. విరా. 5. ఆ. 177.)

కినియు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కిన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -ఇయు అనుబంధంగా చేరి కినియు ధాతువు తెలుగులో ఏర్పడింది. కిన్->కిన్-ఇ->కిన్-ఇయ్-> కిన్-ఇయ్ఉ>కినియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 330)

తమిళం- చినవు (ధా.); మలయాళం- చినమ్ (నా. వా.); కన్నడం- కినిసు (ధా./నా. వా.) తమిళ మలయాళాల్లో తాలవ్యీకరణం జరిగిన రూపాలు కనిపిస్తుండగా తెలుగులో తాలవ్యీకరణం జరగని రూపం కనిపిస్తోంది. తాలవ్యీకరణం జరిగి ఆగిపోయిన తరువాత ఈ పదాలు కన్నడం నుంచి ఎరవు తెచ్చుకున్న పదాలయి ఉంటాయని భాషాశాస్త్రవేత్తల అభిప్రాయం.

కూయు ధాతువుపై -క ప్రత్యయం భావార్థంలో చేరి కూఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -యు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో అఱపు అనే అర్థం కనిపిస్తోంది. "క..... గూఁకలు వెట్టుచును బయటఁ గువలయ సురుల....." (శేష. 1. ఆ.)

కూయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కూయి(కుయ్యి) శబ్దం దగ్గిర చూడండి.

తునుఁగు ధాతువుకు శ. ర. లో తునుఁగు, ఖండితమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం కర్మార్థంలో చేరి తునుక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో తునియ, ఖండము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. తూల ఖండములట్ల తునుకలై పాథోధరములు రోదోంతరాళమున నెఱసె." (ఉ. రా. 2. 44.)

తునుఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో తుణ్-ణ్క్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. తుణ్-లోని మూర్ధన్యానునాసికం దంతమూలీయానునాసికంగా మారింది. అనుబంధంగా చేరిన -ణ్క్- లోని అనునాసికం పూర్ణానుస్వారంగా మారింది. ధాత్వంతంలోనికకారం గకారంగా మారి దానికి ఉకారం చేరి తునుంగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి తునుఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. తుణ్-ణ్క్->తున్-ణ్క్->తున్-ఉణ్క్>తున్-ఉణ్క్ఉ>తున్-ఉణ్గ్ఉ>తునుంగు>తునుఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 385)

నడచు ధాతువుపై -క ప్రత్యయం భావార్థంలో చేరి నడక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -చు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో గమనము, ప్రవర్తనము అనే అర్థాలు కనిపిస్తునాయి. "క. యనుచితపు నడక నాయువు కొనసాగమి నెందు నీకుఁ గొఱగాదంటిన్." (రామా. 6. 161.)

నడచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నడ శబ్దం దగ్గిర చూడండి.

నలఁగు ధాతువుకు శ. ర. లో నలియగు, పీడితమగు, చెడు, శ్రమపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి నలఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో నలఁకువ అనే అర్థం కనిపిస్తోంది.

నలఁగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నల్-అజ్క్-, నల్-అక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నల్-అజ్క్- ధాతువులోని కకారం గకారంగా మారి దాని మీద ఉకారం చేరి నలజ్గు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి నలంగు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి నలఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. నల్-అజ్క్->నల్-అజ్గ్-> నల్-అజ్గ్ఉ>నలజ్గు>నలంగు>నలఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 411)

తమిళం- నలజ్కు (ధా.); కన్నడం- నలగు, నలుగు (ధా.) {DEDR- 3611: P. NO. 319}

నుగ్గు ధాతువుకు శ. ర. లో నలఁగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -క ప్రత్యయం కర్మార్థంలో చేరి నూక శబ్దం ఏర్పడింది. ధాతువులోని హ్రస్వం దీర్ఘ మైంది. దీనికి శ. ర. లో తండులకణము , శంబూకము

అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. ధాన్య శకలము దనరు నూకలంగ.....'' (ఆం. భా. 2. 239)

నుగ్గు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నుగ్గు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పుట్టు ధాతువుకు శ. ర. లో జన్మించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -క ప్రత్యయం (స్వార్థమున) భావార్థంలో చేరి పుట్టుక శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జన్మము అనే అర్థం కనిపిస్తోంది. ''సీ. ..... కెవ్వాని పుట్టు కామని రేని మెట్ట పంట.'' (ఆము. 1. 19.)

పుట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పుట్టు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పోవు ధాతువుకు శ. ర. లో సమీపము నుండి దూరమున కరుగు, చచ్చు, ఆరంభించు, కడచు, చెడు, కలయు, అగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి పోక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -వు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో గమనము, నడత, ప్రవర్తనము, కపట ప్రవర్తనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''తిరస్కరించినన్ బోకలఁ బోకనే మగిడి పోయెద.'' (వి. పు. 5. ఆ.)

పోవు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పోవడి శబ్దం దగ్గిర చూడండి.

మడగు ధాతువుకు శ. ర. లో వంగు, మరలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి మడఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి మడుపు అనే అర్థం కనిపిస్తోంది. ''ద్వి. రమణ కట్నంబు గిట్నము మాడ మడఁక గమియంగ.....'' (పండితా. పురా. 115.)

మడఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మడి శబ్దం దగ్గిర చూడండి.

మలఁగు ధాతువుకు శ. ర. లో తిరుగు, మరలు, వంకరగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి మలఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో చిక్కు, చుట్టు, మెలిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ద్వి. మటుమాయ విధిపట్టి మలఁకలఁ బెట్టు.'' (హరిశ్చ. 1. భా.)

మలఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో మల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -అగు అనుబంధంగా చేరి మలగు ధాతువు తెలుగులో ఏర్పడింది. మల్->మల్-అ->మల్-అగ్->మల్-అగ్ఉ> మలగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 454-55)

తమిళం- మలర్, మల్లా, మల్లార్ (ధా.); మలయాళం- మలరుక (ధా.); కన్నడం- మలగు, మలఙ్గు (ధా.) {DEDR- 4740: P. NO. 420}

ముదియు ధాతువుపై -క ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ముదుక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో ముదుగు, వృద్ధ, వృద్ధుడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపించబడింది. ''వ. ముదుక వెన్నలంటి కొనుటకు మెదుక గొని మొదుకనయి.....'' (హరి. పూ. 5. ఆ.)

ముదియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ముదిమి శబ్దం దగ్గిర చూడండి.

మునుగు ధాతువుకు శ. ర. లో మునుకవేయు, అడఁగు, నశించు, మఱుఁగుపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి మునుక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో మునుఁగుట, మునక వేయుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. మునుకలు గంగానదిలో నొనరించుట .....'' (విజ. 1. ఆ.)

మునుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మునుగ (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

మూఁగు ధాతువుకు కవియు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -క ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మూఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో సమూహము, సేన అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''మొకరి పిసాళి తుమ్మెదల మూఁకకు.'' (రుక్మాం. 3. ఆ.)

మూఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ముయ్-, మూ-, అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూ- అనే మూల ధాతు రూపానికి -గు అనుబంధంగా చేరి మూగు ధాతువు తెలుగులో ఏర్పడింది.

(కృష్ణమూర్తి. 1961: 466)

తమిళం- మూయ్ (ధా.); కన్నడం- ముకఱు, ముక్కఱు (ధా.)

మొలచు ధాతువుకు శ. ర. లో మొలకెత్తు, అంకురించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మొలక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -చు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో అంకురము, అంకురిత బీజము, ఆసనములందలి దుర్మాంస విశేషము, వ్రణమునందలి దుర్మాంస విశేషము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. చతుర హలికుండు చల్లు పరువంపు మొలకల చెలువున." (భార. విరా. 5. ఆ. 60.)

మొలచు ధాతువుకు మూలద్రావిడ భాషలో మూళ్-, ముళ్-, ముణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ముళ్- ధాతువు ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం మొళ్- అనే విధంగా మారింది. దానిలోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి మొలచు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. ముళ్->మొళ్->మొల్-అ->మొల్-అచ్->మొల్-అచ్ఉ> మొలచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 473-74)

తమిళం- ముళై (ధా.); మలయాళం- ముళెక్క (ధా.), ముళ (నా. వా.); కన్నడం- మొళె (ధా.), ముళి (నా. వా.)

వచ్చు ధాతువుకు దూరమునుండి సమీపమునకు నడచు, కూడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి రాక అనే శబ్దం ఏర్పడింది. వచ్చుకు రా ఆదేశమయింది. దీనికి శ. ర. లో ఆగమనము అనే అర్థం కనిపిస్తోంది. "క. ..... రాక యతండేమి చేసెరా పాపాత్మా." (భార. ఉద్యో. 3. ఆ. 171.)

వచ్చు ధాతువుకు మూల ద్రావిడ భాషలో వాఁర్-, వాఁ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వాఁ- అనే మూల ధాతువులోని ధాత్వాది దీర్ఘాచ్చు హ్రాస్వాచ్చుగా మారి అర్థానుస్వారం లోపించింది. దానికి ద్విత్వ చకారం వచ్చి దానిపై ఉకారం చేరి వచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. వాఁ->వఁ->వ->వ-చ్->వ-చ్చ్->వ-చ్చ్ఉ>వచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 483)

తమిళం- వా (ధా.); మలయాళం- వా (ధా.); కన్నడం- బర్ (ధా.)

వంగు ధాతువుకు శ. ర. లో ముందటికి వాలు, నమ్రమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం కర్త్రర్థంలో చేరి వంక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి దిక్కు, పక్షము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. " ఏ వంకల జీకటుల్ గవియ." (హరి. పూ. 8. ఆ)

వంగు ధాతువుకు మూలద్రావిడ భాషలో వజ్-క్-, వాఁళ్-, వాఁణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వజ్-క్- ధాతువులోని కకారం గకారంగా మారి దానిపై ఉకారం చేరి వజ్గు అని అయింది. ఆ తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి వంగు ధాతువు తెలుగులో ఏర్పడింది. వజ్-క్->వజ్-గ్->వజ్-గ్->వజ్-గ్ఉ>వజ్గు>వంగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 482-83)

తమిళం- వణజ్కు (ధా.); వణక్కమ్, వణక్కు (నా. వా.); మలయాళం- వణజ్కుక (ధా.), వణక్కమ్ (నా. వా.) కన్నడం- బగ్గు, బజ్కు (ధా.) {DEDR- 5236: P. NO. 473}

వాడు ధాతువుపై -క ప్రత్యయం భావార్థంలో చేరి వాడుక శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉపయోగించు, అభ్యాసము, వ్యవహారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... పుట్టు జున్నంగళ్లఁ బెట్టించు వాడుక కోమట్లు మాకెల్లు గొడ్లు సుమ్ము...." (సారంగ. 1. 72.)

వాడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వాడిక శబ్దం దగ్గిర చూడండి.

వీఁగు ధాతువుకు ఉత్సహించు, నిక్కు, యుద్ధమువలనఁబాఱు, చలించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి వీఁక శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం

బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో ఉత్సాహము, పరాక్రమము, విజృంభణము మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ .....రమ్మనన్ వీఁక రఘూద్వహుండును బవిత్ర జలంబుల వార్చి వచ్చినన్." (రా. బాల. కాం.)

వీఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో వియ్-, వీ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వీ- ధాతువుకు -గు అనుబంధంగా చేరి వీఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. వీ->వీఁ-గ్->వీఁ-గ్ఉ>వీఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి, 1961: 493)

తమిళం- వీఱ్కు (ధా.); మలయాళం- వీఱ్ఱుక (ధా.), వీక్కమ్ (నా. వా.); కన్నడం- బీగు (ధా.) {DEDR- 5448: P. NO. 495}

వేఁడు ధాతువుకు శ. ర. లో ప్రార్థించు, కోరు, అర్థించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -క ప్రత్యయం భావార్థంలో చేరి వేడుక/వేడ్క శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కుతూహలము, ఇచ్ఛ, అభిలాష, సంతోషము, వినోదము, వినోద కార్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ముని నాథ యీ కథాస్థితి వినిపింపుము వినఁగ నాకు వేడుక పుట్టెన్." (భాగ. 8. స్కం.)

వేడు ధాతువుకు మూలద్రావిడ భాషలో వేళ్-, వేణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వేణ్- అనే మూల ధాతువుకు డకారం వచ్చి దాని మీద ఉకారం చేరి వేణ్డు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి వేండు గా మారింది. 'దీర్ఘము మీద సాధ్య పూర్ణము లేదు' అనే సూత్రం ప్రకారం పూర్ణానుస్వారం లోపించి వేఁడు ధాతువు తెలుగులో ఏర్పడింది. వేణ్->వేణ్-డ్->వేణ్-డ్-ఉ>వేణ్డు> వేండు>వేఁడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 496-97)

తమిళం- వేణ్డు (ధా.); మలయాళం- వేణమ్, వేణ్టమ్ (ధా.); కన్నడం- బేకు, బేట్కు, బేట్కుమ్ (ధా.) {DEDR- 5528: P. NO. 504-05}

వ్రయ్యు ధాతువుకు శ. ర. లో బ్రద్దలగు, చీలు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -క ప్రత్యయం కర్త్రర్థంలో చేరి వ్రక్క శబ్దం ఏర్పడింది. ఇక్కడ కకారం ఊనిక కోసం ద్విత్వమయింది. దీనికి శ. ర. లో ఖండము అనే అర్థం కనిపిస్తోంది. "వ్రక్కలు
చేయఁగాఱు రుధిరంబునఁ దోఁగుచు." (పా. 5. ఆ.)

వ్రయ్యు- మూల ధాతు రూపం కనిపించటం లేదు. దీన్ని TVB లో ధాతువుగా చూపించలేదు.

2. 36. -కడ

1. నిలుకడ
2. పోకడ
3. రాకడ

నిలుచు ధాతువుకు శ. ర. లో నిలబడు, ప్రతిష్టితమగు, ఉండు, శేషించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కడ ప్రత్యయం భావార్థంలో చేరి నిలుకడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉనికి, స్థైర్యము, విరామము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. అందంద గదిరెడు కొందలపాటు చేఁదలఁకుచునునికికి నిలుకడయును." (భార. విరా. 2. ఆ.)

నిలుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో నిల్-, ఇల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నిల్- అనే మూల ధాతువుకు -ఉచు అనుబంధంగా చేరి నిలుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. నిల్->నిల్-ఉ->నిల్-ఉచ్->నిల్-ఉచ్ఉ>నిలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణముర్తి. 1961: 414)

తమిళం- నిల్ (ధా.); మలయాళం- నిల్క్క (ధా.); కన్నడం- నిల్, నిలు, నిల్లు (ధా.) {DEDR- 3675: P. NO. 325}

పోవు ధాతువుపై -కడ ప్రత్యయం భావార్థంలో చేరి పోకడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర.

లోగమనము, గతి, నడత, ప్రవర్తనము, నాశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. రాకడయుఁ బోకడయుఁ గానరాని యట్టి పాదరక్షలు." (భల్లా. 1. ఆ.)

పోవు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పోవడి శబ్దం దగ్గిర చూడండి.

వచ్చు ధాతువుపై -కడ ప్రత్యయం భావార్థంలో చేరి రాకడ శబ్దం ఏర్పడింది. వచ్చుకు రా ఆదేశమయింది. దీనికి శ. ర. లో రాక , ఆగమనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. రాకడయుఁ బోకడయుఁ గానరాని యట్టి పాదరక్షలు." (భల్లా. 1. ఆ.)

వచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం రాక శబ్దం దగ్గిర చూడండి.

2. 37. -కని

1. కనుకని

కను ధాతువుపై -కని ప్రత్యయం భావార్థంలో చేరి కనుకని శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సంభ్రమము అనే అర్థం కనిపిస్తోంది. "క. గనుకని యును ద్రపయు నిరవకాశతఁ బోలెన్." (కళా. 7. ఆ.)

కను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

2. 38. -కలి

1. కనుకలి
2. వినుకలి

కను ధాతువుపై -కలి ప్రత్యయం చేరి కనుకలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చూపు అనే అర్థం కనిపిస్తోంది. "చ. కనుకలి నిట్లు చిత్ర ఫలకంబునఁగాంచిన....." (ప్రభా. 3. ఆ.). -కలి ప్రత్యయం భావ, కర్త్రర్థాల్లో వస్తుంది.

కను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

వినుకలి ధాతువుపై -కలి ప్రత్యయం భావార్థంలో చేరి వినుకలి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వినికి, ఆకర్ణనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "దీని విన్నయవ్విను కలియెట్టు లైన నొక వెంట సహించితి." (హరి. ఉ. 3. ఆ.)

విను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వినికి శబ్దం దగ్గిర చూడండి.

2. 39. -కి

1. దుక్కి

దున్ను ధాతువుకు శ. ర. లో దుక్కి చేయు, కృషి చేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కి ప్రత్యయం భావార్థంలో చేరి దుక్కి శబ్దం ఏర్పడింది. ఇక్కడ ఊనిక కోసం -కి ద్విత్వంగా మారింది. దీనికి శ. ర. లో దున్నుట, కృషి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. దుక్కిలో నుండి మనఱాచఱిక్కఱేని యక్కఱకుఁ....." (బహు. 4. ఆ. 82.)

దున్ను ధాతువుకు మూలద్రావిడ భాషలో ఉట్-న్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం (మూర్ధన్య ఈషత్ స్పృష్టం) ట్- తెలుగులో అచ్చుల మధ్య డకారంగా మారింది. ఆ తరువాత అది దకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి దకారం ధాత్వాదికి వచ్చింది. అనుబంధంగా ఉన్న నకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి దున్ను (దును) అనే క్రియా ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఉట్-న్->ఉడ్-న్->డ్ఉ-న్->డ్ఉ-న్న్->డ్ఉ-న్న్ఉ>డున్ను>దున్ను(దును) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 402)

తమిళం- ఉటు (ధా.); మలయాళం- ఉటుక, ఉటుకుక, ఉటుతుక (ధా.); కన్నడం- ఉట్ (ధా.)

{DEDR- 688: P. NO. 67}

2. 40. -కు

1. చినుకు
2. చీకు
3. వీకు

చిందు ధాతువుకు శ. ర. లో నీళ్లుపాత్రము నందుండి తొనకిపడు, రాలు, వ్యాపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కు ప్రత్యయం చేరి చినుకు శబ్దం ఏర్పడింది. మూలధాతువు చిమ్->చిన్- గా మారిన దశలోనే -కు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో వర్షబిందువు అనే అర్థం కనిపిస్తోంది. చినుకు కాఱు అనే అర్థంలో ధాతువుగా కూడా కనిపిస్తోంది. "ఎ. గీ. ..... దొడిగి సినివరుని నోర నెత్తురు చినుకనేసె." (ఉ. హరి. 5. ఆ.). -కు ప్రత్యయం భావ, కర్త్రర్థాల్లో వస్తుంది.

చిందు- మూల ధాతు రూపం కోసం చిందు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

చివుకు ధాతువుకు శ. ర. లో తడియుటచే సారహీనమగు, సారహీనమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చీకు శబ్దం ఏర్పడింది. ధాతువులోని హ్రస్వం దీర్ఘమయింది. దీనికి శ. ర. లో అంధము, అంధుఁడు, నిస్సారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపించబడింది. "చీకు నకత్యనుపమ సురూప దర్శమును." (భార. సభా. 2. ఆ.)

చివుకు ధాతువుకు మూలద్రావిడ భాషలో కివ్-, కీ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కివ్-లోని కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. దానికి -ఉకు అనుబంధంగా చేరి చివుకు ధాతువు ఏర్పడింది. కివ్->చివ్->చివ్-ఉ->చివ్-ఉక్->చివ్-ఉక్ఉ>చివుకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 357)

తమిళం- చీట్, చీత్తై (ధా.); మలయాళం- చీక, చీజ్ఞుక (ధా.)

వీఁగు ధాతువుపై -కు ప్రత్యయం భావార్థంలో చేరి వీకు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉన్నతి, పరాక్రమము, ఉద్ధతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వీకున నశ్వమేధములు వేయొనరించిన పుణ్యశీలుఁడు." (భార. ఆర. 3. ఆ. 200.)

వీఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వీఁక శబ్దం దగ్గిర చూడండి.

2. 41. -కువ

1. అడఁకువ
2. అఱుకువ
3. అలుకువ
4. ఉంకువ
5. ఉడుకువ
6. ఊఁకువ
7. ఎక్కువ
8. ఎఱుకువ
9. కలఁకువ
10. తక్కువ
11. తేఁకువ
12. నలఁకువ
13. నెలకువ
14. పెనఁకువ
15. పొలకువ
16. మనుకువ
17. మఱకువ
18. మఱుకువ
19. మలుకువ
20. మునుకువ
21. మెలఁకువ
22. లోఁకువ
23. వేకువ

అడఁగు ధాతువుకు శ. ర. లో తగ్గు, ఉపశమిల్లు, నమ్రమగు, నశించు, లోపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి అడఁకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో అణఁకువ, నమ్రత అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''వేడ్కలు సలుపంగ వలయు భటుఁడడంకువ తోడన్.'' (భార. విరా. 1. ఆ. 140.)

అడఁగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అఱుగు ధాతువుకు శ. ర. లో జీర్ణించు, క్షయించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి అఱుకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో అఱకము అనే అర్థం కనిపిస్తోంది. ''అఱుకువయెఱుకతో'' (ఇక్కడ అఱుకువ అనఁగా అపక్వమని యర్థము.) (ఉ. హరి. 4. ఆ.)

అఱుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అలుగు ధాతువుకు శ. ర. లో కోపముచేయు, ద్రోహము తలఁచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి అలుకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లో పించింది. దీనికి శ. ర. లో అలుక, కోపము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''అలుకువతగ్గె.'' (చంద్ర.)

అలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉండు ధాతువుకు శ. ర. లో వసించు, వర్తించు, శేషించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం కర్మార్థంలో చేరి ఉంకువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అల్లుడు కన్యార్థము మామకిచ్చెడి ద్రవ్యము, శుల్కము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''భవదీయ శౌర్యమే యుంకువ చేసి కృష్ణ పురుషోత్తమ చేకొని పొమ్ము.'' (భాగ. 10. స్కం. పూ.)

ఉండు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఉడుగు ధాతువుకు శ. ర. లో కృశించు, మాను అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి ఉడుకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో ఊరట, విరతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. వావిరి పొదలెడి వగపు సందడిఁబడి యురియుచు నునికికి నుడుకువయును.'' (భార. విరా. 2. ఆ. 315.)

ఉడుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఉట్-, ఒట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఈ రూపాలకు ప్రాచీన ధాతు రూపాలు ఉళ్-, ఒళ్- సన్నిహితంగా కనిపిస్తున్నాయి. ఉట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉగు అనుబంధంగా చేరి ఉడుగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 296)

తమిళం- ఒటుఙ్కు, ఒటుక్కు (ధా./నా. వా.); మలయాళం- ఒటుఙ్ఙుక (ధా.), ఒటుక్కమ్ (నా. వా.); కన్నడం- ఉడుగు, ఉడగు (ధా.) {DEDR- 954: P. NO. 91}

ఊఁగు ధాతువుకు శ. ర. లో ఊఁగాడు, ఆందోళించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి ఊఁకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో పూనిక అనే అర్థం కనిపిస్తోంది. ''వ. రథంబుఁగూడ నరిగెదంగాక యనుచు నొక్కూఁకువంగదల.'' (రామా. 5. ఆ.)

ఊఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊఁయ్-న్క్-, ఊఁయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఊఁయ్- ధాతువులోని యకారం లోపించి దానికి -గు అనుబంధంగా చేరి ఊఁగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఊఁయ్->ఊఁ->ఊఁ-గ్->ఊఁ-గ్డ>ఊఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 302)

తమిళం- ఊఙ్కు (ధా.); మలయాళం- ఊంచల్, ఊయల్ (నా. వా.); కన్నడం- ఉయ్యల్, ఉయ్యలె, ఉయ్యాలు (ధా.) {DEDR- 731: P. NO. 72}

ఎక్కు ధాతువుకు శ. ర. లో అతిశయించు, ఇష్టమగు, సిద్ధించు, ఆరోహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం చేరి ఎక్కువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆధిక్యము అనే

అర్థం కనిపిస్తోంది. ''క. ..... గనఁబడ దెక్కువ తక్కువ కనుఱెప్పలయంద.....'' (కవి. 1. ఆ.). -కువ ప్రత్యయం ఇక్కడ భావ, కర్త్రర్థాల్లో వస్తుంది.

ఎక్కు- మూల ధాతు రూపం కోసం ఎక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఎఱుగు ధాతువుపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి ఎఱుకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో ఎఱుక, తెలివి, జ్ఞానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''వ. ..... నా వలన నిదియు నెఱుకువ గలిగియున్న తఱి నీవిట్లు చేసితి.....'' (మార్క. 5. 241.)

ఎఱుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎఱుక శబ్దం దగ్గిర చూడండి.

కలఁగు ధాతువుపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి కలఁకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో కలఁత అనే అర్థం కనిపిస్తోంది. ''పెక్కు కలంకువల్ మదిం గూరిన నైన.'' (వాసి. 5. ఆ.)

కలఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కలవరము శబ్దం దగ్గిర చూడండి.

తగ్గు ధాతువుకు శ. ర. లో తక్కువగు, వెనుకకుదీయు, తెగిపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం చేరి తక్కువ శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో తేలిక భావం, కొరత, న్యూనం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ఊనిక కోసం -కువ లోని -కు ద్విత్వంగా మారింది. ''శా. నీ వైశిష్ట్యము తిట్టులన్ మెఱయునే నీ కంటి నే దక్కువే.'' (స్వా. 6. ఆ. 49.). ఇక్కడ -కువ ప్రత్యయం భావార్థకంగానూ, కర్త్రర్థకంగానూ కనిపిస్తోంది.

తగ్గు- మూల ధాతు రూపం కోసం తగ్గు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

తెచ్చు ధాతువుకు శ. ర. లో తీసికొనివచ్చు, ఆనయించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి తేకువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ధైర్యము, భయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ధాతువులోని హ్రస్వం దీర్ఘంగా మారింది. ''క. తేఁకువల యరఁగ నీ గతిఁ దోకొనిచని.....'' (భో. 4. ఆ.)

తెచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో తయ్-, తెయ్-, తా- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తెయ్-లోని యకారం లోపించి ద్విత్వ చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి తెచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. తెయ్->తె->తె-చ్->తె-చ్చ్->తె-చ్చ్ఉ>తెచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 389)

తమిళం- తా (ధా.); మలయాళం- తరుక (ధా.); కన్నడం- తర్, తరు (ధా.)

నలఁగు ధాతువుపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి నలఁకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో వ్యాధి, శ్రమము, బాధ అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నలఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నలఁక శబ్దం దగ్గిర చూడండి.

నెలయు ధాతువుకు తె. అ. ని. లో ఉండు, నెలకొను అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం అధికరణార్థంలో చేరి నెలకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -యు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో స్థానము అనే అర్థం కనిపిస్తోంది. ''క. ఐనను రావణుడఁటరిపుఁ డా నెలకువఁ జొచ్చి పొదివి తఁటఁ కయ్యమునన్.....'' (నిర్వ. 2. ఆ.). ఇక్కడ -కువ ప్రత్యయం భావార్థకంగా కూడా వాడవచ్చు.

నెలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నెల శబ్దం దగ్గిర చూడండి.

పెనఁగు ధాతువుకు పెనఁగొను, చుట్టుకొను, కలయు, యుద్ధము చేయు, మాఱాడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి పెనఁకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో పెనఁగులాట, చుట్టుకొనుట, మేళనము, యుద్ధము, వివాదము, కలయిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. వినుసత్వ రజస్తమముల పెనఁకువ కవుల వెలుఁగొందు పెంపు గలుగుతు.....'' (భార. శాం. 4. ఆ. 332.)

పెనఁగు- మూల ధాతు రూపం కోసం పెనఁగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పొలయు ధాతువుకు శ. ర. లో సంచరించు, వ్యాపించు, సమీపించు, ప్రవేశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి పొలకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -యు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో జాడ, పోబడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. పొలకువగనుఁ గొన్నఁ బోవు దయ్యంబుల విసరముల్ భీతిచే విస్తరిల్లి." (హంస. 3. ఆ.)

పొలయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మను ధాతువుపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి మనుకువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వాస స్థానము అనే అర్థం కనిపిస్తోంది. "క. ..... మండాడఁగ ముక్కు చెవుల మనుకువ మాన్చెన్." (యయా. 3. ఆ. 16.)

మను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మన్నిక శబ్దం దగ్గిర చూడండి.

మఱచు ధాతువుపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి మఱకువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అజ్ఞానము అనే అర్థం కనిపిస్తోంది.

మఱచు ధాతువుకు మూల దక్షిణ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో మత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులో ఉన్న దంతమూలీయ తకారం తెలుగులో శకట రేఫగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి మఱచు ధాతువు తెలుగులో ఏర్పడింది. మత్->మఱ్->మఱ్-అ->మఱ్-అచ్->మఱ్-అచ్ఉ>మఱచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 454)

తమిళం- మఱ (ధా.); మలయాళం- మఱక్క (ధా.); కన్నడం- మఱె (ధా.), మఱ (నా. వా.) {DEDR:4760: P.NO. 422.}

మఱుగు ధాతువుకు శ. ర. లో చాటగు, సంతాపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది మఱుంగు అని పూర్ణానుస్వారంతో కనిపిస్తోంది. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి మఱుకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో సంతాపము అనే అర్థం కనిపిస్తోంది. "తే. ..... కేయ మహిషికి మఱుకువఁ జేయఁ జనునె." భార. ఆర. 6. ఆ. 242.)

మఱుంగు- మూల ధాతు రూపం కోసం మఱుగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

మలుగు ధాతువుకు శ. ర. లో ఆఱు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మలుకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో ముఱికి, మాలిన్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మలుగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మాళ్-, మళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మాళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి మలుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. మాళ్->మళ్->మల్->మల్-ఉ->మల్-ఉగ్->మల్-ఉగ్ఉ>మలుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 456)

తమిళం- మాళ్ (ధా.); కన్నడం- మాళ్ (ధా.)

మెలఁగు ధాతువుకు శ. ర. లో వర్తించు, జాగరూకతతో వర్తించు, సంచరించు, జరగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి మెలఁకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో మేలుకొను, వర్తనము, జాగరూక వర్తనము, జీవనము, సంచారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. వీరెల్ల నిట్టిట్టి మెలఁకువల మెలంగుదురని తత్కృతా కృతంబులు నేనయెఱుంగుదు." (భార. ఆర. 5. ఆ.)

మెలఁగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

లోఁగు ధాతువుకు శ. ర. లో లోఁకువగు, అడఁగు, చొచ్చు, వెనుదీయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. లోఁగు ధాతువుపై -కువ ప్రత్యయం భావార్థంలో చేరి లోఁకువ శబ్దం ఏర్పడింది.

ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో అధీనము, తక్కువ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "ఆ. చెట్టఁ బట్టు దనుకచే లోఁకువై యుందు రంతఁ దాడు గట్ట నగడు గండ్రు." (వేమ. 2. 364.)

లోఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఉళ్-, ఒళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఒళ్- ధాతువుకు అజ్- అనుబంధంగా చేరింది. అప్పుడు ఒళ్-అజ్- అని అయింది. ఒళ్-అజ్- ధాతువు వర్ణవ్యత్యయం జరిగి ధాత్వాంతంలో ఉకారం చేరి లొఙ్గు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి లొంగు ధాతువు ఏర్పడింది. ఇది తరువాత లోఁగు అనే విధంగా మార్పు చెందింది. ఒళ్-అజ్->ళ్ఒ-అజ్->ళ్ఒ-అజ్గ్ఉ>లొఙ్గు>లొంగు>(లోఁగు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 482-82)

తమిళం- ఒళి (ధా.); మలయాళం- ఒళిక్క (ధా.); కన్నడం- ఉళి (ధా.) {DEDR- 1015: P. NO. 97-98}

వేగు ధాతువుకు శ. ర. లో ఉదయమగు, శుభోదయమగు, చారుఁడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కువ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి వేకువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -గు వర్ణం బా. వ్యా. కృ. 2. సూ. ప్రకారం లోపించింది. దీనికి శ. ర. లో వేగుజాము, ప్రభాతము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తమము నాపు వేకువ గతిఁ దత్సమయం బతి ప్రకాళత నొప్పెన్." (భార. విరా. 3. ఆ. 192.)

వేగు ధాతువుకు వెయ్-, వే- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. వే- అనే మూల ధాతువుకు -గు అనుబంధంగా చేరి వేగు ధాతువు తెలుగులో ఏర్పడింది. వే->వే-గ్->వే-గ్ఉ>వేగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 496)

తమిళం- వే (ధా.); మలయాళం- వేక (ధా.); కన్నడం- బే, బేయు, బెయ్యు (ధా.) {DEDR- 5517: P. NO. 502-03}

2. 42. -కోలు

1. అడిగికోలు
2. ఆచికోలు
3. ఆడికోలు
4. ఇయ్యకోలు
5. ఎత్తికోలు
6. ఎదురుకోలు
7. కాచికోలు
8. కూర్చికోలు
9. గెల్పుకోలు
10. తగులుకోలు
11. తెచ్చికోలు
12. దాచికోలు
13. దొరకోలు
14. దోచికోలు
15. నాఁచికోలు
16. నొచ్చుకోలు
17. పుచ్చుకోలు
18. పొగడికోలు
19. ప్రబ్బికోలు
20. బడికోలు
21. మెయికోలు
22. విల్చికోలు
23. వీడుకోలు
24. వేఁడుకోలు

అడుగుకొను ధాతువుకు శ. ర. లో ప్రార్థించు, యాచించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి అడిగికోలు శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో యాచన, ప్రార్థన అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఆఁచుకొను ధాతువుకు శ. ర. లో అపహరించుకొను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి ఆచికోలు శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో అపహరణ, ఆక్రమణ అనే

అర్థాలు కనిపిస్తున్నాయి. నాఁచికోలు దీని రూపాంతరంగా కనిపిస్తోంది.

ఆడుకొను ధాతువుకు దూఱు, నిందించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి ఆడికోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దూఱు, నింద అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. కులమెంచరాడికోళ్లకుఁ దలఁకరు సడి వావి వరుస దలఁచరు నీతిన్ .....'' (హంస. 5. 267.)

ఇయ్యకొను ధాతువు శ. ర. లో ఈయకొను యొక్క రూపాంతరంగా కనిపిస్తోంది. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి ఇయ్యకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అంగీకారము, అనుమతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''మన పెద్దల కెవ్వరి కియ్యకోలు గాదు.'' (భార. ఉద్యో. 2. ఆ. 246.)

ఎత్తికొను ధాతువుకు శ. ర. లో కడగు, యత్నించు, అపహరించు, వహించు, ఉద్ధరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి ఎత్తికోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కడఁక, ప్రయత్నము, సంకల్పము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఆ దెయ్యము నెత్తికోలు దుది దాఁకుట గాదె.'' (భార. ఉద్యో. 3. ఆ. 67.)

ఎదురుకొను ధాతువుకు శ. ర. లో ఎదురగు, అభిముఖమగు, ఎదిరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి ఎదురుకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వివాహము నందు పడుచింటివారు వరునికెదురుగా బోవుట, పూజ్యులు వచ్చునపుడు ఎదురుగా బోవుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. తన చక్రమునకు నాతని దివ్య తేజంబు గురు భావమున నెదుర్కోలు సేయ.'' (కళా. 2. 132.)

కాచుకొను ధాతువుకు తె. అ. ని. లో ఎదురుచూచు, ప్రతీక్షించు, రక్షించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి కాచికోలు శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో కాచుకోలు, కాచుకొనటం, రక్షించుకొనటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''తనుఁదాన కాచికోలొదవిన దానఁజేసి.'' (భార. ఉద్యో. 1. ఆ. 348.)

కూర్చుకొను ధాతువుకు తె. అ. ని. లో సంపాదించు, పోగుచేసుకొను, మిత్రునిగాచేసుకొను, వెంటపెట్టుకొను, సమావేశపరుచుకొను అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి కూర్చికోలు శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో కలియగట్టుకోవటం అనే అర్థం కనిపిస్తోంది. ''మముఁ గూర్చికోలు దుస్తరమను బుద్ధిన్.'' (భార. శల్య. 2. ఆ. 17.)

గెల్చుకొను ధాతువుపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి గెల్పుకోలు శబ్దం ఏర్పడింది. దీనిలో -పు ఆదేశంగా వచ్చింది. ''వాని గెల్పుకోలేరికి సమ్మతంబగునె.'' (భార. సౌ. 1. ఆ. 219.)

తగులుకొను ధాతువుకు శ. ర. లో రగులుకొను, వలచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి తగులుకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తగులుకొనుట అనే అర్థం కనిపిస్తోంది.

తెచ్చుకొను ధాతువుకు తె. అ. ని. లో తాల్చు, వహించు, కలిగించుకొను, కల్పించుకొను, తీసుకొనివచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి తెచ్చికోలు శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో తెచ్చిపెట్టుకోడం, కల్పితం, కృత్రిమం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''అమ్మెయిఁ దెచ్చికోలు పథ్యమె.'' (భార. శాం. 2. ఆ. 414.)

దాచుకొను ధాతువు పై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి దాచికోలు శబ్దం ఏర్పడింది. ''వైరుల్ ప్రాణంబుల్ దాఁచికోల్ దప్పదు తుది విధి యబ్బాలురం ద్రెళ్లవైచెన్.'' (భార. సౌ. 2. ఆ. 14.)

దొరకొను ధాతువుకు శ. ర. లో లభించు, సంభవించు, సిద్ధించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి దొరకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో యత్నించుట, లభించుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''మ. వీఁడగ్గమై దొరకోలర్జున నీకుఁ దొంటి సుకృత స్తోమంబు.'' (భార. ద్రో. 3. ఆ. 185.)

దోచుకొను ధాతువుకు తె. అ. ని. లో దొంగిలించు, అపహరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి దోచికోలు శబ్దం ఏర్పడింది. ''ప్రాణంబుల్ దోఁచికోల్ దప్పదు.'' (భార. స్త్రీ. 2. ఆ. 14.)

నాఁచికొను ధాతువుకు తె. అ. ని. లో లాక్కొను, అపహరించు, వశపరుచుకొను, ఆక్రమించుకొను, అణుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి నాఁచికోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అపహరించుట అనే అర్థం కనిపిస్తోంది. ''ప్రాణంబుల్ నాఁచికోల్ దప్పదు.'' (భార. సౌ. 2. ఆ. 14.)

నొచ్చుకొను ధాతువుకు శ. ర. లో పశ్చాత్తాపపడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి నొచ్చుకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నొచ్చుకొనుట, పశ్చాతాప పడుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పుచ్చుకొను ధాతువుకు శ. ర. లో గ్రహించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి పుచ్చుకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పుచ్చుకొనుట, గ్రహణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''లచ్చించు బుచ్చికోలున్ మహోగ్రారణ్య స్థలి నిల్వబంచుటయు.'' (భార. ఉద్యో. 1. ఆ. 232.)

పొగడుకొను ధాతువు పై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి పొగడికోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొగడికొనుట అనే అర్థం కనిపిస్తోంది. ''ఆ. అన్య కీర్తనంబు నన్య నిందయుఁ దన్నుఁ బరఁగఁ బొగడికోలు ప్రబ్బికోలు.....'' (భార. సభా. 2. ఆ. 49.)

ప్రబ్బికొను ధాతువుకు తె. అ. ని. లో అలుముకొను, వ్యాపించు, ప్రసరించు, ఉప్పొంగు, కదియు, సంధిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి ప్రబ్బికోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ప్రబ్బికొనుట అనే అర్థం కనిపిస్తోంది. ''ఆ. అన్య కీర్తనంబు నన్య నిందయుఁ దన్నుఁ బరఁగఁ బొగడికోలు ప్రబ్బికోలు.....'' (భార. సభా. 2. ఆ. 49.)

బడికొను ధాతువుపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి బడికోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పోలిక అనే అర్థం కనిపిస్తోంది. ''మ. ..... తఱచెందుఁ దల్లి బడికోల్చెట్టౌటయే కా మహిన్.'' (ఆము. 5. ఆ. 132.)

మెయికొను ధాతువుకు శ. ర. లో సమ్మతించు, కలుగు, అనుకూలించు, అంగీకరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి మెయికోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పూనిక, ఉద్యమం, అంగీకారం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో మయికోలు యొక్క రూపాంతరంగా చూపించబడింది. ''దానికి మెయికోలు భావించుకొని.'' (భార. విరా. 2. ఆ. 274.)

విల్చికొను ధాతువుపై -కోలు ప్రత్యయం చేరి విల్చికోలు శబ్దం ఏర్పడింది.

వీడుకొను ధాతువుకు శ. ర. లో పోయివచ్చెదనని చెప్పుకొనివదలు, వదలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి వీడుకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పోవననుజ్ఞ, విడుపు, మరణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సముచిత ప్రకారంబున వీడుకోలు వడసి.'' (భార. విరా. 1. ఆ. 57.)

వేడుకొను ధాతువుకు తె. అ. ని. లో అడుగు, బతిమాలు, ప్రార్థించు, స్తుతించు, అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -కోలు ప్రత్యయం భావార్థంలో చేరి వేడుకోలు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వేడుకొనుట అనే అర్థం కనిపిస్తోంది. ''మ. వేఁడు టెంతయుఁ గష్టమైనను వేఱులేని సుహృజ్జనున్ వేడుకోలుచితంబె.'' (భార. ఆది. 5. ఆ.)

2. 43. -గడ

1. అదురుగడ
2. ఇడుగడ
3. ఎత్తుగడ
4. ఎదురుగడ
5. ఒరయుగడ
6. కట్టుగడ
7. కనుగడ
8. కాపుగడ
9. చేరుగడ
10. తిరుగడ
11. తీఱుగడ
12. తేఱుగడ
13. దిద్దుగడ
14. పన్నుగడ

15. మనుగడ
16. మాఱుగడ
17. విడుగడ
18. విఱుగడ
19. వీడుగడ
20. హత్తుగడ

అదురు ధాతువుకు శ. ర. లో చలించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి అదురుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అదిరిపాటు అనే అర్థం కనిపిస్తోంది. "చ. అదురుగడన్ సురారి భటు లాజయ శంఖరవంబు వీనులన్....." (ఉ. రా. 2. ఆ.)

అదురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఇడు ధాతువుకు శ. ర. లో ఇచ్చు, ఉనుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి ఇడుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అసూయ, హీనత్వము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. ..... నూచి యాత్మలో నిడుగడ సేయుచున్ గడుసహింపక." (భార. ఆది. 2. ఆ. 42.)

ఇడు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి ఇడు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 292)

తమిళం- ఇటు (ధా.); మలయాళం- ఇటుక (ధా.); కన్నడం- ఇడు (ధా./నా. వా.) {DEDR- 442: P. NO. 42-43}

ఎత్తు ధాతువుకు శ. ర. లో కలుగు, పుట్టు, బయలుదేఱు, అపహరించు, దండెత్తు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి ఎత్తుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉపాయము, యత్నము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఎత్తు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎత్తు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఎదురు ధాతువుపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి ఎదురుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మాఱువ్రాసిన యొడంబడికలోనగునది అనే అర్థం కనిపిస్తోంది.

ఎదురు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎదిరి శబ్దం దగ్గిర చూడండి.

ఒరయు ధాతువుకు శ. ర. లో ఒరపెట్టు, రాచు, పరీక్షించు, విచారించు, వెదకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి ఒరయుగడ శబ్దం ఏర్పడింది. దీనికి సూ. ని. లో ఒరిపిడి, రాపిడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... గాపించెను మీకు నొరయుగడ దాపించెన్." (కు. సం. 4. 381.)

కట్టు ధాతువుపై -గడ ప్రత్యయం కర్మార్థంలో చేరి కట్టుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కూడబెట్టిన సంచితం, చేర్చిపెట్టినది (ధాన్యం). అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది.

కట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కట్టడ శబ్దం దగ్గిర చూడండి.

కను ధాతువుపై -గడ ప్రత్యయం అధికరణార్థంలో చేరి కనుగడ శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో కడకన్ను, దగ్గర అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

కాచు ధాతువుపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి కాపుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రక్షణము అనే అర్థం కనిపిస్తోంది. ఇక్కడ -చు వర్ణానికి -పు ఆదేశంగా వచ్చింది. "ద్వి. ..... మాన్యతఁ బ్రోతువేమటి కాపుగడల." (రా. అ. కాం.)

కాచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కావలి శబ్దం దగ్గిర చూడండి.

చేరు ధాతువుపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి చేరుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమీపము, దిక్కు, శరణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. జేరుగడ నీవనీపలు కారయ వేదంబుగాదె యఖిలంబునకున్." (భార. ఉద్యో. 3. ఆ.)

చేరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేరిక శబ్దం దగ్గిర చూడండి.

తిరుగు ధాతువుపై -గడ ప్రత్యయం చేరి తిరుగడ శబ్దం ఏర్పడింది. తిరుగులోని -గు లోపించింది. దీనికి మఱ పెట్టిన గొట్టము అనే అర్థం కనిపిస్తోంది. ఈ అర్థంలో ఇది కృదంతం కాదు. తిరుగుట అనే అర్థంలో కృదంతం.... భావార్థకం.

తిరుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తిరగలి శబ్దం దగ్గిర చూడండి.

తీఱు ధాతువుపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి తీఱుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ముగియిక, తీఱిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''నేఁడు సంగ్రామమునకుఁ దీఱుగడ యగుఁగాకని.'' (భార. భీష్మ. 2. ఆ.)

తీఱు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తీరిక శబ్దం దగ్గిర చూడండి.

తేఱు ధాతువుకు శ. ర. లో తేటపడు, ప్రసన్నతనొందు, ఊఱడిల్లు, తేరుకొను, తెప్పిఱు, కలుగు, ముగియు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి తేఱుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ముగియిక, తెలివిడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఉ.....వీరిచ్చట దొమ్మిగూడి కలహించినఁ దేఱుగడేల పుట్టు.....'' (అహల్యా. 1. 105.)

తేఱు ధాతువు మూలద్రావిడ భాషలో తేత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకట రేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి తేఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. తేత్->తేఱ్->తేఱ్ఉ>తేఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 392)

తమిళం- తేఱు (ధా./నా. వా.); మలయాళం- తేఱుక (ధా.); కన్నడం- తేరు (ధా.), తేట, తేటె (నా. వా.) {DEDR- 3471: P. NO. 304-05}

దిద్దు ధాతువుకు శ. ర. లో శిక్షించు, సవరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి దిద్దుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దిద్దుపాటు అనే అర్థం కనిపిస్తోంది. ''మ. మిము బోంట్లాఁడుది పల్కు దిద్దుగడకున్.....'' (అచ్చ. భా. 1. 41.)

దిద్దు ధాతువుకు మూలద్రావిడ భాషలో తిర్-ఉత్త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. తిర్-లోని తకారం దకారంగా మారింది. వర్ణసమీకరణం జరిగి రకారం లోపించింది. అనుబంధంగా వచ్చిన ఉత్త్-లోని ద్విత్వ తకారం ద్విత్వ దకారంగా మారి దాని మీద ఉకారం చేరి దిద్దు ధాతువు ఏర్పడింది. తిర్-ఉత్త్->దిర్-ఉత్త్->దిర్-ఉద్ద్->దిర్-ఉద్ద్ఉ>ది-ఉద్ద్ఉ>ది-ద్ద్ఉ>దిద్దు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 402)

తమిళం- తిరుత్తు (ధా.), తిరుత్తమ్ (నా. వా.); మలయాళం- తిరుత్తుక (ధా.), తిరుత్తు (నా. వా.); కన్నడం- తిర్దు, తిద్దు (ధా.) {DEDR- 3251: P. NO. 282}

పన్ను ధాతువుపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి పన్నుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రచన, ఏతపు కడవపై దండె నుంచి త్రాళ్లతో బిగించుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''గీ. ప్రాణ సఖి యిట్లు పన్నిన పన్నుగడల తెలియమింజేసి.....'' (ప్రభా. 5. 176.)

పన్ను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పన్నికము శబ్దం దగ్గిర చూడండి.

మను ధాతువుపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి మనుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జీవనము, జీవనోపాయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. ..... మనుగడ యగ్గలము చేసి మన్నింపుము.'' (భార. ఆశ్ర. 1. ఆ. 64.). -గడ ప్రత్యయం కరణార్థకం కూడా.

మను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మన్నిక శబ్దం దగ్గిర చూడండి.

మాఱు ధాతువుపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి మాఱుగడ శబ్దం ఏర్పడింది. దీనికి సూ. ని. లో మాఱకము, వినిమయం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. మాఱక మనఁగను మాఱుగడయనంగ వినిమయ నాభిధ వెలయుచుండు.....'' (ఆం. భా. 2. 267.)

మాఱు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మాఱకము శబ్దం దగ్గిర చూడండి.

విడు ధాతువుకు శ. ర. లో వీడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి

విడుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విడుపు, విడుదల, విమోచనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''జనకాను మతంబున నా బలారికిన్ విడువగడఁ జేసె.'' (నిర్వ. 7. ఆ.)

విడు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో వీట్-, విట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. విట్- ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి విడు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి.1961: 490)

విఱుగు ధాతువుకు శ. ర. లో తునియు, ఓడు, పాకముచెడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి విఱుగడ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విరామము, ఉడుకువ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క.....వేగమె భవ బంధములకు విఱుగడ గాంచున్.'' (వా. 2. ఆ.)

విఱుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వీడు ధాతువుకు శ. ర. లో వదలు, విశదమగు, కొనసాగు, వర్ధిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి వీడుగడ శబ్దం ఏర్పడింది.

వీడు ధాతువుకు మూలద్రావిడ భాషలో వీట్-, విట్- అనే ధాతు రూపాలుకనిపిస్తున్నాయి. వీట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దానిపై ఉకారం చేరి వీడు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 493)

తమిళం- వీటు (ధా./నా. వా.); కన్నడం- బీడు (ధా.)

హత్తు ధాతువు శ. ర. లో అత్తు ధాతువుకు మొదటి రూపంగా చూపించబడింది. దీనిపై -గడ ప్రత్యయం భావార్థంలో చేరి హత్తుగడ శబ్దం ఏర్పడింది. దీనికి సూ. ని. లో పొందిక, చేరిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

హత్తు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 44. -గర

1. విడుగర

విడు ధాతువుకు శ. ర. లో వీడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -గర ప్రత్యయం భావార్థంలో చేరి విడుగర శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విడుపు, విడుదల, విమోచనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

విడు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 45. -గి/వి

1. ఈగి/ఈవి

ఇచ్చు ధాతువుపై -గి ప్రత్యయం భావార్థంలో చేరి ఈగి శబ్దం ఏర్పడింది. దీనికి ఈవి అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది. 'ఇచ్చునకు సర్వంబున కీయగు (బా. వ్యా. క్రి. 92.)' ప్రకారం ధాతువులోని హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. దీనికి శ. ర. లో ఈవి, త్యాగము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఇచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఇచ్చకము శబ్దం దగ్గిర చూడండి.

2. 46. -గు

1. చెడుగు

చెడు ధాతువుపై -గు ప్రత్యయం భావార్థంలో చేరి చెడుగు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అశుభకార్యము అనే అర్థం కనిపిస్తోంది.

చెడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చెట్ట శబ్దం దగ్గిర చూడండి.

2. 47. -ట

1. అలమట
2. ఆట
3. ఉంట
4. ఊట
5. ఊఱట
6. ఏఁకట
7. ఓట
8. కంట
9. చెమట/చెమ్మట
10. చేట
11. తివుట
12. తేట
13. తోఁట
14. త్రిమ్మట
15. నింట/నిట్ట
16. పంట
17. పాట
18. పూఁట
19. మంట
20. మూట
21. వంట
22. వనట
23. వింట
24. వేసట

అలమరు ధాతువుకు శ. ర. లో చింతించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి అలమట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చింత అనే అర్థం కనిపిస్తోంది. "గీ. ..... తెలియఁ జెప్పి నా యలమట మలుగఁజేయ." (భార. ఉద్యో. 2. ఆ. 23.)

అలమరు- మూల ధాతు కనిపించటం లేదు.

ఆడు ధాతువుపై -ట ప్రత్యయం చేరి ఆట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో క్రీడ, నర్తనము, నింద, నువ్వులు లోనగువాని గానుగలో వేసి త్రిప్పుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ఆటలు పసి బిడ్డ యాటలై పెంపఱి యొరుల యాటలఁ బడనోగి తముగ." (లక్ష్మీ. 2. ఆ.). ఈ ప్రయోగంలో ఆట భావార్థంలో వచ్చింది. ఆడబడునది ఆట అన్నపుడు కర్మార్థకం.

ఆడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఆడిక శబ్దం దగ్గిర చూడండి.

ఉండు ధాతువుకు శ. ర. లో వసించు, వర్తించు, శేషించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి ఉంట శబ్దం ఏర్పడింది. 'తిదుట లు పరంబులగునపు డన్నాదుల నుస్థానంబున సున్నయు నుండు డు లోపంబును విభాషనగు' బా. వ్యా. క్రి. 58. సూ. ప్రకారం -డు లోపించింది. దీనికి శ. ర. లో ఉండ, ఉండుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... వచ్చున నాఁచుటుంట పుడమి." (చంద్రా. 1. ఆ.)

ఉండు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఊరు ధాతువుకు శ. ర. లో లోపల నుండి జలాదికము వెలికిఁదోఁచు, నాను, తడిగలదియగు, పుట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఊట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఊరెడు నీరు, ఊరుగాయ రసము, మూలగ, చేవ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎముకయూట చవిగనియానుచు." (భార. స్త్రీ. 2. ఆ. 9.)

ఊరు- మూల ధాతు రూపం కోసం ఊరు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఊఱడు ధాతువుకు శ. ర. లో ఉపశమిల్లు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి ఊఱట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఊరడించుట, ఆశ్వాసము, తెరపి, విరామము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చనుదెంచెద మూఱట నెలకొన." (భార. ద్రో. 1. ఆ. 66.)

ఊఱడును TVB లో ధాతువుగా చూపించలేదు.

ఏఁకరు ధాతువుకు శ. ర. లో వాఁచిపోవు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి ఏఁకట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మిక్కిలియపేక్ష, అపేక్ష అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ఏఁకట వాయంగ భిక్షలిడియెదరండీ." (భీ. 2. ఆ.)

ఏఁకరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఓడు ధాతువుకు అపజయపడు, పాఱు, భయపడు, సంకోచించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి ఓట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో భయము, సంకోచము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. ఎవ్వతెవీవు భీత హరిణేక్షణ యొంటిఁ జరించె దోట లే కివ్వన భూమి." (స్వా. 2. ఆ.)

ఓడు ధాతువుకు మూల ద్రావిడ భాషలో చోట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పదాది చవర్ణం లోపించి టకారం డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి ఓడు ధాతువు తెలుగులో ఏర్పడింది. చోట్->ఓట్->ఓడ్->ఓడ్-ఉ>ఓడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 319)

తమిళం- ఓటు (ధా.); మలయాళం- ఓటుక (ధా.); కన్నడం- ఓడు (ధా./నా. వా.) {DEDR- 1041: P. NO. 99}

కను ధాతువుపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి కంట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కనుట, నాట్యబంధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... కంటి నిధానంబు కంట కాదె మనకున్." (భార. భీష్మ. 1. ఆ. 99.)

కను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

చెమరు ధాతువుకు తె. అ. ని. లో కరుగు, ద్రవించు, చెమ్మగిలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చెమట/చెమ్మట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో స్వేదము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. సమర వికాసంబు చెమట నొప్పఱకుండ హేతి....." (భార. భీష్మ. 1. ఆ. 119.)

చెమరు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చెరుగు ధాతువుకు శ. ర. లో బియ్యము లోనగు వాని జేటతో చెరుగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చేట శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ట ప్రత్యయాన్ని కరణార్థకంగా కూడా చెప్పవచ్చు. ధాతువులోని హ్రస్వం దీర్ఘం అయింది. దీనికి శ. ర. లో చెరిగెడు సాధనము, శూర్పము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. తత్కర్ణ విస్తీర్ణ తాళ వృంతోద్ధూత ధూళి చేటలఁ జల్లు దుమ్ము గాఁగ." (మనుచ. 1. 42.)

చెరుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో కెత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని పదాది కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారిందిి. ధాతువులోని దంతమూలీయ తకారం మొదట శకటరేఫగా మారింది. తరువాత సాధురేఫగా మారింది. దానికి -ఉగు అనుబంధంగా చేరి చెరుగు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. కెత్->చెత్->చెఱ్->చెర్->చెర్-ఉ->చెర్-ఉగ్->చెర్-ఉగ్ఉ>చెరుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 363)

మలయాళం- చేఱుక (ధా.); కన్నడం- కేఱు (ధా.)

తివురు ధాతువుకు శ. ర. లో కోరు, త్వరపడు, కుతూహలపడు, యత్నించు, మ్రోఁగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి తివుట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కోరిక అనే అర్థం కనిపిస్తోంది. "ఊఱట చెయ్యి లందివుట లూరఁగ." (హరి. ఉ. 7. ఆ.)

తివురు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

తేరు ధాతువుపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తేట శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ట ప్రత్యయాన్ని భావార్థకంగా కూడా చెప్పవచ్చు. దీనికి శ. ర. లో నైర్మల్యము, ప్రసన్నత, తేరిన మజ్జిగ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. వినయంబు తేట వివేకంబు కోట....." (బస. పు. 2. 137.)

తేరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తేరుగడ శబ్దం దగ్గిర చూడండి.

తోఁడు ధాతువుపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తోఁట శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ట ప్రత్యయం భావార్థకంగా కూడా చెప్పవచ్చు. దీనికి శ. ర. లో ఉపవనము, గృహోపవనము, ఆశ్రమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ..... తోఁట లోనికి డిగియె నద్భుతముగాఁగ." (కళా. 2. ఆ.)

తోఁడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తోడకము శబ్దం దగ్గిర చూడండి.

త్రిమ్మరు ధాతువుపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి త్రిమ్మట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర.

లో త్రిప్పుట, ఆపద అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. యుగముల త్రిమ్మటఁ గాలం....." (హరి. ఉ. 9. 62.)

త్రిమ్మరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం త్రిమ్మరి శబ్దం దగ్గిర చూడండి.

నిండు ధాతువుకు శ. ర. లో పూర్ణమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి నింట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జలపూరము అనే అర్థం కనిపిస్తోంది. "క. ..... మధు వాహిని పెన్నింటం దేలుచు సమ్మద కంటకి....." (హరి. ఉ. 6. ఆ.)

నిండు- మూల ధాతు రూపం కోసం నిండు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పండు ధాతువుకు శ. ర. లో ఫలించు, శయనించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పంట శబ్దం ఏర్పడింది. ఇక్కడ -ట ప్రత్యయాన్ని భావార్థకంగా కూడా చెప్పవచ్చు. దీనికి శ. ర. లో పండుట, కృషి, ఫలము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. మితి నిపుడబ్దతం బరిణమించిన తోమె చాలుఁ బంటకు....." (ఆము. 4. 97.)

పండు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పండు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పాడు ధాతువుకు శ. ర. లో పాటపాడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -ట ప్రత్యయం కర్మార్థంలో చేరి పాట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సంగీతము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. ..... లాభము నొండు పాట సఫలత్వము వొందునె కౌరవేశ్వరా." (భార. సభా. 1. ఆ.). ఈ ప్రయోగంలో -ట ప్రత్యయం భావార్థకం.

పాడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పాడు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పూను ధాతువుపై -ట ప్రత్యయం చేరి పూఁట శబ్దం ఏర్పడింది. దీనికి సంధ్య, దినము, కాలము, ఒకడు చేయవలసిన పనిని నేను చేయుదునని పూనుట, ప్రతిభూతత్వము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. రేపటి పూఁట నెన్నికొని వ్రేఁడు పసింగొని పోయి మేపితా....." (విజ్ఞా. ప్రా. కాం.). పూనుట అనే అర్థంలో -ట ప్రత్యయం కృదంతం. భావార్థకం. కాలవాచకం కృదంతం కాకపోవచ్చు.

పూను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పూనిక శబ్దం దగ్గిర చూడండి.

మండు ధాతువుకు శ. ర. లో జ్వలించు, చుఱుకుమని నొచ్చు, ఈర్ష్యాదులచేఁ దపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మంట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జ్వాల, కోపము, చురుకుమనెడి నొప్పి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తే. ..... వారి కంచిత స్నేహమున మంటలధికమగును." (వి. పు. 7. ఆ.). ఇక్కడ -ట ప్రత్యయం భావార్థకం.

మండు ధాతువుకు మూలద్రావిడ భాషలో మన్‌త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం మొదట శకటరేఫగా మారి ఆ తరువాత డకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి మన్డు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి మండు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. మన్‌త్->మన్‌ఱ్->మన్‌డ్->మన్‌డ్ఉ>మన్డు>మండు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 452)

ముడుచు ధాతువుపై -ట ప్రత్యయం కర్మార్థంలో చేరి మూట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బట్టలు లోనగువాని ముడియ అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... ద్రవిణంబు మూట వారలకు నిచ్చి....." (హర. 1. 20.)

వండు ధాతువుపై -ట ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి వంట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పాకము, ఏఱుపిడక అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వండు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వంటకము శబ్దం దగ్గిర చూడండి.

వనరు ధాతువుకు శ. ర. లో శోకించు, దీనాలాపము చేయు, విలపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి వనట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వనరుట, శోకము, వగపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... వదలు వనట మూఢు నట్లు వనరందగునే." (భార. శాం. 4. ఆ. 8.)

వనరు- మూల ధాతు రూపం కోసం వనరు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

విను ధాతువుపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి వింట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వినుట, శ్రవణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ..... నెన్నఁ డైన దొంటి కతలందు జెప్పగా వింట గలదె....." (సారంగ. 2. 238.)

విను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వినికి శబ్దం దగ్గిర చూడండి.

వేసరు ధాతువుపై -ట ప్రత్యయం భావార్థంలో చేరి వేసట శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అలపు, అలసట, శ్రమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. వేసట లేక భీమ పృథివీ పతి వందన యాన నాంబుజోల్లాస....." (నైష. 5. 163.)

వేసరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వేసరము శబ్దం దగ్గిర చూడండి.

2. 48. -టు

1. ఆటు	7. తూఁటు
2. ఏటు	8. పాటు
3. ఓటు	9. పోటు
4. కాటు	10. వాటు
5. చేటు	11. వెగటు
6. చోటు	12. వ్రేఁటు

అడుచు ధాతువుకు శ. ర. లో కొట్టు, తాడించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి ఆటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని మిగిలిన వర్ణాలు లోపించి, మొదటి వర్ణం దీర్ఘ మైంది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో అడుపు, హతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆటున మూర్ఛవోయిన." (ని. 7. 52.)

అడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో అట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉచు అనుబంధంగా చేరి అడుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. అట్->అడ్->అడ్-ఉ->అడ్-ఉచ్->అడ్-ఉచ్ఉ>అడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 279)

తమిళం- అటి (ధా./నా. వా.); మలయాళం- అటిక్క (ధా.); కన్నడం- అడచు (ధా.) {DEDR- 77: P. NO. 8}

ఏయు ధాతువుకు శ. ర. లో (బాణము) ప్రయోగించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి ఏటు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బాణ ప్రయోగము, బాణహతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. పోరిరేటును వ్రేటును బోటు నొక్క యలవిఁ జెలగంగ నుభయ సైన్యముల వారు." (భార. భీష్మ. 3. ఆ. 225.)

ఏయు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఏయ్-, ఏ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఏయ్- ధాతువుకు ఉకారం చేరి ఏయు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 312)

తమిళం- ఎయ్ (ధా/నా. వా.); మలయాళం- ఎయ్యుక (ధా.); కన్నడం- ఎసు, ఎసె, ఇసు, ఏయ్ (ధా.), ఏసు (నా. వా.) DEDR- 805: P. NO. 79}

ఓడు ధాతువుపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి ఓటు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అపజయము, భంగము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. నీటఁ బుట్టిన వాఁడు కాడోటు వహ్ని." (స్వా. 3. ఆ.)

ఓడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఓడిక శబ్దం దగ్గిర చూడండి.

కఱచు ధాతువుకు శ. ర. లో అభ్యసించు, కాటుచేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి కాటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని మిగిలిన

వర్ణాలు లోపించి, మొదటి వర్ణం దీర్ఘ మైంది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో కఱచుట, కఱచినగాయము, మాఁడియడుగంటుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "మా కఱచిన కాట్లకున్ శిశువు కాయము తోలును నుగ్గదయ్యె." (లక్ష్మీ. 4. ఆ.)

కఱచు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో కత్-, కల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కత్- ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి కఱచు ధాతువు తెలుగులో ఏర్పడింది. కత్->కట్->కట్-అ->కట్-అచ్->కట్-అచ్ఉ>కఱచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 326)

తమిళం- కల్ (ధా.); మలయాళం- కల్క్క (ధా.); కన్నడం- కల్, కలి (ధా.) {DEDR- 1297: P. NO. 120}

చెడు ధాతువుపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి చేటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని -డు వర్ణం లోపించి, మొదటి వర్ణం దీర్ఘ మైంది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో నాశము అనే అర్థం కనిపిస్తోంది. "ఆ. ..... మును గోసికొనఁ జవి చేటె కాదు విత్తు చేటుఁ గలుగు." (భార. ఉద్యో. 2. ఆ. 56.)

చెడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చెట్ట శబ్దం దగ్గిర చూడండి.

చొచ్చు ధాతువుకు చొఱు ఆదేశమయింది. చొఱుపై -టు ప్రత్యయం కర్మార్థంలో చేరి చోటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని -ఱు వర్ణం లోపించి, ధాత్వాదిలో ఉన్న హ్రస్వం దీర్ఘ మైంది. చోటు శబ్దానికి శ. ర. లో తావు, ప్రదేశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. జున్ను డెప్పరంపుఁ జోటైన చఱినున్న....." (భార. స్త్రీ. 1. ఆ. 19.)

చొచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చొరవ శబ్దం దగ్గిర చూడండి.

తూఱు ధాతువుకు శ. ర. లో చొచ్చు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి తూఁటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని -ఱు వర్ణం లోపించింది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో చిల్లి, రంధ్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. తూము తూఁటనఁగను దూపరమనఁగను....." (ఆం. భా. 1. 145.)

తూఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో తూత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి తూఱు ధాతువు ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 388)

తమిళం- తుఱు (ధా.); మలయాళం- తూఱుక (ధా.); కన్నడం- తూఱు (ధా.)

పడు ధాతువుకు శ. ర. లో పతనమగు, శ్రమమునొందు, రాలు, శయనించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి పాటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని -డు వర్ణం లోపించి, మొదటి వర్ణం దీర్ఘ మైంది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో పడుట, శ్రమము, ఆపద, సముద్రజలోల్బణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. వార్ధిలో పలంబడి యందుఁ బడ్డదియె పాటుగఁదీఱ మునింగి పోయిరే." (కళా. 6. ఆ.)

పడు ధాతువుకు మూలద్రావిడ భాషలో పత్-, పట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పట్- ధాతువులోని టకారం డకారంగా మారి దాని మీద ఉకారం చేరి పడు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 424)

తమిళం- పటు (ధా.); మలయాళం- పటుక (ధా.), పటుక్క (నా. వా.); కన్నడం- పడు (ధా./నా. వా.) {DEDR- 3852: P. NO. 344-45}

పొడుచు ధాతువుకు శ. ర. లో పోట్లాడు, ఉదయించు, పిడికిలి లోనగువానితో క్రుమ్ము మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి పోటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని మిగిలిన వర్ణాలు లోపించి, మొదటి వర్ణం దీర్ఘ మైంది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో పొడుపు, యుద్ధము, సముద్రోల్బణము, శౌర్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. వెఱవకు మన్న పోటు కురువీరుల తోడ నశక్యమేనియ..." (సం.)

పొడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొళ్-, పొట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొట్- ధాతువులోని టకారం డకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి పొడుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొట్->పొడ్->పొడ్-ఉ->పొడ్-ఉచ్->పొడ్-ఉచ్ఉ>పొడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 439-40)

తమిళం- పొటి (ధా./నా. వా.); మలయాళం- పొటియుక, పొటిక్క (ధా.); కన్నడం- పొడె (ధా.) {DEDR- 4481: P. NO. 396}

వైచు (వయిచు) ధాతువుకు శ. ర. లో విసరివేయు, విక్షేపించు, పడవేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి వాటు శబ్దం ఏర్పడింది. బా. వ్యా. కృ. సూ. 8. ప్రకారం ధాతువులోని మిగిలిన వర్ణాలు లోపించి, మొదటి వర్ణం దీర్ఘ మైంది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో వైచుట, దెబ్బ, హతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. వడివైచు తమతమ వాటుల చేత." (రా. యు. కాం.)

వైచు (వయిచు)- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వెగచు ధాతువుకు శ. ర. లో వెక్కు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -టు ప్రత్యయం చేరి వెగటు శబ్దం ఏర్పడింది. ధాతువులోని -చు వర్ణం లోపించింది. దానిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరింది. దీనికి శ. ర. లో వైరస్యము అనే అర్థం కనిపిస్తోంది. "తనకు సిగ్గు వెగటును బొడమ." (స్వా. 2. ఆ.)

వెగచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వ్రేయు ధాతువుకు శ. ర. లో కొట్టు, నఱకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -టు ప్రత్యయం భావార్థంలో చేరి వ్రేఁటు శబ్దం ఏర్పడింది. ధాతువులోని -యు వర్ణం లోపించింది. దానిపై -టు ప్రత్యయం చేరింది. దీనికి శ. ర. లో వ్రేయుట, దెబ్బ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. వ్రేటున కనువైన రీతిమైఁ దమ వాగెసన్న వెంబడిగ నశ్వములు మెలఁగ." (కళా. 8. ఆ.)

వ్రేయు ధాతువుకు మూలద్రావిడ భాషలో వేత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. ఆ తరువాత సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం వ'కి విధింపబడింది. అనుబంధంగా -యు చేరి వ్రేయు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 499)

వ్రేయు ధాతువుకు ఇతర భాషా రూపాలను TVB లో ఉదాహరించలేదు.

2. 49. -డు

1. అతుకుడు
2. అదుముడు
3. అమ్ముడు
4. అలుకుడు
5. అల్లుడు
6. ఆఱుడు
7. ఇంకుడు
8. ఉప్పుడు
9. ఎక్కుడు
10. ఏదుడు
11. ఒత్తుడు
12. కక్కుడు
13. కదలుడు
14. కప్పుడు
15. కాఁగుడు/క్రాఁగుడు
16. కాఁపుడు
17. కుట్టుడు
18. కూకుడు
19. క్రుక్కుడు
20. క్రుమ్ముడు
21. గిల్లుడు
22. గీఱుడు
23. చిమ్ముడు
24. చిలుకుడు
25. చీరుడు
26. చీఱుడు
27. చేఁపుడు
28. చోపుడు
29. జరుగుడు
30. జరుపుడు

31. జాఱుడు
32. తగులుడు
33. తడవుడు
34. తప్పుడు
35. తలఁగుడు
36. తాకుడు
37. తిరుగుడు
38. తెగుడు
39. తెలుపుడు
40. తొలఁగుడు
41. తోముడు
42. త్రాగుడు/త్రావుడు
43. త్రుంగుడు
44. త్రుంపుడు
45. త్రొక్కుడు
46. త్రోపుడు
47. దంపుడు
48. దాఁపుడు
49. దబ్బుడు
50. దిగుడు
51. దూఁకుడు
52. దెప్పుడు
53. దోఁకుడు
54. దోఁపుడు
55. నంజుడు
56. నఱకుడు/నఱుకుడు
57. నలఁగుడు
58. నలుఁగుడు
59.నిక్కుడు
60. నూకుడు
61. నెమకుడు
62. నొక్కుడు
63. పట్టుడు
64. పాఱుడు
65. పిలుపుడు
66. పులుముడు
67. పెంపుడు
68. పెట్టుడు
69. పెరుఁగుడు
70. పేరుడు
71. పొక్కుడు
72. పొదుగుడు
73. పొసఁగుడు
74. ప్రాఁకుడు
75. ప్రాముడు
76. ప్రేఁపుడు
77. ప్రేలుడు
78. మగ్గుడు
79. మాఁగుడు
80. మాపుడు
81. మేముడు
82. మొఱుగుఁడు
83. మ్రింగుడు
84. మ్రొక్కుడు
85. మ్రోఁగుడు
86. రాపుడు
87. రుద్దుడు
88. రొల్లుడు
89. వెదకుడు/వెనకుడు
90. వెలుపుడు
91. వేఁపుడు
92. వేల్పుడు
93. సోఁకుడు

అతుకు ధాతువుపై -డు ప్రత్యయం చేరి అతుకుడు శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో అచ్చతికిన పడుగు అనే అర్థం కనిపిస్తోంది. ఇక్కడ -డు ప్రత్యయం భావ, కర్త్రర్థాల్లో చేరింది.

అతుకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అతకడము శబ్దం దగ్గిర చూడండి.

అదుము ధాతువుకు శ. ర. లో అణఁచు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి అదుముడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అదుముట అనే అర్థం కనిపిస్తోంది.

అదుము ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో అత్-ఉమ్ప్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని తకారం దకారంగా మారింది. ధాత్వాంతంలోని పకారం బకారంగా మారింది. దానికి ఉకారం చేరి అదుమ్బు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి. అదుంబు అని అయింది. ఆ తరువాత బకారం లోపించి అదుము ధాతువు

తెలుగులో ఏర్పడింది. అత్-ఉమ్ప్->అద్-ఉమ్ప్->అద్-ఉమ్బ్->అద్-ఉమ్బ్ఉ>అదుమ్బు>అదుంబు> అదుము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 281)

తమిళం- అతక్కు (ధా.); కన్నడం- అదుబు, అదుము (ధా.)

అమ్ము ధాతువుకు శ. ర. లో విక్రయించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి అమ్ముడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వెలకు ఒక వస్తువునిచ్చుట, విక్రయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అమ్ము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అలుకు ధాతువుకు శ. ర. లో భయపడు, ఇల్లు లోనగువాని నలుకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి అలుకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అలికిడి, రొద, ధ్వని అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ఒంటి పాటునఁ గౌఁగి లొసఁగుఁ దత్తఱముతో నంతలోపల మళ్లు నలుకుడైన." (దశా. 8. 225.)

అలుకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అలికిడి శబ్దం దగ్గిర చూడండి.

అల్లు ధాతువుకు శ. ర. లో (తీఁగ) ప్రాఁకు, అల్లికవేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి అల్లుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అల్లిక అనే అర్థం కనిపిస్తోంది.

అల్లు మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అల్లకము శబ్దం దగ్గిర చూడండి.

ఆఱు ధాతువుకు శ. ర. లో ఉపశమిల్లు, తడితీయు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి ఆఱుడు శబ్దం ఏర్పడింది.

ఆఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఆత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి ఆఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఆత్->ఆఱ్->ఆఱ్-ఉ>ఆఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 290)

తమిళం- ఆఱు (ధా.); మలయాళం- ఆఱుక (ధా.); కన్నడం- ఆఱ్, ఆఱు (ధా.) {DEDR- 404: P. NO. 37}

ఇంకు ధాతువుకు శ. ర. లో వట్టు, శోషిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి ఇంకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇంకుట అనే అర్థం కనిపిస్తోంది.

ఇంకు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇమ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని ఉభయోష్ట్య అనునాసికానికి కంఠ్యానునాసికం వచ్చింది. దానికి -కు అనుబంధంగా చేరి ఇఙ్కు అనే రూపం ఏర్పడింది. ఆ తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ఇంకు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇమ్->ఇఙ్->ఇఙ్-క్->ఇఙ్-క్ఉ>ఇఙ్కు>ఇంకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 291)

తమిళం- ఇంకు (ధా.); కన్నడం- ఇఙ్కు (ధా.)

ఉప్పు ధాతువుకు శ. ర. లో ఆవిరి పోక యుడికించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి ఉప్పుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉప్పుట అనే అర్థం కనిపిస్తోంది.

ఉప్పు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఉప్పు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఎక్కు ధాతువుపై -డు ప్రత్యయం చేరి ఎక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి ఆరోహణము, వాహనము , వింటినారి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. మెలఁతుక నెక్కుడల్లన నేర్పుచు." (రా. ఆర. కాం.). ఇక్కడ -డు ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరింది.

ఎక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఏదు ధాతువుకు శ. ర. లో నశించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి ఏదుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విడుపు అనే అర్థం కనిపిస్తోంది.

ఏదు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఎయ్-, ఎ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఎ-

అనే మూల ధాతువు దీర్ఘంగా మారింది. దానికి అనుబంధంగా -దు చేరి ఏదు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 311)

ఒత్తు ధాతువుకు శ. ర. లో పొడుచుకొను, ఒఱగు, ఘనమగు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి ఒత్తుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అదుముడు, పీడనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఒత్తు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒత్-̲ అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ త̲కారం ద్విత్వ తకారంగా మారింది. దానికి ఉకారం చేరి ఒత్తు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఒత్->ఒత్-త్->ఒత్-త్ఉ>ఒత్తు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 315)

తమిళం- ఒట్టు (ధా./నా. వా.); మలయాళం- ఒత్తనమ్ (ధా.), ఒత్తల్ (నా. వా.); కన్నడం- ఒత్తు (ధా./నా. వా.) {DEDR- 1021: P. NO. 98}

కక్కు ధాతువుకు శ. ర. లో కడుపులోనిది వెలిపుచ్చు, వెడలించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి కక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కక్కుట అనే అర్థం కనిపిస్తోంది.

కక్కు పూర్వ ధాతు రూపం క్రక్కు అనేది. దీనికి మూలద్రావిడ భాష ధాతు రూపం కనిపించటం లేదు.

కదలు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి కదలుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ప్రయాణము అనే అర్థం కనిపిస్తోంది. "మీరలప్పడే కదలుడు చాటి చెప్పుఁడెఱుగన్." (శశాం. 4. ఆ.)

కదలు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కదలిక శబ్దం దగ్గిర చూడండి.

కప్పు ధాతువుకు శ. ర. లో క్రమ్ము, ఆచ్ఛాదించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం చేరి కప్పుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆచ్ఛాదనము అనే అర్థం కనిపిస్తోంది. ఇక్కడ -డు ప్రత్యయం భావ, కర్త్రర్థాల్లో చేరింది.

కప్పు- మూల ధాతు రూపం కోసం కప్పు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కాఁగు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి కాఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తపించుట, తపనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కాఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కాఁగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కాఁగు (అకర్మక) ధాతువుపై -చువర్ణం చేరి కాఁచు రూపం ఏర్పడింది. పకారం ఆదేశమయి కాఁపు (సకర్మకం)గా మారింది. దానిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి కాఁపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కాఁచుట అనే అర్థం కనిపిస్తోంది.

కాఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కాఁగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కుట్టు ధాతువుకు శ. ర. లో ఆకుకుట్టు, గుడ్డలుకుట్టు, తేలులోనగునవి కుట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి కుట్టుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కుట్టుడు అనే అర్థం కనిపిస్తోంది.

కుట్టు- మూల ధాతు రూపం కోసం కుట్టు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కూకు ధాతువుకు తె. అ. ని. లో కుంకు, అస్తమించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం చేరి భావార్థంలో కూకుడు శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో అస్తమయం అనే అర్థం కనిపిస్తోంది.

క్రుక్కు ధాతువుకు శ. ర. లో పేలులోనగువానిఁ జేతి బొటన వ్రేలి గోటితో చదుపు, అడఁచు, తుఱుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి క్రుక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో క్రుక్కుట అనే అర్థం కనిపిస్తోంది.

క్రుక్కు ధాతువుకు మూలద్రావిడ భాషలో కూత్-̲, అనే రూపం మూలదక్షిణ ద్రావిడ భాషలో కుత్-̲, కుత్-̲ఉక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కుత్-̲ఉక్క్- లోని దంతమూలీయ తకారం

తెలుగులో మొదట శకటరేఫగా ఆ తరువాత సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం క'కి విధింపబడింది. ధాత్వాంతంలో ఉకారం చేరి క్రుక్కు ధాతువు తెలుగులో ఏర్పడింది. కుత్-ఉక్క్->కుట్-ఉక్క్->కుర్-ఉక్క్->కుర్-క్క్->కుర్-క్క్ఉ>క్రుక్కు>(కుక్కు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 341)

క్రుమ్ము ధాతువుకు శ. ర. లో నలియగొట్టు, పొడుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం చేరి భావార్థంలో క్రుమ్ముడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (కొమ్ముల) పొడుపు అనే అర్థం కనిపిస్తోంది.

క్రుమ్ము- మూల ధాతు రూపం కోసం క్రుమ్ము (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

గిల్లు ధాతువుకు శ. ర. లో నఖక్షతము చేయు, ఆకులు లోనగువాని గోయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి గిల్లుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నఖక్షతం అనే అర్థం కనిపిస్తోంది.

గిల్లు- మూల ధాతు రూపం కోసం గిల్లు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

గీఱు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి గీఱుడు శబ్దం ఏర్పడింది. దీనికి గోఁకుడు, భేదనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

గీఱు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం గీఱ శబ్దం దగ్గిర చూడండి.

చిమ్ము ధాతువుకు శ. ర. లో మీటు, వైచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి చిమ్ముడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చిమ్ముట, విక్షేపము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

చిమ్ము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చిలుకు ధాతువుకు శ. ర. లో చిందు, ప్రసరించు, మీఱు, చల్లు, త్రెచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి చిలుకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చిలుకుట అనే అర్థం కనిపిస్తోంది.

చిలుకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చీరు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి చీరుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చీల్చుట, పిలుపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

చీరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చీరిక శబ్దం దగ్గిర చూడండి.

చీఱు ధాతువుకు శ. ర. లో గీఱు, చీల్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి చీఱుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చీల్చుట, విదారణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

చీఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో కీత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని పదాది కకారం తాలవ్యీకరణం జరిగి చకారంగా మారింది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి చీఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. కీత్->కీట్->చీట్->చీట్-ఉ>చీఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 358)

తమిళం- చీఱు (ధా.); కన్నడం- కీఱు (ధా.)

చేపు ధాతువుకు శ. ర. లో పాలుద్రవించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి చేఁపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చేఁపుట అనే అర్థం కనిపిస్తోంది. "పాల చేఁపుడుఁ జనుదోయి పొంగు." (హంస. 2. ఆ.)

చేపు ధాతువుకు మూలద్రావిడ భాషలో చే- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -పు అనుబంధంగా చేరి చేపు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 364)

తమిళం- చేక్కు (ధా.), చేకై క్ (నా. వా.); కన్నడం- చేపు (ధా.) {DEDR- 2803: P. NO. 243}

చోపు ధాతువుకు శ. ర. లో కలచు, త్రోలు, తఱుము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు

ప్రత్యయం భావార్థంలో చేరి చోపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కలఁత అనే అర్థం కనిపిస్తోంది. "గీ. కలయఁ జోపుడు వెట్టింపఁ గరియుఁ గిరియుఁ....." (ఉ. రా. 2. ఆ.)

చోపు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చోపు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

జరుగు ధాతువుకు శ. ర. లో ఱొమ్ముతో ప్రాకు, జాఱు, జీవనము నడచు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి జరుగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జాఱుడు, స్థలనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

జరుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో చార్-, చర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చర్- అనే మూల ధాతువులోని చకారం జకారంగా మారి దానికి -ఉగు అనుబంధంగా చేరి జరుగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. చర్->జర్->జర్-ఉ->జర్-ఉగ్->జర్-ఉగ్ఉ>జరుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 367)

తమిళం- చేరి (ధా./నా. వా.); మలయాళం- చరియుక (ధా.); కన్నడం- సరి (ధా./నా. వా.) {DEDR-2360: P. NO. 208}

జరుగు (అకర్మక) ధాతువుపై -పు ప్రత్యయం చేరి జరుపు (సకర్మకం)గా మారింది. దాని మీద -డు ప్రత్యయం భావార్థంలో చేరి జరుపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దినములను జరుపుట అనే అర్థం కనిపిస్తోంది.

జరుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం జరుగుడు శబ్దం దగ్గిర చూడండి.

జాఱు ధాతువుకు శ. ర. లో జరగు, ఱుఱుకు, వదలు, స్రవించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి జాఱుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జాఱుట, గళనము, అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. చలియించు మది చొప్పు జాఱుడుఁగొప్పు." (సా. 3. భా.)

జాఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో చా-త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని చకారం జకారంగా మారింది. ధాతువులో ఉన్న దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి జాఱు ధాతువు తెలుగులో ఏర్పడింది. చా-త్->జా-త్->జా-ఱ్->జా-ఱ్ఉ>జాఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 368)

తమిళం- చాఱు (ధా.); మలయాళం- చాఱుక (ధా.); కన్నడం- జాఱు (ధా./నా. వా.)

తగులు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తగులుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తగులుట అనే అర్థం కనిపిస్తోంది. "క. ..... దగవైన విధము దక్కఁ దగులుడాపద దెచ్చున్." (భార. శాం. 3. ఆ.)

తగులు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తగులము శబ్దం దగ్గిర చూడండి.

తడవు ధాతువుకు చేతులతో అట్టిట్టు ప్రాఁకు, దోఁగాడు, నిమురు, వెదకు, విచారించు, ప్రస్తావించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తడవుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వెదకుట, అన్వేషణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తడవు ధాతువుకు మూలదక్షిణ ద్రావిడ భాషలో తట్-అవ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి ధాత్వాంతంలో ఉకారం చేరి తడవు ధాతువు తెలుగులో ఏర్పడింది. తట్-అవ్->తడ్-అవ్->తడ్-అవ్-ఉ>తడవు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 375)

తమిళం- తటవు (ధా.); మలయాళం- తటవుక (ధా./నా. వా.); కన్నడం- తడవు (ధా.)

తప్పు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తప్పుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తప్పుట అనే అర్థం కనిపిస్తోంది.

తప్పు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తప్పిదము శబ్దం దగ్గిర చూడండి.

తలఁగు ధాతువుకు శ. ర. లో తొలఁగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తలఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తొలఁగుట అనే అర్థం కనిపిస్తోంది.

తలఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో తళ్-అజ్క్-అనే ధాతు రూపం కనిపిస్తోంది. తళ్-లోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. అనుబంధంగా ఉన్న అజ్క్-లోని కకారం గకారంగా మారింది. దానికి ఉకారం చేరి తలజ్గు అనే రూపం ఏర్పడింది. ఆ తరువాత వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి తలంగు అని అయింది. పిమ్మట పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి తలఁగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. తళ్-అజ్క్->తల్-అజ్క్->తల్-అజ్గ్->తల్-అజ్గ్ఉ>తలజ్గు>తలంగు>తలఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 379)

తమిళం/మలయాళం/కన్నడం- తళ్ళు (ధా.)

తాఁకు ధాతువుకు శ. ర. లో మార్కొను, అంటు, యుద్ధము (ముట్టు) అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీని పై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తాఁకుడు శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో ముట్టుకోవడం, తాకడం, సత్తువ, బలం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తాఁకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తాఁకిడి శబ్దం దగ్గిర చూడండి.

తిరుగు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తిరుగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తిరుగుట, భ్రమణము, మాఱుపాటు, మఱు, చక్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. సరకు సేయదు తిరుగుళ్లఁజామ పిఱుదు." (హన. 4. ఆ.)

తిరుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తిరగలి శబ్దం దగ్గిర చూడండి.

తెగు ధాతువుకు శ. ర. లో ఖండితమగు, ఛిన్నమగు, చచ్చు, తీర్పగు, సాహసించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తెగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తెగుట, విచ్ఛేదము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తెగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెంపి శబ్దం దగ్గిర చూడండి.

తెలియు (అకర్మక) ధాతువుపై -పు ప్రత్యయం చేరి తెలుపు (సకర్మకం)గా మారింది. దాని మీద -డు ప్రత్యయం భావార్థంలో చేరి తెలుపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఎఱుక అనే అర్థం కనిపిస్తోంది. "తెలుపుడు దెల్పు చప్పుడును." (రామా. 8. ఆ.)

తెలియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెల్లము శబ్దం దగ్గిర చూడండి.

తొలఁగు ధాతువుకు శ. ర. లో ఒదుఁగు, అపసరిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తొలఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తొలఁగుడు, అపసరణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తొలఁగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో తొల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. తొల్-ధాతువుకు -అగు అనుబంధంగా చేరి తొలగు ధాతువు తెలుగులో ఏర్పడింది. తొల్->తొల్-అ->తొల్-అగ్->తొల్-అగ్ఉ>తొలగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 396)

తమిళం- తొలై (ధా.); కన్నడం- తొలగు, తొలజ్గు (ధా.)

తోము ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి తోముడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (ముఱికిపోవ) రుద్దుట అనే అర్థం కనిపిస్తోంది.

తోము- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తోమకము శబ్దం దగ్గిర చూడండి.

త్రాగు ధాతువుకు శ. ర. లో పానముచేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి త్రాగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పానము అనే అర్థం కనిపిస్తోంది. దీనికి త్రావుడు అనే మరో రూపం కూడా కనిపిస్తోంది. "చిట్టకంపుఁ ద్రాగుడు." (ఆము. 2. ఆ.)

త్రాగు ధాతువుకు మూలద్రావిడ భాషలో చార్-, తార్-, ఆర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తార్- అనే ధాతువులోని రకారం వర్ణవ్యత్యయం జరిగి త'కి విధింపబడింది. దాని మీద -గు చేరి త్రాగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. తార్->తార్-గ్->తార్-గ్ఉ>త్రాగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 398)

తమిళం- ఆర్ (ధా.), ఆర్వు (నా. వా)

త్రుంగు ధాతువుకు శ. ర. లో తునుకలగు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి త్రుంగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ.ర.లో నాశము, ప్రళయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

త్రుంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

త్రుంగు ధాతువుకు శ. ర. లో తునుకలగు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి త్రుంచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం చేరి త్రుంపు గా మారింది. త్రుంపు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి త్రుంపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఖండము అనే అర్థం కనిపిస్తోంది.

త్రుంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

త్రొక్కు ధాతువుకు శ. ర. లో పాదముతో నదుము అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి త్రొక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో త్రొక్కుట, ఆపద, పక్షిరతము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. త్రొక్కుడు దాన మీ వరుస రోయక వేఁడుదు రేజగంబులన్." (భాగ. 6. స్కం.)

త్రొక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం త్రొక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

త్రోచు ధాతువుకు శ. ర. లో వడిగొను, పూను, నడచు, కవియు, మీఱు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం చేరి త్రోపు (సకర్మకం) గా మారింది. త్రోపు ధాతువుపై -డు ప్రత్యయం కర్మార్థంలో చేరి త్రోపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో త్రోపు అనే అర్థం కనిపిస్తోంది. "సీ.....సాధన విశేషము త్రోపు డనఁ దఱిమెన యన నలరుచుండు." (ఆం. భా. 2. 301.)

త్రోచు ధాతువుకు మూలద్రావిడ భాషలో తుర్-, తొర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తొర్- ధాతువులోని రకారం వర్ణవ్యత్యయం జరిగి త'కి విధింపబడింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. దానికి అనుబంధంగా చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి త్రోచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తొర్->తోర్->తోర్-చ్->తోర్-చ్ఉ>త్రోచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 400)

తమిళం- తుర (ధా.); మలయాళం- తురత్తుక (ధా.)

దంగు ధాతువుకు శ. ర. లో బియ్యములోనగునది పై తవుడు పోవునట్లు మెదుగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -చు ప్రత్యయం చేరి దంచు (సకర్మకం) గా మారింది. దీనిపై -పు ప్రత్యయం చేరి దంపుగా మారింది. దంపు మీద -డు ప్రత్యయం భావార్థంలో (కర్మార్థకం కూడా) చేరి దంపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దంచుట, దంపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దాఁగు ధాతువుకు శ. ర. లో మఱుఁగుపడు, తిరోహితమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి దాఁచు (సకర్మకం)గా మారింది. దాని మీద -పు ప్రత్యయం చేరి దాఁపు అయింది. దాఁపు మీద డు ప్రత్యయం భావార్థంలో చేరి దాఁపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దాఁచుట, గోపనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... యే మంచుఁ దెంపుచేఁ గట్టిన దాఁపుడు పట్టుకోక." (పార్వ. 5. 217.)

దాఁగును TVB లో ధాతువుగా చూపించలేదు. దాఁగు మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దబ్బు ధాతువుకు శ. ర. లో చెప్పు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో (కర్త్రర్థకం కూడా) చేరి దబ్బుడు శబ్దం ఏర్పడింది. దీనికి మాఁత, దబ్బడము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దబ్బు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దిగు ధాతువుకు శ. ర. లో మీద నుండి క్రిందికి వచ్చు, దిగుమతియగు, ప్రయాణమైపోవునపుడు దారిలో విడియు, దిగబడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం కర్త్రర్థంలో (భావార్థకం కూడా) చేరి దిగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆనతము, తక్కువ అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "క. ..... కెక్కుడు విట దిగుడు వియొంద నెన్నియె నిదియును నొక్కటి....." (ఆము. 6. 60.)

దిగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇట్-ఇక్/-ఉక్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- తెలుగులో అచ్చుల మధ్య డకారంగా మారి ఆ తరువాత దకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి ధాత్వాద్యచ్చు డ తరువాతి స్థానానికి వచ్చింది. అనుబంధంగా ఉన్న కకారానికి గకారం వచ్చి దాని మీద ఉకారం చేరి దిగు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. ఇట్-ఇక్->ఇడ్-ఇక్->ఇద్-ఇక్->ద్ఇ-ఇక్->ద్ఇ-క్->ద్ఇ-గ్->ద్ఇ-గ్ఉ>దిగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 401-02)

తమిళం- ఇటి (ధా.); మలయాళం- ఇటిక (ధా.); కన్నడం- ఇటి (ధా.) {DEDR- 502: P. NO. 48}

దూఁకు ధాతువుకు శ. ర. లో దుముకు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి దూఁకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఎగుడుదిగుడు అనే అర్థం కనిపిస్తోంది. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "సీ. చౌకళిం పనఁగను దూఁకు డనంగను వల్గిత్మమ్మగును." (ఆం. భా. 2. 198.)

దూఁకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దెప్పు ధాతువుకు శ. ర. లో (ఒకఁడు చేసిన మేలును కీడును) ఎదుట చెప్పు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి దెప్పుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దెప్పుట అనే అర్థం కనిపిస్తోంది.

దెప్పు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దోఁకు ధాతువుకు శ. ర. లో నేలను ఎదురుగ చెక్కు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి దోఁకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దోఁకుట, దోఁకిస అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దోఁకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దోఁచు ధాతువుకు శ. ర. లో దొంగిలించు, అపహరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం చేరి దోఁపు (సకర్మకం)గా మారింది. దాని మీద -డు ప్రత్యయం భావార్థంలో చేరి దోఁపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దోఁచుకొనుట, కొల్ల అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దోఁచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నంజు ధాతువుకు శ. ర. లో (కూరలోనగు వ్యంజనములను) తిను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం కర్మార్థంలో చేరి నంజుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మాంసము, ఎఱచి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నంజు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నఱకు ధాతువుకు శ. ర. లో ఖండించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి నఱకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఖండనము అనే అర్థం కనిపిస్తోంది. దీనికి నఱుకుడు అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది.

నఱకు- మూల ధాతు రూపం కోసం నఱకు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

నలఁగు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి నలఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పీడనము అనే అర్థం కనిపిస్తోంది.

నలఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నలఁక శబ్దం దగ్గిర చూడండి.

నలుఁగు ధాతువుకు శ. ర. లో నలియగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి నలుఁగుడు శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో నలఁగుడు రూపాంతరంగా కనిపిస్తోంది. "ఆ. తా వసించు చోటఁ దగ నల్లుడాయెనా....." (వేమన. 1. 67.)

నలుఁగు మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నలఁక శబ్దం దగ్గిర చూడండి. నలఁగు నలుఁగు ఈ రెండు ధాతువులు ఒకే మూల రూపాన్ని కలిగి ఉన్నాయి.

నిక్కు ధాతువుకు ఉన్నతమగు, గర్వించు, అతిశయించు వర్ధిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి నిక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉన్నతి అనే అర్థం కనిపిస్తోంది.

నిక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నిక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

నూకు ధాతువుకు శ. ర. లో త్రోచు, త్రోలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి నూకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో త్రోపుడు అనే అర్థం కనిపిస్తోంది.

నూకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో నూన్క్-, నూక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నూక్క్- అనే మూల ధాతువులోని ద్విత్వ కకారంలో ఒక కకారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి నూకు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. నూక్క్->నూక్->నూక్ఉ>నూకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 417)

తమిళం- నూక్కు (ధా.); కన్నడం- నూకు, నూగు, నూజ్కు (ధా.)

నెమకు ధాతువుకు శ. ర. లో వెదకు, అన్వేషించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై డు ప్రత్యయం భావార్థంలో చేరి నెమకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నెమకుట, అన్వేషణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నెమకు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నొక్కు ధాతువుకు శ. ర. లో అదుము అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి నొక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నొక్కు అర్థం కనిపిస్తోంది. "సీ. తలిరుపైఁ గెంపులు దాఁపిన చందాన మునిపండ్ల నొక్కుళ్ల మోములలర." (య. 5. ఆ.)

నొక్కు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పట్టు ధాతువుకు శ. ర. లో చెల్లు, బహుకాలము చెల్లు, పద్దుపట్టు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పట్టుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పట్టుదల అనే అర్థం కనిపిస్తోంది.

పట్టు- మూల ధాతు రూపం కోసం పట్టు(-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పాఱు ధాతువుకు శ. ర. లో పరుగెత్తు, ప్రవహించు, ప్రసరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పాఱుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పాఱుట, ప్రవాహము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పాఱు ధాతువుకు మూలద్రావిడ భాషలో పాత్-, పత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పాత్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం ఈ ధాతువులో శకటరేఫగా మారింది. దాని మీద ఉకారం చేరి పాఱు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. పాత్->పాఱ్->పాఱ్-ఉ>పాఱు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 429)

తమిళం- పాఱు (ధా.); మలయాళం- పాఱుక (ధా.); కన్నడం- పాఱు, హాఱు (ధా.)

పిలుచు ధాతువుకు శ. ర. లో ఆహ్వానించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం చేరి పిలుపు (సకర్మకం) గా మారింది. దాని మీద -డు ప్రత్యయం భావార్థంలో చేరి పిలుపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పిలుచుట, ఆహ్వానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పిలుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పీళ్-, పీణ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మూల దక్షిణ ద్రావిడ భాషలో పిళ్-, విళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పిళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి పిలుచు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. పిళ్->పిల్->పిల్-ఉ-> పిల్-ఉచ్->పిల్-ఉచ్ఉ>పిలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 431)

పులుము ధాతువుకు శ. ర. లో రుద్దు, నలుపు, ఉసుము, కొట్టు అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పులుముడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రుద్దుడు, మార్జనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పులుము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పెంచు (అకర్మక) ధాతువుపై -పు ప్రత్యయం చేరి పెంపు (సకర్మకం) గా మారింది. దీని మీద -డు ప్రత్యయం భావార్థంలో (కర్మార్థకం కూడా) చేరి పెంపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పెంపబడినది అనే అర్థం కనిపిస్తోంది. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "ఉ. పెంపుడు గాక హీనకులుఁ బిల్చు మనస్సుది గాక మిక్కిలిన్." (భనాభి. 2. 61.)

పెంచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పెర్-న్చ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణసమీకరణం జరిగి ధాతువులోని రకారం లోపించింది. ధాత్వాంతంలో ఉకారం చేరి పెన్చు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి పెంచు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. పెర్-న్చ్->పె-న్చ్->పె-న్చ్ఉ>పెన్చు>పెంచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 436)

ఇతర భాషలకు సంబంధించిన ధాతు రూపాలను TVB లో ఉదాహరించలేదు.

పెట్టు ధాతువుకు శ. ర. లో కలుగు, ఉంచు, (పక్షులు లోనగునవి) గర్భము నుండి గ్రుడ్లను వెలిపుచ్చు, గ్రుడ్డు పొదిగి పిల్లను చేయు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పెట్టుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో త్యాగము, దానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పెట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో పెట్-, వెట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పెట్- అనే మూలధాతువులోని టకారం ద్విత్వ టకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి పెట్టు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. పెట్->పెట్-ట్->పెట్-ట్ఉ>పెట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 435)

కన్నడం- పెట్టు (ధా.)

పెరుగు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పెరుఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వర్ధనము, వృద్ధి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పేరు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పేరుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పేరుట, ఘనీభవించుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పేరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పేరిమి శబ్దం దగ్గిర చూడండి.

పొక్కు ధాతువుకు శ. ర. లో దు:ఖించు, బొబ్బలేచు, ఉలుకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం కర్త్రర్థంలో (భావార్థకం కూడా) చేరి పొక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఎండిలేచిన పెల్ల, పొక్కు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పొక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పొక్కిడి శబ్దం దగ్గిర చూడండి.

పొదుగు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పొదుగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కప్పుడు అనే అర్థం కనిపిస్తోంది. "క. ఉత్తాన శయతఁ బొదుగుడుఁ....." (పర. 1. ఆ.)

పొదుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పొదుగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పొసఁగు ధాతువుకు శ. ర. లో అనుకూలించు, లభించు, చక్కఁబడు, పొందుపడు, ఒప్పు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి పొసఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి ఆనుకూల్యము, ప్రాప్తి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పొసగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో పోచ్-, పొచ్-, పొత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొచ్- అనే మూల ధాతువులోని చకారం సకారంగా మారి దానికి -అగు అనుబంధంగా చేరి పొసగు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొచ్->పొస్->పొస్-అ->పొస్-అగ్->పొస్-అగ్ఉ>పొసగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 442-43)

తమిళం- పొచుఱ్ఱు (ధా.); కన్నడం- పొసయిసు, పొసవిసు (ధా.)

ప్రాఁకు ధాతువుకు శ. ర. లో ఎక్కు, ఱొమ్ముతో జరగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో (కర్త్రర్థకం కూడా) చేరి ప్రాఁకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ప్రాఁకుట, పాఁచి

అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ప్రాఁకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ప్రాఁకు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ప్రాము ధాతువుకు శ. ర. లో ఱాచు, పూయు, మూయు, తుడుచు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి ప్రాముడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పులుముడు, మార్జనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ప్రాము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ప్రేలు ధాతువుకు శ. ర. లో వదరు, వేగు, వేగియుబుకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి ప్రేలుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ప్రేలుట అనే అర్థం కనిపిస్తోంది.

ప్రేలు ధాతువుకు మూలద్రావిడ భాషలో పేచ్-, పేట్-, పెత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పేట్- ధాతువులో ఉన్న మూలద్రావిడ భాషలోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో రకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి ధాత్వాది హల్లుకు రకారం విధింపబడింది. ఆ తరువాత దానికి -లు అనుబంధంగా చేరి ప్రేలు ధాతువు తెలుగులో నిష్పన్నమయింది. పేట్->పేర్->పేర్-ల్->పేర్-ల్ఉ> ప్రేలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 445)

తమిళం- పేచు (ధా.); మలయాళం- పేచుక (ధా.); కన్నడం- పేట్ (ధా.) {DEDR- 4430: P. NO. 392}

మగ్గు ధాతువుకు శ. ర. లో ఉక్కచే చెమ్మగిల్లి చెడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి మగ్గుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మగ్గుట అనే అర్థం కనిపిస్తోంది.

మగ్గు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మాఁగు ధాతువుకు కమియఁబండు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి మాఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నలుపు, మాలిన్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. పలుచని మొగిలు లోపలఁ దోఁచు చంద్ర కలభంగి మాఁగుడు గవిసి." (హరిశ్చ. 2. భా.)

మాఁగు- మూల ధాతు రూపం కోసం మాఁగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

మాయు ధాతువుపై -డు ప్రత్యయం కర్త్రర్థంలో చేరింది. బా. వ్యా. కృ. 20. సూ. ప్రకారం -పు వర్ణం వచ్చి మాపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మైల అనే అర్థం కనిపిస్తోంది. "కుఱుచ మాపుడు పుట్టంబు." (భార. విరా. 1. ఆ.)

మాయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మాయము శబ్దం దగ్గిర చూడండి.

మేము ధాతువుకు తె. అ. ని. లో ఒప్పుకొను, అంగీకరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి మేముడు శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో అంగీకారం, మేకోలు, సమ్మతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మేము- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మొఱుఁగు ధాతువుకు కుక్కకూయు, కూయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి మొఱుగుఁడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కుక్క కూత, భషణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మ్రింగు ధాతువుకు శ. ర. లో కబళించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి మ్రింగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కబళనము అనే అర్థం కనిపిస్తోంది.

మ్రింగు ధాతువుకు మూల ద్రావిడ భాషలో మిటుఱ్ఱు-, ముటుఱ్ఱు- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మిటుఱ్ఱు- అనే మూల ధాతువులో ఉన్న ప్రత్యేక వర్ణం టకారం ఈ ధాతువులో సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం మ'కి విధింపబడింది. ధాత్వాంతంలోని కకారం గకారంగా మారి మ్రిఱ్ఱు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి మ్రింగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. మిటుఱ్ఱు->మిరుఱ్ఱు->మిర్ఱ్ఱు->మ్రిఱ్ఱు> మ్రింగు> (మింగు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 475)

తమిళం- మిటుఱ్ఱు (ధా.); మలయాళం- మిటుఱ్ఱుక (ధా.); కన్నడం- మిఱ్ఱు, ముఱ్ఱు (ధా.)

మ్రొక్కు ధాతువుకు శ. ర. లో నమస్కరించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మ్రొక్కుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నమస్కారము అనే అర్థం కనిపిస్తోంది. ''మ్రొక్కుడుఁగేలు.'' (పాండు. 1. ఆ.)

మ్రొక్కు- మూల ధాతు రూపం కోసం మ్రొక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

మ్రోఁగు ధాతువుకు శ. ర. లో మొరయు, శబ్దించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి మ్రోఁగుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మ్రోత, ధ్వని అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మ్రోఁగు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో మొట్-అఱ్క్-/అక్క్-, ముట్-అఱ్క్-/అక్క్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మొట్-అఱ్క్- అనే ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- ఈ ధాతువులో సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం మ'కి విధింపబడింది. అనుబంధంగా ఉన్న అఱ్క్-లోని కకారం గకారంగా మారింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ధాత్వాంతంలో ఉకారం చేరి మ్రోంగు అని అయింది. పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగామారిమ్రోఁగు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. మొట్-అఱ్క్->మొర్-అఱ్క్->మొర్-అఱ్గ్->మొర్-అఱ్గ్ఉ>మోర్-అఱ్గ్ఉ>మ్రోఱ్గు>మ్రోంగు>మ్రోఁగు>(మోఁగు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 476-77)

తమిళం- ముటఱ్ఱు (ధా.); మలయాళం- ముటఱ్ఱుక (ధా.), ముటక్కమ్ (నా. వా.); కన్నడం- మొటగు (ధా./నా. వా.) {DEDR- 4989: P. NO. 448}

రాచు ధాతువుకు శ. ర. లో ఒరసికొను, ఒరయు, చెఱచు, రుద్దు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. కృ. 20. సూ. ప్రకారం -పు వర్ణం వచ్చి రాపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రాచుట అనే అర్థం కనిపిస్తోంది.

రాచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

రుద్దు ధాతువుకు శ. ర. లో తోము అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి రుద్దుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తోమకము అనే అర్థం కనిపిస్తోంది.

రుద్దు ధాతువుకు మూల ద్రావిడ భాషలో ఒర్-, ఉర్-, ఉర్-ఉత్త్-, అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఉర్-ఉత్త్- అనే ధాతువులోని రకారం వర్ణవ్యత్యయం జరిగి ధాత్వాదికి వచ్చింది. అనుబంధంగా ఉన్న ద్విత్వ తకారం ద్విత్వ దకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి రుద్దు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉర్-ఉత్త్->ర్ఉ-ఉత్త్->ర్ఉ-త్త్->ర్ఉ-ద్ద్->ర్ఉ-ద్ద్ఉ>రుద్దు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 478)

తమిళం- ఉరై (ధా./నా. వా.); మలయాళం- ఉరయుక (ధా.); కన్నడం- రుద్దు (ధా.) {DEDR- 665: P. NO. 64-65}

రొల్లు ధాతువుకు శ. ర. లో ప్రలాపించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి రొల్లుడు శబ్దం ఏర్పడింది. దీనికి ప్రలాపము, రొందుడు, రొంజుడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

రొల్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒఱ్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులో ఉన్న శకటరేఫ తెలుగులో సాధురేఫగా మారింది. ఆ తరువాత వర్ణవ్యత్యయం జరిగి రకారం ధాత్వాదికి వచ్చింది. అనుబంధంగా ఉన్న -అల్ లోని అ లోపించి లకారం ద్విత్వమయింది. దాని మీద ఉకారం చేరి రొల్లు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఒఱ్-అల్->ఒర్-అల్->ఒర్-ల్->ర్ఒ-ల్->ర్ఒ-ల్ల్->ర్ఒ-ల్ల్ఉ>రొల్లు అనే ధాతువు కనిపిస్తోంది. (కృష్ణమూర్తి. 1961: 479)

ఇతర భాషల రూపాలను TVB లో ఉదాహరించలేదు.

వెదకు ధాతువు శ. ర. లో వెతకు యొక్క రూపాంతరంగా కనిపిస్తోంది. వెతకు ధాతువుకు

అన్వేషించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి వెదకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వెదకుట, అన్వేషణము అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి వెనకు అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది.

వెదకు ధాతువుకు మూలద్రావిడ భాషలో వెత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -అకు అనుబంధంగా చేరి వెదకు ధాతువు తెలుగులో ఏర్పడింది. వెత్->వెద్->వెద్-అ->వెద్-అక్>వెద్-అక్ఉ>వెదకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 494)

తమిళం- విత (ధా.); కన్నడం- బెదకు (ధా./నా. వా.)

వెలుచు ధాతువుకు తోలు, వెడలించు, నూలుతోఁడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి బా. వ్యా. కృ. 20. సూ. ప్రకారం -పు వర్ణం వచ్చి వెలుపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నూలు వెలుచుట అనే అర్థం కనిపిస్తోంది.

వెలుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వేఁగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి వేఁచు (సకర్మకం)గా మారింది. దానిపై -పు ప్రత్యయం చేరి వేఁపు అని అయింది. వేఁపు మీద -డు ప్రత్యయం భావార్థంలో చేరి వేఁపుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వేఁచుట, భర్జనము, వేఁచెడు చట్టి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి వ్రేఁపుడు అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది. "..... తడి నెఱ్ఱఁగ వేఁచిన వేఁపుడుఁ గంద మిళింద వేణి పొందుగనిడియెన్." (పాంచా. 4. ఆ.)

వేఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వేఁకువ శబ్దం దగ్గిర చూడండి.

వేల్చు ధాతువుపై -డు ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. కృ. 20. సూ. ప్రకారం -పు ప్రత్యయం వచ్చి వేల్పుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పూజ అనే అర్థం కనిపిస్తోంది. "భక్తి తోడ జనకునకు వేల్పుడొనరించిన." (అధ్యా. బాల. కాం.)

వేల్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వేలిమి శబ్దం దగ్గిర చూడండి.

సోఁకు ధాతువుకు శ. ర. లో తగులు, గ్రహమావేశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -డు ప్రత్యయం భావార్థంలో చేరి సోఁకుడు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో స్పర్శము, గ్రహావేశము, పిశాచము, రాక్షసుడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "దయ్యము పేరు పేరి కుచితంబగు సోఁకుడు." (చంద్ర.)

సోఁకు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో చొయ్-, తోయ్-, చో(య్)-కు/న్కు- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చో(య్)న్కు ధాతువులోని యకారం లోపించి చకారం సకారంగా మారింది. అప్పుడు సోన్కు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి సోంకు అని అయింది. పూర్ణానుస్వారం అర్ధానుస్వారంగా మారి సోఁకు ధాతువు తెలుగులో ఏర్పడింది. చో(య్)న్కు>చో-న్కు>సో-న్కు>సోంకు>సోఁకు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు.(కృష్ణమూర్తి. 1961: 366)

చోఁకు , సోఁకు ధాతువులకు మూల రూపాలు ఒకే ధాతువు నుంచి ఏర్పడ్డాయి.

2. 50. -తఱ్

1. అలఁత
2. ఈఁత
3. ఊఁత
4. కలఁత
5. కూఁత
6. కోఁత
7. గీఁత
8. చేఁత
9. తొలుత
10. నవఁత
11. నేఁత
12. నోఁత
13. పూఁత
14. పోఁత

15. మడత
16. ముడుత
17. మూఁత
18. మేఁత
19. మోఁత
20. మ్రోఁత
21. రోఁత
22. లాఁత
23. వంత
24. వాఁత
25. విడుత
26. వ్రాఁత
27. వ్రేఁత

అలయు ధాతువుపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి అలఁత శబ్దం ఏర్పడింది. అలఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19 సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో బాధ, శోకము, శ్రమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. బెడిదపు టేటుల యలంతలఁ బృథ్వీనాథా." (భార. అశ్వ. 4. ఆ. 64.)

అలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అలసట శబ్దం దగ్గిర చూడండి.

ఈఁదు ధాతువుకు శ. ర. లో ఈఁతకొట్టు, దాఁటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి ఈఁత శబ్దం ఏర్పడింది. ఈఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో ఈఁదుట, (పశ్వాదులు) ఈనుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. వెలి చెవుల్గొను కాంత వెఱవదు నిందకు నీఁతకు మిక్కిలి లోఁతు లేదు." (రామలిం. 47.)

ఈఁదు ధాతువుకు మూల ద్రావిడ భాషలో నీ-న్త్-, ఈ-న్త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఈ-న్త్- ధాతువులోని తకారం దకారంగా మారి దాని మీద ఉకారం చేరి ఈన్దు అనే రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ఈందు అని అయింది. ఆ తరువాత పూర్ణానుస్వారం లోపించి అర్ధానుస్వారం వచ్చి ఈఁదు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 294)

తమిళం- నీన్తు (ధా.), నీత్తమ్, నీత్తు (నా. వా.); మలయాళం- నీన్తుక (ధా.), నీన్తమ్, నీన్తల్ (నా. వా.); కన్నడం- ఈసు, ఈజు, హీజు (ధా.), ఈస (నా. వా.) {DEDR- 3687: P. NO. 328}

ఊను ధాతువుపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో (కర్మార్థకం కూడా) చేరి ఊఁత శబ్దం ఏర్పడింది. ఊఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19 సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో అవలంబము అనే అర్థం కనిపిస్తోంది. "ఉ. .... పెన్నూఁత సమస్త దోషములు నుండెడు నిక్కడంగి యెప్పుడుం." (శివ. ఉ. 2. ఆ.)

ఊను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఊనిక శబ్దం దగ్గిర చూడండి.

కలఁగు ధాతువుపై ప్రేరణార్థంలో -చు చేరి కలఁచు అనే రూపం ఏర్పడింది. దాని మీద -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి కలఁత శబ్దం ఏర్పడింది. కలఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో క్షోభము అనే అర్థం కనిపిస్తోంది.

కలఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కలవరము శబ్దం దగ్గిర చూడండి.

కూయు ధాతువుపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి కూఁత శబ్దం ఏర్పడింది. కూఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. సూ. 19. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో కూయుట అనే అర్థం కనిపిస్తోంది. "సీ. మొన్నఁ బారాశర్యముని కోట రాఁగూఁత లెగయించి వెరవేకి యెత్తఁజేసే." (కువల. 2. 80.)

కూయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కూయి/కుయ్యి శబ్దం దగ్గిర చూడండి.

కోయు ధాతువుకు శ. ర. లో తీఁగలు లోనగువాని ఛేదించు, లవించు, పువ్వులు లోనగువాని గిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి కోఁత శబ్దం ఏర్పడింది. కోఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో కోయుట, లవణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. వెడగోఁతల నెత్తురొలుక బడఁ ద్రోచిన వచ్చి కుక్క పదుపు వెనుకకున్....." (భార. శాం. 3. ఆ. 508.)

కోయు ధాతువుకు మూలద్రావిడ భాషలో కోఁయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని అర్ధానుస్వారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి కోయు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 338-39)

తమిళం- కొయ్ (ధా.); మలయాళం- కొయ్క (ధా.), కొయ్యల్, కొయ్త్తు (నా. వా.); కన్నడం- కొయ్, కుయ్ (ధా.), కొయిలు, కుయిలు (నా. వా.) {DEDR- 2119: P. NO. 191}

గీయు ధాతువుకు శ. ర. లో గీఁతగీయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -తఙ్ ప్రత్యయం కర్మార్థంలో చేరి గీఁత శబ్దం ఏర్పడింది. గీఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి గీటు, రేఖ అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

గీయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

చేయు ధాతువుపై -తఙ్ ప్రత్యయం చేరి చేఁత శబ్దం ఏర్పడింది. చేఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో చేయుట, కృత్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క.....గూరి యధర్మంబు సేఁతకుం జాలరు." (భార. ఉద్యో. 1. ఆ. 288.). ఇక్కడ -తఙ్ ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరింది.

చేయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేయి శబ్దం దగ్గిర చూడండి.

తొలుచు ధాతువుకు శ. ర. లో రంధ్రము చేయు, తోఁడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి తొలుత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ముందు, మొదలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తొలుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో తొళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారి దానికి -ఉచు అనుబంధంగా చేరి తొలుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తొళ్->తొల్->తొల్-ఉ->తొల్-ఉచ్->తొల్-ఉచ్ఉ>తొలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 396)

తమిళం- తొళై, తుళై (ధా./నా. వా.); మలయాళం- తుళెక్క, తుళయుక (ధా.); కన్నడం- తొళె, తొళ్ళె (నా. వా.)

నవయు ధాతువుకు శ. ర. లో (రోగాదుల చేత) కృశించు, శుష్కించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి నవఁత శబ్దం ఏర్పడింది. నవఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో నవయుట, దు:ఖము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. ..... నవఁతయు లేని ప్రాణంబులు గాన." (రా. కిష్కిం. కాం.)

నవయు ధాతువుకు మూలద్రావిడ భాషలో నామ్-, నమ్-, నవ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నవ్- అనే మూల ధాతువుకు -అయు అనుబంధంగా చేరి నవయు ధాతువు తెలుగులో ఏర్పడింది. నవ్->నవ్-అ->నవ్-అయ్->నవ్-అయ్ఉ>నవయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 411)

తమిళం- నముకు (ధా.); కన్నడం- నవె, నమె (ధా.)

నేయు ధాతువుకు శ. ర. లో నేఁత చేయు, చాఁపలులోనగువానినల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం చేరి నేఁత శబ్దం ఏర్పడింది. నేఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో నేయుట, వయనము, అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. సరి లేని మంచిగుజ్జరి నేఁత పట్టయుఁ బఱపైన రాయంచ గఱుపుల పఱుపు." (ఉ. రా. 6. 160.). ఇక్కడ -తఙ్ ప్రత్యయం భావ, కర్మార్థకాల్లో కనిపిస్తోంది.

నేయు ధాతువుకు మూలద్రావిడ భాషలో నెచ్-, ఎచ్-, నేఁయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నేఁయ్- అనే మూల ధాతువులోని అర్ధానుస్వారం లోపించి దానిపై ఉకారం చేరి నేయు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 420-21)

తమిళం- నెయ్ (ధా.); మలయాళం- నెయ్క (ధా.); కన్నడం- నేఁయ్, నేఁయి, నెయ్యు, నే, నేయు

(ధా.) {DEDR- 3745: P. NO. 334}

నోయు ధాతువుకు శ. ర. లో నొచ్చు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -తజ్ ప్రత్యయం భావార్థంలో చేరి నోఁత శబ్దం ఏర్పడింది. నోఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో నోఁచుట అనే అర్థం కనిపిస్తోంది. ''చ. వెలిచవిఁ గోరు దుండగపు వేడుక కత్తెల నోము నోఁత.'' (కవిక. 4. ఆ.)

నోయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పూచు ధాతువుకు శ. ర. లో పుష్పించు, తప్పుసుళ్లు పొడము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తజ్ ప్రత్యయం చేరి పూఁత శబ్దం ఏర్పడింది. పూఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో చర్చ, చందనము, సున్నపు గచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. దిక్కులన్నింటను దెలుపారు పూఁత గావించె నుజ్జ్వల యశో విభ్రమంబు.'' (భార. విరా. 5. ఆ. 320.). ఇక్కడ -తజ్ ప్రత్యయం భావ, కర్మార్థాల్లో కనిపిస్తోంది.

పూచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పోయు ధాతువుకు శ. ర. లో పుట్టు (చీము పోయు, చెమటపోయు మొ'నవి) (జలాదికము) విడుచు, (నాఱు) విడుచు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తజ్ ప్రత్యయం భావార్థంలో చేరి పోఁత శబ్దం ఏర్పడింది. పోఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో పోయుట అనే అర్థం కనిపిస్తోంది. ''సీ. కన్నీరు బోరనఁ గ్రమ్మించుటలు పొరిఁబొరి నాజ్య ధారల పోఁత గాఁగ.'' (నిర్వ. 5. ఆ.)

పోయు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొచ్-, పొట్-, పోఁయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పోఁయ్- అనే మూల ధాతువులోని అర్థానుస్వారం లోపించి యకారం మీద ఉకారం చేరి పోయు ధాతువు తెలుగులో ఏర్పడింది. పోఁయ్->పోయ్->పోయ్ఉ>పోయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 443)

తమిళం- పొటి (ధా.); మలయాళం- పొటియుక (ధా.), పొటి (నా. వా.); కన్నడం- పొయ్ (ధా.)

{DEDR- 4556: P. NO. 403}

మడఁగు ధాతువుపై -తజ్ ప్రత్యయం చేరి మడత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (వస్త్రము) మడుపు, (కడుపు మీఁది) మడుపు, భక్ష్యవిశేషము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''గీ. మడత పసిమిడి గింటెముల్ మంజిడిజిగి.....'' (కళా. 7. 188.). ఇక్కడ -తజ్ ప్రత్యయం భావ, కర్త్రర్థాల్లో కనిపిస్తోంది.

మడఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మడఁక శబ్దం దగ్గిర చూడండి.

ముడుచు ధాతువుకు ముడుఁగజేయు, ముడివెట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తజ్ ప్రత్యయం చేరి కర్త్రర్థంలో ముడుత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వస్త్రపు నెఱి, కడుపు మీఁది వళి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ముడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో ముట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉచు అనుబంధంగా చేరి ముడుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. ముట్->ముడ్->ముడ్-ఉ->ముడ్-ఉచ్->ముడ్-ఉచ్ఉ>ముడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 463)

తమిళం- ముటి (ధా./నా. వా.); మలయాళం- ముటి, ముటిక్క, ముటియుక (ధా.); కన్నడం- ముడి (ధా./నా. వా.) {DEDR- 4921: P. NO. 440}

మూయు ధాతువుపై -తజ్ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మూఁత శబ్దం ఏర్పడింది. మూఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో మూయుట, మూయుటకుఁ దగిన మూకుడు లోనగునది అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''గీ. ... మూఁత కడ్డంబుగాఁ బతి చేల మలమి.....'' (హంస. 2. 62.)

మూయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మూయి శబ్దం దగ్గిర చూడండి.

మేయు ధాతువుకు శ. ర. లో పశ్వాదులు మేఁతఁదిను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -తఙ్ ప్రత్యయం కర్మార్థంలో చేరి మేఁత శబ్దం ఏర్పడింది. మేఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో పశ్వాద్యాహారము అనే అర్థం కనిపిస్తోంది. "చ. కొలకొల మంచు మేఁతలకు గూఁడులు వెల్వడు పక్షిరావముల్....." (పారి. 2. 69.)

మేయు ధాతువుకు మూలద్రావిడ భాషలో మెచ్-, మేఁయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మేఁయ్- అనే మూల ధాతువులోని అర్ధానుస్వారం లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి మేయు ధాతువు తెలుగులో ఏర్పడింది. మేఁయ్->మేయ్->మేయ్ఉ>మేయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 471)

తమిళం- మేయ్ (ధా.); మలయాళం- మేయ్క (ధా.); కన్నడం- మే, మేయు, మేయ్ (ధా.) {DEDR-5093: P. NO. 461}

మోయు ధాతువుకు శ. ర. లో (భారము) వహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం చేరి మోఁత శబ్దం ఏర్పడింది. మోఁతలోని అర్ధానుస్వారం బా.వ్యా.తత్సమ.19.సూ.ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో బరువు, భారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. ..... మోఁత చేటె గాని మోక్షంబు లేదయా....." (వేమ. 3. 196.). ఇక్కడ -తఙ్ ప్రత్యయం భావ, కర్మార్థాల్లో కనిపిస్తోంది.

మోయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మ్రోయు ధాతువుకు ధ్వనించు, మ్రోగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి మ్రోఁత శబ్దం ఏర్పడింది. మ్రోఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో ధ్వని అనే అర్థం కనిపిస్తోంది. "ఎ. గీ. పికము కూఁత తేఁటి పిండు మ్రోఁత యంతకంతకడరి....." (భో. 4. ఆ.)

మ్రోయు ధాతువుకు మూలద్రావిడ భాషలో మొర్-అయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి ధాతువులోని రకారం మ'కి విధింపబడింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. అనుబంధంగా ఉన్న -అయ్-లోని అ లోపించి ధాత్వాంతంలో ఉకారం చేరి మ్రోయు ధాతువు తెలుగులో ఏర్పడింది. మొర్-అయ్->మొర్-య్->మోర్-య్->మోర్-య్ఉ>మ్రోయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 477)

ఇతర ద్రావిడ భాషలకు చెందిన ధాతు రూపాలను TVB లో ఉదాహరించలేదు.

రోయు ధాతువుపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి రోఁత శబ్దం ఏర్పడింది. రోఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో ఏవము, జుగుప్స అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. ..... రోఁతకు నిన్ను నెల్లరు రోయఁగ నీ సరివారు నవ్వ నీ....." (భల్లా. 5. ఆ.)

రోయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం రోయి శబ్దం దగ్గిర చూడండి.

లాయు ధాతువుకు శ. ర. లో ఉద్రేకించు, విజృంభించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి లాఁత శబ్దం ఏర్పడింది. లాఁతలోని అర్ధానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో లాయుట అనే అర్థం కనిపిస్తోంది. "వ. ..... కరాళింపక లాఁత సేయక ..... గంగా తరంగంబుల ....." (ఉ. హరి. 4. 213.)

లాయు ధాతువుకు మూలద్రావిడ భాషలో అళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి లకారం పదాదికి వచ్చింది. ధాతువులోని హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. ధాత్వాంతంలో -యు చేరి లాయు ధాతువు ఏర్పడింది. అళ్->అల్->ల్అ->ల్ఆయ్->లాయ్ఉ>లాయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 481.)

తమిళం- అళ్, అళ (ధా.); మలయాళం- అళయుక (ధా.); కన్నడం- అళ, అళవు, అళవి (ధా.) {DEDR- 296: P. NO. 28}

వందు ధాతువుకు శ. ర. లో సంతాపించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి వంత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సంతాపము, బాధ, ఏడ్పు, ఏఱు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. అనఘు చరిత్రు నర్జును మహాభుజు నొక్కనిఁబాసి వంతఁబొందిన యెడ....." (భార. ఆర. 3. ఆ.)

వందు ధాతువుకు మూలద్రావిడ భాషలో వర్-ఉన్త్-/-ఉత్త్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్-ఉన్త్- ధాతువులోని రకారం వర్ణసమీకరణం జరిగి లోపించింది. ధాతువులోని తకారానికి దకారం వచ్చి వన్ద్- అనే రూపం ఏర్పడింది. దాని మీద ఉకారం చేరి వన్దు అని అయింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి వందు ధాతువు తెలుగులో ఏర్పడింది. వర్-ఉన్త్->వ-న్త్->వ-న్ద్->వ-న్ద్ఉ> వన్దు>వందు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 485)

తమిళం- వరున్తు (ధా.), వరుత్తు (నా. వా.); మలయాళం- వరుత్తమ్ (ధా.); కన్నడం- ఒర్దు (ధా.) {DEDR- 5272: P. NO. 476}

వాచు ధాతువుకు శ. ర. లో ఏఁకరు, ఱఁదు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి వాఁత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తెవులు గొంటులైన ఘశ్వాదులకు వేసెడు చూఁడు అనే అర్థం కనిపిస్తోంది.

వాచు ధాతువుకు మూలద్రావిడ భాషలో వాయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని యకారం లోపించి -చు అనుబంధంగా చేరి వాచు ధాతువు తెలుగులో ఏర్పడింది. వాయ్->వా->వాచ్->వాచ్-ఉ>వాచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 487)

తమిళం- వాయ్ (ధా.); మలయాళం- వాయ్క్క (ధా.); కన్నడం- బా, బాయు (ధా.) {DEDR- 5350: P. NO. 484}

విడుచు ధాతువుకు శ. ర. లో విడఁజేయు, విమోచనము చేయు అనే కనిపిస్తున్నాయి. దీనిపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి విడుత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తడవ, సారి, పర్యాయం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

విడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో విట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి విడుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. విట్->విడ్->విడ్-ఉ->విడ్-ఉచ్->విడ్-ఉచ్ఉ>విడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 490-91)

తమిళం- విటు (ధా.); మలయాళం- విటుక, విటుక్క, విటుత్తుక (ధా.); కన్నడం- బిడు (ధా.) {DEDR- 5393: P. NO. 488-89}

వ్రాయు ధాతువుపై -తఙ్ ప్రత్యయం చేరి వ్రాఁత శబ్దం ఏర్పడింది. వ్రాఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో వ్రాయుట, లేఖనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... వ్రాలునా వ్రాఁతనా లిపి యెప్పు....." (ఆం. భా. 2. 187.). ఇక్కడ -తఙ్ ప్రత్యయం భావ, కర్మార్థాల్లో కనిపిస్తోంది.

వ్రాయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వ్రాయసము శబ్దం దగ్గిర చూడండి.

వ్రేయు ధాతువుపై -తఙ్ ప్రత్యయం భావార్థంలో చేరి వ్రేఁత శబ్దం ఏర్పడింది. వ్రేఁతలోని అర్థానుస్వారం బా. వ్యా. తత్సమ. 19. సూ. ప్రకారం చేరింది. దీనికి శ. ర. లో వ్రేయుట, దెబ్బ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... తండాగద విఱుగఁ జేసెఁదనగద వ్రేఁతన్." (హరి. ఉ. 1. ఆ.)

వ్రేయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వ్రేటు శబ్దం దగ్గిర చూడండి.

2. 51. -త

1. ఆవులింత
2. ఇగిలింత
3. ఓకిలింత
4. కికురింత/కిక్కురింత
5. కుసిలింత
6. కొక్కరింత
7. కొప్పరింత
8. కౌఁగిలింత
9. క్రుళ్లగింత
10. గిలిగింత
11. పలుకరింత/పల్కరింత
12. పులకరింత
13. బడలింత
14. వెక్కిరింత

ఆవులించు ధాతువుకు శ. ర. లో ఆవులింతవిడుచు, జృంభించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి ఆవులింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆవులించుట, జృంభము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఆవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు గుప్త వర్తములు గాఁగఁ జలుప వలయు.'' (భార. విరా. 1. ఆ. 187.)

ఇగిలించు ధాతువుకు శ. ర. లో పడ్లను వెలిపఱచు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి ఇగిలింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇగిలింత అనే అర్థం కనిపిస్తోంది.

ఓకరించు ధాతువుకు శ. ర. లో ఓకరవచ్చి ఉమియు, రోఁతపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి ఓకరింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఓకరించుట, రోఁత అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఓకిలించు ధాతువుకు శ. ర. లో ఓకరించు, రోఁతపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి ఓకిలింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఓకరింత, రోఁత అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''చ. ..... ఓకిలింతలు పొడసూపె వెల్మిడివ దినన్ మనసయ్యె బయోజ గంధికిన్.'' (పె. శకుం. 3. 57.)

కికురించు ధాతువుకు శ. ర. లో వంచించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి కికురింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మోసము, వంచన అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కుసిలించు ధాతువుకు శ. ర. లో అతృప్తిచే దు:ఖించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి కుసిలింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అతృప్తిచే దు:ఖించుట అనే అర్థం కనిపిస్తోంది.

కొక్కరించు ధాతువుకు శ. ర. లో (కోఁతి) వెక్కిరించు, పక్షులు కాళ్లతో కెల్లగించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి కొక్కరింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కొక్కరించుట అనే అర్థం కనిపిస్తోంది.

కొప్పరించు ధాతువుకు శ. ర. లో అతిశయించు, విజృంభించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి కొప్పరింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అతిశయించుట, విజృంభణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కౌఁగిలించు ధాతువుకు శ. ర. లో ఆలింగనముచేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి కౌఁగిలింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆలింగనము అనే అర్థం కనిపిస్తోంది. ''చ. హృదయము లెప్పుడున్ గదియకే తఱచౌ వెడ కౌఁగిలింతలన్.'' (ఆము. 2. ఆ. 62.)

క్రుళ్లగించు ధాతువుకు శ. ర. లో (మనసులో) దు:ఖించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి క్రుళ్లగింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (మనసులో) దు:ఖించుట అనే అర్థం కనిపిస్తోంది.

గిలిగించు ధాతువుకు శ. ర. లో గిలిగింతపెట్టు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి గిలిగింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చక్కలిగింత అనే అర్థం కనిపిస్తోంది. ''గీ.

..... ఓ సరసి జాక్షి యేను జెక్కిలిఁ గిలిగింతలిడుట దలఁతె.'' (నైష. 8. ఆ. 86.)

పలుకరించు ధాతువుకు శ. ర. లో మాటాడు, హెచ్చరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి పలుకరింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మాటాడుట, హెచ్చరించుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. ..... పలుకరింత యనంగ వాచన సంజ్ఞ యై వఱలుచుండు.'' (ఆం. భా. 1. 111.)

పులకరించు ధాతువుకు శ. ర. లో గగుర్పొడుచు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి పులకరింత శబ్దం ఏర్పడింది.

పులకించు ధాతువుకు శ. ర. లో గగుర్పాటుగలదియగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -త ప్రత్యయం చేరి పులకింత శబ్దం ఏర్పడింది.

బడలించు ధాతువుకు తె. అ. ని. లో క్షోభపెట్టు, అలయించు, నొప్పించు, కలతపెట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి బడలింత శబ్దం ఏర్పడింది.

వెక్కిరించు ధాతువుకు శ. ర. లో వికారచేష్టలుచేయు, ఒకరి యొక్క వేషభాషా చేష్టల ననుకరించి అపహాస్యము చేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -త ప్రత్యయం భావార్థంలో చేరి వెక్కిరింత శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వెక్కిరించుట అనే అర్థం కనిపిస్తోంది. ''సీ. అల దుర్గ యెక్కిరింతల వెక్కిరింత లాడెడు రీతి.....'' (కవిరా. 2. 83.)

2. 52. -దల

1. ఆపుదల
2. ఆరుదల
3. ఊగుదల
4. ఎగుదల
5. ఎదుగుదల
6. కమ్ముదల
7. కాపుదల
8. కూడుదల
9. గడుపుదల
10. చావుదల
11. చుట్టుదల
12. తగులుదల/తవులుదల
13. తగ్గుదల
14. తప్పుదల
15. తాఁకుదల
16. తిరుగుదల
17. తీఱుదల
18. తెగుదల
19. నిలుపుదల
20. పట్టుదల
21. పారుదల
22. పెరుగుదల
23. పోదల
24. మాఱుదల
25. మించుదల
26. మోపుదల
27. వాడుదల
28. విడిదల
29. విడుదల

ఆగు (అకర్మక) ధాతువుపై - పు ప్రత్యయం చేరి ఆపు (సకర్మకం) గా మారింది. దీనిపై - దల ప్రత్యయం భావార్థంలో చేరి ఆపుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో నిలుపుదల అనే అర్థం కనిపిస్తోంది.

ఆగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఆక శబ్దం దగ్గిర చూడండి.

ఆరు ధాతువుపై - దల ప్రత్యయం భావార్థంలో చేరి ఆరుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో ఎండటం, తడి ఆరటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఆరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఆరు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఊగు ధాతువుపై - దల ప్రత్యయం భావార్థంలో చేరి ఊగుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో ఊపు, ఆందోళన అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఊగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఊకువ శబ్దం దగ్గిర చూడండి.

ఎక్కు ధాతువుకు ఎగు ఆదేశమై దానిపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి ఎగుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో పై భాగం, అభివృద్ధి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఎక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఎదుగు ధాతువుకు శ. ర. లో పెరుగు, వర్ధిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి ఎదుగుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో పెరుగుదల అనే అర్థం కనిపిస్తోంది.

ఎదుగు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఏత్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాతువులోని తకారం దకారంగా మారి దానికి -ఉగు అనుబంధంగా చేరి ఎదుగు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఏత్->ఎత్->ఎద్->ఎద్-ఉ->ఎద్-ఉగ్->ఎద్-ఉగ్ఉ>ఎదుగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 307)

ఇతర భాషలకు చెందిన ధాతు రూపాలు TVB లో ఉదాహరించలేదు.

క్రమ్ము (కమ్ము) ధాతువుకు శ. ర. లో కవియు, పైకుబుకు, వ్యాపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. కమ్ము ధాతువుకు శ. ర. లో కమ్మిగాచాఁగఁగొట్టు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై - దల ప్రత్యయం భావార్థంలో చేరి కమ్ముదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో మరుగుపాటు అనే అర్థం కనిపిస్తోంది.

కమ్ము ధాతువుకు క్రమ్ము పూర్వ రూపం. క్రమ్ము ధాతువుకు మూలద్రావిడ భాషలో కట్-మ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని ప్రత్యేక వర్ణం సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం ఱకారానికి విధింపబడింది. అనుబంధంగా ఉన్న మకారం ద్విత్వమయి దానికి ఉకారం చేరి క్రమ్ము ధాతువు తెలుగులో ఏర్పడింది. ఈ ధాతువు ఆధునిక తెలుగులో కమ్ముగా మారింది. కట్-మ్->కర్-మ్-> కర్-మ్మ్->కర్-మ్మఉ>క్రమ్ము>కమ్ము అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 340)

కన్నడం- కటుము (ధా./నా. వా.)

కాయు (అకర్మక) ధాతువుపై - పు ప్రత్యయం చేరి కాపు (సకర్మకం) గా మారింది. దీనిపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి కాపుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో రక్షణ అనే అర్థం కనిపిస్తోంది.

కాయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కాయ శబ్దం దగ్గిర చూడండి.

కూడు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి కూడుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో లాభము అనే అర్థం కనిపిస్తోంది. "గూడుదలయ గాదె యటకుఁబొమ్మింకన్." (శేం. మా. 1. 68.)

కూడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కూటము శబ్దం దగ్గిర చూడండి.

గడచు/కడచు (అకర్మక) ధాతువుపై -పు ప్రత్యయం చేరి గడుపు శబ్దం ఏర్పడింది. దానిపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి గడుపుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. వ్యు. కో. లో పాలేర్లకు పంట కాపులిచ్చే ధాన్యాదికం, కాలం వెళ్లబుచ్చటం, గడపటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కడచు/గడచు మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కడ శబ్దం దగ్గిర చూడండి.

చచ్చు ధాతువుకు చావు ఆదేశమయింది. దానిపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి చావుదల శబ్దం ఏర్పడింది. దీనికి మరణ సమయం అనే అర్థం కనిపిస్తోంది. "గీ. చావుతలనైన నించుక సత్య వాక్య ముగ్గడింపర నీవన్న నూరకుండె." (భో. 5. ఆ. 315.)

చచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చావడము శబ్దం దగ్గిర చూడండి.

చుట్టు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి చుట్టుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చుట్టటం అనే అర్థం కనిపిస్తోంది.

చుట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చుట్ట శబ్దం దగ్గిర చూడండి.

తగులు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి తగులుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తగులుడు అనే అర్థం కనిపిస్తోంది. దీనికి తవులుదల అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది.

తగులు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తగులము శబ్దం దగ్గిర చూడండి.

తగ్గు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి తగ్గుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తక్కువ అనే అర్థం కనిపిస్తోంది.

తగ్గు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తగ్గు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

తప్పు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి తప్పుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తప్పుట అనే అర్థం కనిపిస్తోంది.

తప్పు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తప్పిదము శబ్దం దగ్గిర చూడండి.

తాఁకు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి తాఁకుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో యుద్ధ ప్రారంభం అనే అర్థం కనిపిస్తోంది. "గీ. ..... దొర సముద్ధతి యొనర్ప వలయుఁ దాఁకుదలల." (భార. శాం. 3. ఆ. 8.)

తాఁకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తాఁకిడి శబ్దం దగ్గిర చూడండి.

తిరుగు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి తిరుగుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మరలుట, నివర్తనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తిరుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తిరగలి శబ్దం దగ్గిర చూడండి.

తీఱు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి తీఱుదల ప్రత్యయం చేరి తీఱుదల శబ్దం ఏర్పడింది. "గీ. యదియ మొహంపుఁ బనికిఁ దీఱుదల యేమొ." (ఉ. రా. 2. ఆ.)

తీరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తీరిక శబ్దం దగ్గిర చూడండి.

తెగు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి తెగుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అంతము, క్షయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ఈ మనోగ్లానికిఁ దెగుదలెద్ది చెపుమ." (నిర్వ. 6. ఆ.)

తెగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెంపి శబ్దం దగ్గిర చూడండి.

నిలుచు (అకర్మక) ధాతువుపై -పు ప్రత్యయం చేరి నిలుపు (సకర్మకం)గా మారింది. దీనిపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి నిలుపుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో ఆపడం, అడ్డగింపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

నిలుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నిలుకడ శబ్దం దగ్గిర చూడండి.

పట్టు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి పట్టుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వదలని పట్టు, అభినివేశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పట్టు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పారు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి పారుదల శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో ప్రవహించడం అనే అర్థం కనిపిస్తోంది.

పాఱు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పాఱుడు శబ్దం దగ్గిర చూడండి.

పెరుగు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి పెరుగుదల శబ్దం ఏర్పడింది.

పెరుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పెరుగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పోవు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి పోదల శబ్దం ఏర్పడింది. దీనికి పొయ్యే సమయం అనే అర్థం కనిపిస్తోంది.

పోవు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పోవడి శబ్దం దగ్గిర చూడండి.

మాఱు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి మాఱుదల శబ్దం ఏర్పడింది. దీనికి మాఱుట, మాఱుపాటు అనే అర్థం కనిపిస్తోంది.

మాఱు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మాఱకము శబ్దం దగ్గిర చూడండి.

మించు ధాతువుకు శ. ర. లో అతిశయించు, అతిక్రమించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై

-దల ప్రత్యయం భావార్థంలో చేరి మించుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ.ర.లో అతిక్రమణము, ఆధిక్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మించు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మించు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

మోయు ధాతువుకు శ.ర.లో (భారము) వహించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం చేరి మోపు (సకర్మకం)గా మారింది. దీనిపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి మోపుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర లో ఆరోపణము, భారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మోయు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వాడు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి వాడుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వాడుక, అభ్యాసము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వాడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వాడిక శబ్దం దగ్గిర చూడండి.

విడుచు ధాతువుపై -దల ప్రత్యయం భావార్థంలో చేరి విడుదల శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విడుగడ, విడుగర, విమోచనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... దొంగలకుఁ జిక్కితింకనే భంగి నాకు విడుదలౌనని చింతించు వేళ నెదుట....." (వరాహ. 9. 10.)

విడుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం విడుత శబ్దం దగ్గిర చూడండి.

2. 53. -ది

1. విడిది

విడియు ధాతువుకు శ.ర.లో ప్రయాణమై పోవువారు దారిలోనొకచోట దిగు, వీడు, జాఱు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ది ప్రత్యయం అధికరణార్థంలో చేరి విడిది శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విడియుట, విడిసిన చోటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. కృష్ణుఁ కొంగుగేలఁ గీలించి నేడుమా, యింట విడిదిచేసి యేగు మెల్లి, యనిన" (వి. పు. 7. ఆ.)

విడియు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో వీట్-, విట్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. విట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఇయు అనుబంధంగా చేరి విడియు ధాతువు తెలుగులో ఏర్పడింది. విట్->విడ్->విడ్-ఇ->విడ్-ఇయ్->విడ్-ఇయ్ఉ>విడియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961:490)

తమిళం- వీటారమ్ (ధా.), వీటు (నా. వా.); మలయాళం- విటుతి (ధా.), వీటు (నా. వా.); కన్నడం- బిడు (ధా.), బీడు (నా. వా.)

2. 54. -నజి

1. అప్పన
2. ఒజ్జన
3. ఒప్పన
4. గట్టన
5. గడన
6. దట్టన
7. దీవన
8. పాటన
9. మన్నన
10. వీవన

ఇక్కడ విధాన సామర్థ్యము చేత అప్పాదులకు -ఇంచుగాగము రాదు. అప్ప పై -నజి ప్రత్యయం

భావార్థంలో చేరి అప్పన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అనుమతి, ఆజ్ఞ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "..... యని కోమటి కొమిరెవాని యప్పన గొనుచున్." (శుక. 1. ఆ.)

ఒజ్జపై -నజి ప్రత్యయం చేరి ఒజ్జన శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో ఒజ్జనము అనే రూపంలో కనిపిస్తోంది. దీనికి ఒజ్జఁదనము , ఉపాధ్యాయత్వము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఒప్పపై -నజి ప్రత్యయం భావార్థంలో చేరి ఒప్పన శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో ఒప్పనము అనే రూపంలో కనిపిస్తోంది. దీనికి అర్పణము అనే అర్థం కనిపిస్తోంది. దీన్ని శబ్దరత్నాకర కర్త అప్పనము యొక్క రూపాంతరంగా చూపించారు. "సీ. ఒఱఁగత్తి పెఱికినీ కొప్పనమి దెయంచు సత్తికిఁ గత్తి చెయ్యెత్తి మ్రొక్కి." (కళా. 3. ఆ.)

గట్టపై -నజి ప్రత్యయం భావార్థంలో చేరి గట్టన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గట్టించుట అనే అర్థం కనిపిస్తోంది.

గడపై -నజి ప్రత్యయం భావార్థంలో చేరి గడన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఎన్నిక, స్తోత్రము, సంపాదనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. దట్టించి గంధమాదనముఁదేఁడని కానిఘన సారపాళికి గడన లేదు." (జై. 5. ఆ.)

దట్టపై -నజి ప్రత్యయం భావార్థంలో చేరి దట్టన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అదలుపు, తర్జనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ముష్టి ఘట్టనంబుల నదలించి దట్టనలకు." (ఉ. హరి. 6. ఆ.)

పాటపై -నజి ప్రత్యయం భావార్థంలో చేరి పాటన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అలంకారము, సంస్కారము, ఆదరణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "పాటన సేయమింగురులు పైఁబడి శీర్ణపటీర పంకలా....." (స్వా. 3. ఆ.)

మన్నపై -నజి ప్రత్యయం భావార్థంలో చేరి మన్నన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమ్మానము, గౌరవము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. మన్నన కుబ్బకయవమతి తన్నొందిన....." (భార. విరా. 1. ఆ. 118.)

వీవపై -నజి ప్రత్యయం కరణార్థంలో చేరి వీవన శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విసనకఱ్ఱ అనే అర్థం కనిపిస్తోంది. "ధ్వజము వాహనము వీవనయు నాదిగాఁ బెక్కు రూపువై గరుడుఁడారూఢిఁగొల్వ." (కళా. 8. ఆ.)

2. 55. -ప

1. కడప/గడప
2. చనుప/చన్ప

కడచు ధాతువుపై -ప ప్రత్యయం కర్మార్థంలో చేరి కడప శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఇంటిగడప, దేహళి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది ఆధునిక వ్యావహారిక భాషలో గడప అనే రూపంతో వ్యవహరించబడుతోంది.

కడచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కడ శబ్దం దగ్గిర చూడండి.

చను ధాతువుకు పోవు, చెల్లు, కడచు, తగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -ప ప్రత్యయం అధికరణార్థంలో చేరి చనుప శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో తోవ, వర్తకుల సమూహం, అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి చన్ప అనే సంయుక్త రూపం కూడా కనిపిస్తోంది.

చను ధాతువుకు మూలద్రావిడ భాషలో చల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని లకారం నకారంగా మారి దాని మీద ఉకారం చేరి చను ధాతువు తెలుగులో ఏర్పడింది. ల/న ల వ్యత్యయం తెలుగు భాషకు సహజం. చల్->చన్->చన్-ఉ>చను అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 350)

2. 56. -పి

1. తెఱపి

తెఱచు ధాతువుకు శ. ర. లో తెఱప చేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పి ప్రత్యయం భావార్థంలో చేరి తెఱపి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సందు, అవకాశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. తెఱపిగని దానవేశ్వరుఁ డుఱుక కృపాణమున....." (భార. ఆర. 6. ఆ.)

తెరచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెర శబ్దం దగ్గిర చూడండి.

2. 57. -పు

1. అడుపు
2. అదలుపు/అదల్పు
3. అఱపు
4. అలపు
5. ఆఁపు
6. ఇంపు
7. ఇడుపు
8. ఊడుపు
9. ఊరుపు/ఊర్పు
10. ఎలరుపు/ఎలర్పు
11. ఏడుపు
12. ఏపు
13. ఒడుపు
14. ఓరుపు/ఓర్పు
15. కఱపు
16. కలుపు
17. కానుపు/కాన్పు
18. కాఁపు
19. కాపు
20. కినుపు
21. కుడుపు
22. కూరుపు/కూర్పు
23. కేరుపు
24. గెలుపు/గెల్పు
25. చఱపు
26. చేరుపు/చేర్పు
27. చూపు
28. చొప్పు
29. డొలుపు
30. తడుపు
31. తనరుపు/తనర్పు
32. తనుపు/తన్పు
33. తలఁపు
34. తలిరుపు/తలిర్పు
35. తాఁపు
36. తాలింపు
37. తీరుపు/తీర్పు
38. తూరు(ఱు)పు/తూర్పు
39. తెంపు
40. తెలుపు/తెల్పు
41. త్రుంపు
42. త్రేఁపు
43. త్రోపు
44. దంపు
45. దాపు
46. దోఁపు
47. నడపు
48. ననుపు
49. నినుపు/నింపు
50. నిలుపు
51. నూఱుపు
52. నేరుపు/నేర్పు
53. నొడుపు
54. పడుపు
55. పనుపు/పన్పు
56. పఱపు
57. పులుపు
58. పూడుపు
59. పూఁపు
60. పెనుపు
61. పేరుపు/పేర్పు
62. పొడుపు
63. పొలుపు
64. ప్రోపు
65. బలుపు
66. బులుపు

67. మడుపు
68. మనుపు
69. మలపు
70. మాపు
71. మాఱుపు
72. ముంపు
73. ముడుపు
74. మెప్పు
75. మెఱుపు
76. మెలపు/మెల్పు
77. మేపు
78. మొగుపు
79. మొనపు
80. మోడుపు
81. మోపు
82. మ్రొంపు
83. రాపు
84. రాలుపు/రాల్పు
85. వంపు
86. వగపు
87. వగరుపు/వగర్పు
88. వడుపు
89. వలపు
90. వాఁపు
91. విడుపు/విడ్పు
92. విఱుపు
93. వెడలుపు/వెడల్పు
94. వెఱపు
95. వేఁపు
96. వేలుపు/వేల్పు
97. వ్రప్పు
98.సొగపు
99. సొలపు

అడుచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి అడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆటు, కొట్టు, తాడనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అడుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఆటు శబ్దం దగ్గిర చూడండి.

అదలు ధాతువుకు శ. ర. లో బెదరు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి అదలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అదలించుట, తర్జనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. సవలయ ధ్వని గాఁగ సారె వేయునదల్పు యతినైన....." (ఆము. 1. 59.)

అదలు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అఱచు ధాతువుకు శ. ర. లో కూయు, విలపించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి అఱపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కూఁత అనే అర్థం కనిపిస్తోంది. "క. అఱపు లుడిగి పోపో నీ యఱచేతం....." (కళా. 3. 218.)

అఱచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అలయు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి అలపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అలయిక, శ్రమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. నిలయ వ్యాపారంబుల యలపుల మేనులు చెమర్చి....." (హర. 5. 36.)

అలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అలసట శబ్దం దగ్గిర చూడండి.

ఆఁగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి ఆఁచు (సకర్మకం)గా మారింది. దాని మీద -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఆఁపు శబ్దం ఏర్పడింది. దీనికి ఆడ్డగింత అనే అర్థం కనిపిస్తోంది. "గీ. పట్టుకొని యాఁపు సేయించె బాణుఁడతని." (అని. 3. ఆ.)

ఆగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఆక శబ్దం దగ్గిర చూడండి.

ఇంచు ధాతువుకు శ. ర. లో ఇంపగు, మనోజ్ఞమగు, కోరు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఇంపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆనందము, ఇచ్ఛ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. ..... నెమ్మది యింపు గింపునని నీరజ లోచన పల్కి వెండియున్." (పర. 3. ఆ.)

ఇంచు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఇన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇన్- కు -చు అనుబంధంగా చేరి ఇన్చు రూపం ఏర్పడింది. వర్గపంచమాక్షరానికి పూర్ణానుస్వారం వచ్చి ఇంచు

ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇన్->ఇన్-చ్->ఇన్-చ్ఉ>ఇన్చు>ఇంచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి.1961: 291)

తమిళం- ఇని (ధా.); మలయాళం- ఇనియ (ధా.); కన్నడం- ఇన్ (ధా.)

ఇడియు ధాతువుకు చీలు, భేదిల్లు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఇడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చీలిక, గోడయిరుపార్శ్వముల మీఁది చోటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఇడిసిన యిడుపుల యెడల.'' (ఆము. 6. ఆ.)

ఇడియు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఇట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారండకారంగా మారి దానికి-ఇయు అనుబంధంగా చేరి ఇడియు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఇట్->ఇడ్->ఇడ్-ఇ->ఇడ్-ఇయ్->ఇడ్-ఇయ్ఉ>ఇడియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు.(కృష్ణమూర్తి.1961: 292)

తమిళం- ఇటి (ధా.); మలయాళం- ఇటిక్క, ఇటి (ధా.); కన్నడం- ఇడి (ధా.) {DEDR- 432: P. NO. 41-42}

ఊడుచు/ఊడ్చు ధాతువుకు శ. ర. లో చిమ్ము, సమార్జించు, నాఱునాటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఊడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఊడ్చుట, నాఱునాటుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఊడుచు/ఊడ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని ప్రత్యేక వర్ణం డకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి ఊడుచు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. ఊట్->ఊడ్->ఊడ్-ఉ->ఊడ్-ఉచ్->ఊడ్-ఉచ్ఉ>ఊడుచు/ఊడ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 302)

ఇతర భాషలకు చెందిన ధాతు రూపాలను TVB లో ఉదాహరించలేదు.

ఊరుచు/ఊర్చు ధాతువుకు శ. ర. లో ఱాతినంటిన గందములోనగు దానిని చేత రాఁదీయు, ఊపిరి విడుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఊర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వ్యంజన విశేషము, శ్వాసము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఊరుచు/ఊర్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఉచ్-, ఉయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఈ ధాతువులు మూల దక్షిణ ద్రావిడ భాషలో ఉచ్-ఇర్-, ఉయ్-ఇర్- అనే ధాతువులుగా మారాయి. ఉచ్-ఇర్- అనే మూల ధాతువులోని ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి రకారం ఊ పక్కన చేరింది.ధాత్వాంతంలో-చుచేరి ఊరుచు/ఊర్చు అనే ధాతువు తెలుగులో ఏర్పడింది. ఉచ్-ఇర్->ఊచ్-ఇర్->ఊ-ఇర్->ఊ-ఉర్-> ఊర్-ఉ->ఊర్-ఉచ్->ఊర్-ఉచ్ఉ> ఊరుచు/ఊర్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 305)

ఎలరుచు/ఎలర్చు ధాతువుకు శ. ర. లో అతిశయించు, వికసించు, సంతోషించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఎలరుపు/ఎలర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సంతోషము అనే అర్థం కనిపిస్తోంది. ''వచ్చిన సంభ్రమంబు గరువంపు టెలర్పు ను న్నుల్లసిల్ల.'' (భార. శాం. 6. ఆ. 574.)

ఎలరుచు/ఎలర్చు- మూల ధాతు రూపం కనిపించటం లేదు. ఎలరుచును TVB లో ధాతువుగా చూపించలేదు.

ఏఁచు ధాతువుకు శ. ర. లో కాఱించు, బాధించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఏఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కాఱియ, బాధ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''కుసుమాయుధు నేఁపుల కింత యోర్వగా లేక.'' (మార్క. 4. ఆ.)

ఏఁచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు. దీన్ని TVB లో ధాతువుగా చూపించలేదు.

ఏచు ధాతువుకు శ. ర. లో అతిశయించు, పెరుగు, విజృంభించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఏపు శబ్దం ఏర్పడింది. దీనికి ఆధిక్యము, విజృంభణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. ..... నెల్ల గణంబులుం గొలువ నేపునఁ బర్వత రాజపుత్రితో....." (వీర. 1. ఆ.)

ఏచు ధాతువుకు మూల ద్రావిడ భాషలో ఎయ్-, ఏ- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ఎయ్-ధాతువులోని యకారం లోపించి ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. దానికి -చు అనుబంధంగా చేరి ఏచు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఎయ్->ఎ->ఏ->ఏ-చ్->ఏ-చ్ఉ>ఏచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 311)

తమిళం- ఏ (ధా./నా. వా.)

ఏడుచు ధాతువుకు శ. ర. లో రోదనము చేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఏడుపు శబ్దం ఏర్పడింది. దీనికి రోదనము అనే అర్థం కనిపిస్తోంది.

ఏడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో యాట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. యాట్-ధాతువులోని యకారం లోపించి ఆట్- అనే రూపం ఏర్పడింది. ఆట్-లోని ధాత్వాద్యచ్చు ఆ ఏ-గా మారింది. ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- డకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి ఏడుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. యాట్->ఆట్->ఏడ్->ఏడ్-ఉ->ఏడ్-ఉచ్->ఏడ్-ఉచ్ఉ>ఏడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 311)

తమిళం- అటు (ధా./నా. వా.); మలయాళం- అటుక (ధా./నా. వా.); కన్నడం- అటు (ధా.) {DEDR-282: P. NO. 27}

ఒడియు ధాతువుకు శ. ర. లో కొంచెము పైకెరుగు, తిగియు, ఆకర్షించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఒడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో లక్ష్యము పెట్టి దాటిన దాటు, పూనిక, లాభము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. ఒడుపు దప్పిన యట్టి యురగంబుఁబోలె." (హరిశ్చ. 1. ఆ.)

ఒడియు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

ఓరుచు/ఓర్చు ధాతువుకు శ. ర. లో క్షమించు, సహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ఓరుపు/ఓర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో క్షమ, జయము, సహనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ఓర్పు గలవారలా మీఁద దర్పితారి యోర్పుగలవారు." (పాంచా. 4. ఆ.)

ఓరుచు/ఓర్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఓర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతు రూపానికి -చు అనుబంధంగా చేరి ఓరుచు/ఓర్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. ఓర్->ఓర్-చ్-> ఓర్-చ్ఉ>ఓర్చు(ఓరుచు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 320)

తమిళం- ఓర్ప్పు (ధా.)

కఱచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి కఱపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దుర్బోధన అనే అర్థం కనిపిస్తోంది. "గీ. శకుని కఱపు వినియ సన్మార్గ వృత్తికిఁ జొచ్చి....." (భార. భీష్మ. 1. ఆ. 30.)

కఱచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కాటు శబ్దం దగ్గిర చూడండి.

కలియు ధాతువుకు శ. ర. లో పొందు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి కలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పైరులోని కసవు లోనగునది, పెరుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఒల్పుఁ ఒప్పులు పొడికూర గుంపు కలుపున్ వడియంబులు." (శశాం. 3. ఆ.)

కలియు ధాతువుకు మూలద్రావిడ భాషలో కల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -ఇయు అనుబంధం చేరి కలియు ధాతువు తెలుగులో ఏర్పడింది. కల్->కల్-ఇ->కల్-ఇయ్->కల్-ఇయ్ఉ>కలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 326)

కను ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి కానుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో

ప్రసరణము, వీక్షణము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. 'ఇక, క, పు లు పరంబులగునపుడు కనునకు దీర్ఘంబగు' బా. వ్యా. కృ. 3. సూ. ప్రకారం ఇక్కడ ధాతువులోని క దీర్ఘమయింది. "అది కలలోని కానుపయి." (హరి. ఉ. 7. ఆ.)

కను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

కాచు/కాయు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి కాపు శబ్దం ఏర్పడింది. దీనికి శ.ర. లో కాయలు కాచుట, బాధలు తొలగించి రక్షించుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. గదురక యుండంగఁ గాపు పతి కహింస కత్వమనఘ." (భార. శాం. 5. 299.)

కాచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కావలి శబ్దం దగ్గిర చూడండి.

కినియు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి కినుపు శబ్దం ఏర్పడింది. 'కినియు ముదియు కుత్వంబగు' అనటం వల్ల కినుపు అని అయింది. దీనికి శ. ర. లో కోపము అనే అర్థం కనిపిస్తోంది. "ఎ. గీ. ..... నీరసంబంకురింప గినుపు కిలికించి తమునాత్మఁ గీలుకొనఁగ." (కాశీ. 4. ఆ.)

కినియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కినుక శబ్దం దగ్గిర చూడండి.

కుడుచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి కుడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అనుభవము, భోజనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ఎడపడ కుండం గుడిచిన కుడుపు ప్రమాణంబుగాదు కొన్న తెఱంగున్....." (విజ్ఞా. వ్య. కాం.)

కుడుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కుడితి శబ్దం దగ్గిర చూడండి.

కూరుచు ధాతువుకు శ. ర. లో ప్రియపడు, కూడబెట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి కూరుపు/కూర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఘటన (కూర్పు) అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. ..... తొడిగినట్టి సరిగకంగుల కూరుపుఁబని కవురుపర కాళాయెంటి....." (ప్రబంధ. 78.)

కూరుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

కేరు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి కేరుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విజృంభణము అనే అర్థం కనిపిస్తోంది. "క. ..... గేరుపుల గాసిఁబెట్టెదు....." (పాంచా. 5. ఆ.)

కేరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కేరడము శబ్దం దగ్గిర చూడండి.

గెలుచు/గెల్చు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి గెలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జయించుట, జయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. పలువురొకని గెలుపు గెలుపుగాదోడిన....." (మార్క. 8. ఆ.)

గెలుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం గెలువము శబ్దం దగ్గిర చూడండి.

చఱచు ధాతువుకు (అరచేత్తో) కొట్టు, సాగ్గొట్టు, తట్టు, వాయించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి చఱపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆస్ఫాలనము, ఆచ్ఛాదనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. బంగారు చఱపుల పసమించు తములపాకుల మావటాలు కొండలుగవైచి." (కళా. 7. ఆ.)

చఱచు ధాతువుకు మూల ద్రావిడ భాషలో చత్-, అత్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. చత్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి చఱచు ధాతువు తెలుగులో ఏర్పడింది. చత్->చఱ్-> చఱ్-అ->చఱ్-అచ్->చఱ్-అచ్ఉ> చఱచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 351)

తమిళం- అఱై (ధా./నా. వా.); మలయాళం- అఱయుక (ధా.), అఱ (నా. వా.); కన్నడం- అఱె (ధా./నా. వా.) {DEDR- 320: P. NO. 30}

చేరు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి చేరుచు/చేర్చు (సకర్మకం)గా మారింది. దాని మీద -పు ప్రత్యయం భావార్థంలో చేరి చేరుపు/చేర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమీపము అనే అర్థం కనిపిస్తోంది. "ఉ. తావల మెద్దియా కపట దైత్యుఁడు చేర్పున కేఁగుదెంచె." (కళా. 6. 11.)

చేరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేరిక శబ్దం దగ్గిర చూడండి.

చూచు ధాతువుపై -పు ప్రత్యయం చేరి చూపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చూచుట, దృష్టి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "నిన్నుఁజూపు సదనుష్ఠానంబుగాదె." (నిర్వ. 7. ఆ.). ఇక్కడ -పు ప్రత్యయం భావార్థకం. చూచునది- చూపు- దృష్టి అన్నపుడు కర్త్రర్థకం.

చూచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చూపఱు శబ్దం దగ్గిర చూడండి.

చొచ్చు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి చొప్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జాడ, మార్గము, విధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. మార్గమనే అర్థంలో అధికరణార్థకం.

చొచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చొరవ శబ్దం దగ్గిర చూడండి.

డొల్లు ధాతువుకు శ. ర. లో పొర్లు, పడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి ప్రేరణార్థక రూపం డొలుచు. దీనిపై -పు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి డొలుపు శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో బండి ఇరుసు మీద వేసే అడ్డమొద్దు అనే అర్థం కనిపిస్తోంది.

డొల్లు ధాతువు ప్రేరణార్థక రూపం డొలుచు అనేది. డొల్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఒట్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం ట్- డకారంగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి డకారం ధాత్వాదికి వచ్చింది. అనుబంధంగా ఉన్న -అల్- లోని లకారం ద్విత్వమయింది. దానికి ఉకారం చేరి డొల్లు ధాతువు తెలుగులోఏర్పడింది. ఒట్-అల్->ఒడ్-అల్-> డ్ఒ-అల్->డొ-ల్->డొ-ల్ల్->డొ-ల్ల్ఉ>డొల్లు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 372)

తమిళం/కన్నడం- ఉటల్ (ధా.)

తడియు ధాతువుకు శ. ర. లో ఆర్ద్రమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం కర్మార్థకంలో చేరి తడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గోఁచి, చిన్న వస్త్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. కిఱ్ఱు చెప్పులు తొడినున్న గఱ్ఱ తడుపు లెలమితోఁగట్టి."(హరి. పూ. 5. ఆ.)

తడియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తడి శబ్దం దగ్గిర చూడండి.

తనరు(చు) ధాతువుకు శ. ర. లో అతిశయించు, విజృంభించు, ఒప్పు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తనరుపు/తనర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొడవు, అతిశయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ..... నైదు యోజనంబుల తనర్పునుంగలిగి." (సం.)

తనరు ధాతువుకు మూలద్రావిడ భాషలో తాన్-, తన్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తన్- అనే ధాతువుకు -అరు అనుబంధంగా చేరి తనరు అనే రూపం ఏర్పడింది. దానికి -చు చేరి తనరుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తన్->తన్-అ->తన్-అర్-> తన్-అర్ఉ->తన్-అర్ఉచ్->తన్-అర్ఉచ్ఉ> తనరుచు/ తనర్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 376)

తనియు ధాతువుకు శ. ర. లో ఆపోవు, తృప్తిపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం చేరి తనుపు/తన్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తనివి, శైత్యము, శైత్యోపచారము, పితృయజ్ఞము, తడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తనియు ధాతువుకు మూలద్రావిడ భాషలో తణ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. మూల ధాతువులోని మూర్ధన్యానునాసికానికి దంతమూలీయానునాసికం వచ్చి దానికి -ఇయు అనుబంధంగా చేరి తనియు ధాతువు తెలుగులో ఏర్పడింది. తణ్->తన్->తన్-ఇ->తన్-ఇయ్->తన్-ఇయ్ఉ>తనియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 376)

తమిళం/కన్నడం- తణి (ధా.)

తలఁచు ధాతువుకు ఎంచు, ధ్యానించు, స్మరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తలఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తలఁచుట, అభిప్రాయము, కోరిక, చింత, జ్ఞప్తి, హృదయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "మ. విపినావాసము గూఢ చర్యయును గావింపం దలంపొప్పదే." (భార. ఉద్యో. 1. ఆ. 7.)

తలచు ధాతువుకు మూలద్రావిడ భాషలో తల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -అచు అనుబంధంగా చేరి తలచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తల్->తల్-అ->తల్-అచ్->తల్-అచ్ఉ>తలచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 379)

ఇతర భాషల ధాతు రూపాలను TVB లో ఉదాహరించలేదు.

తలిరుచు/తలిర్చు ధాతువుకు శ. ర. లో చిగిరించు, సంతోషించు, అతిశయించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం **భావార్థంలో** చేరి తలిరుపు/తలిర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తలిరుచుట అనే అర్థం కనిపిస్తోంది. "క. ..... చాలమొల తెంచితలిర్పుననలరారెడు." (భార. ఆను. 4. ఆ. 447.)

తాఁచు ధాతువుకు శ. ర. లో తన్ను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తాఁపు శబ్దం ఏర్పడింది. దీనికి తన్ను, పాదతాడనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. ..... మునుపటి తన్ను గొమ్మనుచు మోములపై నొక తాఁపుతాఁచినన్....." (రామా. 7. ఆ.)

తాఁచు ధాతువుకు మూలద్రావిడ భాషలో తాయ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని యకారం లోపించి -చు అనుబంధంగా చేరి తాఁచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తాయ్->తా->తా-చ్->తా-చ్ఉ>తాచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 380)

తాలించు ధాతువుకు శ. ర. లో (కూరమొదలగువానిని) తిరుగఁబోయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తాలింపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తిరుగఁబోత, తాలించిన కూర అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వ. తాలింపుల కమ్మని కంపు." (కాశీ. 2. ఆ.)

తీరు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి తీరుచు/తీర్చు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో ్ చేరి తీరుపు/తీర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో న్యాయము, చక్కఁబాటు, నృత్తగీత వాద్యములు సమమగుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. అభినయంబుల కోపులరుదైన తీరుపుల్....." (ఉ. రా. 6. ఆ.)

తీరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తీరిక శబ్దం దగ్గిర చూడండి.

తుడుచు ధాతువుకు శ. ర. లో తడిపోవనొత్తు, ఊడ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తుడుపు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తుడుచుట, మార్జనము, తప్పులవ్రాలను గఱికిన గిఱుకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తుడుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో తుట్-, తుటయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. తుట్- అనే మూల ధాతువులోని టకారం డకారంగా మారి దానికి -ఉచు అనుబంధంగా చేరి తుడుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. తుట్->తుడ్->తుడ్-ఉ->తుడ్-ఉచ్->తుడ్-ఉచ్ఉ>తుడుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 385)

తమిళం- తుటై (ధా.); మలయాళం- తుటెక్క (ధా.); కన్నడం- తొడె (ధా.) {DEDR- 3301: P. NO. 288}

తూరు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి తూరుచు/తూర్చు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం అధికరణార్థంలో చేరి తూరుపు/తూర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సూర్యుడుదయించెడు దిక్కు, ప్రాగ్దిశ అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. దయ్యము నెత్తికోలు తుది దాఁకఁగఁ దూరుపు తెల్లవారి తెల్పయ్యెను....." (హర. 2. 24.)

తూరు(ఱు)- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తూటు శబ్దం దగ్గిర చూడండి.

తెగు (అకర్మక) ధాతువుపై - ంచు ప్రత్యయం చేరి తెంచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తెంపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తెగువ, తెగుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఉ. తెంపెసలారఁగా మనల దీకొని యున్నది యొక్క లేమ....." (కాశీ. 6. 234.)

తెగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెంపి శబ్దం దగ్గిర చూడండి.

తెలియు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి తెలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర.

లో ఊఱట, ధావళ్యము, పరిశుద్ధి మేహరోగము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''పొలయలుకలను దెల్పులు నటించుచు.'' (మార్క. 1. ఆ.)

తెలియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెల్లము శబ్దం దగ్గిర చూడండి.

త్రుంగు ధాతువుకు శ. ర. లో తునుకలగు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి త్రుంచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి త్రుంపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఖండము అనే అర్థం కనిపిస్తోంది. ''త్రుంపులైన చామరములు.'' (జై. 5. ఆ.)

త్రుంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

త్రేఁచు ధాతువుకు శ. ర. లో త్రేఁపు విడుచు, ఉద్గారించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి త్రేఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో త్రేఁచుట, ఉద్గారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''గీ. భుక్తి గొన్నట్టి వారి త్రేఁపులు పొసంగె.'' (కువల. 2. 107.)

త్రేఁచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం త్రేనుపు శబ్దం దగ్గిర చూడండి.

త్రేనుచు ధాతువుకు త్రేఁచు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి త్రేనుపు/త్రేన్పు అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో త్రేఁపు అనే అర్థం కనిపిస్తోంది.

త్రేనుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో త్రేన్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దీనికి -చు అనుబంధంగా చేరి త్రేనుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. త్రేన్->త్రేన్-ఉ-త్రేన్-ఉచ్->త్రేన్-ఉచ్ఉ> త్రేనుచు>(త్రేన్పు>త్రేంచు>త్రేఁచు) అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 400)

త్రోచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి త్రోపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో త్రోయుట, నిరాకరణము, నిషేధము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. పూతనాఘాతంబుఁ జేతనేతరమైన శకటంబు త్రోపునుజరణ నిహతి.'' (భార. సభా. 2. ఆ.)

త్రోచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం త్రోపుడు శబ్దం దగ్గిర చూడండి.

దంగు ధాతువుకు శ. ర. లో బియ్యములోనగునది పైతవుడు పోవునట్లు మెదుగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -చు ప్రత్యయం చేరి దంచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి దంపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దంపుడు అనే అర్థం కనిపిస్తోంది. ''వ. సారథులం జంపియు సైంధవంబులం దంపియు.'' (భాగ. 6. స్కం.)

దంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దాఁగు ధాతువుకు శ. ర. లో మఱుఁగుపడు, తిరోహితమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి దాచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి దాపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమీపము, భయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''మ. దాపులేని రణంబునకు నేటికి దానవోత్తమ చూడఁగాన్.'' (మై. 1. ఆ.)

దాఁగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

దోఁచు ధాతువుకు శ. ర. లో దొంగిలించు, అపహరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి దోఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దోఁచుకొనుట, కొల్ల, అలుకల దోఁపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఆ. దోఁపునిచ్చువాఁడు తోడనె నెఱదాత దోఁచుకొన్నవాఁడు ద్రోహియయ్యె.'' (వేమన. 3. 69.)

దోఁచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నడచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి నడపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గమనము, ప్రవర్తనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''సీ. అల్లఁ దనంబు నయనువు మైకొనుఁజూచు నడపు కాంతికి వింత తొడవుగాఁగ.'' (భార. విరా. 1. ఆ.)

నడచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నడ శబ్దం దగ్గిర చూడండి.

ననుచు ధాతువుకు శ. ర. లో పూచు, చిగిరించు, మొగ్గయెత్తు, అనురాగమొందు, అతిశయించు, ఇంపగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ననుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అనురాగము, అతిశయము, ఇంపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. ననుపునఁ జనిరతని

వేణు నాదంబునకున్." (వి. పు. 7. ఆ.)

ననుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో నణ్-, నళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నణ్- అనే మూల ధాతువులోని మూర్ధన్యానునాసికం దంతమూలీయానునాసికంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి ననుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. నణ్->నన్->నన్-ఉ->నన్-ఉచ్-> నన్-ఉచ్ఉ>ననుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 408-09)

తమిళం- నణ్పు, నట్టు (ధా.); మలయాళం- నణ్ణుక, నెణ్ణుక (ధా.); కన్నడం- నణ్పు, నెణ్పు (ధా.) {DEDR- 3588: P. NO. 316}

నినుచు ధాతువుకు శ. ర. లో నిండఁజేయు, నిండించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం చేరి కర్త్రర్థంలో నినుపు శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో నింపు యొక్క రూపాంతరంగా చూపించబడింది. "కన్నులన్ నినుపులుగాఁగ బాష్పములు నివ్వటిలగ." (భో. 7. ఆ.)

నినుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నిలుచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి నిలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నిలుచుట, ఉండుట, నిష్ఠ, నిలుపుట, ప్రతిష్ఠ, స్థైర్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. నిధనముఁబొందు నొకకొన్ని నిలుపు లేక."(శేష. 3. ఆ.)

నిలుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నిలుకడ శబ్దం దగ్గిర చూడండి.

నూఱుచు (నుఱుచు) ధాతువుకు శ. ర. లో ధాన్యాదికము కాళ్లతో త్రొక్కి నలుపు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి నూఱుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నుఱిపిడి అనే అర్థం కనిపిస్తోంది.

నూఱుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో నూ-త్-, నో-త్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నూ-త్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి నూఱుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. నూ-త్->నూ-ఱ్->నూ-ఱ్ఉ->నూ-ఱ్ఉచ్->నూఱ్ఉచ్ఉ>నూఱుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 418)

నేరుచు/నేర్చు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి నేరుపు/నేర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సామర్థ్యము అనే అర్థం కనిపిస్తోంది. "ఉ. ..... వరూథినీ పతికి నేరుపు మీఱఁగ పట్టి వేళ్లఁగావించిన....." (నైష. 6. 117.)

నేరుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నేరిమి శబ్దం దగ్గిర చూడండి.

నొడుచు ధాతువుకు శ. ర. లో తప్పులు పట్టు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి నొడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తప్పులు పట్టుట అనే అర్థం కనిపిస్తోంది.

నొడుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పడుచు ధాతువుకు తె. అ. ని. లో రంకుపోవు, జారత్వం చేయు, వ్యభిచరించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. పడుచును శ. ర. లో ధాతువుగా చూపించలేదు. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పడుపు శబ్దం ఏర్పడింది. దీనికి సూ. ని. లో వ్యభిచారము, వ్యభిచారముచే జేయు సంపాదనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పడుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పనుచు ధాతువుకు నియోగించు, పుచ్చు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పనుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నియోగము అనే అర్థం కనిపిస్తోంది. "ఆ. ..... తండ్రి పనుపుఁ జేసి ముదిమి గొని జవ్వనంబిచ్చె." (భార. ఆది. 3. 85.)

పనుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పఱచు ధాతువుకు శ. ర. లో పాఱు, పడఁజేయు, దుప్పటిలోనగువాని పఱచు, పాటుపడఁజేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పఱపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పడక, వేగము, విరివి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... పగిది

ఘటోత్కచుఁడు దాని పఱపుడిగించెన్.'' (భార. భీష్మ. 3. ఆ.)

పఱచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పత్-, పర్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పత్- అనే మూల ధాతువులోని దంతమూలీయ తకారం ‾ తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -అచు అనుబంధంగా చేరి పఱచు ధాతువు తెలుగులో ఏర్పడింది. పత్->పఱ్->పఱ్-అ->పఱ్-అచ్-> పఱ్-అచ్ఉ> పఱచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణ‾మూర్తి. 1961: 427)

తమిళం- పఱ, పఱి (ధా.); మలయాళం- పఱ (ధా.); కన్నడం- పఱి, పఱు (నా. వా.)

పులియు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పులుపు శబ్దం ఏర్పడింది.

పులియు ధాతువుకు మూలద్రావిడ భాషలో పుళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఇయు అనుబంధంగా చేరి పులియు ధాతువు తెలుగులో ఏర్పడింది. పుళ్->పుల్->పుల్-ఇ->పుల్-ఇయ్->పుల్-ఇయ్ఉ>పులియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 433)

పూడు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి పూడుచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పూడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పూడ్చుట, నిక్షేపము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పూడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పూడిక శబ్దం దగ్గిర చూడండి.

పూఁచు ధాతువుకు పుష్పించు, తప్పుసుళ్లు పొడము, నిస్సారమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పూఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పూనిక, ఉద్యమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఒక్క పూఁపుననయా ఘాతించినాకున్ మహోదారంబైనశుభం బొనర్పుఁడు.''(హరి. పూ. 9. ఆ.)

పూఁచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పూ-, పుయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పూ- అనే మూల ధాతు రూపానికి -చు అనుబంధంగా చేరి పూఁచు ధాతువు తెలుగులో ఏర్పడింది. (కృష్ణమూర్తి. 1961: 433)

తమిళం- పూ (ధా.); మలయాళం- పూక్క (ధా.), పూ, పూవు (నా. వా.); కన్నడం- పూ (ధా.), పూవు (నా. వా.) {DEDR- 4345: P. NO. 384}

పెనుచు ధాతువుకు పెరుగఁజేయు, వర్ధిల్లఁజేయు, పెంచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పెనుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పెంచుట, వృద్ధి, ఆధిక్యము, మహత్వము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఆ. పరిజనులఁ బెనుపు పతికి హితము.'' (భార. శాం. 2. ఆ. 189.)

పెనుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పేరుచు ధాతువుకు అతిశయించు, విజృంభించు, ఒకమీఁదనొకటి పెట్టు, ఒకటి మీఁద నొకటిగా పెట్టి ఏర్పరుచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పేరుపు/పేర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒకటి మీఁదనొకటి పెట్టుట, కుండ పెంకు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పేరుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

పొడుచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పొడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పొడుచుట (పొడుపుమాట), ఉదయము, పోటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''తే. ప్రొద్దు పొడుపునకుమున్న వెడలించెఁ యిరముసకల జనములను.....'' (భార. మౌ. 1. ఆ. 174.)

పొడుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పోటు శబ్దం దగ్గిర చూడండి.

పొలుచు ధాతువుకు ప్రత్యక్షమగు, కనఁబడు, ఒప్పు, స్థిరమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి పొలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒప్పు, విధము, స్థైర్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''తే. పొలుపు మీఱిన నెలవంక బొమలు చూచి.'' (రుక్మాం. 2. ఆ.)

పొలుచు ధాతువుకు మూలద్రావిడ భాషలో పొల్-, పొన్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పొల్- అనే మూల ధాతువుకు -ఉచు అనుబంధంగా చేరి పొలుచు ధాతువు తెలుగులో ఏర్పడింది.

పొల్->పొల్-ఉ->పొల్-ఉచ్->పొల్-ఉచ్ఉ>పొలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 442)

తమిళం- పొలి (ధా.), పొలివు (నా. వా.)

ప్రోచు ధాతువుకు శ. ర. లో అన్నపానాదులిడి పోషించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి ప్రోపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పోషణము అనే అర్థం కనిపిస్తోంది. ''ఆ. ..... పేర్మి నీదు ప్రోపు గుడువఁ **గాంచు పుణ్యంబు తుదిముట్ట.....'' (భార. ఆర. 7. ఆ.)**

ప్రోచు ధాతువుకు మూల ద్రావిడ భాషలో పొర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి రకారం ధాత్వాది హల్లుకు విధింపబడింది. ధాత్వాది హ్రస్వాచ్చు దీర్ఘాచ్చుగా మారింది. దానికి -చు అనుబంధంగా చేరి ప్రోచు ధాతువు తెలుగులో ఏర్పడింది. పొర్->పోర్->పోర్-చ్->పోర్-చ్ఉ>ప్రోచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 445)

తమిళం- పొరు (ధా.); మలయాళం- పొరున్నుక (ధా.); కన్నడం- పొర్చు, హొర్చు (ధా.)

బలియు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి బలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పుష్టి, బలము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''వ. ..... దుర్బల బలీవర్ధంబులకు బలుపుగావించె.'' (భార. ఆర. 1. ఆ.)

బలియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం బలిమి శబ్దం దగ్గిర చూడండి.

బులియు ధాతువుకు శ. ర. లో సుఖించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి బులుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సుఖము అనే అర్థం కనిపిస్తోంది. ''క. ..... రయంబునఁ జనియె వధూటిఁ జూచు బులుపె పెదఁబొదలన్.'' (రసిక. 2. 108.)

బులియు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మడగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి మడచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మడత, మడుఁగు వస్త్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. ... మడుపులు గట్టంగనిచ్చె మఱియొక్కతె.'' (అని. 5. ఆ.)

మడఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మడి శబ్దం దగ్గిర చూడండి.

మఱచు ధాతువుపై -పు ప్రత్యయం చేరి మఱపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విస్మృతి, అజ్ఞానము, పారవశ్యము, ప్రమాదము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మఱచు- మూలధాతు రూపం మరియు అర్థం కోసం మఱుకువ శబ్దం దగ్గిర చూడండి.

మలఁగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి మలఁచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మలఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నర్తనము అనే అర్థం కనిపిస్తోంది.

మలఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మలక శబ్దం దగ్గిర చూడండి.

మలయు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మలపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆధిక్యము అనే అర్థం కనిపిస్తోంది. ''సీ. ..... సలిలంబు మనమీఁదనించిన మలపు లేదు.'' (ఉ. హరి. 6. ఆ.)

మలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మలయిక శబ్దం దగ్గిర చూడండి.

మాయు ధాతువుపై -పు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మాపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సాయంకాలము, రాత్రి, మైల అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''మడత మార్చుటొప్పదు గడుమాపునైన.''

మాయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మాయము శబ్దం దగ్గిర చూడండి.

మాఱు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి మాఱుచు/మాఱ్చు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మాఱుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒకటిచ్చి మఱియొకటి పుచ్చుకొనుట, వినిమయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''చ. .... మాఱుపు లందిన మేనులందు రజ్జునులకుఁగాను.....'' (కు. సం. 7. 959.)

మాఱు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మాఱకము శబ్దం దగ్గిర చూడండి.

మునుగు (అకర్మక) ధాతువుపై - ంచు ప్రత్యయం చేరి ముంచు (సకర్మకం)గా మారింది. దీనిపై

-పు ప్రత్యయం భావార్థంలో (కర్త్రర్థంలో) చేరి ముంపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ముంచుట, గుంపు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తచ్చరణంబు నిర్ఝరోదకముల ముంపునన్ దడియ." (రామా. 6. ఆ.)

మునుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మునుగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ముడుఁగు ధాతువుకు ముకుళించు, తగ్గు, సంకోచించు, చేష్టలుడుగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి ముడుచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం కర్మార్థంలో చేరి ముడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ.ర.లో ధనము ముడిచిన మూట, ధనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ముడుగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ముడి శబ్దం దగ్గిర చూడండి.

మెచ్చు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మెప్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో శ్లాఘన, ప్రీతి, వరము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. ..... నీ వొసంగెద నన్న నెఱమెప్పు లిప్పుడు మఱచినాఁడవు ....." (అచ్చ. ఆ. కాం.)

మెచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మెచ్చు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

మెఱయు ధాతువుకు శ. ర. లో ప్రకాశించు, బయలుపడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి మెఱపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తటిత్తు, ప్రకాశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. మదురు గోడల మెఱపు వాల్మగల యొఱపు." (రసి. 1. ఆ.)

మెఱయు ధాతువుకు మూలద్రావిడ భాషలో మిత్-, మిన్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మిత్- అనే మూల ధాతువులోని ధాత్వాద్యచ్చు (ఇ) ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఎగా మారింది. మూలద్రావిడ భాషలోని దంతమూలీయ తకారం తెలుగులో శకటరేఫగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి మెఱయు ధాతువు తెలుగులో ఏర్పడింది. మిత్->మెత్->మెఱ్->మెఱ్-అ->మెఱ్-అయ్->మెఱ్-అయ్ఉ>మెఱయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 470)

తమిళం- మిరుక (ధా.); మలయాళం- మెరుకు, వెరుక్కు (ధా.); కన్నడం- మెఱె (ధా.)

మెలఁగు (అకర్మక) ధాతువుకు శ. ర. లో వర్తించు, జాగరూకతతో వర్తించు, సంచరించు, జరగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి మెలఁచు (సకర్మకం)గా మారింది. మెలఁచుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మెలపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జాగరూకత, మెత్తఁబాటు, భ్రమణము, చలింపమి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. ..... నృప వరేణ్య మీరు నిదుర దక్కి మెలపున నాచరణంబులొత్తుచునికి....." (భార. ఆను. 2. ఆ. 300.)

మెలఁగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

మేయు ధాతువుపై -పు ప్రత్యయం కర్మార్థంలో చేరి మేపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పశుపక్ష్యాద్యాహారము, దోసెపిండి మొదలైన దానికి నూఱి కూడ జేర్చెడు మినుపపప్పులోనగునది అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వసయున్ వెన్నయు మేపు మేపునొసఁగున్." (పాండు. 4. ఆ.)

మేయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మేఁత శబ్దం దగ్గిర చూడండి.

మొగుడు ధాతువుకు శ. ర. లో ముకుళితమగు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -చు ప్రత్యయం చేరి మొగుచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మొగుపు శబ్దం ఏర్పడింది. దీనికి సూ. ని. లో మోడ్పు, మొగుడుట అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

మొగుడు ధాతువుకు మూలద్రావిడ భాషలో ముయ్-, ముక్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. ముక్- ధాతువులోని ధాత్వాద్యచ్చు (ఉ) ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ఒగా మారింది. ధాతువులోని కకారం గకారంగా మారింది. దానికి -ఉడు అనుబంధంగా చేరి మొగుడు ధాతువు తెలుగులో ఏర్పడింది. ముక్->మొక్->మొగ్->మొగ్-ఉ->మొగ్-ఉడ్->మొగ్-ఉడ్ఉ>మొగుడు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 472)

తమిళం- ముకిట్- (ధా.); మలయాళం- ముకళిక్క (ధా.); కన్నడం- ముగి, ముగిళ్ (ధా.)

మొనయు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మొనపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర.

లో పూనిక అనే అర్థం కనిపిస్తోంది.

మొనయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మొన శబ్దం దగ్గిర చూడండి.

మొగుడు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి ధాత్వాదిలోని హ్రస్వం దీర్ఘం అయి మోడుచు రూపం ఏర్పడింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మోడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మొగుడుట అనే అర్థం కనిపిస్తోంది. "..... ముకుళభాతి మోడుపుఁగేలు ఫాలాగ్ర విధిక విలసిల్లియలర." (పాండు. 1. ఆ.)

మొగుడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మొగుపు శబ్దం దగ్గిర చూడండి.

మోచు ధాతువుకు శ. ర. లో ఆను, వహించు, మొదలుకొను అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం కర్మార్థంలో చేరి మోపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో గడ్డిలోనగువాని పెద్ద కట్ట, భారము, వింటినారి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. మానిఖిల వృత్త మునుసముద్ధరించు మోపునీయది యకదన్న." (భార. ఆర. 7. ఆ.)

మోచు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ మరియు మూల మధ్య ద్రావిడ భాషలో ముయ్-, మొయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. మొయ్- అనే మూల ధాతువులోని యకారం లోపించి ధాత్వాద్యచ్చు దీర్ఘాచ్చుగా మారింది. దానికి -చు అనుబంధంగా చేరి మోచు ధాతువు తెలుగులో ఏర్పడింది. మొయ్->మోయ్->మోచ్->మోచ్ఉ>మోచు అనే విధంగా రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 474)

తమిళం- మో (ధా.); కన్నడం- మోఱ్ (ధా.) {DEDR- 5126: P. NO. 462-63}

మ్రొంగు ధాతువుకు తె. అ. ని. లో ఎగిసిపడు, తుళ్లు, బుసకొట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. మ్రొంగును శ. ర. లో ధాతువుగా చూపించలేదు. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి మ్రొంపు శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో తుళ్లుపాటు అనే అర్థం కనిపిస్తోంది.

మ్రొంగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

రాయు ధాతువుకు శ. ర. లో (గొంతు) కమ్ము, ఒరయు, ఎదిరించు, కలహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి రాపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఒరయిక, రాయిడి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. రాపు జక్కవలఁ జేరని చంద్రికలు వోలెఁ జన్నుల ముత్యాల సరులు పెనఁగ." (ఉ. హరి. 5. ఆ.)

రాయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం రాయిడి శబ్దం దగ్గిర చూడండి.

రాలు ధాతువుకు శ. ర. లో గళితమగు, పడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి రాలుచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి రాలుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో రాలుట అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... నెఱి వాసిన యట్టి యాకురాలుపు గండ్లయందుఁదొరఁగి." (స్వా. 6. ఆ.)

రాలు ధాతువుకు మూల ద్రావిడ భాషలో అత్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దంతమూలీయ తకారం తెలుగులో మొదట శకట రేఫ(ఱ)గా మారి తరువాత సాధు రేఫగా మారింది. తరువాత వర్ణవ్యత్యయం జరిగి ధాత్వాద్యచ్చు దీర్ఘంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి రాలు ధాతువు తెలుగులో ఏర్పడింది. అత్-అల్->అఱ్-అల్->అర్-అల్->ర్అ-అల్->ర్ఆ-అల్->ర్ఆ-ల్->ర్ఆ-ల్ఉ>రాలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 478)

తమిళం- అఱల్ (ధా.); మలయాళం- అఱుక (ధా.); కన్నడం- అఱుక (ధా.) {DEDR- 315: P. NO. 29}

వంగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి వంచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వంపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వంగుట, వంకర అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "మెడగుంపుల వంపులు." (ఆము. 1. ఆ.)

వంగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వంక శబ్దం దగ్గిర చూడండి.

వగచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వగపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో శోకము అనే అర్థం కనిపిస్తోంది. "వగపునుబ్బు నాకుఁగలుగదు." (భార. శాం. 5. ఆ. 401.)

వగచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వగ శబ్దం దగ్గిర చూడండి.

వగరుచు ధాతువుకు శ. ర. లో నిట్టూర్చు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వగరుపు/వగర్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో శ్వాసరోగము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. రొండు రోఁజు వగర్పు రొప్పున శ్వాసమొ." (ఆం. భా. 2. 127.)

వగరుచు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వడియు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వడుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వడియుట అనే అర్థం కనిపిస్తోంది. "చ. కరఁగిన డెందముల్ వడుపుగానని కోర్కులు. (పాండు. 3. ఆ. 69.)

వడియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వడియము శబ్దం దగ్గిర చూడండి.

వలచు ధాతువుకు శ. ర. లో వాసనగొట్టు, కోరు, కామించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వలపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వాసన, కోరిక, కామము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆటతోఁట వలపుల్." (రామా. 3. ఆ.)

వలచు ధాతువుకు మూలదక్షిణ ద్రావిడ భాషలో వల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -అచు అనుబంధంగా చేరి వలచు ధాతువు తెలుగులో ఏర్పడింది. వల్->వల్-అ->వల్-అచ్-> వల్-అచ్ఉ> వలచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 486)

తమిళం- ఒల్, ఒల్లు (ధా.); మలయాళం- ఒల్లుక (ధా.); కన్నడం- ఒల్దు, ఒల్లదె (ధా.)

వాఁచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వాఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఊఁదు, శోఫ, ఏకట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... కడుపున వాఁపొదవినఁ బాము ప్రాణవాతంబులు....." (భాగ. 10. పూ. 480.)

వాచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వాఁత శబ్దం దగ్గిర చూడండి.

విడుచు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి విడుపు శబ్దం ఏర్పడింది. దీనికి విమోచనము, పరిత్యాగము, త్యాగము, దానము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. విడుపు వలయు సకల విషయ వాంచలయందు....." (భార. ఆర. 5. ఆ.)

విడుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం విడుత శబ్దం దగ్గిర చూడండి.

విఱుగు ధాతువుకు శ. ర. లో తునియు, ఓడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి విఱుచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి విఱుపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విఱుచుట అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... మోవి విఱుపుల గులుకు నడలు....." (శుక. 2. 433.)

విఱుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

వెడలు ధాతువుకు శ. ర. లో బయలువెళ్లు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -చు ప్రత్యయం చేరి వెడలుచు/ వెడల్చు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వెడలుపు/వెడల్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వైశాల్యము అనే అర్థం కనిపిస్తోంది. "చ. వెడలుపు గల్లు నోళులొక వేయి ధరించి వియన్నదీజలం....." (హరి. ఉ. 8. 72.)

వెడలు ధాతువుకు మూలద్రావిడ భాషలో విట్-అల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ధాత్వాద్యచ్చు ఇ ఎగా మారింది. ధాతువులోని టకారం డకారంగా మారింది. ధాత్వాంతంలో ఉకారం చేరి వెడలు ధాతువు తెలుగులో ఏర్పడింది. విట్-అల్->వెడ్-అల్-> వెడ్-అల్ఉ>వెడలు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. ఈ ధాతువు ఆధునిక తెలుగులో వెళ్లు అనే విధంగా వ్యవహరించబడుతోంది. (కృష్ణమూర్తి. 1961: 494)

తమిళం- విటల్ (ధా.)

వెఱచు ధాతువుకు శ. ర. లో భయపడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి వెఱపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో భయము అనే అర్థం కనిపిస్తోంది. "క. .....

వొరయుచు వెఱపు పయిన్ వెఱపు దోఁప విడువని యిడుముల్....." (భార. శాం. 4. ఆ. 72.)

వెరచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వెరవు శబ్దం దగ్గిర చూడండి.

వేఁగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి వేఁచు (సకర్మకం)గా మారింది. దీనిపై -పు ప్రత్యయం భావార్థంలో (కర్త్రర్థంలో కూడా) చేరి వేఁపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వేఁచుట, వేఁపుడు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వేఁగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం వేఁకువ శబ్దం దగ్గిర చూడండి.

వేలుచు/వేల్చు ధాతువుపై -పు ప్రత్యయం చేరి వేలుపు/వేల్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దేవత, దేవతాస్త్రీ, జోస్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. వేలుపు చెప్పు పద్ధతినేర్తు." (నవ. 3. భా.)

వేలుచు- మూల ధాతురూపం మరియు అర్థం కోసం వేలిమి శబ్దం దగ్గిర చూడండి.

వ్రయ్యు ధాతువుకు శ. ర. లో బ్రద్దలగు, చీలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పు ప్రత్యయం కర్మార్థంలో చేరి వ్రప్పు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చీలిక అనే అర్థం కనిపిస్తోంది. "సీ. తలఁబడ్డ గుదియ వ్రప్పులఁబాఁతమసియిడి యంబలి....." (ఆము. 6. ఆ.)

వ్రయ్యును TVB లో ధాతువుగా చూపించలేదు.

సొగయు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి సొగపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చొక్కు, పారవశ్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "చ. సొగపున రాజనందనుని చూపులు నిల్చుఁ దదంతరంబులన్."(నై. 3. ఆ.)

సొగయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం సొగసు శబ్దం దగ్గిర చూడండి.

సొలయు ధాతువుపై -పు ప్రత్యయం భావార్థంలో చేరి సొలపు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పారవశ్యము, వైముఖ్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

సొలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం సొలపము శబ్దం దగ్గిర చూడండి.

2. 58. -పుర/ము

1. కాపురము
2. దాఁపురము
3. దాపురము

కాచు ధాతువుకు శ. ర. లో (కాయ) కాచు, (ఎండ) కాయు, బాధలు తొలగించి రక్షించు, ఎదురుచూచు, సహించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -పుర/ము ప్రత్యయం కర్త్రర్థంలో చేరి కాపురము శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో సంసారం, నివాసస్థానం, నివాసం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కాచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కావలి శబ్దం దగ్గిర చూడండి.

దాఁగు ధాతువుకు శ. ర. లో మఱుఁగుపడు, తిరోహితమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -చు ప్రత్యయం చేరి దాఁచు(సకర్మకం)గా మారింది. దాని మీద -పుర అనే ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి దాఁపురము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మఱుఁగుపుచ్చుట, గోపనము, దాఁచిన సొమ్ము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. రమణి నా పట్టునకు దాఁపురంబునను వలదు." (కళా. 6. ఆ.)

దాఁగు ధాతువు పూర్వ రూపం డాఁగు. ఇది తరువాతి కాలంలో దాఁగు అనే విధంగా మారింది. డాఁగు ధాతువుకు మూలద్రావిడ భాషలో అట- అనే ధాతు రూపం కనిపిస్తోంది. వర్ణవ్యత్యయం జరిగి ధాతువులోని టకారం ధాత్వాదికి వచ్చింది. ఆ తరువాత టకారం డకారంగా మారి దీర్ఘమయింది. దానికి -గు అనుబంధంగా చేరి డాఁగు అనే ధాతువు ఏర్పడింది. తరువాతి కాలంలో ఈ ధాతువు దాఁగు అనే

విధంగా మార్పు చెందింది. అట->అడ->డఅ->డఆ->డఆ-గ్->డఆ-గ్ఉ>డాఁగు>దాఁగు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 370)

ఇతర భాషా రూపాలను TVB లో చూపించలేదు.

దాగు (అకర్మక) ధాతువుపై -చు ప్రత్యయం చేరి దాచు (సకర్మకం)గా మారింది. దాని మీద -పుర అనే ప్రత్యయం భావార్థంలో చేరింది. బా. వ్యా. తత్సమ 39. సూ. ప్రకారం -ము వర్ణకం వచ్చి దాపురము అనే శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ప్రాప్తి అనే అర్థం కనిపిస్తోంది. "వ. బుధులకు నవ విధుల దాపురంబును విపుల జయలక్ష్మికి గాఁపురంబును." (రామా. 1. ఆ.)

దాగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం దాఁపురము శబ్దం దగ్గిర చూడండి.

2. 59. -బడి

1. అందుబడి
2. అతుకుబడి
3. ఎత్తుబడి
4. ఏలుబడి
5. కట్టుబడి
6. కనుబడి
7. కొనుబడి
8. గిట్టుబడి
9. చెల్లుబడి
10. చేరుబడి
11. చాలుబడి
12. తగులుబడి
13. తవులుబడి
14. తీఱుబడి
15. తెగుబడి
16. తోచుబడి
17. దిగుబడి
18.దిద్దుబడి
19. పట్టుబడి
20. పలుకుబడి
21.పుట్టుబడి
22. పెట్టుబడి
23. పోబడి
24. మొక్కుబడి/మ్రొక్కుబడి
25. రాబడి
26. రాలుబడి
27. సాగుబడి

అందు ధాతువుకు శ. ర. లో కైకొను, గ్రహించు, పొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -బడి ప్రత్యయం కర్మార్థంలో చేరి అందుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ప్రాప్తము, సమీపము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "గీ. అవని నాబాల గోపాలమగు సమస్త జీవులకు నందుబడియైన....." (భోజరా. 1. 79.)

అందు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

అతుకు ధాతువుపై -బడి ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి అతుకుబడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో కౌలుచేయడం, కౌలువ్యవసాయం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

అతుకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అతకడము శబ్దం దగ్గిర చూడండి.

ఎత్తు ధాతువుపై -బడి ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి ఎత్తుబడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో చందాలు వసూలు చేయడం, యాచన, శవాన్ని కదిలించడం, ఎత్తదగినది అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ఎత్తు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎత్తు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఏలు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి ఏలుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (పరి)పాలన , ప్రభుత్వం, అధీనం అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. జడధి నాయకు నేలుబడి గన్న యిల్లాలు నిఖిలపుణ్యపుఁ....." (శుక. 1. 375.)

ఏలు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఏలిక శబ్దం దగ్గిర చూడండి.

కట్టు ధాతువుపై -బడి ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి కట్టుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బంటునకిచ్చెడు మాన్యము అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... గుజ్జు పఱపు మామిడి కట్టుబడిగఁజేసి." (చంద్ర.)

కట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కట్టడ శబ్దం దగ్గిర చూడండి.

కను ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి కనుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉత్పత్తి అనే అర్థం కనిపిస్తోంది. "సీ. ..... సకల దేశంబుల కనుబడి కవిలెలు వినికి సేయ." (భోజసుతా. 1. 104.)

కను- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కానిక శబ్దం దగ్గిర చూడండి.

కొను ధాతువుకు శ. ర. లో నాటు, సరిపడు, అపహరించు, వెలకు దీయు, గ్రహించు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి కొనుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కొనుగోలు, క్రయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కొను ధాతువుకు మూలద్రావిడ భాషలో కొట్-, కొళ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. కొళ్- అనే మూల ధాతువులోని మూర్ధన్య ళకారానికి మూర్ధన్య ణకారం వచ్చింది. తరువాత మూర్ధన్య ణకారం దంతమూలీయ నకారంగా మారింది. దాని మీద ఉకారం చేరి కొను ధాతువు తెలుగులో ఏర్పడింది. కొళ్->కొణ్->కొన్->కొన్ఉ>కొను అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 337)

తమిళం- కొళ్ (ధా.); మలయాళం- కొళ్క (ధా.); కన్నడం- కొళ్, కొళు, కొళ్ళు (ధా.) {DEDR- 2151: P. NO. 194}

గిట్టు ధాతువుకు శ. ర. లో అనుకూలించు, చచ్చు, నశించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -బడి ప్రత్యయం కర్మార్థంలో చేరి గిట్టుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అమ్మకమునందలి లాభము అనే అర్థం కనిపిస్తోంది.

గిట్టు ధాతువుకు మూలద్రావిడ భాషలో కిట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని కకారం గకారంగా మారింది. ధాతువులోని టకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి గిట్టు ధాతువు తెలుగులో ఏర్పడింది. కిట్->గిట్->గిట్ట్->గిట్ట్ఉ>గిట్టు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 344)

చెల్లు ధాతువుకు శ. ర. లో అయిపోవు, కడచు, కొనసాగు, చచ్చు, తగు, శక్యమగు, సాగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి చెల్లుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అధికారము అనే అర్థం కనిపిస్తోంది. "మ. ..... మాట చెల్లుబడిగా సత్యప్రతిజ్ఞాభిధానము సర్థంబగు....." (చంద్రా. 3. ఆ.)

చెల్లు ధాతువుకు మూలద్రావిడ భాషలో చల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాత్వాద్యచ్చు (అ) ఎగా మారి లకారం ద్విత్వమయి దాని మీద ఉకారం చేరి చెల్లు ధాతువు తెలుగులో ఏర్పడింది. చల్->చెల్->చెల్ల్->చెల్ల్ఉ>చెల్లు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 364)

తమిళం- చెల్ (ధా./నా. వా.); మలయాళం- చెల్క (ధా.); కన్నడం- సల్, సల్లు (ధా.) {DEDR- 2781: P. NO. 241}

చేరు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి చేరుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమీపము అనే అర్థం కనిపిస్తోంది.

చేరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేరిక శబ్దం దగ్గిర చూడండి.

చాలు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి చాలుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చాలిక, సామర్థ్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

చాలు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చాలిక శబ్దం దగ్గిర చూడండి.

తగులు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి తగులుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పట్టుబడి శబ్దం ఏర్పడింది. దీనికి తవులుబడి అనే మరో రూపాంతరం కూడా కనిపిస్తోంది.

తగులు- మూల ధాతువు మరియు అర్థం కోసం తగులము శబ్దం దగ్గిర చూడండి.

తీఱు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి తీఱుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తీఱుపాటు, అవకాశము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తీఱు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తీరిక శబ్దం దగ్గిర చూడండి.

తెగు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి తెగుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తెగుట, దుక్కి, అమ్మకము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

తెగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెంపి శబ్దం దగ్గిర చూడండి.

తోఁచు ధాతువుకు ఉదయించు, భావముదయించు, ప్రత్యక్షమగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి తోఁచుబడి శబ్దం ఏర్పడింది.

తోఁచు- మూల ధాతు రూపం కోసం తోఁపిక శబ్దం దగ్గిర చూడండి.

దిగు ధాతువుపై -బడి ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి దిగుబడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో పంట, నికర పంట, ఫలసాయం, ఉత్పత్తి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

దిగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం దిగుడు శబ్దం దగ్గిర చూడండి.

దిద్దు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి దిద్దుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దిద్దుపాటు అనే అర్థం కనిపిస్తోంది.

దిద్దు మూల ధాతు రూపం మరియు అర్థం కోసం దిద్దుగడ శబ్దం దగ్గిర చూడండి.

పట్టు ధాతువుపై -బడి ప్రత్యయం భావం కర్మార్థాల్లో చేరి పట్టుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ.ర. లో ఏదేనొక దాని క్రింద వ్యయమయిన ధనము అనే అర్థం కనిపిస్తోంది. "గీ. ..... నేరేడు కోనేటి పట్టుబడికి నింద్రు సంతోషమే మని యెంచవచ్చు....." (శ్రీరంగ. 5. 117.)

పట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పట్టు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పలుకు ధాతువుపై -బడి ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి పలుకుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఉచ్చారణము, వచో నిబంధనము, ఒడంబడిక అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "అప్పనంబుఁ బలుకుబడి తప్పికొనియెడు పతియు." (భార. ఆను. 2. ఆ. 62.)

పలుకు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పలుకు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పుట్టు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి పుట్టుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పుట్టుక, ఉత్పత్తి అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

పుట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పుట్టు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పెట్టు ధాతువుకు శ. ర. లో కలుగు, ఉంచు, (పక్షులు లోనగునవి) గర్భము నుండి గ్రుడ్లను వెలిపుచ్చు, గ్రుడ్డు పొదిగి పిల్లను చేయు, ఇచ్చు, మోపు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -బడి ప్రత్యయం కర్మార్థంలో చేరి పెట్టుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దేనికేని వెచ్చమునకై మొదట పెట్టిన ధనము అనే అర్థం కనిపిస్తోంది.

పెట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పెట్టు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పోవు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి పోబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో జాడ అనే అర్థం కనిపిస్తోంది. "సీ. పోయెఁ బోపోయిన ప్రోయాలిపోబడి వెదకి పట్టుటయేల విహితమయ్యె." (రామా. 6. ఆ.)

పోవు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పోవడి శబ్దం దగ్గిర చూడండి.

మొక్కు/మ్రొక్కు ధాతువుపై -బడి ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి మొక్కుబడి/మ్రొక్కుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దేవతాప్రార్థన అనే అర్థం కనిపిస్తోంది.

మ్రొక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం మ్రొక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

వచ్చు ధాతువుపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి రాబడి శబ్దం ఏర్పడింది. ఈ ధాతువులో

వచ్చుకు రా ఆదేశం అయింది. దీనికి శ. ర. లో వచ్చుబడి, ఆయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

వచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం రాక శబ్దం దగ్గిర చూడండి.

రాలు ధాతువుపై -బడి ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి రాలుబడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో ఫలసాయం, దిగుబడి, రాలటం అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

రాలు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం రాలుపు శబ్దం దగ్గిర చూడండి.

సాగు ధాతువుకు శ. ర. లో పోవు, ప్రవర్తిల్లు, యత్నించు, జరగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -బడి ప్రత్యయం భావార్థంలో చేరి సాగుబడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పైరుపెట్టుట, కృషి, సాగుపాటు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''తే. గీ..... నెనరు నిలుపు సాగుబడి హత్తగుణ విత్త నాగదత్త.'' (ప్రబం. 1. ఆ. 744.)

సాగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 60. -మతి

1. ఎగుమతి
2. దిగుమతి

ఎక్కు ధాతువుపై -మతి ప్రత్యయం భావార్థంలో చేరి ఎగుమతి శబ్దం ఏర్పడింది. ఇక్కడ ఎక్కుకు ఎగు ఆదేశమైంది. దీనికి శ. ర. లో ఓడకు సరుకులెక్కించుట అనే అర్థం కనిపిస్తోంది.

ఎక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

దిగు ధాతువుపై -మతి ప్రత్యయం భావార్థంలో చేరి దిగుమతి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో (ఓడలోనున్న సరుకును రేవునందు) దించుట అనే అర్థం కనిపిస్తోంది.

దిగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం దిగుడు శబ్దం దగ్గిర చూడండి.

2. 61. -మర

1. విడుమర

విడు ధాతువుకు శ. ర. లో వీడు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -మర ప్రత్యయం భావార్థంలో చేరి విడుమర శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విడుదల, విమోచనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. మనమున గృప పుట్టెడు న, ట్లనయముగీడైనయునికి ..... గనియెను విడుమర.'' (సం.)

విడు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 62. -వ

1. ఎగువ
2. ఒఱవ
3. కూటువ
4. చేరువ
5. చాటువ
6. తెగువ
7. తెట్టువ
8. త్రోవ
9. దిగువ
10. నిలువ
11. విలువ

ఎక్కు ధాతువుకు ఎగు ఆదేశమయి దాని మీద -వ ప్రత్యయం భావార్థంలో చేరి ఎగువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మీఁదు, ఆధిక్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''క. తగవా మగవారికినిటు మగువల యందెగువఁ జూప.''(రామా. 5. ఆ.)

ఎక్కు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎక్కు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

ఒఱగు ధాతువుకు శ. ర. లో వంగు, వ్రాలు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ఒఱవ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వక్రము, వ్యత్యస్తము, వికృతము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపించబడింది. "క. అఱపొఱడు కుఱుచ చేతులు నొరవ శరీరంబు." (భార. ఆర. 2. ఆ.)

ఒఱగు- మూల ధాతు రూపం కోసం ఒఱగు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

కూడు ధాతువుపై -వ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి కూటువ శబ్దం ఏర్పడింది. ధాతువులోని -డకారం లోపించి -టకారం వచ్చింది. దీనికి శ. ర. లో గుంపు, ప్రోగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ..... దుమ్మెద కూటువలార మీరి పుడమా నవలా రతనంబుఁ జూచినారే చెపుడా." (అచ్చ. ఆర. కాం.)

కూడు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కూటము శబ్దం దగ్గిర చూడండి.

చేరు ధాతువుపై -వ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి చేరువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమీపము, సమూహము, సేన అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. చల్లని తలఁపురాచట్ల మీఁదట నల్ల జీర్కులాడెడు వేల్పుఁజేరువలును." (య. 2. ఆ.)

చేరు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేరిక శబ్దం దగ్గిర చూడండి.

చాటు ధాతువుకు శ. ర. లో చాటించు, విశదపఱచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వ ప్రత్యయం భావార్థంలో (చాటునది- అనే అర్థంలో కర్త్రర్థకం కూడా) చేరి చాటువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో చాటించుట అనే అర్థం కనిపిస్తోంది. "ఎ. గీ. చాటువకు నెక్కనవ్వీటి ఘోటకాలి." (భల్లా. 1. ఆ.)

చాటు- మూల ధాతు రూపం కోసం చాటు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

తెగు ధాతువుపై -వ ప్రత్యయం భావార్థంలో చేరి తెగువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సాహసము, దాతృత్వము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. .... దెగువకుఁ జొరకున్న భీష్ము దెగఁ జూచి వెసంబగ యదఁగించెద....." (భార. భీష్మ. 3. ఆ. 283.)

తెగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెంపి శబ్దం దగ్గిర చూడండి.

తెట్టు ధాతువుకు తె. అ. ని. లో (నీటిపై పడే గడ్డి, నురుగు మొ'నవి) గాలికి ఒక చోటికి చేరుకొను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -వ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి తెట్టువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో సమూహము, నీటియందు గాలి కొక్క ప్రక్క చేరిన తృణాది సమూహము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. వెల్లి డొంకిచనఁదోఁచు నురువు తెట్టు వలనంగ." (లక్ష్మీ. 3. ఆ.) తెట్టును ధాతువుగా శ. ర. లో చూపించలేదు.

తెట్టు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

త్రోచు ధాతువుపై -వ ప్రత్యయం కర్త్రర్థంలో (అధికరణార్థకం కూడా) చేరి త్రోవ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దారి, మార్గము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. ఇంద్రియముల గోచరముల కుంద్రోవలు సేసి." (ఉ. హరి. 2. ఆ.)

త్రోచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం త్రోపుడు శబ్దం దగ్గిర చూడండి.

దిగు ధాతువుపై -వ ప్రత్యయం అధికరణార్థంలో చేరి దిగువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో క్రిందు అనే అర్థం కనిపిస్తోంది. "గీ. ..... శశిమండలంబు దిగువ దండి మీఱు పయోధర మండలంబు." (కాళిందీ. 6. ఆ. 174.)

దిగు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం దిగుడు శబ్దం దగ్గిర చూడండి.

నిలుచు ధాతువుపై -వ ప్రత్యయం కర్త్రర్థంలో చేరి నిలువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నిలిచిన వస్తువు, శేషము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఆ. ..... నెఱయఁ దెల్పు లెక్క లెఱిఁగి కొనుచు వ్యయము పుచ్చి నిలువ వ్రాయించి కైకొంట ....." (ద్వా. 11. ఆ. 95.)

నిలుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నిలుకడ శబ్దం దగ్గిర చూడండి.

విలుచు ధాతువుకు శ. ర. లో వెలయిచ్చి కొను అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -వ ప్రత్యయం భావార్థంలో చేరి విలువ శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వెల, క్రయము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ..... గౌరి తన చారు సౌభాగ్య గౌరవంబు విలువ పోయిన చెలువున విన్ననయ్యె...." (హర. 3. ఆ. 83.)

ఇక్కడ విలువ ప్రాముఖ్యత అనే అర్థంలో ప్రయోగించబడింది.

విలుచు ధాతువుకు మూల దక్షిణ ద్రావిడ భాషలో విల్-, విల్-అయ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. విల్- అనే మూల ధాతువుకు -ఉచు అనుబంధంగా చేరి విలుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. విల్->విల్-ఉ->విల్-ఉచ్->విల్-ఉచ్ఉ>విలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 492)

తమిళం- విల్ (ధా.), విలై (నా. వా.); మలయాళం- విల్క్క (ధా.), విల (నా. వా.); కన్నడం- బిల్, బిలి (ధా.), బిలి, బెలె (నా. వా.) {DEDR- 5421: P. NO. 492}

2. 63. -వడి

1. కొలువడి
2. గెలువడి
3. నడవడి
4. లేవడి

కొలుచు ధాతువుపై -వడి ప్రత్యయం భావార్థంలో చేరి కొలువడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కొలత అనే అర్థం కనిపిస్తోంది. "ఎ. గీ. కొలువడి- కొలారకంబనఁ గొలుచుటకగు." (వేం.)

కొలుచు ధాతువుకు మూల ద్రావిడ భాషలో కొళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది. దానికి -ఉచు అనుబంధంగా చేరి కొలుచు ధాతువు తెలుగులో ఏర్పడింది. కొళ్->కొల్->కొల్-ఉ->కొల్-ఉచ్->కొల్-ఉచ్ఉ>కొలుచు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 338)

తమిళం- కొళ్ (ధా.), కొలు (నా. వా.); మలయాళం- కొలు (నా. వా.)

గెలుచు ధాతువుపై -వడి ప్రత్యయం భావార్థంలో చేరి గెలువడి శబ్దం ఏర్పడింది. దీనికి తె. ఆ. ని. లో నెగ్గటం, జయం అనే అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

గెలుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం గెలువము శబ్దం దగ్గిర చూడండి.

నడచు ధాతువుపై -వడి ప్రత్యయం భావార్థంలో చేరి నడవడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నడత, చరిత్రము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "వార లు చితపు నడవడి వర్తిల్ల గ్రతు దినంబులు సరినన్." (ని. 10. 149.)

నడచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నడ శబ్దం దగ్గిర చూడండి.

కలుగు ధాతువుకు శ. ర. లో అగు, ఉండు, ఓపు, పుట్టు, కూడు, పొందు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనికి వ్యతిరేకార్థంలో లే వచ్చింది. దానిపై -వడి ప్రత్యయం భావార్థంలో చేరి లేవడి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో లేమి, దారిద్ర్యము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. నిదుర లేవడిఁ గెంపు నెరయు కన్నవ తోడఁ...."(రసి. 5. ఆ.)

కలుగు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

2. 64. -వి

1. అలవి
2. తనివి
3. తెలివి/తెల్వి
4. విరివి

అలయు ధాతువుపై -వి ప్రత్యయం భావార్థంలో చేరి అలవి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో

కొలఁది అనే అర్థం కనిపిస్తోంది. ''క. వృత్రుఘున బాహు బలంబలవికి మీఱెను.'' (భార. ఉద్యో. 1. ఆ. 126.)

అలయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం అలసట శబ్దం దగ్గిర చూడండి.

తనియు ధాతువుపై -వి ప్రత్యయం భావార్థంలో చేరి తనివి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆపోక, తృప్తి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''ఉ. ..... లక్ష్మీ సరసోక్తులన్ దనివిఁ జెంది ముకుందుఁడు లేచెఁ జెచ్చెరన్.'' (ఉ. రా. 2. ఆ. 40.)

తనియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తనుపు శబ్దం దగ్గిర చూడండి.

తెలియు ధాతువుపై -వి ప్రత్యయం భావార్థంలో చేరి తెలివి/తెల్వి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దేహాత్మాది భేద జ్ఞానము, వివేకము, ప్రకాశము మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి. ''గీ. అతని ముఖ వికాసమడఁగఁగా దిశలకుఁ దెలివి వచ్చె.'' (రామా. 8. ఆ.)

తెలియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెల్లము శబ్దం దగ్గిర చూడండి.

విరియు ధాతువుకు శ. ర. లో వికసించు, పగులు, వీడు, చెదరు, తొలఁగు, ఉప్పొంగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వి ప్రత్యయం భావార్థంలో చేరి విరివి శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో విస్తృతి అనే అర్థం కనిపిస్తోంది.

విరియు ధాతువుకు మూలద్రావిడ భాషలో విర్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. దానికి -ఇయు అనుబంధంగా చేరి విరియు ధాతువు తెలుగులో ఏర్పడింది. విర్->విర్-ఇ->విర్-ఇర్->విర్-ఇయ్ఉ>విరియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 492)

తమిళం- విరి (ధా.), విరిప్పు, విరియల్, విరివు (నా. వా.); మలయాళం- విరియుక (ధా.), విరిక్క (నా. వా.); కన్నడం- బిరి (ధా.), బిరికు (నా. వా.)

2. 65. -వు

1. ఉలివు
2. ఎడవు
3. కావు
4. కెడవు
5. కెలవు
6. కొలువు
7. చావు
8. చెయ్వు
9. తడవు
10. తనివు
11. తెలివు
12. దనివు
13. నిలువు
14. నులివు
15. నెఱవు
16. నొవ్వు
17. నోవు
18. పుట్టువు
19. పురువు
20. పూవు
21. ప్రువ్వు
22. ప్రోవు
23. బిగివు
24. మనువు
25. మఱువు
26. మురువు
27. లావు

ఉలియు ధాతువుకు శ. ర. లో చలించు, మ్రోయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి ఉలివు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో మ్రోత, చలనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ''వ. ..... బోరన మ్రోయు జనుల యులివును వాదిత్ర నాదంబును వారించి.....'' (భార. ఆది. 7. ఆ. 168.)

ఉలియు ధాతువుకు మూలద్రావిడ భాషలో ఊళ్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాతువులోని మూర్ధన్య ళకారం దంతమూలీయ లకారంగా మారింది.

దానికి -ఇయు అనుబంధంగాచేరిఉలియు ధాతువుతెలుగులో ఏర్పడింది. ఊళ్->ఉళ్->ఉల్->ఉల్-ఇ->ఉల్-ఇయ్->ఉల్-ఇయ్ఉ> ఉలియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 300)

తమిళం- ఒలి (ధా./నా. వా.); మలయాళం- ఒలిక్క (ధా.), ఒలి (నా. వా.); కన్నడం- ఉలి (ధా./నా. వా.) {DEDR- 996: P. NO. 95}

ఎడయు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి ఎడవు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో దవ్వు, దూరము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. ఇది శ. ర. లో విశేషణంగా చూపబడింది. "ఎ. గీ. తెరువు నెడవనుచు జాలిఁగొని సంశయించువేళ." (ఆము. 6. ఆ.)

ఎడయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ఎడ శబ్దం దగ్గిర చూడండి.

కాచు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి కావు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అఱచుట ఏడ్చుటలోనగువాని యందగు ధ్వన్యనుకరణము, పాతఱ లోనగువాని పైకప్పు, కావలి బొట్టు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

కాచు- మూల ధాతు రూపం కోసం కావలి శబ్దం దగ్గిర చూడండి.

కెడయు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి కెడవు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పాటు, పతనము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "నేరిమిమైఁ గెడవున శిని వీరుండిరువఱియగాఁగ విందుని వ్రేసెన్." (క. 1. 94.)

కెడయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కెడయిక శబ్దం దగ్గిర చూడండి.

కెలయు ధాతువుకు శ. ర. లో విజృంభించు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి కెలవు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో అనురాగము అనే అర్థం కనిపిస్తోంది. "క. ..... మృగ విహగాదుల కెలవు రసాభాస మయ్యెక్షితినెట్లన్నన్." (కా. 3. ఆ.)

కెలయు ధాతువుకు మూలద్రావిడ భాషలో కిల్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ఇ/ఎ ఉ/ఒ ల వినిమయ సూత్రం ప్రకారం ధాత్వాద్యచ్చు (ఇ) ఎగా మారింది. దానికి -అయు అనుబంధంగా చేరి కెలయు ధాతువు తెలుగులో ఏర్పడింది. కిల్->కెల్->కెల్-అ->కెల్-అయ్->కెల్-అయ్ఉ>కెలయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 335)

తమిళం- చిలై (ధా.); కన్నడం- కెలె (ధా.)

కొలుచు ధాతువుకు ఉపాసించు, సేవించు, ధాన్యాదికము కొలతచేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వు ప్రత్యయం భావార్థంలో (అధికరణార్థంలో కూడా) చేరి కొలువు శబ్దం ఏర్పడింది. దీనికి ఆస్థానము, సేవ, ఉత్సవవిశేషము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "క. వచ్చి కొలువ చొచ్చి నెచ్చెలి పిండునంతంత....." (భార. విరా. 1. ఆ.)

కొలుచు మూల ధాతు రూపం మరియు అర్థం కోసం కొలువడి శబ్దం దగ్గిర చూడండి.

చచ్చు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి చావు శబ్దం ఏర్పడింది. 'చావునోవులు చచ్చునొచ్చులకగు' అనే క్రియ- 94. సూత్రం ప్రకారం ధాతువులోని హ్రస్వం దీర్ఘమయింది. దీనికి శ. ర. లో మరణము అనే అర్థం కనిపిస్తున్నాయి. "క. కౌరవ పాండవులందెవ్వారలకుం జావు నోవు వచ్చిన మేలు....." (భార. ఉద్యో. 3. ఆ. 267.)

చచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చావడము శబ్దం దగ్గిర చూడండి.

చేయు ధాతువుపై -వు ప్రత్యయం భావ, కర్మార్థాల్లో చేరి చెయ్యి శబ్దం ఏర్పడింది. ధాతువులోని దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ఈ శబ్దం చెయువు అని అసంయుక్తంగా కూడా కనిపిస్తోంది. దీనికి శ. ర. లో పని, కృత్యము, చేష్ట అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎలర్చు చెయ్యులం జిత్తజు కేళిఁదేలె." (భార. ఉద్యో. 2. ఆ. 109.)

చేయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం చేయి శబ్దం దగ్గిర చూడండి.

తడయు ధాతువుకు ఆలస్యము చేయు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి తడవు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో ఆలస్యము, చిరకాలము అనే అర్థాలు

కనిపిస్తున్నాయి. ఇది ధాతువుగా, నా. వా. గా కూడా కనిపిస్తోంది. "క. ..... ద్రావుమనంగా దెయింకఁ దడవేమిటికిన్." (భార. ఉద్యో. 4. ఆ. 195.)

తడయు ధాతువుకు మూలద్రావిడ భాషలో తట్- అనే ధాతు రూపం కనిపిస్తోంది. ధాతువులోని టకారం డకారంగా మారి దానికి- అయు అనుబంధంగా చేరి తడయు ధాతువు తెలుగులోఏర్పడింది. తట్->తడ్->తడ్-అ->తడ్-అయ్->తడ్-అయ్ఉ>తడ్-అయ్ఉ>తడయు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 375)

తమిళం- తటు (ధా./నా. వా.); మలయాళం- తటయుక (ధా.), తట (నా. వా.); కన్నడం- తడె (ధా.), తడవు (నా. వా.) {DEDR- 3031: P. NO. 262-63}

తనియు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి తనివు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో తనివి అనే అర్థం కనిపిస్తోంది. "తనివు మొదలైనఁ జిగురొత్తు తమకమునకు." (భార. విరా. 2. ఆ. 310.)

తనియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తనుపు శబ్దం దగ్గిర చూడండి.

తెలియు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి తెలివు శబ్దం ఏర్పడింది. దీనికి తె. అ. ని. లో వన్నె, కాంతి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "సీ. పలుకుల ముద్దును గలికి క్రాల్గన్నుల తెలివును వలుఁద చన్నుల బెడంగు." (భార. ఆది. 3. ఆ. 77.)

తెలియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం తెల్లము శబ్దం దగ్గిర చూడండి.

దనియు ధాతువుకు శ. ర. లో కూడు, సంగమించు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి దనివు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో కూడిక, సంగమము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ఎ. గీ. దనివు మొదలైన చిగురొత్తు తమకమునకు." (భార. విరా. 2. ఆ. 310.)

దనియు- మూల ధాతు రూపం కనిపించటం లేదు.

నిలుచు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి నిలువు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నిలుచుట, నిలుపు మొదలైన అర్థాలు కనిపిస్తున్నాయి.

నిలుచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నిలుకడ శబ్దం దగ్గిర చూడండి.

నులియు ధాతువుకు శ. ర. లో ఏదైన నొకటి తాఁకుటచే స్థానము తప్పి ఇట్టటు తొలఁగు, పొడియగు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి నులివు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో నులియుట అనే అర్థం కనిపిస్తోంది.

నులియు ధాతువుకు మూలద్రావిడ భాషలో నూ-ల్-, నో-ల్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. నూ-ల్- అనే మూల ధాతువులోని ధాత్వాది దీర్ఘాచ్చు హ్రస్వాచ్చుగా మారింది. ధాతువుకు -ఇయు అనుబంధంగా చేరి నులియు ధాతువు తెలుగులో ఏర్పడింది. నూ-ల్->ను-ల్->ను-ల్ఇ->ను-ల్ఇయ్->ను-ల్ఇయ్ఉ>నులియు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 416)

తమిళం- నూల్ (ధా.); మలయాళం- నులెక్క (ధా.); కన్నడం- నూల్ (ధా.), నులి (నా. వా.)

నెఱయు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి నెఱవు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పూర్తి, వ్యాపనము, మార్గము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "ద్వి. నెఱవారనందఱ నిర్ణించె." (రా. యు. కాం.)

నెఱయు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నెరి శబ్దం దగ్గిర చూడండి.

నొచ్చు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి నొవ్వు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో వేదన, వ్యాధి అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "తే. నొవ్వుఁ దెవులును బుట్టించుఁ గ్రొవ్వు చెఱుచు....." (భార. అశ్వ. 1. ఆను. 76.)

నొచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నొప్పి శబ్దం దగ్గిర చూడండి.

నొచ్చు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి నోవు శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో నొవ్వు యొక్క రూపాంతరంగా చూపబడింది. బా. వ్యా. క్రి. 94. సూత్రం ప్రకారం ధాతువులోని హ్రస్వాచ్చు

దీర్ఘాచ్చుగా మారింది. "క. కౌరవ పాండవు లందెవ్వారలకుం జావునోవు వచ్చిన మేలు....." (భార. ఉద్యో. 3. ఆ. 267.)

నొచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం నొప్పి శబ్దం దగ్గిర చూడండి.

పుట్టు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి పుట్టువు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పుట్టుక అనే అర్థం కనిపిస్తోంది. "క. .... ఇట పుట్టువు గాకుండెడు నత్క్షతము ....." (భార. ఆర. 1. ఆ. 284.)

పుట్టు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పుట్టు (-ఉ) శబ్దం దగ్గిర చూడండి.

పూచు ధాతువుపై -వు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పూవు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో పుష్పము, కాఁకర వత్తిలోనగు వానియందలి పువ్వు, కంటియందు పడెడు పువ్వు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "గీ. ..... పూర్ణచంద్ర నిభాస్య కప్పూవు దండ." (నైష. 4. ఆ. 120.)

పూచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పూపు శబ్దం దగ్గిర చూడండి.

ప్రుచ్చు ధాతువుకు శ. ర. లో పుప్పి పట్టు అనే అర్థం కనిపిస్తోంది. దీనిపై -వు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి పురువు శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో పురుగు యొక్క రూపాంతరంగా చూపబడింది. "చ. పొత్తినూలి పుర్వునకెనగాకు బంధకుఁడవున్....." (భార. శాం. 6. ఆ. 227.)

ప్రుచ్చు ధాతువుకు మూలద్రావిడ భాషలో పుట్-, పుచ్- అనే ధాతు రూపాలు కనిపిస్తున్నాయి. పుట్- అనే మూల ధాతువులోని ప్రత్యేక వర్ణం తెలుగులో సాధురేఫగా మారింది. వర్ణవ్యత్యయం జరిగి ధాత్వాది హల్లుకు విధింపబడింది. దానికి అనుబంధంగా ద్విత్వ చకారం వచ్చి దాని మీద ఉకారం చేరి ప్రుచ్చు ధాతువు తెలుగులో ఏర్పడింది. పుట్->పుర్->పుర్-చ్->పుర్-చ్చ్->పుర్-చ్చ్ఉ>ప్రుచ్చు అనే విధంగా దీన్ని రూపసాధన చేయవచ్చు. (కృష్ణమూర్తి. 1961: 445)

తమిళం- పుటు (ధా.); మలయాళం- పుటు, పుటుక్క (ధా.); కన్నడం- పుటి (ధా.), పురుచ్చ (నా. వా.)

{DEDR- 4312: P. NO. 381}

ప్రుచ్చు ధాతువుపై -వు ప్రత్యయం కర్త్రర్థంలో చేరి ప్రువ్వు శబ్దం ఏర్పడింది. ఇది శ. ర. లో పురువు యొక్క రూపాంతరంగా చూపించబడింది. "క. ...ప్రువ్వులుఁ బాములు మొదలుగఁ గ్రొవ్వెసఁగనెందుఁ....." (హరి. ఉ. 9. ఆ. 52.)

ప్రుచ్చు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం పురువు శబ్దం దగ్గిర చూడండి.

ప్రోఁచు ధాతువుపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి ప్రోవు శబ్దం ఏర్పడింది. దీనికి నిలువచేయు, భద్రపరచు అనే అర్థాలు కనిపిస్తున్నాయి.

ప్రోఁచు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం ప్రోపు శబ్దం దగ్గిర చూడండి.

బిగియు ధాతువుకు శ. ర. లో బిగువగు, బిగువు చేయు అనే అర్థాలు కనిపిస్తున్నాయి. దీనిపై -వు ప్రత్యయం భావార్థంలో చేరి బిగివు శబ్దం ఏర్పడింది. దీనికి శ. ర. లో బింకము, బిగిబద్ద, త్రాటితో కొలిచెడు ఒక దినుసు కొలత అనే అర్థాలు కనిపిస్తున్నాయి. "అని పలికి మోగంబు బిగువుడిపికొని సవినయంబుగా." (క. 3. 92.)

బిగియు- మూల ధాతు రూపం మరియు అర్థం కోసం బిగి శబ్దం దగ్గిర చూడండి.

